ఆంధ్రప్రదేశ్ శాసన పరిషత్ కార్యకలాపాలు

**ANDHRA PRADESH**

**LEGISLATIVE COUNCIL DEBATES**

అధికార నివేదిక

# OFFICIAL REPORT

బుధవారం, మార్చి 11, 2015,

ఇరవై మూడవ సమావేశం, సంపుటం–1, నంబరు–3,

**WEDNESDAY, THE 11th DAY OF MARCH, 2015,**

**TWENTY THIRD SESSION, VOLUME - 1, NO.3,**

*****

శాసన పరిషత్తు సచివాలయము,

పబ్లిక్ గార్డెన్స్,

హైదరాబాద్ – 500 004.

**LEGISLATURE SECRETARIAT,**

**PUBLIC GARDENS,**

**HYDERABAD - 500 004.**

# ఆంధ్రప్రదేశ్ శాసన పరిషత్తు

## ప్రధాన అధికారులు

| | | |
|---|---|---|
| **ఛైర్మన్** | : | డా. ఎ. చక్రపాణి |
| **కార్యదర్శి (ఇన్‌ఛార్జ్)** | : | శ్రీ కె. సత్యనారాయణరావు |
| **ఉప కార్యదర్శులు** | : | శ్రీ పి. బాలకృష్ణమాచార్యులు<br>శ్రీ ఎమ్. విజయరాజు |
| **సహాయ కార్యదర్శులు** | : | శ్రీ పి.వి. సుబ్బారెడ్డి<br>శ్రీ కె. రాజ్‌కుమార్<br>శ్రీమతి ఆర్. వనితారాణి<br>శ్రీ పి. నరసింహ<br>శ్రీ బి. కమలాకర్<br>డా. వై. కామేశ్వరి<br>శ్రీ ఇ. సంజీవరావు<br>శ్రీ కె. వెంకటేశ్వరరావు<br>శ్రీ డి. జగన్‌మోహన్‌రావు<br>శ్రీ బి. ప్రభాకర్‌రావు |
| **చీఫ్ రిపోర్టర్** | : | శ్రీ ఆర్. శ్రీనివాసరావు |

* * * * *

# ఆంధ్రప్రదేశ్ శాసన పరిషత్తు కార్యకలాపములు

## బుధవారం, మార్చి 11, 2015.

## అధికార నివేదిక

---

<u>విషయ సూచిక</u>

---

(1) సభా కార్యక్రమం – వాయిదా తీర్మానం
(2) ప్రశ్నోత్తరాలు
(3) సభా సమక్షంలో ఉంచే పత్రాలు
(4) గవర్నరు ప్రసంగంపై చర్చ

---

**ANDHRA PRADESH LEGISLATIVE COUNCIL**

**WEDNESDAY, THE 11th DAY OF MARCH, 2015.**

(THE HOUSE ASSEMBLED AT 10.00 a.m.)

(HON'BLE CHAIRMAN IN THE CHAIR)

* * *

(1) **వాయిదా తీర్మానం ః**

MR. CHAIRMAN: Today, I have received one Adjournment Motion notice.

The Adjournment Motion given notice of by Sri P.J. Chandrasekhara Rao Garu to discuss about the issues relating to special status to the residuary Andhra Pradesh State and special packages to Rayalaseema and Uttarandhra District has been disallowed.

I have already disallowed an adjournment motion on the same subject. There was some discussion. You cannot come under Rule 65(4). Once it is disallowed, you cannot raise the same subject in the same Session. You can raise in the next Session.

శ్రీ పి.జె.చంద్రశేఖర రావు ః (శాసనసభ నియోజక వర్గం) అధ్యక్షా, ఈ రోజు నేను మీ ద్వారా సభ దృష్టికి తీసుకురావాల్సిన విషయమేమంటే – నిన్న తమరు చేపట్టిన అంశం చూస్తే, రీఆర్గనైజేషన్ శాఖకు సంబంధించిన విషయాలపై గౌరవ ఎల్‌ఓపీ గారు అడ్జర్న్‌మెంట్ మోషన్ నోటీసిచ్చారు. ఈ రోజున నేను స్పెసిఫిక్‌గా ఒక్క అంశాన్ని మాత్రమే ప్రస్తావిస్తున్నాను. ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక హోదా, రాయలసీమ, ఉత్తరాంధ్రకు ప్రత్యేక ప్యాకేజీకి సంబంధించి మాత్రమే నేను అడ్జర్న్‌మెంట్ మోషన్ నోటీస్ ఇచ్చాను. నిన్నటి అంశం వేరు, ఇవాళ్టి అంశం వేరు.

MR.CHAIRMAN: Right Sir. I am posting this issue on Monday itself. Please cooperate with the House.

శ్రీ పి.జె.చంద్రశేఖర రావుః అధ్యక్షా, దయచేసి తమరికి మనవి చేసేదేమంటే – ఈ అంశానికి సంబంధించి నిన్న కూడా చర్చించిన దాంట్లో భాగంగా, ప్రజలు తీవ్రమైన అసంతృప్తితో ఉన్నటువంటి నేపథ్యంలో, ప్రభుత్వం వైపు నుండి ఆశాజనకమైనటువంటి, ఆమోదయోగ్యమైనటువంటి ఒక ప్రతిపాదన గానీ, కార్యాచరణ గానీ రాలేదు.

MR.CHAIRMAN: Chandrasekhar Rao garu… I have already disallowed your Adjournment Motion. But, still you are raising the issue.

SRI.YANAMALA RAMAKRISHNUDU: Sir, the issue is one and the same. సబ్జెక్టుని ట్విస్ట్ చేసి, డిఫరెంట్ లైన్స్‌లో ఇవ్వొచ్చు గానీ, ఇష్యూ మాత్రం సేమ్. ఆ ఇష్యూ మీద తమరు ఆల్‌రెడీ డెసిషన్ తీసుకున్నారు. ఆ ఇష్యూని మండే పోస్ట్ చేస్తానన్నారు. On Monday, we are ready to answer.

MR.CHAIRMAN: Now, we will take up Question Hour.

శ్రీ పి.జె.చంద్రశేఖర రావుః సార్, ఈ అంశం మీద... (మైకు లేదు)

MR.CHAIRMAN: I am not allowing you. No Mike. What is this?

(ఈ సందర్భంలో సభ్యులు శ్రీ పి.జె.చంద్రశేఖర రావు గారు తమ స్థానం వద్ద నిలబడి " ఏపీకి ప్రత్యేక హోదా సీమ, ఉత్తరాంధ్రలకు ప్రత్యేక ప్యాకేజీ ఇవ్వాలి " అని వ్రాసివున్న ప్లకార్డును ప్రదర్శించారు)

శ్రీ పి.జె. చంద్రశేఖర రావు ః సార్, ఈ రోజున ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని 13 జిల్లాల్లో మా పార్టీ తరఫున, కేంద్ర ప్రభుత్వ కార్యాలయాల దగ్గర నిరసన తెలియజేస్తున్నాము. ఈ సందర్భంగా ప్రజలకు సంబంధించిన అత్యంత ప్రాథమికమైన, మౌలికమైన ఈ అంశాన్ని సభ దృష్టికి తీసుకురావడమే కాకుండా,

నిన్నటి నుండి చర్చ జరుగుతున్నా కూడా ప్రభుత్వం వైపు నుండి ప్రజలకు విశ్వాసం కలిగించే పద్ధతుల్లో ఆచరణాత్మకమైన, ఆమోదయోగ్యమైన స్పందన లేదు. ఈ విషయాన్ని దయచేసి.. (మైకు లేదు)

MR.CHAIRMAN: Right Sir….

శ్రీ సి.రామచంద్రయ్య : (శాసనసభ నియోజక వర్గం) దీని మీద నిన్న రాజ్యసభలో కూడా చర్చ జరిగింది సార్. (మైకు లేదు)

MR.CHAIRMAN: It’s all right. You have already said it.

శ్రీ పి.జె. చంద్రశేఖర రావు: అధ్యక్షా, దేశం మొత్తం మీద ఆంధ్రప్రదేశ్‌లోని ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు అందరూ దీని మీదే దృష్టి కేంద్రీకరించి పనిచేస్తున్న సందర్భంలో ప్రభుత్వం యొక్క వైఖరి గానీ, రెస్పాన్స్ గానీ సమస్యకు తగిన స్థాయిలో లేదనే విషయాన్ని గమనించి, నేను మీ ద్వారా ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాను. క్వశ్చన్ అవర్‌ని వాయిదా వేసి, ఈ విషయం మీద ఖచ్చితమైన, సుదీర్ఘమైన ఫలితాల్ని రాబట్టేటటువంటి పద్ధతుల్లో చర్చకు అవకాశమివ్వాల్సిందిగా మరొక్కసారి మిమ్మల్ని అభ్యర్థిస్తున్నాను. (మైకు లేదు)

MR.CHAIRMAN: Right Sir. Please resume your seat.

డా.ఎం. గేయానంద్ : (ఉపాధ్యాయ నియోజక వర్గం, కడప, కర్నూలు, అనంతపురం) అధ్యక్షా, ఇది చాలా ముఖ్యమైన అంశం. (మైకు లేదు)

MR.CHAIRMAN: Please resume your seat. You have not given notice. ఆయనేదో నోటీసు ఇచ్చాడు. దాని మీద ఎలా టేకప్ చేయాలా అని ఆలోచిస్తున్నాము.

డా.ఎం.గేయానంద్ : రాష్ట్రానికి అన్యాయం జరుగుతోంది సార్. (మైకు లేదు.)

MR.CHAIRMAN: You want to go into the Question Hour or not? ఆయనిచ్చిన అడ్జర్న్‌మెంట్ మోషన్ నోటీస్‌ని డిస్‌అలౌ చేశాము. అయినా ఆయనేదో చెబుతానని ఇప్పుడు చెబుతున్నాడు. అయిపోయిందేదో అయిపోయింది. మళ్లీ అదే అంశంపై ఎన్నిసార్లు మాట్లాడతారు?

శ్రీ పి.జె. చంద్రశేఖరరావు : అధ్యక్షా, నేనిచ్చిన వాయిదా తీర్మానాన్ని డిస్‌అలౌ చేశారు. కరెక్టే గానీ, మరి ఈ సమస్యకు సంబంధించి పాలకపక్షం వైపు నుండి సమాధానమే లేదు. (మైకు లేదు)

శ్రీమతి నన్నపనేని రాజకుమారి : (శాసనసభ నియోజక వర్గం) అధ్యక్షా, సభ్యులు చెప్పిందే చెబుతున్నారు సార్. (మైకు లేదు)

శ్రీ సి.రామచంద్రయ్య : గోడలకు చెప్పుకుంటున్నామమ్మా. మీరింకా రియలైజ్ కావడం లేదు. (మైకు లేదు)

డా.ఎం. గేయానంద్ : ఒకవైపు రాయలసీమ ఎండి పోతోంది సార్. (మైకు లేదు)

MR.CHAIRMAN: You don’t want to participate in the Question Hour? గేయానంద్ గారూ.. ఇలా చేయడం వల్ల మీరు సాధించేదేమిటి? You are representing a very important Constituency. You have to tell the people. You have to tell the students.

డా.ఎం.గేయానంద్ : అవును సార్. టీచర్స్ కాన్‌స్టిట్యూయెన్సీకి సంబంధించి, నేను రాయలసీమలోని మూడు జిల్లాలకు ప్రతినిధిని. (మైకు లేదు)

శ్రీ సి.రామచంద్రయ్య : సార్, దీనివల్ల సాధించలేమంటే ఎట్లా? ఏమీ సాధించలేమా? సాధించలేకపోతే సభ్యులుగా మనమెందుకు ఇక్కడ? అధ్యక్షా, నేను చెబుతున్నాను. This Government is giving a clarion call for the separate movement in Rayalaseema. (మైకు లేదు)

MR.CHAIRMAN: I have not given mike to anybody. Nothing will go on record.

శ్రీ సి.రామచంద్రయ్య : అధ్యక్షా, ఇది వార్నింగ్ అనుకోండి, అడ్వయిజ్ అనుకోండి. ఆల్‌రెడీ రాయలసీమలో సభలు జరుగుతున్నాయి. గవర్నమెంట్ అలర్ట్‌గా ఉండి, ఆ రోజున చేసుకున్న పెద్దమనుషుల ఒప్పందంలోని స్పిరిట్‌ని ఇంప్లిమెంట్ చేసుంటే, ఈ రోజు తెలంగాణా వేరుపడేది కాదు. మళ్లా అటువంటి తప్పు చేయవద్దని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను. దానిపైన డిస్కషన్ చేస్తున్నాము. (మైకు లేదు)

MR.CHAIRMAN: I have not given mike to anyone. Nothing will go on record.

శ్రీ సి.రామచంద్రయ్య : సార్, మేము మాట్లాడేది రికార్డులోకి వచ్చినా, రాకున్నా, బయట మీడియాలో వచ్చేదేమీ లేదు. మేమేమీ మీడియా వద్ద మాట్లాడటం లేదు. మాకున్న బాధలు చెబుతున్నాము. లేదంటే, ఈ మధ్యనే బిజెపి సభ్యులు కొందరు రాయలసీమకు వెళ్లొచ్చారు. రాయలసీమలో పరిస్థితి ఎట్లా ఉందో వాళ్లనే అడగండి. లేదా, మీరన్నా గవర్నమెంట్ తరఫున ఒక టీమ్‌ని రాయలసీమకు పంపించండి. మీ దగ్గర మెషినరీ ఉంది. రిపోర్ట్సు తెప్పించుకోండి. అక్కడ పరిస్థితి భయంకరంగా ఉంది. 1500 అడుగులు లోతుకు వెళ్లి బోర్లు వేసినా నీళ్లు లేవు. నీళ్లు లేక వేల ఎకరాల తోటలు కొట్టేస్తున్నారు. ఇదేదో పాలిటిక్స్ చేయడానికి మేము మాట్లాడటం లేదు. అలాంటిది, ఇక్కడ మాట్లాడి మీరు ఏం సాధిస్తారని అంటున్నారు. ఏమీ సాధించలేకుంటే, మేమంతా సభ్యులుగా ఎందుకు సార్ ఇక్కడ? (మైకు లేదు)

MR.CHAIRMAN: This is coming on Monday.

శ్రీమతి నన్నపనేని రాజకుమారి : క్వశ్చన్ అవర్‌లో ఆ విషయాలున్నాయి. ప్రస్తుతం చాలా సమస్యలున్నాయి. మేం అధికార పార్టీ సభ్యులమే అయినా, మేం కూడా మాట్లాడాల్సిన అవసరముంది. ఇక్కడ చాలా ప్రశ్నలున్నాయి. ప్రశ్నల్లో కూడా మీరు చెబుతున్న కొన్ని అంశాలున్నాయి. బడ్జెట్ పైన జరిగే చర్చలో ఆ విషయాలపై మీరు మాట్లాడొచ్చు. గవర్నర్ ప్రసంగంపై ధన్యవాదాలు తెలిపే చర్చలో ఎన్నైనా మాట్లాడవచ్చు. ఇలా వాళ్లు ఒక్కళ్లే మాట్లాడుతుంటే, మేం గమ్మున కూర్చోవాలా?.. (మైకు లేదు)

శ్రీ పి.జె.చంద్రశేఖర రావు : అధ్యక్షా, ఈ సమస్యని క్వశ్చన్ అవర్‌కి పరిమితం చేసి మాట్లాడవచ్చుననే వారి వైఖరిలోనే దీని యొక్క ప్రాధాన్యత తగ్గిపోతోంది. దీన్ని అన్నింటికంటే ముఖ్యమైన సమస్యగా గుర్తించి, మొత్తం రాష్ట్రానికి సంబంధించిన సమస్యగా, కాంప్రెహెన్సివ్‌గా డిస్కస్ చేసి, దీనికి పరిష్కారం చూపించడమనేది అత్యంత ఆవశ్యకమైన విషయం. (మైకు లేదు)

MR.CHAIRMAN: I have not given mike to anyone. What else I can do?

డా.ఎం.గేయానంద్ : సార్, ప్రజలకు సంబంధించి ఇది కీలకమైన సమస్య. కాబట్టి, తప్పకుండా చర్చ జరగాలి. (మైకు లేదు)

శ్రీమతి నన్నపనేని రాజకుమారి : శాసన సభ జరుగుతున్నదే ప్రజా సమస్యలు పరిష్కరించడానికండీ. (మైకు లేదు)

మిస్టర్ ఛైర్మన్: చంద్రశేఖర రావు గారూ.. మీరు దయచేసి కూర్చోండి.

(అంతరాయం)

డా.ఎం.గేయానంద్ : సార్, రాయలసీమ ప్రజానీకానికి ఇది జీవన్మరణ సమస్య.. (మైకు లేదు)

శ్రీమతి పి.శమంతకమణి : (శాసనసభ నియోజక వర్గం) గేయానంద్‌గారూ... ఆ విషయంపై చర్చ జరిగేటప్పుడు మీరు మాట్లాడండి. ప్రొసీడింగ్స్ స్టాల్ చేయడమెందుకు? (మైకు లేదు)

మిస్టర్ ఛైర్మన్ : గేయానంద్ గారూ.. నిన్న మీరు సభలో లేరు. ఈ సబ్జెక్టు అల్‌రెడీ లిస్ట్ చేశాము. If it does not come on Monday for discussion, మంగళవారం తప్పకుండా చర్చకు వస్తుంది.

శ్రీ పి.జె.చంద్రశేఖర్ రావు : అధ్యక్షా, మీ మీద ఉండే గౌరవంతో.. (మైకు లేదు)

మిస్టర్ ఛైర్మన్ : నా మీద కాదండీ, సభ మీద అనండి.

శ్రీ పి.జె.చంద్రశేఖర్ రావు : అధ్యక్షా, మీ మీదా, సభ మీదా ఉన్నటువంటి గౌరవంతో.. (మైకు లేదు)

శ్రీమతి నన్నపనేని రాజకుమారి : అధ్యక్షా, మీ మీద గౌరవం ఉంచి, వారిని కూర్చోమనండి.

శ్రీ సి.రామచంద్రయ్య : ఏమిటిది? ఆయన్ని చెప్పనివ్వండమ్మా. ఆయన ఫ్లోర్‌లీడర్. వాళ్ల పార్టీ వాళ్లు రాష్ట్రమంతా కేంద్ర ప్రభుత్వ సంస్థల్ని స్థంభింపచేశారు. ఆయన బాధ ఆయన చెబుతుంటే, మీరెందుకు అట్లా పై నుండి కామెంట్లు చేస్తారు? వారిని మాట్లాడనివ్వండమ్మా. సార్, ఈ రకంగా కామెంట్స్ చేయడం మంచిది కాదు. నిన్న కూడా ఆమె ఒక కామెంట్ చేశారు. నేను అప్పుడు రియాక్ట్ అయ్యుండేవాడిని. సిస్టర్‌గా భావించి గమ్మునున్నాను. ఆడమనుషుల్ని మా రాయలసీమలో గౌరవించినట్లుగా మరేచోటా గౌరవించరు. ఆమె నిన్న ఏం మాట్లాడారు! " మీ ఏడుపులేదో మీరు ఏడవండి " అని నిన్న అన్నారు. అప్పుడు నేను గనుక రియాక్ట్ అయ్యుంటే ఏమయ్యుండేది? Is it the way? ఒక మహిళ ఆ రకంగా మాట్లాడవచ్చునా? నేను కూడా ఆ రకంగా మాట్లాడితే దాని అర్థం ఏమయ్యుండేది? (మైకు లేదు)

MR.CHAIRMAN: It is not going on record. Please leave it.

శ్రీ సి.రామచంద్రయ్య : ఒకవైపు మా బాధలు మేం చెబుతుంటే, మీ ఏడుపులు మీరు ఏడవండని అంటారా! Is it the way? మీలాంటి సభ్యులు ప్రభుత్వాన్ని ఇబ్బందిపెడుతున్నారు.

ఉ10.10 & 10.20

(శమంతకమణి గారిని ఉద్దేశించి) ప్రభుత్వానికి మీరందరూ చాలా ఇబ్బందులు తెచ్చి పెడుతున్నారు. ఏదో, ఏదో మాట్లాడుతున్నారు. మీరు మాట్లాడుతున్న విధానం వల్ల re-act కావలసి వస్తుంది. ఇది మీ ఇల్లు అనుకున్నారా? మీ ఇష్టం వచ్చినట్లు మాట్లాడటానికి? ఇది ఏమైనా పద్ధతిగా ఉందో లీడర్ ఆఫ్ ది హౌస్‌ను చెప్పమనండి. Is it desirable to talk like that?

శ్రీమతి పి. శమంతకమణి : (రామచంద్రయ్య గారిని ఉద్దేశించి) మీరు మాట్లాడలేదా?

శ్రీ సి. రామచంద్రయ్య : అధ్యక్షా, ప్రజలు ఎంత ఇబ్బందులు పడుతున్నారో జిల్లాలలో తిరగమనండి తెలుస్తుంది.

మిస్టర్ ఛైర్మన్ : రామచంద్రయ్య గారూ.. ఉదయమే ఎమోషన్స్ ఎందుకు? సాయంత్రం ఎమోషన్స్.

(సభలో నవ్వులు)

శ్రీ సి. రామచంద్రయ్య ః అధ్యక్షా, అనంతపురరం, కడప జిల్లాలలో రోజూ ఏడెనిమిది వేల ఎకరాల తోటలు నరకుతున్నారు. చాలా బాధ వేస్తుంది. ప్రభుత్వం వద్ద డబ్బు లేదు. డబ్బు వచ్చే మార్గాలు చెబుతామంటే చెప్పనివ్వరు. ప్రభుత్వం వద్ద డబ్బు లేదని కూర్చున్నారు. గవర్నర్ ప్రసంగమంతా అలానే ఉంది.

శ్రీ పి.జె. చంద్రశేఖర రావు ః అధ్యక్షా, మీరు ఇచ్చిన ఆదేశాలకు క్రమశిక్షణ కలిగిన సభ్యునిగా ఆమోదిస్తూ, అలాగే ప్రభుత్వం యొక్క నిర్లక్ష్య వైఖరికి, సాచివేత ధోరణికి, నాన్చివేతకు నిరసనగా నేను వాకవుట్ చేస్తున్నాను.

మిస్టర్ ఛైర్మన్ ః క్వశ్చన్స్ ఉన్నాయి. బయటకు వెళ్లి మరల రండి.

(ఆ సందర్భంలో సభ్యులు శ్రీ పి.జె. చంద్రశేఖర రావు గారు సభ నుండి బయటకు వెళ్ళారు.)

రావెల కిషోర్ బాబు గారి జన్మదిన సందర్భంగా నా తరఫున, సభ తరఫున జన్మదిన శుభాకాంక్షలు.

(సభలో హర్షధ్వానాలు)

శ్రీ రావెల కిషోర్ బాబు ః అధ్యక్షా, కృతజ్ఞతలు. అంతా పెద్దల ఆశ్వీర్వాదం.

MR. CHAIRMAN : Now Question Hour. 1st Question.

## (2) ప్రశ్నోత్తరాలు ః

### ఎస్సీ, ఎస్టీ ఉప ప్రణాళిక

ప్రశ్న నెం. 7965(1)

శ్రీమతి పి. శమంతకమణి, శ్రీ బి. చెంగల్ రాయుడు ఎం.ఎల్.సి.లు,

గౌరవనీయులైన సాంఘిక సంక్షేమం మరియు సాధికారత, గిరిజన సంక్షేమం మరియు సాధికారత శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియచేస్తారా?

అ) ఎస్సీ, ఎస్టీ ఉప-ప్రణాళిక క్రింద వివిధ శాఖలకు కేటాయించి, విడుదల చేసిన నిధుల మొత్తం ఎంత?

ఆ) చేపట్టిన పనుల వివరాలు ఏమిటి, అందుకోసం ఖర్చు చేసిన మొత్తం ఎంత?

గౌరవనీయులై సాంఘిక సంక్షేమం మరియు సాధికారత, గిరిజన సంక్షేమం మరియు సాధికారత శాఖ మంత్రి (శ్రీ రావెల కిషోర్ బాబు) ః

అ) 2014-15 సంవత్సరంలో ఎస్సిఎస్పి క్రింద రూ.4576.01కోట్ల మొత్తాన్ని కేటాయించడమయింది. అందులో రూ.3098.64 కోట్ల మొత్తాన్ని ఇంతవరకు విడుదల చేయడమయింది. టిఎస్పి క్రింద రూ.1500.26 కోట్ల మొత్తాన్ని కేటాయించడమయింది. ఇప్పటివరకు అందులో రూ.1208.99 కోట్ల మొత్తాన్ని విడుదల చేయడమయింది.

ఆ) ఎస్సిఎస్పి/ టిఎస్పి క్రింద వివిధ శాఖలు చేపట్టిన పనుల కోసం శాఖవారీ వ్యయాన్ని అనుబంధంగా సభా సమక్షంలో ఉంచడమయింది.

ANNEXURE

| SCSP – 2014-15 – Dept wise outlay, budget release and expenditure under SCSP upto February, 2015 | | | | | | |
|---|---|---|---|---|---|---|
| (Rs.in Lakhs.) | | | | | | |
| **S.No** | **Head of the Department** | **BE (as per VII/3)** | **Total** | | | |
| | | | **BRO** | **Expdt** | **%Expdt to Total BE** | **%Expdt to Total BRO** |
| 1 | Commissioner, Agriculture | 88000.00 | 94377.02 | 92731.54 | 105.38 | 98.26 |
| 2 | Commissioner, Social Welfare | 68726.00 | 58547.20 | 49259.71 | 71.68 | 84.14 |
| 3 | AP SERP, (Rural Development) | 67000.00 | 24711.90 | 33456.86 | 49.94 | 135.39 |
| 4 | VC & MD, AP SCCFC Limited | 52289.00 | 29928.35 | 18300.28 | 35.00 | 61.15 |
| 5 | Managing Director, Housing | 25000.00 | 5645.80 | 12015.42 | 48.06 | 212.82 |
| 6 | Secretary, AP SWREI Society | 24400.00 | 1605.00 | 17758.19 | 72.78 | 1106.43 |
| 7 | Commissioner, Industries | 20800.00 | 25385.10 | 2968.41 | 14.27 | 11.69 |
| 8 | Commissioner, Women & Child Welfare | 15000.00 | 15398.86 | 8715.69 | 58.10 | 56.60 |
| 9 | Chief Engineer, Panchayat Raj | 10000.00 | 3474.61 | 2416.54 | 24.17 | 69.55 |
| 10 | Chief Engineer, RWSS | 10000.00 | 7667.63 | 1988.27 | 19.88 | 25.93 |
| 11 | Commissioner & Director, Municipal Administration | 10000.00 | 1649.28 | 1564.87 | 15.65 | 94.88 |
| 12 | Commissioner, Family Welfare | 7150.00 | 3034.40 | 3231.64 | 45.20 | 106.50 |
| 13 | State Project Director, SSA | 6544.00 | 23873.15 | 19412.06 | 296.64 | 81.31 |
| 14 | Commissioner & Director, School Education | 3610.00 | 16669.39 | 1855.19 | 51.39 | 111.13 |
| 15 | Commissioner, Collegiate Education | 2500.00 | 1511.71 | 128.99 | 5.16 | 8.53 |
| 16 | CMD, A.P TRANSCO | 2500.00 | 315.00 | 0.00 | 0.00 | 0.00 |
| 17 | Secretary, IT & C Dept | 2000.00 | 1548.05 | 312.45 | 15.62 | 20.18 |
| 18 | CE, Minor Irrigation (PWD) | 1820.95 | 0.00 | 660.23 | 36.26 | 0.00 |
| 19 | Spl CS, Planning Department | 1600.00 | 0.00 | 0.00 | 0.00 | 0.00 |
| 20 | Commissioner, Horticulture | 1500.00 | 1100.36 | 913.54 | 60.90 | 83.02 |
| 21 | Commissioner, Intermediate Education | 1500.00 | 0.00 | 0.00 | 0.00 | 0.00 |
| 22 | CEO Arogya Sri – DME | 1500.00 | 2175.00 | 4916.02 | 327.73 | 226.02 |
| 23 | Director, Animal Husbandry | 1000.00 | 1627.90 | 1039.54 | 103.95 | 63.86 |
| 24 | Commissioner, Technical Education | 1000.00 | 1224.79 | 104.96 | 10.50 | 8.57 |

| SCSP – 2014-15 – Dept wise outlay, budget release and expenditure under SCSP upto February, 2015 | | | | | | |
|---|---|---|---|---|---|---|
| (Rs.in Lakhs.) | | | | | | |
| S.No | Head of the Department | BE (as per VII/3) | Total | | | |
| | | | BRO | Expdt | %Expdt to Total BE | %Expdt to Total BRO |
| 25 | VC & MD, AP SIDC Ltd. | 829.05 | 0.00 | 336.47 | 40.59 | 0.00 |
| 26 | Commissioner, Fisheries | 825.00 | 618.75 | 116.73 | 14.15 | 18.87 |
| 27 | Director, Employment & Training | 300.00 | 59.83 | 20.58 | 6.86 | 34.40 |
| 28 | Director, Cultural Affairs | 300.00 | 171.52 | 29.31 | 9.77 | 17.09 |
| 29 | VC & MD, LIDCAP | 200.00 | 145.80 | 155.90 | 77.95 | 106.93 |
| 30 | Director, Disabled Welfare | 60.00 | 36.24 | 24.86 | 41.43 | 68.60 |
| 31 | Municipal Administration and Urban Development Secretariat Department | 0.00 | 1.01 | 742.11 | 0.00 | 73476.24 |
| 32 | Director, Sericulture | 0.00 | 274.54 | 0.00 | 0.00 | 0.00 |
| 33 | Higher Education, Secretariat Department | 0.00 | 140.57 | 0.00 | 0.00 | 0.00 |
| 34 | Adult Education | 0.00 | 882.02 | 882.02 | 0.00 | 100.00 |
| 35 | Commissioner, Information & Public Relations | 0.00 | 145.80 | 52.10 | 0.00 | 35.73 |
| 36 | Department of Ayurveda, Yoga, Unani, Siddha & Homeopathy (AYUSH) | 0.00 | 197.02 | 197.02 | 0.00 | 0.00 |
| 37 | Director, Ground Water Department | 0.00 | 0.00 | 54.56 | 0.00 | 0.00 |
| 38 | Chief Engineer, Public Health | 0.00 | 116.25 | 18.06 | 0.00 | 15.54 |
| 39 | Commissioner, Panchayat Raj | 0.00 | 411.72 | 411.72 | 0.00 | 100.00 |
| 40 | Engineer-in-Chief, State Roads | 0.00 | 0.00 | 236.09 | 0.00 | 0.00 |
| 41 | VC & MD, SAAP | 0.00 | 192.50 | 0.00 | 0.00 | 0.00 |
| | **Grand Total** | **427954.00** | **309864.07** | **277027.93** | **64.73** | **89.40** |

**Department wise allocation and expenditure under Tribal Sub Plan 2014-15**

**(as on 4.3.2015)**

**(Rs. In crore)**

| Sl.No. | Department | BE | Rel | Exp | % of Exp in BRO | % of Exp to total BE |
|---|---|---|---|---|---|---|
| 1 | Agriculture | 284.43 | 302.62 | 295.11 | 97.52 | 103.75 |
| 2 | Horticulture | 10.93 | 4.51 | 3.99 | 88.47 | 36.52 |
| 3 | Sericulture | 1.31 | 1.10 | 0.58 | 52.73 | 44.26 |
| 4 | Animal Husbandry | 3.81 | 4.64 | 0.75 | 16.09 | 19.55 |
| 5 | Fisheries | 4.55 | 3.41 | 1.08 | 31.55 | 23.66 |
| 6 | Forests | 20.32 | 20.29 | 2.44 | 12.00 | 11.99 |
| 7 | Technical Education | 11.68 | 8.53 | 1.04 | 12.22 | 8.93 |
| 8 | Collegiate Education | 10.00 | 3.57 | 1.19 | 33.46 | 11.93 |
| 9 | Intermediate Education | 6.49 | 2.50 | 1.12 | 44.87 | 17.31 |
| 10 | AP TRANSCO | 12.92 | 11.02 | 0.00 | 0.00 | 0.00 |
| 11 | NEDCAP | 1.00 | 0.50 | 0.50 | 100.00 | 50.00 |
| 12 | SSA | 32.59 | 116.82 | 93.52 | 80.05 | 286.97 |
| 13 | School Education | 24.69 | 29.23 | 11.81 | 40.41 | 47.85 |
| 14 | Medical Education | 11.66 | 5.08 | 11.91 | 234.65 | 102.12 |
| 15 | Family Welfare | 26.66 | 10.88 | 13.60 | 125.21 | 51.01 |
| 16 | Housing | 69.17 | 9.48 | 20.17 | 212.82 | 29.16 |
| 17 | Ground Water | 1.00 | 0.69 | 0.69 | 100.00 | 69.00 |
| 18 | Minor Irrigation | 24.55 | 20.53 | 20.53 | 100.00 | 83.62 |
| 19 | APSIDC | 4.41 | 5.80 | 5.80 | 100.00 | 131.71 |
| 20 | Industries | 2.13 | 24.88 | 9.95 | 39.98 | 49.42 |
| 21 | I T and C | 2.99 | 2.51 | 1.15 | 45.71 | 38.24 |
| 22 | Emp and Trg | 2.00 | 0.36 | 0.41 | 113.51 | 20.27 |
| 23 | Planning | 4.00 | 0.00 | 0.00 | 0.00 | 0.00 |
| 24 | Panchayat Raj | 32.33 | 2.58 | 1.68 | 65.08 | 5.19 |
| 25 | PR roads | 16.00 | 14.10 | 11.80 | 83.68 | 73.75 |
| 26 | Rural Development | 87.42 | 61.11 | 75.47 | 123.49 | 86.33 |
| 27 | AP SERP | 50.00 | 15.00 | 27.50 | 183.33 | 55.00 |
| 28 | Rural Water Supply | 20.00 | 30.50 | 17.18 | 56.33 | 85.90 |
| 29 | APSRTC | 2.69 | 1.10 | 0.00 | 0.00 | 0.00 |
| 30 | State Roads | 6.78 | 20.25 | 20.25 | 100.00 | 298.79 |
| 31 | Rural Roads | 40.00 | 12.31 | 12.31 | 100.00 | 30.77 |
| 32 | Tribal Welfare | 478.33 | 421.03 | 354.30 | 84.15 | 74.07 |
| 33 | Women Dev C Wel | 43.09 | 37.72 | 21.35 | 56.60 | 49.55 |
| 34 | Disabled Welfare | 0.25 | 23.37 | 0.07 | 30.25 | 28.28 |

| | | | | | | |
|---|---|---|---|---|---|---|
| 35 | Culture | 2.50 | 1.34 | 0.16 | 11.93 | 6.37 |
| 36 | Tourism | 4.00 | 1.14 | 0.54 | 47.79 | 13.61 |
| 37 | Youth Services | 5.00 | 0.19 | 0.19 | 100.00 | 3.85 |
| 38 | SAAP | 10.00 | 1.44 | 0.00 | 0.00 | 0.00 |
| Sub-total for departments: | | 1389.68 | 1208.99 | 1040.14 | 86.03 | 74.85 |
| 3% of allocation for Non-divisible works | | 110.58 | | | | |
| Grand Total: | | 1500.26 | 1208.99 | 1040.14 | 86.03 | 69.33 |

శ్రీమతి పమిడి శమంతకమణి : అధ్యక్షా, కొత్తగా వచ్చిన తెలుగుదేశం ప్రభుత్వం నూతన విధాలను ఏమైనా చేపట్టడం జరుగుతుందా? లేకపోతే గత ప్రభుత్వం లాగానే అనేక పథకాలను ప్రకటించి అన్నీ నీరు గార్చే విధానంలో ఉంటుందా? రెండవది, పనులను నిర్వహించడంలో ఎప్పటికప్పుడు ఆయా శాఖలకు నిధులను ఇవ్వడం జరుగుతుందా?

శ్రీ రావెల కిషోర్ బాబు : అధ్యక్షా, గత ప్రభుత్వాల మాదిరిగానే మీరు కూడా చేస్తున్నారా? మీరు అమలుచేసే విధానంలో ఏమైనా ప్రత్యేకత ఉందా అని గౌరవ సభ్యురాలు అడిగారు. గత ప్రభుత్వాలు ఎస్సీ, ఎస్టీ సబ్–ప్లాన్ నిధులు ఏవైతే ఉన్నాయో వాటన్నింటిని దుర్వినియోగం చేశాయి. ఆ నిధులను వేరే పనుల కోసం దారి మళ్లించి ఎస్సీ, ఎస్టీల అభివృద్ధిని, సంక్షేమాన్ని గత కాంగ్రెస్ పార్టీ అడ్డుకున్నది. అలాకాకుండా ఉండటానికి 2012, జనవరి 25 వ తేదీన తీసుకు వచ్చిన ఎస్సీ, ఎస్టీ సబ్–ప్లాన్ చట్టాన్ని మా తెలుగుదేశం ప్రభుత్వం గౌరవ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడి గారి నాయకత్వంలో తప్పకుండా చిత్తశుద్ధితో అమలు చేస్తుందని తెలుగుదేశం మేనిఫెస్టోలో పెట్టాం. గవర్నరు గారి ప్రసంగంలో కూడా ఎస్సీ, ఎస్టీ సబ్–ప్లాన్‌ను చిత్తశుద్ధితో అమలు చేస్తామని చెప్పడం జరిగింది. అంతేకాకుండా, మేము చెప్పినట్లుగానే చిత్తశుద్ధితో అమలుచేస్తున్నాము. ఈ సంవత్సరం ఇప్పటివరకు నాలుగు నోడల్ ఏజెన్సీల మీటింగులను నిర్వహించాం. నాలుగు నోడల్ ఏజెన్సీల మీటింగులలో ఈ 43 శాఖలకు కేటాయించినటువంటి కేటాయింపులు ఏవైతే ఉన్నాయో వాటన్నింటిని పూర్తిగా సమీక్ష చేసి ఎస్సీ, ఎస్టీ సబ్–ప్లాన్ క్రింద ఖర్చు పెట్టే ప్రతి ఒక్క రూపాయి కూడా ఎస్సీ, ఎస్టీల అభివృద్ధికి మాత్రమే ఖర్చు పెట్టే విధంగా సకల చర్యలను తీసుకున్నాము. దీని కోసం ఒక వెబ్‌పోర్టల్ కూడా పెట్టి transparent గా చేశాము.

రెండవ విషయానికి వస్తే.. ఈ సంవత్సరం ఎస్సీ, ఎస్టీ సబ్–ప్లాన్ క్రింద ఎస్సీ, ఎస్టీల సంక్షేమం కోసం, అభివృద్ధి కోసం అనేక కొత్త పథకాలను తీసుకువచ్చిన ఘనత గౌరవ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు గారికే దక్కింది. వారు ఎస్సీ, ఎస్టీ డెవలప్‌మెంట్ కౌన్సిల్‌కు ఛైర్మన్‌గా ఉన్నారు. ఈ సబ్–ప్లాన్ చట్టం ప్రకారం వారు ఛైర్మన్‌గా ఉండి అనేక కొత్త పథకాలను తీసుకు వచ్చారు. వాటిని గౌరవ సభ ముందు ఉంచడం మంచిదని భావిస్తున్నాను. అవి చారిత్రాత్మకమైన నిర్ణయాలు. చారిత్రాత్మకమైన సంక్షేమ పథకాలు. ఇవి ఇంతవరకు భారతదేశంలో ఏ రాష్ట్ర ప్రభుత్వాలు తీసుకోనటువంటి నిర్ణయాలు. ఏ రాష్ట్ర ప్రభుత్వం కూడా ప్రవేశపెట్టనటువంటి పథకాలను మా ప్రభుత్వం తీసుకువచ్చిందని సగర్వంగా చెబుతున్నాను. అవి ఏమిటంటే.. అంబేద్కర్ ఓవర్‌సీస్ విద్యా నిధి పథకం – ఎస్సీ, ఎస్టీ పిల్లలు ఎవరైతే ఉన్నారో వారు విదేశాలలో చదువుకోవడానికి ఒక్కొక్కరికి రూ.10లక్షల వరకు గ్రాంటుగా ఇవ్వడానికి, రూ.5 లక్షలు అప్పుగా ఇవ్వడం కోసం ఈ పథకాన్ని తీసుకువచ్చాం. ఇది చాలా మంచి పథకం. అంతేకాకుండా, మరొకటి ఎన్‌టీఆర్ విద్యా నిధి పథకం – ఎస్సీ, ఎస్టీ పిల్లలు ఎవరైతే సివిల్ సర్వీసెస్‌కు వెళ్లాలనుకుంటున్నారో వారి కోసం ఎన్‌టీఆర్ విద్యా నిధి పథకాన్ని తీసుకురావడం జరిగింది. నిరుద్యోగ ఎస్సీ, ఎస్టీ పిల్లల కోసం

ఆరు కొత్త పథకాలను తీసుకురావడం జరిగింది. వెంచర్ క్యాపిటల్ పథకం, మార్జిన్ మనీ స్కీం, క్రెడిట్ గ్యారెంటీ స్కీం, కాంట్రాక్టర్స్ డెవలప్‌మెంట్ స్కీం, ఎంటర్‌ప్రెన్యువర్ డెవలప్‌మెంట్ ప్రోగ్రాం, సప్లై డైవర్సిటీ స్కీం వంటి వాటిని ఏ రాష్ట్రం ఇంతవరకు అమలు చేయనటువంటి పథకాలను తీసుకువచ్చి పెద్ద ఎత్తున ఎస్సీ, ఎస్టీల అభివృద్ధికి, సంక్షేమానికి పాటుపడుతున్నాం. మా ప్రభుత్వం ఎస్సీ, ఎస్టీల సంక్షేమానికి, అభివృద్ధికి కట్టుబడినటువంటి ప్రభుత్వం. ఈ ఎస్సీ, ఎస్టీ సబ్-ప్లాను చిత్తశుద్ధితో అమలు చేస్తామని తెలియజేస్తున్నాను.

శ్రీ బి. చెంగల్ రాయుడు : (శాసనసభ నియోజక వర్గం) అధ్యక్షా, మంత్రి గారికి సభ తరఫున జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. చాలా సంతోషం.

మిస్టర్ ఛైర్మన్ : ఇది సప్లమెంటరీనా?

(సభలో నవ్వులు)

SRI B. CHANGAL RAYUDU : Sir, it is a word of encouragement.

అధ్యక్షా, మేము అడిగిన ప్రశ్న ఏమిటి? మంత్రి గారు చెప్పిన సమాధానం ఏమిటి? మంత్రి గారి సమాధానం చూస్తే శమంతకమణి గారు, మంత్రి గారు ఏదో మ్యాచ్ ఫిక్సింగ్ చేసుకున్నట్లున్నది. గత ప్రభుత్వం చేసిన విధంగానే చేస్తారా అని అంటే.. గత ప్రభుత్వమే ఎస్సీ, ఎస్టీ సబ్-ప్లాన్ చట్టాన్ని తీసుకువచ్చిందని గౌరవ సభ్యురాలికి గుర్తు చేస్తున్నాను. భారతదేశంలో మొట్టమొదటిసారిగా ఎస్సీ, ఎస్టీ సబ్-ప్లాన్‌ను ప్రవేశపెట్టిన ఘనత గత కాంగ్రెస్ ప్రభుత్వానికే దక్కుతుంది. దీని కోసం ప్రత్యేకంగా ఒక సెషన్ పెట్టి, సెషన్‌లో పాస్ చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికే దక్కింది. ఏదైనా కారణాల వల్ల ఈ సంవత్సరంలో ఎస్సీ, ఎస్టీల కోసం కేటాయించిన డబ్బును ఖర్చుపెట్టకపోతే వచ్చే సంవత్సరానికి carry forward చేయమని చెప్పిన ఘనత గత కాంగ్రెస్ ప్రభుత్వానికి దక్కుతుందనే విషయాన్ని సభ దృష్టికి తీసుకువస్తున్నాను. అప్పుడు శమంతకమణి గారు కూడా సభ్యురాలే. అప్పుడు వారు ఇక్కడ (ప్రతిపక్షంలో) కూర్చొని ఉన్నారు. మేము అక్కడ (అధికార పక్షంలో) కూర్చొని ఉన్నాము.

ఎస్సీ, ఎస్టీల సంక్షేమం కోసం చాలా చేశామని మంత్రి గారు చెబుతున్నారు. హౌసింగ్‌కు డబ్బు ఇచ్చామని చెబుతున్నారు. తెలుగుదేశం ప్రభుత్వం వచ్చిన తరువాత ఒక్క ఇంటినైనా కట్టారా? ఒక ఇంటినైనా మంజూరు చేశారా? తెలుగు దేశం ప్రభుత్వం వచ్చిన తరువాత ఒక్క ఇంటికైనా మంజూరు చేశామనే చెబితే నేను ఇక్కడే రాజీనామా చేసి వెళ్లిపోతాను. మంత్రి గారు సభను తప్పు దోవ పట్టిస్తున్నారు. హౌసింగ్ కోసం ఒక్క రూపాయి కూడా ఈ ప్రభుత్వం మంజూరు చేయలేదు. మంజూరు చేయకుండానే ఇంత ఇచ్చామని చెబుతున్నారు. 42 పీఠాలకు పీఠాధిపతులమని మంత్రి గారు చెబుతున్నారు. ఏ పీఠంలో కూడా డబ్బు లేదు. గత సంవత్సరం మంజూరు చేసిన దానికి ఇంతవరకు డబ్బును విడుదల చేయలేదు.

మిస్టర్ ఛైర్మన్ : చెంగల్ రాయుడు గారు అంత ఎమోషన్ ఎందుకు? కూల్‌గా చెప్పండి. ఇదేమైనా పబ్లిక్ మీటింగ్ కాదు కదా.

శ్రీ బి. చెంగల్ రాయుడు : అధ్యక్షా, చేయగలిగిందే చెప్పమనండి. చెప్పగలిగినది చేయమనండి. ఎస్సీ, ఎస్టీల కోసం ప్రభుత్వం ఏమి చేసినా మేము తల వంచి నమస్కారం చేస్తాం. అంతకన్నా భాగ్యం ఏముంది? ఈ ఊరికి ఇంత ఇచ్చామని చెప్పమనండి? లేదా హౌసింగ్ డిపార్ట్‌మెంట్‌కు ఇంత ఇచ్చామని చెప్పమనండి? ప్రక్కనున్న హౌసింగ్ మంత్రిగారితో ఒక్క ఇల్లునైనా మంజూరు చేశామని చెప్పించండి? The statement is hundred percent bogus. This is false statement and this is a bogus statement. ఎస్సీ, ఎస్టీలమీద ఈ ప్రభుత్వానికి గోరంత కూడా, మచ్చుకంత కూడా అభిమానం లేదని ఈ స్టేట్‌మెంట్

ద్వారా చెబుతున్నాను. ఇప్పటికైనా ప్రభుత్వం కళ్లు తెరచుకొని గత సంవత్సరం మంజూరు చేసిన దానికి పరిపాలనపరమైన అనుమతులు మంజూరు చేయాలి. బ్యాంకర్స్‌కు శాంక్షన్ లెటర్స్ ఇచ్చారు. ఇప్పుడు మరల కొత్త లెటర్లు తీసుకురమ్మని చెబుతున్నారు ఎందుకు? ఒక్కొక్క ఎస్సీ, ఎస్టీ లొకాలిటీలో ఒక ఆటోను పెట్టమని చెబుతున్నాము. ఆ ఊరి అతనికి ఒక ఆటో ఇస్తే, ఆ ప్రాంతంలో గర్భిణీ స్త్రీలు ఉన్నప్పుడు ఆసుపత్రులకు తీసుకెళ్లగలుగుతారని మేము సజెస్ట్ చేశాము. ఎక్కడా కూడా ఆటోల గురించి మాట్లాడలేదు. ఎస్సీ కార్పోరేషన్ ఇచ్చినటువంటి ట్రాక్టర్ల గురించే ఉంది. మిగతా వాటి గురించి లేదు. ఇవన్నీ ఒకసారి స్టడీ చేయమని కోరుతున్నాను. గవర్నరు గారి ప్రసంగంలో గతంలో కార్పోరేషన్లన్నీ విఫలమైపోయాయి కాబట్టి వాటిని revoke చేస్తామని చెప్పారు. గతంలో అంటే ఒక సంవత్సరాన్నో, అంతకుముందు సంవత్సరాన్నో తీసుకోండి. revoke చేసేదానికి ప్రభుత్వం చేసే పనులు ఏమిటో చెప్పవలసిందిగా కోరుతున్నాను.

డా. ఎం. గేయానంద్ ః అధ్యక్షా, ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ చట్టం ప్రకారం.. ఎస్సీ, ఎస్టీ సబ్–ప్లాన్‌కు బడ్జెట్‌లో ఎంత శాతం కేటాయించాలి? దాని ప్రకారం కేటాయించకపోతే ఎందుకు కేటాయించలేదు? రెండవది, విదేశీ విద్యకు సంబంధించి మిగిలిన యూరప్ దేశాలలో మన పిల్లలు చాలా మంది చదువుకుంటున్నారు. అంబేద్కర్ ఓవర్‌సీస్ విద్యా నిధి పథకం క్రింద ఇప్పుడు కొన్ని దేశాలను మాత్రమే ఇంక్లూడ్ చేశారు. ఎక్కడైతే మన పిల్లలు చదువుకుంటున్నారో ఆ దేశాలన్నింటిని కూడా ఇంక్లూడ్ చేయవలసిందిగా మీ ద్వారా మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీ రావెల కిషోర్ బాబు ః అధ్యక్షా, గౌరవ సభ్యులు చంగల్ రాయుడు గారు చాలా ఎమోషనల్‌గా మాట్లాడారు. ముందు నన్ను ఆశీర్వదించారు. తరువాత మరల కోపంగా మాట్లాడారు.

SRI B. CHANGAL RAYUDU: He has to withdraw that word. When there is no motion naturally the emotion will come out.

మిస్టర్ ఛైర్మన్ ః ఎమోషనల్‌గా ఎవరూ ఫీల్ అవద్దు.

శ్రీ రావెల కిషోర్ బాబు ః అధ్యక్షా, మీరు నన్ను ఎమోషనల్‌గా ఫీల్ కావద్దని అంటున్నారు. నేను కూల్ గానే చెబుతాను. రూ. 45వేల కోట్ల ఎస్సీ, ఎస్టీ నిధులను గత కాంగ్రెస్ ప్రభుత్వాలు దారి మళ్లించి...

(అంతరాయం)

మా ప్రభుత్వం రాకముందు.. హైదరాబాద్‌లో ఉన్న అవుటర్ రింగ్ రోడ్డు కోసం ఆనాడు ముఖ్యమంత్రిగా ఉన్న రాజశేఖర రెడ్డి గారు ఎస్సీ, ఎస్టీ నిధులను ఖర్చు పెట్టారు. హుస్సేన్‌సాగర్ సుందరీకరణ కోసం ఎస్సీ, ఎస్టీ నిధులను ఖర్చుపెట్టారు. వాటికి సంబంధించి జారీ చేసిన జీ.ఓలు కూడా మా దగ్గర ఉన్నాయి. వేల కోట్ల రూపాయలను జలయజ్ఞం క్రింద భోంచేసినటువంటి దానిలో కూడా ఎస్సీ, ఎస్టీ నిధులున్నాయి. అప్పుడు ప్రెస్ వాళ్లు అడిగారు. ఎస్సీ, ఎస్టీ నిధులను ఓఆర్‌ఆర్ క్రింద ఖర్చు పెడతారు, హుస్సేన్‌సాగర్ సుందరీకరణకు ఖర్చు పెడతారు, జలయజ్ఞం కోసం ఖర్చు పెడుతున్నారని రాజశేఖర రెడ్డి గారిని అడిగితే ఆయన ఒక మాట అన్నారు. ఎస్సీ, ఎస్టీలు ఓఆర్‌ఆర్ మీద కార్లలో తిరగడం లేదా? ఎస్సీ, ఎస్టీలు ట్యాంక్‌బండ్ మీద కుర్చీల మీద కూర్చొని ఆనందించడం లేదా? ఎస్సీ, ఎస్టీలు ప్రాజెక్టులలోని నీళ్లు త్రాగడం లేదా అని అన్నారు. ఇంత ఎంత దారుణమంటే..

(అంతరాయం)

కాంగ్రెస్ ప్రభుత్వాలు ప్రజా ధనాన్ని దోచుకున్నాయి. పేద .ప్రజలను ఆగర్భ దరిద్రులుగా చేశాయి. పేదరికానికి, నిరుద్యోగానికి కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన దోపిడీకి ఇది నిదర్శనం. వాళ్లే ఇంత ఎమోషనల్‌గా మాట్లాడుతుంటే...

మిస్టర్ ఛైర్మన్ ః ఇది క్వశ్చన్ అవరా లేక డిబేటా నాకు తెలియడం లేదు.

శ్రీ రావెల కిషోర్ బాబు ః అధ్యక్షా, చంగల్ రాయుడు గారు హౌసింగ్ విషయం అడిగారు...

శ్రీ సి. రామచంద్రయ్య ః అధ్యక్షా, ఈ సంవత్సరం చేసింది చెప్పమనండి. ఎప్పుడో జరిగింది చెబితే is it an answer?

శ్రీ రావెల కిషోర్ బాబు ః అధ్యక్షా, మా ప్రభుత్వం రాకముందు ఇటీవల జరిగిందే చెప్పాను.

శ్రీ సి. రామచంద్రయ్య ః అధ్యక్షా, ఇప్పుడు ఏమి జరుగుతుందో చెప్పమనండి. ఎప్పుడో జరిగిపోయిన దాని గురించి ఇప్పుడెందుకు? ఈ ప్రభుత్వం ఎస్సీ, ఎస్టీల కోసం చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాల గురించి చెప్పమనండి. ఆంజనేయదండకం ప్రతిసారి చదువుతారా?

MR.CHAIRMAN: Minister garu, You are going into the debate. Let us come to the main subject.

శ్రీ రావెల కిషోర్ బాబు ః డా. బి.ర్. అంబేద్కర్ రాజ్యాంగం గురించి చెబుతూ ఒక మాట అన్నారు. However good a Constitution may be, if it happens to fall in the hands of bad people, it will turn out into a bad Constitution and however, bad a Constitution may be, if it happens to fall in the hands of good people it will turn out into a good Constitution.

SRI C. RAMACHANDRAIAH: It is more applicable to you.

శ్రీ రావెల కిషోర్ బాబు ః అధ్యక్షా, చంగల్ రాయుడు గారు మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ సబ్-ప్లాన్ మేము (కాంగ్రెస్ పార్టీ) తీసుకువచ్చామని అంటున్నారు. వారే తీసుకువచ్చారు. కాని, అమలు ఏది? వారు (కాంగ్రెస్ ప్రభుత్వం) అమలు చేయలేదు. తీసుకురావడం ముఖ్యం కాదు. అమలు చేయడం అనేది ముఖ్యం. అమలు చేస్తున్నది మా తెలుగుదేశం ప్రభుత్వం. చంద్రబాబునాయుడు గారి ప్రభుత్వం. ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్‌ను చిత్తశుద్ధితో అమలు చేస్తుందని చెప్పడానికి నిదర్శనం నాలుగు నోడల్ ఏజెన్సీలతో మీటింగులు పెట్టి 43 శాఖలను గ్రిల్ చేసి ప్రతి ఒక్క రూపాయికి మీరు జవాబుదారులని చెప్పిన సందర్భాలు ఉన్నాయి. హౌసింగ్ విషయానికి వస్తే.. దీని మీద నిన్ననే ముఖ్యమంత్రి గారు రెవ్యూ చేశారు. కొంతమంది కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ఒక్కొక్కరు 10 ఇళ్లు తీసుకున్నారు. ఇందిరమ్మ గృహాలని చెప్పి కోట్ల రూపాయలను కాంట్రాక్టర్లు భోంచేసి ఐదు, పది సంవత్సరాలలో కూలిపోయే ఇళ్లు కట్టారు.

శ్రీ సి. రామచంద్రయ్య ః అధ్యక్షా... మంత్రి గారి దగ్గర ఆన్సర్ లేకపోతే దయచేసి కూర్చోమనండి. అంతేకాని, పాత కథలు చెబితే ఎలా? ఇప్పుడు ఏమి మంజూరు చేశారని అడిగితే రిలవెన్స్ లేని సమాధానం చెప్పి మమ్ములను ఇబ్బంది పెట్టి మాట్లాడటం ఎందుకు? ఎవరు తప్పు చేశారో వాళ్లను శిక్షించమనండి.

శ్రీ రావెల కిషోర్ బాబుః అధ్యక్షా, ఇబ్బంది పెట్టడం కాదు. జీ.ఓ టాగింగ్ సిస్టం పెట్టాం. ఎస్సీ, ఎస్టీ సబ్-ప్లాన్ నుండి హౌసింగ్ కోసం రూ.250కోట్లు కేటాయించాం. ఇప్పుడు జీ.ఓ టాగింగ్ జరుగుతోంది.

శ్రీ బి. చెంగల్‌రాయుడు ః ఒక్క ఇంటినైనా మంజూరు చేశారేమో చెప్పమనండి.

(అంతరాయం)

మిస్టర్ ఛైర్మన్ ః ఇది క్వశ్చన్ అవర్. డిబేట్ కాదు.

శ్రీ రావెల కిషోర్ బాబు : అధ్యక్షా, ఎస్సీ, ఎస్టీ సబ్-ప్లాన్ క్రింద రూ.250 కోట్లు ఇళ్ల కోసం మంజూరు చేశాం.

గౌరవ సభ్యులు గేయానంద్ గారు ఎస్సీ, ఎస్టీ జనాభా నిష్పత్తి ప్రకారం నిధులు మంజూరు చేస్తున్నారా లేదా అని అడిగారు. నవ్యాంధ్రప్రదేశ్‌లోని 13 జిల్లాలలో 1.16 కోట్ల ఎస్సీ జనాభా ఉంది. అంటే 17 శాతం ఉన్నారు. దాని ప్రకారం ప్లాన్ బడ్జెట్‌లో 17 శాతం నిధులను ఎస్సీ సబ్-ప్లాన్ క్రింద కేటాయించడం జరిగింది. అదే విధంగా, ఎస్టీలు రాష్ట్ర జనాభాలో 5.4 శాతం మంది ఉన్నారు. వారి జనాభా నిష్పత్తి ప్రకారం బడ్జెట్‌ను కేటాయించడం జరిగింది. మా ప్రభుత్వం ఎస్సీ, ఎస్టీల అభివృద్ధికి, సంక్షేమానికి చిత్తశుద్ధితో కష్టపడి పనిచేస్తుంది.

ఉ. 10.30

SRI C. RAMACHANDRAIAH : I am extremely sorry to make this comment. అపోజిషన్ లీడర్ ఇచ్చిన సలహాలు కూడా వినకపోతే ఎలా? క్వశ్చన్ అవర్‌ను ఎలా నడపాలని చెబుతున్నా కూడా వినకపోతే ఎలా?

## ఎఫ్.బి.ఐ పథకం

ప్రశ్న నెం. 8049 (22)

శ్రీ అంగర రామ మోహన్, ఎం.ఎల్.సి.,

గౌరవనీయులైన గ్రామీణాభివృద్ధి, గృహ నిర్మాణ, పారిశుద్ధ్య శాఖ మంత్రిగారూ, దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా?

అ) రాష్ట్రంలో జాతీయ కుటుంబ ప్రయోజన పథకం సక్రమంగా అమలు కావడం లేదన్న విషయం ప్రభుత్వం దృష్టికి తీసుకుని రావడం జరిగిందా?
ఆ) అయితే ఆ విషయంలో తీసుకున్న చర్య ఏమిటి?

గౌరవనీయులైన గ్రామీణాభివృద్ధి, గృహ నిర్మాణ, పారిశుద్ధ్య శాఖ మంత్రి ( శ్రీమతి కిమిడి మృణాళిని):

అ)లేదండీ.

ఆ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

శ్రీ అంగర రామ మోహన్ : (స్థానిక సంస్థల నియోజక వర్గం – పశ్చిమ గోదావరి) జిల్లాలలో చాలా దరఖాస్తులు పెండింగ్‌లో ఉంటున్నాయి. గతంలో కుటుంబ యజమాని చనిపోతే రూ.10,000లు ఇచ్చేవారు. ఇప్పుడు రూ.5,000లు మాత్రమే ఇస్తున్నారు. ఈ స్కీమును అమలు చేయడానికి సంవత్సరం, సంవత్సరంన్నర పడుతున్నది. త్వరగా చేయడానికి గాను ఈ స్కీము పరిధిని పెంచితే బాగుంటుంది. వృద్ధులను, పేదవారిని, వికలాంగులను ఆదుకోవడానికి ప్రభుత్వం రూ.1000లు రూ.1500ల చొప్పున పింఛను ఇస్తున్నారు సంతోషం. అలాగే, ఈ స్కీమును కూడా పెంచే విధంగా చర్యలు తీసుకోవాలని మీ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీమతి కిమిడి మృణాళిని : అధ్యక్షా, గౌరవ సభ్యులు రూ.5,000లు ఇస్తున్నారనడం కరెక్ట్ కాదు. కుటుంబంలో ఎవరైతే బ్రెడ్ విన్నర్ ఉన్నారో, వారు చనిపోయిన పరిస్థితులలో 2015 జి.వో. ప్రకారం దీనిని

రూ.20,000లకు పెంచడం జరిగింది. 1.1.2015 నుండి రూ.10,000లను రూ.20,000లకు పెంచడమైంది. అయితే, గతంలో 2011-12, 2012-13, 2013-14 మధ్య 13,957 మందికి మంజూరు చేయలేదు. ఎవరైతే అభయ హస్తం పథకంలో ఉన్నారో వారికి నేషనల్ ఫ్యామిలీ బెనిఫిట్ స్కీము అర్హత ఉండదు. అందుకని మళ్లీ వెరిఫికేషన్ జరిగిన తరువాత 9,858 మందికి మళ్లీ మంజూరు చేయడం జరిగింది. గతంలో పెండింగ్ ఉన్నది ఇప్పుడు మంజూరు చేయడమయింది. అందుకని రూ.11కోట్ల 34లక్షలను ఈ మధ్యకాలంలో ఇవ్వడం జరిగింది.

## రాష్ట్రంలో సిమెంట్ ధరలు

ప్రశ్న నెం. 7979 (23)

శ్రీ బి. చెంగల్ రాయుడు, ఎం.ఎల్.సి

గౌరవనీయులైన ముఖ్యమంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియచేస్తారా?

అ) రాష్ట్రంలో పెరిగిన సిమెంటు ధరలను తగ్గించడానికి తీసుకున్న చర్యలు ఏమిటి?
ఆ) సిమెంటు కంపెనీలు పన్నుల ఎగవేతకు పాల్పడుతున్నాయా?
ఇ) అయితే, వారిపై తీసుకున్న చర్య ఏమిటి?

గౌరవనీయులైన ముఖ్యమంత్రిగారి తరఫున ఆర్థిక శాఖామంత్రి (శ్రీ యనమల రామకృష్ణుడు):

అ) ఆంధ్రప్రదేశ్ ప్రధాన కార్యదర్శి గారు 28-06-2014 తేదీన, ముఖ్య కార్యదర్శి గారు (పరిశ్రమలు మరియు వాణిజ్యం) 01-07-2014 తేదీన ప్రధాన సిమెంటు తయారీదారులతో సమావేశాన్ని నిర్వహించి, సిమెంటు ధరలను తగ్గించవలసిందిగా వారిని కోరడమయింది. స్వల్ప కాలంలో ధరలు హఠాత్తుగా పెరగడం, సిమెంటు తయారీదారులు కూటమి అయ్యారని సూచిస్తున్నది. అందువలన, సిమెంటు ధరలను తగ్గించి, ఒక్కో సంచికి కనీసం రూ.50 /- సముచిత మధ్యంతర సహాయం మంజూరు చేయడానికి సిమెంటు తయారీదారులకు ఆదేశాలను జారీ చేయాలని 05-08-2014 తేదీన ప్రభుత్వం కాంపిటేషన్ కమీషన్ ఆఫ్ ఇండియా సమక్షంలో విజ్ఞాపన పత్రాన్ని దాఖలు చేసింది. అయితే, ఫిర్యాదులో సహేతుకత లేదని కనుగొన్నందున 19-11-2014 తేదీన కాంపిటేషన్ కమీషన్ ఆఫ్ ఇండియా ఫిర్యాదును ముగించింది.

ఈ విషయాన్ని సిమెంటు తయారీదారులతో చర్చించడానికి 08-07-2014 తేదీన ఆర్థిక శాఖ మంత్రి, కార్మిక, ఉపాధి శాఖ మంత్రులతో ప్రభుత్వం ఒక కమిటీని ఏర్పాటు చేసింది. 11-08-2014వ తేదీన కమిటీ సిమెంటు తయారీదారులతో సమావేశాన్ని నిర్వహించి, ధరలను సముచిత స్థాయికి తగ్గించి, 18-08-2014 తేదీలోపు పరిశ్రమల శాఖ కమీషనర్‌కు తెలపాలని సిమెంటు తయారీదారులను కోరింది. 18-8-2014వ తేదీన పరిశ్రమల శాఖ కమీషనరుతో జరిగిన సమావేశంలో వారు బిల్డర్లకు ఒక్కో సంచికి రూ.20/-, ప్రభుత్వ సంక్షేమ పథకాలకి ఒక్కో సంచికి రూ.30 /- ధరను తగ్గిస్తామని సిమెంటు తయారీదారులు తెలిపారు.

సిమెంటు తయారీదారులతో మంత్రుల కమిటీ 15-09-2014వ తేదీన సమావేశం నిర్వహించింది. సిమెంటు సంచి ధరను వినియోగదారులకు నేరుగా ఒక్కో సంచికి రూ.30 /- తగ్గించాలని కమిటీ సిమెంటు తయారీదారులకు సూచించింది. బహిరంగ మార్కెట్లో ఒక్కో సంచికి రూ.10 /- సిమెంటు ధరను తగ్గించడమయిందని సిమెంటు తయారీదారులు తెలిపారు.

ఆ) లేదండీ.

ఇ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

శ్రీ బి. చెంగల్ రాయుడు : అధ్యక్షా, సిమెంటు రేటు పెరిగిందంటే కరెంటు ఛార్జీలైనా పెరిగి ఉండాలి, లేదా టాక్స్ అయినా, రా మెటీరియల్ అయినా పెరిగి ఉండాలి. 2–5–2014లో సిమెంటు బస్తా ఖరీదు రూ.160లు. ఈ రోజు సిమెంటు బస్తా ఖరీదు రూ.360లు. అంటే రూ.200లు పెరిగింది. కరెంటు ఛార్జీలు పెంచారా? టాక్సులు పెంచారా? రా మెటీరియల్ ఖరీదు పెరిగిందా? లేదా లోపాయికారీగా వారి మధ్య ఏమైనా అండర్‌స్టాండింగ్ జరిగిందా? దీనికి ప్రభుత్వం సూటిగా సమాధానం చెప్పాలి. నేను లో ప్రొఫైల్‌లోనే మాట్లాడుతున్నాను. పొరుగుదేశమైన బంగ్లాదేశ్‌లో నూరు రూపాయలకే బస్తా సిమెంట్ దొరుకుతోంది. హౌసింగ్ డిపార్ట్‌మెంట్ వారు ఒకసారి ఎక్సర్‌సైజ్ చేసి అక్కడ నుండి తీసుకురావడానికి ప్రయత్నం చేశారు. అవసరమైతే విదేశాలనుండైనా సరే సిమెంటు తెచ్చి రూ.100, 120లకే బస్తా సిమెంట్ ఇవ్వడానికేమైనా అవకాశం ఉందా అనేదానిపైన అధ్యయనం చేయాలని కోరుతున్నాను. రూ.360లకు సిమెంటు, రూ.650లకు ఇసుక ఇవన్నీ పెరగడం వల్ల మేస్త్రీలకు పనులు లేవు. కార్పెంటరీలకు పనులు లేవు. ఎలక్ట్రీషియన్‌లకు, లేబర్‌కు పనులు లేవు. రెండువందల రూపాయలు పెంచి పది రూపాయలు తగ్గిస్తే ఏం లాభం సార్? రా మెటీరియల్ విషయానికి వస్తే సున్నపు రాయి టన్ను లోడు రూ.12లకు వస్తుంది. రేట్లు ఇంత పెరుగుతుంటే ప్రభుత్వం నిశ్శబ్దంగా చూస్తుంటే దీని యొక్క అంతరార్థం ఏమిటి? రూ.160లు ఉన్నదానిని రూ.360లు చేశారు. దీనిని ఒకసారి పరిశీలించాలని కోరుతున్నాను. పాత రేటు రూ.160లకు తీసుకురమ్మని నేను అనడం లేదు. కాంగ్రెస్ పాలనలో రూ.160లు ఉన్నది కాబట్టి ఈ ప్రభుత్వంలో ఇంకా తక్కువకే ఇవ్వండి. మేమందరం ఆనందిస్తాము.

శ్రీ సి. రామచంద్రయ్య : సార్, దీనిని కాంపిటీషన్ కమీషన్ ఆఫ్ ఇండియాకు రిఫర్ చేశారు. Earlier it was a monopoly Industry వాళ్లు మనం ఇచ్చిన కంప్లైంట్‌లో మెరిట్ లేదని రిజెక్ట్ చేశారని అన్నారు. ఒక పక్క తగ్గించమని అడుగుతున్నారు. What is the justification putting forth for reducing the prices? రెండవది కాస్ట్ ఆడిట్ ఎందుకు కండక్ట్ చేయడం లేదు? సాధారణంగా పిపిఎస్‌కు ఎంటర్ అయినప్పుడు ఇన్వెస్ట్‌మెంట్ పైన 16 శాతం లేదా 14 శాతం ఇంట్రెస్ట్ కలుపుకుని రేటు ఫిక్స్ చేసుకుంటున్నారు. అదే విధంగా కాస్ట్ ఆడిట్ చేసి, ఇన్వెస్ట్‌మెంట్ మీద కొంత రేట్ ఆఫ్ రిటర్న్స్ వచ్చేట్లు మాట్లాడుకుంటే బాగుంటుంది. Otherwise, within the span of one year ఇంత disproportionate గా రూ.200లు పెరగడమంటే చాలా abnormal గా ఉంది. లేదా అంతకుముందు ఏమైనా హెవీ లాసెస్‌లో ఏమైనా ఉన్నదా? Cartelization ఉందనేది మన అలిగేషన్. At the same time, Industries should not suffer. పరిశ్రమ ఇబ్బంది పడి మనకు సిమెంట్ సరఫరా లేకుండా చేస్తే మన ప్రోగ్రామ్స్ అన్నీ నిలచిపోతాయి. నిరుద్యోగం పెరిగిపోతుంది. ఇప్పటికే చాలామంది పనిలేకుండా వేరే రాష్ట్రాలకు వెళ్లిపోతున్నారు. అందువల్ల కాస్ట్ ఆడిట్ కండక్ట్ చేసి వాళ్లతో నెగోషియేట్ చేసి మీ ఇన్వెస్టిమెంట్ ఇంతుంది, ఇంత కాస్ట్ ఉంది కాబట్టి ఇంత మార్జిన్ పెట్టుకోండి అనే పద్ధతిలో సెటిల్ చేస్తే మంచిదనేది నా అభిప్రాయం.

ఉ. 10.40

శ్రీ యనమల రామకృష్ణుడు: అధ్యక్షా, ప్రతిపక్షనాయకులు ఇచ్చిన సలహాలను తప్పకుండా పరిగణనలోకి తీసుకుని ప్రభుత్వం తగిన చర్యలు తీసుకుంటుంది. అయితే, ఇంతకుముందు ఏదైతే కేంద్రప్రభుత్వ సంస్థలకు కాంపిటీటివ్ ప్రైసెస్‌కు అప్పీలు చేయడం జరుగుతుందో వారు తీసుకోలేదు. సిమెంటు ధరలు పెరగడమనే విషయాన్ని ప్రభుత్వం కూడా ఎగ్జామిన్ చేయడం జరిగింది. ఆ పెరిగిన ధరలను తగ్గించాలి. ఎందుకంటే, సిమెంటు ధరలు పెరగడం వల్ల అటు ప్రయివేటు కార్యకలాపాలు, ఇటు ప్రభుత్వ కార్యకలాపాలు కూడా దెబ్బతింటున్నాయని ఆలోచించిన తర్వాత సిమెంటు ధరలను

అదుపుచేయడంకోసం ఒక క్యాబినెట్ సబ్ కమిటీని నియమించడం జరిగింది. ఆ క్యాబినెట్ సబ్ కమిటీ సిమెంటు ఫ్యాక్టరీ యజమానులతో చాలాసార్లు సమావేశమై సిమెంటు ధరలను తగ్గించాలని వారితో గట్టిగా చెప్పడం జరిగింది. ఆ తరువాత ఒక బస్తాకు సిమెంటు ధరను రూ. 20 లు నుంచి రూ. 30 ల వరకు తగ్గించడానికి వారు కొన్ని ప్రతిపాదనలతో వచ్చారు. ఒకే తీరుగా ఒక బస్తా సిమెంటు ధరను రూ. 30 లు తగ్గించవలసిన అవసరముందని వారితో మేము చెప్పడం జరిగింది. ఆ తరువాత, జాతీయ స్థాయిలో కూడా సిమెంటు ధరలు పెరిగాయి. "మీరు ఎట్టి పరిస్థితుల్లో రూ. 30 లు ప్రతి బస్తాకు సిమెంటు ధరను తగ్గించినట్లయితేనే మావద్దకు వచ్చి మా కమీషనర్‌కు సమాధానం చెప్పాలని వారితో మేము సిమెంటు ధరలు పెరిగిన రోజునే చాలా క్యాటగారికల్‌గా చెప్పాము. వారు ఆ తరువాత వచ్చి రూ. 10 లు మాత్రమే ఒక సిమెంటు బస్తాకు తగ్గించగలమని చెప్పారు. దీనికి ప్రభుత్వం ఒప్పుకోలేదు. ఈరకంగా చేస్తే ప్రభుత్వం సీరియస్‌గా చర్యలు తీసుకుంటుందని నేను ఈరోజు సమావేశంలో మరియు అంతకుముందు జరిగిన సమావేశంలో కూడా వారితో చెప్పాను. సిమెంటు ఫ్యాక్టరీలకు మేము రూ. 40 కోట్లు ప్రోత్సాహకాలను ఇవ్వవలసి ఉంది. అవసరమైతే ఆ ప్రోత్సాహకాలను నిలుపుదల చేస్తామని కూడా చెప్పాము. So, Government is very particular to reduce the cement prices. పెరిగిన ధరల వల్ల ప్రజలకు ఏదైనా ప్రభావం ఉంటే ప్రత్యక్షంగా ఆ యాజమాన్యాలతో మాట్లాడి సిమెంటు ధరలను తగ్గించడానికి ఈ ప్రభుత్వం ప్రయత్నించడం జరుగుతుంది. వారు కొంచెం మొండిపట్టుదలతో ఉన్నారు. దానికి కారణం, ప్రతిపక్షనాయకులు ఇంతకుముందే చెప్పినట్లు సిమెంటు తయారీకోసం కావలసిన అన్నిరకాల వస్తువుల ధరలు పెరిగిపోవడం వల్ల ఆ యాజమాన్యాలు కూడా నిలబడడం కోసం వారు ప్రభుత్వానికి ఒక వినతిపత్రాన్ని సమర్పించడం జరిగింది. Government is very firm, at any cost cement prices should come down . అన్ని విషయాలను పరిశీలించి, క్యాబినెట్ సబ్ కమిటీ సమావేశాన్ని నిర్వహించి, ఆయా సంస్థలతో సంప్రదించి సిమెంటు ధరలను వీలైనంతవరకూ తగ్గించడానికి ప్రభుత్వం ప్రయత్నిస్తుందని తమరిద్వారా నేను సభకు తెలియజేస్తున్నాను.

శ్రీ ఎం.సుధాకర్ బాబు : (శాసనసభ నియోజక వర్గం) అధ్యక్షా, తమిళనాడులో రేట్లు పెరిగిన తర్వాత ఎస్.సి., ఎస్.టి.లకు సిమెంటు బస్తాను రూ. 200 లు చొప్పున ప్రభుత్వం అందిస్తోంది. వారు అధికారంలోకి వచ్చిన తరువాత ఒకేసారి సిమెంటు ధర రూ. 150 లు పెరిగినా భరించేవారు భరిస్తారేమో మాకు అనవసరం. మా ఎస్.సి., ఎస్.టి.లు గృహాలను నిర్మించుకోవాడానికైనా రూ. 200 లు లేదా ఇంకా తక్కువ ధరకు సిమెంటును ఇచ్చి, మమ్మల్ని ప్రోత్సహించి ఆదుకోవలసిందిగా ప్రభుత్వానికి తమరి ద్వారా విజ్ఞప్తిచేస్తున్నాను.

శ్రీ యనమల రామకృష్ణుడు: అధ్యక్షా, ప్రభుత్వ కార్యకలాపాలకోసం ధరను తగ్గించడానికి వారు కొంతవరకూ ఒప్పుకున్నారు. అయితే, అది సరిపడదనేది ప్రభుత్వ వాదన. ఎట్టి పరిస్థితుల్లో ప్రభుత్వం నిర్మించే గృహాలకు, సిమెంటు రహదారులకు సిమెంటు ధరను బాగా తగ్గించాలి. అదే విధంగా, ప్రజలు కూడా పెరిగిన ధరల వల్ల ఇబ్బందిపడకూడదు. ఇంతకుముందు, గౌరవసభ్యులు చెప్పినట్లు పెరిగిన సిమెంటు ధరల వల్ల ప్రజలు సొంతంగా ఇంటిని కూడా నిర్మించుకోలేకపోతున్నారు. ప్రజలు కొనుగోలు చేసే సిమెంటు ధరలను కూడా తగ్గించాలనేది ప్రభుత్వ ఉద్దేశ్యం. సిమెంటు ధరలను తగ్గించకపోతే, సిమెంటు వ్యాపార సంస్థలకు ప్రభుత్వం ఇచ్చే ప్రోత్సాహకాలు, బాకీలను సబ్సిడీల రూపంలో మార్చి ప్రజలకు ఇవ్వడం జరుగుతుందని మేము వారిని హెచ్చరించడం కూడా జరిగింది. ఒకట్రెండు రోజుల్లో సిమెంటు వ్యాపారవేత్తలతో క్యాబినెట్ సబ్ కమిటీ సమావేశమై సిమెంటు ధరలను తగ్గించడం కోసం అన్ని రకాలుగా ప్రయత్నిస్తుందని తమరిద్వారా సభకు తెలియజేస్తున్నాను.

## ఆంధ్రప్రదేశ్ నూతన పునరుద్ధరణీయ ఇంధన అభివృద్ధి సంస్థ

ప్రశ్న నెం. 7827 (24)

శ్రీ రెడ్డివారి రెడ్డప్పరెడ్డి, ఎం.ఎల్.సి.

గౌరవనీయులైన ముఖ్యమంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా;

అ) సాంప్రదాయేతర ఇంధనానికి పెరుగుతున్న ప్రాముఖ్యతను దృష్టిలో ఉంచుకుంటూ ఆంధ్రప్రదేశ్ నూతన మరియు పునర్ వినియోగ ఇంధన అభివృద్ధి సంస్థ (ఎన్.ఆర్.ఇ.డి.సి.ఎపి) ను పునర్ వ్యవస్థీకరించేందుకు ఏదేని ప్రతిపాదన ఉందా; అయితే, అందుకు సంబంధించిన వివరాలు ఏమిటి?

గౌరవ ముఖ్యమంత్రి తరపున గౌరవ కార్మిక శాఖా మంత్రి (శ్రీ కింజరపు అచ్చన్నాయుడు):

అ) లేదండీ.

ఆ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

SRI R.REDDAPA REDDY: (Nominated by Governor) Sir, popularizing solar energy is the current trend. అటువంటి పరిస్థితుల్లో నెడ్‌క్యాప్ ద్వారా ఏవైనా కొంటే, neither there is benefit of subsidy nor there is benefit of quality. ఉదాహరణకు, 1 కె.వి. విద్యుత్‌ను ఇంటికి పెట్టుకోవాలంటే నెడ్‌క్యాప్ సంస్థ సబ్సిడీ తీసివేసిన తర్వాత మంచి కంపెనీలు అదే రేటుకు మేము ఇస్తామని చెబుతున్నారు. సబ్సిడీ బెనిఫిట్ ఎక్కడకు పోతుందో తెలియడం లేదు.

ప్రణాళిక శాఖ ముఖ్యకార్యదర్శితో నేను మాట్లాడి సోలార్ విద్యుత్ దీపాలను ఎ.సి.డి.పి. నిధుల ద్వారా పెట్టించడం జరిగింది. మా గ్రామాలలో నెడ్‌క్యాప్ సంస్థ ద్వారా వాటిని కొన్నాము. వాటిలో చాలా లైట్లు, స్థంభాలు తుప్పుపట్టాయి. నెడ్‌క్యాప్ సంస్థ క్వాలిటీ ఈ విధంగా ఉన్నప్పుడు సోలార్ విద్యుత్‌ను పాపులర్ చేయాలంటే నెడ్‌క్యాప్ సంస్థను రీవ్యాంప్ చేయవలసిన అవసరముంది. The real benefit of the subsidy should go to the end user. నెడ్‌క్యాప్ సరఫరా చేసే ఉత్పత్తులు క్వాలిటీ కలిగి మంచి కంపెనీలు సరఫరా చేసే వస్తువులతో సరితూగే విధంగా ఉండాలి. Otherwise, popularizing solar energy through net caps go waste.

శ్రీ కింజరపు అచ్చన్నాయుడు: అధ్యక్షా, ఈ ప్రభుత్వం సాంప్రదాయేతర ఇంధన వనరులకు ప్రాధాన్యతనివ్వడం ఈమధ్య మీరు చూశారు. కొన్ని జిల్లాల్లో సోలార్ ఎనర్జీను ఉపయోగించే పార్కులను కూడా మేము ప్రవేశపెడుతున్నాము. అయితే, నెడ్‌క్యాప్ సంస్థను పునర్వ్యవస్థీకరిస్తున్నారా అని అడిగితే దానికి లేదని సమాధానం చెప్పాము. ఈ ప్రభుత్వం సోలార్ ఎనర్జీకి అధిక ప్రాధాన్యతనివ్వడం జరుగుతుంది. దీనిని ముందుకు తీసుకువెళ్లడానికి ఇప్పటికే సింగిల్ విండో విధానాన్ని కూడా మన రాష్ట్రంలో ఏర్పాటుచేయడం జరిగింది. అదేవిధంగా, మొట్టమొదటిసారిగా ఈ సంవత్సరం మొదటి దశలో రైతులకు 6 వేల సోలార్ వ్యవసాయ పంపుసెట్లను ఇవ్వాలని కూడా ఈరాష్ట్రప్రభుత్వం నిర్ణయించడం జరిగింది. ఒక సోలార్ వ్యవసాయ పంపుసెట్టు కోసం సుమారు రూ. 4.90 లక్షలు ఖర్చవుతుంది. రైతు రూ.55 వేలు మాత్రం చెల్లిస్తే, ఒక సోలార్ వ్యవసాయ పంపుసెట్టును రైతుకు ఇవ్వడం జరుగుతుంది. మొదటిదశలో ఈ కార్యక్రమం ద్వారా రైతులకు ప్రయోజనం కలుగుతుందంటే, రాష్ట్రంలో ఉన్న 13 జిల్లాల్లో కూడా ఈ కార్యక్రమాన్ని భారీస్థాయిలో అమలుచేయడం జరుగుతుంది. వారు చెప్పిన విధంగా గతంలో సోలార్ ఎనర్జీ విషయంలో చాలా సమస్యలు, ఇబ్బందులు కూడా వచ్చాయి. వాటన్నింటినీ సరిచేసుకుని, స్టాండర్డ్ కంపెనీలు ఏవైతే ఉన్నాయో, ఆ కంపెనీలను పిలిచి, ఏ విధంగా అయితే రైతులకు మేలు

కలుగుతుందో ఆ విధంగా ఈ కార్యక్రమాన్ని అమలుచేయడం జరుగుతుంది. గౌరవసభ్యులు ఎటువంటి సూచనలు, సలహాలు ఇచ్చినా వాటిని కూడా తీసుకుని పూర్తిస్థాయిలో ఈ సాంప్రదాయేతర ఇంధనాన్ని అభివృద్ధి చేయడానికి ఈ రాష్ట్రప్రభుత్వం అన్నివిధాలా ప్రయత్నిస్తుందని తమరిద్వారా గౌరవసభ్యులకు తెలియజేస్తున్నాను.

శ్రీ ఆర్.రెడ్డపరెడ్డి: అధ్యక్షా, రైతులకు సోలార్ వ్యవసాయ పంపుసెట్లను నెడ్‌క్యాప్ సంస్థ ద్వారా ఇస్తారా లేక ప్రభుత్వం డైరక్టుగా అందజేస్తుందా లేక ఏ ఏజెన్సీ ద్వారా వాటిని ఇస్తారో తెలియజేయవలసిందిగా తమరిద్వారా నేను గౌరవ మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ కింజరపు అచ్చన్నాయుడు: అధ్యక్షా, ఇప్పటికే సోలార్ వ్యవసాయ పంపుసెట్లను సరఫరా చేయాలని నెడ్‌క్యాప్ సంస్థకు ఆదేశాలను ఇవ్వడం జరిగింది. ఏజిల్లాకు ఎన్ని పంపుసెట్లు ఇవ్వాలని కూడా ప్రభుత్వం నిర్ణయించడం జరిగింది. నెడ్‌క్యాప్ సంస్థ ముందుగా సోలార్ ఎనర్జీ విషయంలో రైతులను మోటివేట్ చేయవలసిన అవసరముంది. ఎందుకంటే, చాలామంది సోలార్ ఎనర్జీ అంటే ముందుకు రావడంలేదు. ప్రచార కార్యక్రమాలు నిర్వహించి సోలార్ ఎనర్జీ వల్ల రైతాంగానికి ఎటువంటి మేలు జరుగుతుందో, ప్రభుత్వానికి ఎటువంటి మేలు జరుగుతుందో కూడా మేము చెబుతున్నాము. నెడ్‌క్యాప్ సంస్థ ద్వారా సోలార్ వ్యవసాయ పంపుసెట్లను సరఫరా చేయడం జరుగుతుందని నేను తమరిద్వారా గౌరవసభ్యులకు తెలియజేస్తున్నాను.

శ్రీ ఆర్.రెడ్డపరెడ్డి: అధ్యక్షా, నెడ్‌క్యాప్ సంస్థ ద్వారా కొనాలంటే రైతులు భయపడుతున్నారు. క్వాలిటీ లేదు, సబ్సిడీ ప్రయోజనం కూడా లేదు. ఆ సంస్థను అభివృద్ధిచేసే అవసరం కూడా ఉంది. నెడ్‌క్యాప్ సంస్థపై నమ్మకాన్ని ఏవిధంగా పెంచుతారో తెలియజేయవలసిందిగా తమరిద్వారా నేను మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ కింజరపు అచ్చన్నాయుడు: అధ్యక్షా, నెడ్‌క్యాప్ సంస్థ మన రాష్ట్రంలో ఉన్నప్పటికీ ఆ సంస్థ కార్యకలాపాలు చాలా తక్కువగా ఉన్నాయి. సోలార్ ఎనర్జీ వాడకం మన రాష్ట్రంలో చాలా తక్కువగా ఉండడం వల్ల నెడ్‌క్యాప్ సంస్థ యొక్క అవసరం గతంలో చాలా తక్కువగా ఉండేది. గోబర్‌గ్యాస్ కోసం మాత్రమే మనం నెడ్‌క్యాప్ సంస్థను గతంలో ఉపయోగించుకునేవాళ్లం. ఈనాడు రాష్ట్రంలో సోలార్ ఎనర్జీని భారీస్థాయిలో ప్రోత్సహిస్తున్నాము కాబట్టి ఇప్పుడున్నటువంటి వ్యవస్థ సరిపోదు. ఒక్కొక్క జిల్లాలో 10 వేల మెగావాట్ల విద్యుత్‌ను కూడా తీసుకోవాలనే ఆలోచనతో ఉన్నప్పుడు ఈ వ్యవస్థను పునర్వ్యవస్థీకరించవలసిన అవసరముంది. దీనిపై ప్రభుత్వం తప్పకుండా అన్ని రకాలుగా ఆలోచన చేసి తగిన చర్యలు తీసుకుంటుంది. రాష్ట్రంలో సుమారుగా 1600 మెగావాట్ల విద్యుత్‌ను నెడ్‌క్యాప్ సంస్థ సరఫరాచేసే సోలార్ వ్యవసాయ పంపుసెట్ల ద్వారా తీసుకోవాలని ప్రయత్నం చేస్తున్నాము. ఈ కార్యక్రమాన్ని తప్పకుండా ముందుకు తీసుకెళ్లడానికి ప్రయత్నిస్తామని తమరిద్వారా గౌరవసభ్యులకు తెలియజేస్తున్నాను.

ఉ.10.50

## పంచాయతీ రోడ్లకు మరమ్మతులు

ప్రశ్న నెం. 8026 (25)

శ్రీమతి నన్నపనేని రాజకుమారి, ఎం.ఎల్.సి.

గౌరవనీయులైన పంచాయతీరాజ్ శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా?

అ) రాష్ట్రంలోని వివిధ గ్రామాలలో పంచాయతీరోడ్లు తీవ్రంగా దెబ్బతిన్నాయన్న విషయం వాస్తవమేనా?

ఆ) వాటికి మరమ్మతు చేయడానికి తీసుకున్న చర్యలేమిటి?

ఇ) వాటి మరమ్మతుల కోసం ఆర్థిక సహాయాన్ని పొందడానికి కేంద్ర ప్రభుత్వానికి ఏవైనా ప్రతిపాదనలను పంపడమయిందా?

గౌరవనీయులైన పంచాయతీరాజ్, గ్రామీణ నీటి సరఫరా శాఖ మంత్రి (శ్రీ సి.హెచ్. అయ్యన్నపాత్రుడు):

అ) అవునండీ.

ఆ) గ్రామీణ రోడ్ల నిర్వహణ (ఎంఆర్ఆర్) కోసం ఉద్దేశించిన రాష్ట్ర ప్రభుత్వ గ్రాంటు క్రింద బడ్జెట్‌లో కేటాయింపు ప్రకారం ప్రతి సంవత్సరం రోడ్లకు మరమ్మతులు, నియతకాలిక నిర్వహణను చేపట్టడమవుతున్నది. 2011-12 నుండి 13వ ఆర్థిక సంఘ గ్రాంటు క్రింద ఈ రోడ్లను కూడా నిర్వహించడమవుతున్నది. ఇది కేంద్ర ప్రభుత్వ 5 సంవత్సరాల కార్యక్రమం.

ఇ) అవునండీ. సాధారణ నిర్వహణ, నియతకాలిక నిర్వహణ, ప్రత్యేక నిర్వహణను చేపట్టడానికి ప్రతి సంవత్సరానికి అవసరమైన మేరకు అంచనా వేసిన రూ.1050.00 కోట్ల మొత్తాన్ని 14వ ఆర్థిక సంఘం గ్రాంటు క్రింద మంజూరు చేయవలసిందిగా కేంద్ర ప్రభుత్వాన్ని కోరడమయింది.

శ్రీమతి నన్నపనేని రాజకుమారిః అధ్యక్షా, ఆంధ్రప్రదేశ్‌లో గత పది సంవత్సరాల నుండి ఉన్న రహదారుల పరిస్థితి అందరికీ తెలిసిందే. కొత్త రహదార్లు వేయకపోగా, కనీసం రిపేర్లు కూడా చేయలేదు. కాంట్రాక్టర్లు కొన్ని సంవత్సరాలపాటు మెయింటెనెన్స్ చేయాల్సి ఉంటుంది. కానీ వారు అడ్రస్‌లేకుండా పోయిన సంగతి ఒకసారి మంత్రిగారి దృష్టికి తీసుకువస్తున్నాను. ప్రభుత్వం ఏర్పడిన తరువాత పంచాయతీరాజ్ శాఖామాత్యులైన అయ్యన్నపాత్రుడుగారు చాలా జిల్లాలకు వచ్చారు. కొన్ని రహదార్లు నిర్మాణం చేయడం జరిగింది. వారు చాలా బాగా చేస్తున్నారు. అయితే త్వరితగతిన మనం ఇంకా ఎక్కువగా చేయాల్సిన అవసరముందని మంత్రిగారి దృష్టికి రావడం కోసమే నేను ఈ ప్రశ్న వేశాను. ఎందుకంటే గ్రామీణప్రాంతాల్లో పంచాయతీరాజ్, జిల్లా పరిషత్తు రహదార్లన్నీ కూడా ఎంతగానో దెబ్బతిన్నాయి. ఆ రహదార్లమీద ప్రయాణిస్తే ఒళ్ళు హూనమవుతుంది. రహదార్లు బాగలేవుకాబట్టి బస్సులు నడపకపోవడం వల్ల గ్రామాలకు ఉపాధ్యాయులు వెళ్ళడంలేదు. ఉపాధ్యాయులు వెళ్ళడంలేదు కాబట్టి పిల్లల విద్యకు ఇబ్బంది అవుతోంది. అంతేగాకుండా సరైన రహదార్లు, బస్సులు లేనందువల్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో వైద్యులు, సిబ్బంది హాజరవడంలేదు. గత పది సంవత్సరాల నుంచి జరుగుతున్న ఇబ్బంది ఈ ప్రభుత్వంలో జరగకుండా త్వరితగతిన అన్ని రహదార్లు కూడా పూర్తి చేయాల్సిన అవసరముందని మీద్వారా మంత్రిగారి దృష్టికి తీసుకువస్తూ వాటిని త్వరగా పూర్తిచేయమని విజ్ఞప్తి చేస్తున్నాను.

శ్రీ బి.చెంగల్‌రాయుడు ః అధ్యక్షా, 13వ ఆర్థికసంఘ గ్రాంటు క్రింద రహదార్ల మెయింటెనెన్స్ డబ్బులు మంజూరు చేశారు. అయితే టెండర్లదశకు వచ్చిన తరువాత రద్దు చేశారు. పోడూరు నియోజకవర్గ పరిధిలో కూడా ఆరు రహదార్లను ఆ విధంగానే రద్దు చేయడం జరిగింది. మొదటి ఫేజ్‌లో, రెండవ ఫేజ్‌లో పి.యం.జి.యస్.వై పథకం ద్వారా వేసినటువంటి రహదార్లకు పది సంవత్సరాల ముందు

మెయింటెనెన్స్ క్రింద గ్రాంట్లు విడుదల చేశారు. అయితే ఇప్పుడు అవన్నీ రద్దు చేసేశారు. వాటిని రద్దు చేయడానికి గల కారణమేదైనా ఉంటే మీద్వారా సభ దృష్టికి తీసుకురాగలరు. రాష్ట్రం మొత్తంమీద అన్ని జిల్లాలలోని రహదార్లను రద్దు చేశారు. పోడూరు నియోజకవర్గంలో ఆరు రహదార్లను రద్దుచేశారు.

శ్రీ సి.హెచ్.అయ్యన్నపాత్రుడు : అధ్యక్షా, శ్రీమతి నన్నపనేని రాజకుమారిగారు వేసిన ప్రశ్న వాస్తవమే. కారణమేమిటంటే మన రాష్ట్రంలో 76895 కి.మీ రహదార్లు పంచాయతీరాజ్ కంట్రోల్‌లో ఉన్నాయి. తారు, బి.టి రహదార్లు 23345 కి.మీ, మెటల్‌రహదార్లు 10420 కిమీ, గ్రావెల్ రహదార్లు 19636 కి.మీ, మట్టి రహదార్లు 23494 కి.మీ పంచాయతీరాజ్ కంట్రోల్‌లో ఉన్నాయి. అయితే ఈ రహదార్లన్నింటికీ చాలా భారీ ఎత్తున నిధులు అవసరమవుతాయి. అయితే మన రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని దృష్టిలో పెట్టుకుని ఈ రహదార్లను మెయింటెయిన్ చేయడం కోసం కేంద్ర ప్రభుత్వ సహకారం కోరడం జరిగింది. ప్రతి సంవత్సరం సుమారు రూ.1100 కోట్లు మనకు అవసరముందని 14వ ఆర్థిక సంఘాన్ని అభ్యర్థించడం జరిగింది. ఇది అయిదు సంవత్సరాల పథకం. ప్రతి సంవత్సరం కూడా రూ.1100 కోట్లు వస్తే ఈ రహదార్లను మెయింటెయిన్ చేయాలనే ఆలోచనతో ఉన్నాం. దానికి కేంద్ర ప్రభుత్వం కూడా సుముఖంగా ముందుకు రావడం జరిగింది. వారు నిధులిస్తే వాటితోబాటు, రాష్ట్రప్రభుత్వ నిధులను కూడా కలిపి ఈ రహదార్లను మెయింటెయిన్ చేయడానికి సిద్ధంగా ఉన్నాము.

సభ్యులు శ్రీ బి.చెంగల్‌రాయుడుగారు చెప్పిన దానిలో కూడా వాస్తవముంది. కారణమేమంటే శ్రీ ఎన్. కిరణ్‌కుమార్‌రెడ్డిగారి ప్రభుత్వంలో రూ.1000 కోట్లు బడ్జెట్ ఉంటే రూ.600 కోట్లు రహదార్లకొరకు మంజూరు చేశారు. అంటే బడ్జెట్‌ను దృష్టిలో పెట్టుకుని అవసరమైతే ఒకటిన్నర శాతం అధిక మొత్తాన్ని ఇవ్వచ్చు. బడ్జెట్ లేకుండా ఆరు శాతం నిధులివ్వడం జరిగింది. మేము వచ్చిన తరువాత రెవ్యూ చేసుకుని బడ్జెట్ దృష్టిలో పెట్టుకుని మొదలుపెట్టని పనులన్నింటినీ రద్దు చేయడం జరిగింది.

## రక్షిత త్రాగు నీటి సరఫరా

ప్రశ్న నెం. 7999 (26)

శ్రీమతి నన్నపనేని రాజకుమారి, ఎం.ఎల్.సి.

గౌరవనీయులైన పంచాయతీరాజ్ శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా?

అ) రాష్ట్రంలోని గ్రామాలకు రక్షిత త్రాగునీటి సరఫరా కోసం కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖకు ఏదైనా ప్రతిపాదన పంపారా?

ఆ) అయితే వాటి వివరాలు ఏమిటి?

గౌరవనీయులైన పంచాయతీరాజ్, గ్రామీణ నీటి సరఫరా శాఖ మంత్రి (శ్రీ సి.హెచ్. అయ్యన్నపాత్రుడు):

అ) అవునండీ.

ఆ) నీటి పరిమాణం తక్కువగా ఉన్న, నాణ్యత లోపించిన, కొరత ఉన్న దాదాపు 4750 జనావాసాలకు వర్తింపచేయడానికి 14వ ఆర్థిక సంఘం క్రింద రూ.2600 కోట్ల మొత్తానికి ప్రతిపాదనలు సమర్పించడమయింది. ఈ జనావాసాలు చాలావరకు గిరిజన ప్రాంతాలలో భూగర్భ జలాలు అధికంగా వినియోగించే మండలాలలో విస్తరించి ఉన్నాయి. కీలక, పాక్షిక కీలక మండలాల్లో అధికంగా నీటిని వెలికితీయడమయింది.

శ్రీమతి నన్నపనేని రాజకుమారిః అధ్యక్షా, ఆంధ్రప్రదేశ్‌లో ఏదో ఒక నియోజవర్గానికో, ఒక గ్రామానికో, లేకపోతే మా సొంత ఊరికో కాదు. ఆంధ్రప్రదేశ్ మొత్తం మీద ఉన్నటువంటి పరిస్థితి ఇది. గతంలో ఒక మేజర్ పంచాయతీ క్రింద నాలుగైదు చిన్న చిన్న గ్రామాలు కూడా కలిసే ఉండేవి. ఒక చిన్న పంచాయతీ గ్రామంలో రెండు, మూడు ఊర్లు కలిపి ఒకే చెరువు, దాని నుండి ట్యాంకులు కట్టి మంచినీటిని సరఫరా చేయడం జరిగేది. 15, 20, 30 సంవత్సరాల కిందటి సంగతి ఇది. జనాభా పెరిగి, గ్రామీణ ప్రాంతాలలో నివాసాలు పెరిగి గ్రామం పెద్దదైనప్పటికీ కూడా ఇంకొక గ్రామం నుంచి ఈ గ్రామానికి నీటిని సరఫరా చేయడం జరుగుతోంది. ఆ నీళ్ళు చాలడంలేదు. ఇప్పుడు ఒక నెల నుంచి వేసవికాలం వచ్చేసింది. అసలు వర్షాలే లేవు. ఇప్పుడు కొన్ని ప్రాంతాల్లో విపరీతమైన ఎండలు. మొత్తం చెరువులన్నీ కూడా ఎండిపోయినాయి. మంత్రిగారు ఒక్క జిల్లాకే పరిమితం కాకుండా అన్ని జిల్లాలకు వెళ్తున్నారనేది మేము గమనించాము. అది చాలా సంతోషం. ప్రతి గ్రామంలోనూ త్రాగునీటికోసం యుద్ధ ప్రాతిపదికన ట్యాంకులు ఏర్పాటుచేయాల్సిన పరిస్థితి ఉందని మంత్రిగారి దృష్టికి తీసుకువస్తున్నాను. దీనికోసం పంచాయతీ నుండి కొంత డబ్బు, మిగిలింది ప్రభుత్వం అందచేసే విధంగా ఏమైనా ప్రోత్సాహకర పరిస్థితులున్నాయా? ఇకపోతే ఒక గ్రామంలోనే ఈ ట్యాంకులన్నింటినీ పెట్టి అక్కడ్నుంచి పంపిణీ చేసే విధానంలో మంచినీరు చాలడంలేదు కాబట్టి ఏ గ్రామానికి ఆ గ్రామం నీటి ట్యాంకులు కట్టించే పరిస్థితి ఏదైనా ఉందా?

గ్రామాలలోని చెఱువులన్నీ కూడా వర్షాలు లేకపోవడంతో ఎండిపోయాయి. ఇప్పుడు నీళ్ళు ఎట్లాగూ లేవు. ఈ వేసవి కాలంలో ఆ చెరువులన్నీ కూడా తుంగతోను, తూటాకుతోను నిండిపోయి ఉంది. అదంతా తీసేసి ఆ చెరువులను కనుక త్రవ్వినట్లయితే త్రాగు నీటి సరఫరాకు ఉపయోగపడ్తాయి. ఎండాకాలం వస్తుంది కాబట్టి త్రాగునీటి సమస్య ఎక్కువ. పంచాయతీరాజ్ మంత్రిగారు దయచేసి మీరు కానీ, మీ అధికారులతో కానీ, లేక స్థానికంగా ఉన్నటువంటి శాసనసభ్యుల సహకారంతోకానీ, జన్మభూమి కార్యక్రమాల్లో కానీ చెరువులన్నీ కూడా త్రవ్వించి మంచినీటి సరఫరాను వెంటనే ఏర్పాటు చేయాల్సిన అవసరముంది. దానికేమైనా ఆలోచన ఉందా? ఎంత మీరు కేటాయించారు? ఎప్పటిలోగా పూర్తిచేస్తారు? దయచేసి వివరించాల్సిందిగా మీద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ అంగర రామమోహన్ః నాన్–సి.ఆర్.ఎఫ్‌లో ప్రతి జిల్లాలోనూ పనులు చేయించారు. రెండు సంవత్సరాలైనా ఆ బిల్లులు చెల్లించలేదు. ఆ బిల్లులు త్వరగా చెల్లించడానికి మంత్రిగారు చర్యలు తీసుకోవాలి.

శ్రీ బి.చెంగల్‌రాయుడు : సి.డి.పిలో ఫండ్స్ కూడా తెలియజేయండి.

శ్రీ అంగర రామమోహన్ః సి.డి.పి ఫండ్స్ త్వరలోనే విడుదల అవుతాయని నిన్న ఆర్థికశాఖా మంత్రిగారు చెప్పారు.

డా. ఎం.గేయానంద్ : అనంతపురంలో మొన్న జిల్లా పరిషత్ సమావేశం జరిగితే మొత్తమంతా త్రాగునీటి గురించే చర్చ. అది దాదాపు రాష్ట్రంలో ఎన్ని గ్రామాలకైతే నీళ్ళు సరఫరా చేస్తున్నారో దాంట్లో సగం అనంతపురం జిల్లాలో చేస్తున్నారు. మా అనంతపురం జిల్లాకు 20కోట్ల నుండి 25కోట్ల రూపాయల వరకు మంచినీటి సరఫరాకు వెంటనే కావాలని మా జిల్లా పరిపాలకులు అడగడం జరిగింది. కాబట్టి దయచేసి మంత్రిగారు ఆ నిధులను ఎప్పుడు విడుదల చేస్తారో చెప్పాల్సిందిగా కోరుతున్నాను.

ఉ. 11.00

శ్రీ పీరుకట్ల విశ్వ ప్రసాదరావు ః (స్థానికసంస్థల నియోజక వర్గం – శ్రీకాకుళం) అధ్యక్షా, గతంలో త్రాగునీటి కోసం ఓవర్ హెడ్ ట్యాంకుల నిర్మాణానికి గ్రామ పంచాయితీలకు అనుమతి ఇచ్చారు. మొదటి విడతగా బోర్లు వేశారు. బోర్లు వేశారు కానీ, ఓవర్ హెడ్ ట్యాంక్స్ నిర్మాణానికి నిధులు మంజూరు కాక పనులన్నీ ఆగిపోయాయి. త్రాగునీటి సమస్య ఏర్పడుతోంది కాబట్టి దయచేసి నిధులు మంజూరు చేయాల్సిందిగా కోరుతున్నాను.

శ్రీమతి టి. రత్నాబాయి ః (Nominated by Governor) అధ్యక్షా, గిరిజన ప్రాంతాలలో త్రాగునీటి విషయంలో చాలా ఇబ్బందిగా ఉంది. మంత్రిగారు స్పెషల్ డ్రైవ్ చేసి, గిరిజన ప్రాంతాలకు మంచినీటిని ఇవ్వాలని కోరుతున్నాను.

శ్రీ సిహెచ్. అయ్యన్నపాత్రుడుః అధ్యక్షా, ప్రస్తుతం మనం మార్చి నెలలో ఉన్నాము. ఏప్రిల్, మే, జూన్ ఈ మూడు నెలల్లో చాలా విపరీతమైనటువంటి త్రాగునీటి సమస్య వస్తుంది. ఈ విషయాలన్నీ కూడా గౌరవ సభ్యులకు తెలుసు. సభలో మాట్లాడాలి కాబట్టి మాట్లాడుతున్నారు కానీ........

డా. ఎం. గేయానంద్ ః అధ్యక్షా, నేను దీనిని వ్యతిరేకిస్తున్నాను.

శ్రీ సిహెచ్. అయ్యన్నపాత్రుడుః నేను వేరే ఉద్దేశంతో మాట్లాడడం లేదు. అధ్యక్షా, చిత్తూరు, అనంతపురం, ప్రకాశం, కడప జిల్లాలలో ఒక బోరును వేయాలంటే దాదాపు 1500 అడుగులు వేస్తేనే కానీ నీళ్లు వచ్చే పరిస్థితి లేదు. భూగర్భ జలాలను అభివృద్ధి చేసుకోవాలనే ఆలోచన గత ప్రభుత్వాలకు లేకపోవడమే ఇటువంటి పరిస్థితులు రావడానికి కారణమయ్యాయి. నీళ్లు ఇవ్వాలంటే ఎక్కడి నుండి తీసుకురావాలో తెలియని పరిస్థితి. అందుచేత నీళ్లు సరఫరా చేయడం కోసం, ఈ నాలుగు నెలలు నీటి సమస్య లేకుండా చేయడానికి రూ.120 కోట్లు కేటాయించడం జరిగింది. ఇప్పటికే రూ.40కోట్లు విడుదల చేయడం జరిగింది. త్రాగునీటి సమస్య ఎక్కువగా ఉన్న ప్రాంతాలకు ఈ నిధులు కేటాయించడం జరిగింది. కేవలం నీటిని రవాణా చేయడం కోసం రూ.94 కోట్లు కేటాయించడం జరిగింది. ప్రభుత్వ బోర్లు పనిచేయని పరిస్థితులలో ప్రైవేటు బోర్లను అద్దెకు తీసుకుని ఈ నాలుగు మాసాలు నీటి సమస్య లేకుండా చేయడానికి ప్రయత్నిస్తున్నాము. గౌరవసభ్యులను కోరేదేమంటే మీ ప్రాంతాలలో ప్రభుత్వ బోర్లు పనిచేయకపోతే ప్రైవేటు బోర్లని అద్దెకు తీసుకుని నీటి సమస్య లేకుండా చేయడానికి మీ సహాయ సహకారాలు అందించండి. చిత్తూరు జిల్లాను తీసుకుంటే మొన్నటి వరకూ ప్రతి ఒక్కరికి సుమారు 20 లీటర్ల నీటిని సరఫరా చేసేవాళ్లం. మొన్న నేను, ముఖ్యమంత్రిగారు చిత్తూరు ప్రాంతాన్ని సందర్శించినప్పుడు మీరు కేవలం 20 లీటర్ల నీటిని ఇస్తున్నారు, అవి త్రాగడానికే సరిపోతోంది, మరి మిగతా అవసరాలకు ఎలా చేయాలని అడిగితే ఇప్పుడు ప్రస్తుతం ప్రతి ఒక్కరికీ 40 లీటర్ల నీటిని ఇవ్వడానికి నిర్ణయం తీసుకోవడం జరిగింది. అందుకు ప్రైవేటు బోర్లు ఎక్కడెక్కడున్నాయో, ఎలా ఉన్నాయో తెలుసుకోవడానికి ప్రయత్నం చేస్తున్నాము. రెండవది, గత ప్రభుత్వాన్ని నేను విమర్శించడం లేదు, గతంలో నీళ్ల వనరులు లేకుండా కొన్ని ప్రాంతాలలో ఓవర్ హెడ్ ట్యాంకుల నిర్మాణం కోసం రూ.14కోట్లు ఖర్చుపెట్టారు. ఈ విధంగా కొన్ని తప్పిదాలు జరిగాయి. నేను వచ్చిన తరువాత ఇవన్నీ రెవ్యూ చేసుకుని రాష్ట్రంలో 3,409 పనులు టేకప్ చేశాము. ఈ పనులన్నింటిని పూర్తి చేయడానికి తగినన్ని నిధులు లేక పై పనులను విభజించుకుని, మార్చి నెల నాటికి 1,200 పనులు పూర్తి చేయాలని, జూన్ మాసానికల్లా మిగిలిన పనులు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావడానికి ప్రయత్నం చేస్తున్నాము. ఈ పనులన్నీ వీలైనంత త్వరగా అమలు చేస్తాము. దానికి కావాల్సిన నిధులను 14th Finance Commissionలో కేటాయించాము. అదేవిధంగా పంచాయితీలకు 13th Finance Commission లో కేంద్రప్రభుత్వం

కేటాయించిన నిధులకు మొదటి ప్రాధాన్యత త్రాగునీటికి ఇవ్వాలని ఆదేశాలు ఇవ్వడం జరిగింది. ఈ విషయాలకు సంబంధించి వారానికి ఒకసారి రెవ్యూ చేయడం జరుగుతోంది. ఈ వేసవి కాలంలో త్రాగునీటి సమస్య లేకుండా చేయడానికి ప్రయత్నిస్తాము.

శ్రీమతి నన్నపనేని రాజకుమారి : అధ్యక్షా, మంత్రిగారు చెరువుల గురించి చెప్పలేదు.

శ్రీ సిహెచ్. అయ్యన్నపాత్రుడు: అధ్యక్షా, గౌరవసభ్యులు శ్రీమతి నన్నపనేని రాజకుమారి గారు చెరువుల గురించి అడిగారు, ఇప్పటికే మేము "నీరు-చెట్టు" పథకం ప్రారంభించాము. ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశం భూగర్భ జలాలను పెంచాలి, ఎక్కడ వర్షం పడ్డా, ఆ నీటిని అదే ప్రాంతంలో భూగర్భంలోనే నిల్వ ఉంచే విధంగా చూస్తున్నాము. ఈ కార్యక్రమాన్ని ఐదు శాఖలకు కేటాయించడం జరిగింది. ఇది ఐదు సంవత్సరాల కార్యక్రమం. ఈ ఐదు సంవత్సరాలలో రూ.27వేల కోట్లు ఖర్చుపెట్టడానికి నిర్ణయించుకున్నాము. దానిలో మా శాఖ నుండి కూడా రూ.15వేల కోట్లు ఖర్చుపెట్టడానికి నిర్ణయించుకున్నాము. తప్పనిసరిగా ఈ కార్యక్రమం విజయవంతం అవుతుంది. శ్రీమతి టి. రత్నాబాయి గారు గిరిజన ప్రాంతాల గురించి అడిగారు. గిరిజన ప్రాంతాలలో కొండల మీద పడిన నీళ్లను గ్రావిటీ ద్వారా తీసుకురావడానికి రూ.10.5కోట్లు కేటాయించాము.

## ఆంధ్రప్రదేశ్ గృహ నిర్మాణ సంస్థ

ప్రశ్ననెం. 7966(27)

శ్రీమతి పి. శమంతకమణి, ఎం.ఎల్.సి.

గౌరవనీయులైన గ్రామీణాభివృద్ధి, గృహనిర్మాణ, పారిశుద్ధ్యం శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా?

అ) గత 5 సంవత్సరాలలో ఆంధ్రప్రదేశ్ గృహనిర్మాణ సంస్థ ద్వారా మంజూరు చేసిన నూతన గృహాల సంఖ్య ?

ఆ) గృహాల నిర్మాణం పూర్తి చేయడమయిందా ?

ఇ) అయితే, పూర్తయిన గృహాలలో నివసిస్తున్న కుటుంబాల సంఖ్య ఎంత ?

గౌరవనీయులైన గ్రామీణాభివృద్ధి, గృహనిర్మాణ, పారిశుధ్యశాఖ మంత్రి (శ్రీమతి కిమిడి మృణాళిని):

అ) గత 5 సంవత్సరాలలో 6,19,419 గృహాలను మంజూరు చేయడమయింది.

ఆ) 4,53,214 గృహాలను పూర్తి చేయడమయింది. 1,66,735 గృహాలు పురోగతిలో ఉన్నాయి.

ఇ) 4,35,224 గృహాలలో నివాసముంటున్నారు.

శ్రీమతి పమిడి శమంతకమణి: అధ్యక్షా, గృహాలు మంజూరు చేసిన విషయంలో ఎటువంటి అసత్యం లేదు. కానీ ఒక కుటుంబంలో ఎంతమంది సభ్యులున్నారో అంతమందీ సభ్యుల పేరిట ఇళ్లు తీసుకోవడం జరిగింది. ఒక్కొక్క కుటుంబానికి 6 నుండి 10 ఇళ్ల వరకూ కూడా ఉన్నాయి. అధికారులను అదిరించో, బెదిరించో పనులు చేయించుకోవడం జరిగింది. కానీ ఆ ఇళ్లు పూర్తి చేయడంలో చాలా అవినీతి చోటు చేసుకుంది. 10 ఇళ్లు మంజూరు చేయించుకుని, దానిలో 2 ఇళ్లు పూర్తి చేసి, 4 ఇళ్లకు బిల్లులు చేశారు. ఉదాహరణకు గత ఐదు సంవత్సరాలలో అనంతపురం జిల్లాలో కేవలం 56,818ఇళ్లు మాత్రమే

మంజూరు చేశారు. కేవలం 31,657 ఇళ్ళకు మాత్రమే నగదు చెల్లించడం జరిగింది. అందులో పూర్తి చేసిన ఇళ్లు 17,915. నివాసం ఉంటున్నది 14,080. ఎస్.సి, ఎస్.టిలకు కేవలం 14,255 కేటాయించారు. దానిలో పూర్తయినవి 4,596. కానీ బిల్లులేమో 8,851ఇళ్లకు ఇవ్వడం జరిగింది. మరి ఈ రకంగా జరిగిన దానిలో అవినీతి అక్రమాలు చాలా ఉన్నాయి. దానిగురించి ఉద్యోగస్తుల మీద ఈ రోజు అనంతపురం జిల్లాలో క్రమశిక్షణా చర్యలు బనాయించింది 26మంది మీద అయితే, ఆరోపణలు ఎదుర్కొంది 62మంది, సస్పెండ్ అయ్యింది 47 మంది. చిన్న చిన్న ఉద్యోగాలు చేసుకుంటున్న వారు 15 మంది మీద చర్య తీసుకోవడం జరిగింది. ఈవిషయంలో ఉద్యోగస్తులు బలయ్యారు కాబట్టి, ఒక హౌస్ కమిటీ వేసి, గత 5 సంవత్సరాలలో జరిగిన అవినీతి అక్రమాలను వెలికి తీయమని మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీమతి కిమిడి మృణాళిని : అధ్యక్షా, గౌరవ సభ్యులు అడిగిన ప్రశ్నకు నేను ఏకీభవిస్తున్నాను. ఎందుకంటే నేను అనంతపురం జిల్లాకు వెళ్లడం జరిగింది. అక్కడ శాసనసభ్యులు, గౌరవసభ్యులందరూ అనంతపురం జిల్లాలో చాలా పెద్దస్థాయిలో అవినీతి అక్రమాలు జరిగాయని వ్యక్తం చేయడం జరిగింది. నియోజకవర్గాల స్థాయిలో కూడా ఎన్ని అక్రమాలు జరిగాయనే సమాచారం కూడా చెప్పడం జరిగింది. ఇవన్నీకూడా ముఖ్యమంత్రిగారి దృష్టిలో ఉన్నాయి. వారు కూడా దీనిమీద మొన్న జరిగిన సమావేశంలో సమగ్రమైన దర్యాప్తు ఏవిధంగా చేయాలని ఆలోచన చేశారు. ప్రస్తుతం జియో ట్యాగింగ్ జరుగుతోంది. అది పూర్తయిన తరువాత జియో ట్యాగింగ్ కిందకు రాకుండా అక్రమాలు జరిగిన ఇళ్లు ఎన్ని ఉన్నాయో, వాటిమీద ఏవిధమైన దర్యాప్తు చేయాలనే దానిమీద సమగ్రమైన ఆలోచన చేస్తున్నారు. దాని ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుంది. ముఖ్యమంత్రిగారు రాష్ట్రస్థాయిలో ఏ విధంగా చేయాలని ఆలోచన చేస్తున్నారు. అందువల్ల ఏవిధంగా చేయాలనేది ప్రభుత్వపరంగా ఆలోచన చేసి నిర్ణయం తీసుకోవడం జరుగుతుంది. హౌస్ కమిటీ విషయం కూడా ముఖ్యమంత్రిగారి దృష్టికి తీసుకువచ్చి నిర్ణయం తీసుకోవడం జరుగుతుంది.

Mr. CHAIRMAN: Question No.7881 (28) is postponed at the request of the Member.

ఉ. 11.10

## మహిళా సంఘాలకు ఋణాలు

ప్రశ్న నెం. 7983 (29)

సర్వశ్రీ మేకాశేషుబాబు, ఆదిరెడ్డి అప్పారావు, డి. వి. సూర్యనారాయణ రాజు ఎం.ఎల్.సి.లు.,

గౌరవనీయులైన గ్రామీణాభివృద్ధి, గృహనిర్మాణ మరియు పారిశుద్ధ్య శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా?

అ) ఇప్పటివరకు ఎన్ని మహిళా సంఘాలకు రూ. 1,00,000/- ల వరకు వడ్డీలేని ఋణాలను మంజూరు చేయడమయింది ?

(ఆ) రూ.1,00,000ల వరకు ఋణాలను, పాత ఋణాలను చెల్లించిన వారికే మంజూరు చేయడమయిందా లేదా పాత ఋణాలను చెల్లించనట్టి వారికి కూడా మంజూరు చేయడమయిందా?

ఇ) ఇందుకు సంబంధించి జిల్లావారి వివరాలు ఏమిటి?

గౌరవనీయులైన గ్రామీణాభివృద్ధి, గృహనిర్మాణ మరియు పారిశుధ్యశాఖ మంత్రి (డా. కిమిడి మృణాళిని):

అ) సొసైటీల నమోదు చట్టం క్రింద నమోదైన మహిళా సంఘాలకు స్వయం సహాయక బృందాల క్రింద ఋణాలను మంజూరు చేయలేదు. మహిళా స్వయం సహాయక బృందాలకు మాత్రమే ఋణాలను మంజూరు చేయడమయింది. 2015, జనవరి వరకు మంజూరు చేసిన రూ. 1,00,000/- ల వరకు వడ్డీలేని ఋణాల మొత్తం సంఖ్య 54,424 గా ఉంది. వారి ఋణాలను తిరిగి చెల్లించిన స్వయం సహాయక బృందాలకు క్రొత్త ఋణాలను మంజూరు చేయడమయింది. నియతకాలికంగా ఉన్నట్టి ప్రస్తుత కాలపరిమితి ఋణాలను కూడా నగదు పరపతి ఋణాలుగా, గడువు మీరిన ఋణాలను చెల్లించని స్వయం సహాయక బృందాలు తాజా ఋణాలు/పరిమితుల మంజూరుకు అర్హులు కావు.

ఆ) రూ.1,00,000/- ల వరకు (01-01-2012 నుండి 31-01-21-015 వరకు) మంజూరు చేసిన జిల్లా వారీ స్వయం సహాయక బృందాల ఋణాల వివరాలను జతపరిచిన అనుబంధంగా సభాసమక్షంలో ఉంచడమయింది. ఆ విధంగా జిల్లాల వారీగా రూ.380 కోట్లను మంజూరు చేయడమయింది.

| జిల్లాపేరు | స్వయం సహాయక బృందాల సంఖ్య | మంజూరు చేసిన మొత్తం |
|---|---|---|
| అనంతపురము | 2611 | 18.98 |
| చిత్తూరు | 3259 | 22.34 |
| తూర్పుగోదావరి | 7395 | 47.04 |
| గుంటూరు | 4762 | 36.12 |
| కడప | 2607 | 19.14 |
| కృష్ణా | 4470 | 30.88 |
| కర్నూలు | 4316 | 31.37 |
| నెల్లూరు | 3376 | 23.27 |
| ప్రకాశం | 4844 | 34.98 |
| శ్రీకాకుళం | 4219 | 31.20 |
| విశాఖపట్టణం | 3654 | 25.69 |
| విజయనగరం | 4078 | 29.23 |
| పశ్చిమ గోదావరి | 4833 | 30.63 |
| మొత్తం | 54424 | 380.87 |

శ్రీ మేకా శేషుబాబు : (స్థానికసంస్థల నియోజక వర్గం – పశ్చిమగోదావరి) అధ్యక్షా, ఈ తెలుగుదేశం ప్రభుత్వం గతంలో డ్వాక్రా ఋణాలను రద్దు చేస్తామని ఆనాడు తమ మానిఫెస్టోలో పెట్టడం కూడా జరిగింది. అందువలన మహిళా సంఘాలు డ్వాక్రా ఋణాలను చెల్లించలేదు. వాళ్లందరూ ఇప్పుడు

defaulters గా మిగిలిపోయారని బ్యాంకుల వారు చెబుతున్నారు. అటువంటి పరిస్థితులలో గతంలో ఫైనాన్స్ కంపెనీలు ఏ రకంగా ఈ డ్వాక్రా గ్రూపులను ఆశ్రయించడం వల్ల అప్పుల ఊబిలో కూరుకుపోయి ఇబ్బందులు పడ్డారో అదే రకమైన పరిస్థితి ఈ రోజు ఉత్పన్నమయిందని తెలియచేస్తున్నాను. మరి ఈ రోజు చూసుకున్నట్లయితే ఈ బ్యాంకుల వారి ఖాతాల్లోఉన్న మొత్తాలను కూడా ఈ రోజు default అయిన గ్రూపుల నుండి జమ చేసుకోవడం జరుగుతుందని తెలియజేస్తున్నాము. ఇప్పటికైనా సరే ఈ ప్రభుత్వం ఇచ్చిన హామీని నిలబెట్టుకొనే విధంగా, డ్వాక్రా సంఘాల ఋణాలను రద్దు చేయాలని ఈ సభ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ ఆదిరెడ్డి అప్పారావు : (శాసనసభ నియోజక వర్గం) అధ్యక్షా, మంత్రిగారి ఇచ్చిన సమాధానం బి) లో ఋణాలను తిరిగి చెల్లించిన స్వయం సహాయక బృందాలకు క్రొత్త ఋణాలను మంజూరు చేయడమయింది, నియతకాలికంగా ఉన్నట్టి ప్రస్తుత కాలపరిమితి ఋణాలను కూడా నగదు పరపతి ఋణాలుగా, గడువు మీరిన ఋణాలను చెల్లించని స్వయం సహాయక బృందాలు తాజా ఋణాలు/పరిమితుల మంజూరుకు అర్హులు కారు అని అన్నారు. వారు ఎందుకు అర్హులు కారు? మీరు ఒక్కసారి తెలుగుదేశం మానిఫెస్టోని పరిశీలిస్తే దానిలో అన్ని మహిళా సంఘాలకు చెందిన ఋణాలను మేము తీరుస్తాము. మీ బంగారమంతా కూడా విడిపించి తీసుకువస్తాము. మీరు ఇంటి దగ్గర ఉంటే చాలని చెప్పిన సంఘటనలు ఎన్నో ఉన్నాయి. ఈ రోజు గడువు మీరిన ఋణాలు చెల్లించకపోవడానికి కారణం ప్రభుత్వమే. కాబట్టి వారు ఋణాలు చెల్లించకపోవడానికి బాధ్యులు ప్రభుత్వం వారు అయి ఉండి కూడా డ్వాక్రా మహిళల మీద నెపం పెట్టడం మంచిది కాదు. ఈ రోజు మహిళా సంఘాలు ఎప్పటికప్పుడు ఋణాలను తీసుకుని వాటిని వాయిదా పద్ధతులలో కట్టుకుంటూ, మరల తిరిగి ఋణం పొందుతూ ఉన్నాయి. ఒక చక్కటి వ్యవస్థగా ఉన్నటువంటి ఈ డ్వాక్రా సంఘాలు, ఈ రోజు ఋణాలు చెల్లించకుండా మారిందంటే దానికి కారణం ఎవరు? ఇచ్చిన మాట నిలబెట్టుకోలేని తెలుగుదేశం ప్రభుత్వమే దీనికి బాధ్యత వహించాలి. దీనికి సంబంధించి ఇచ్చిన ఋణాలను ప్రభుత్వం వారు ఎప్పటికి మాఫీ చేస్తారు? ఇచ్చిన మాట మీద నిలబడతారా? లేదా అనేది తెలియజేయవలసిందిగా మీ ద్వారా కోరుతున్నాను.

డా. కిమిడి మృణాళిని : అధ్యక్షా, క్యాపిటల్ ఇన్‌ఫ్యూజన్ చేయాలనేది ముఖ్యమంత్రిగారి ఆలోచన. ఇచ్చిన మాట నిలబెట్టుకునే ఆచారం కూడా గౌరవనీయ ముఖ్యమంత్రిగారికి ఉంది. అయితే ఈ రోజు ఉన్న ఆర్థిక పరిస్థితి దృష్ట్యా చెప్పిన విధంగా చేయడానికి మేము ఆలోచన చేస్తున్నాము. అదేవిధంగా అనతికాలంలోనే ఈ క్యాపిటల్ ఇన్‌ఫ్యూజన్ చేయాలనే నిర్ణయం తీసుకోబోతున్నారు. బడ్జెట్‌లో ఈ క్యాపిటల్ ఇన్‌ఫ్యూజన్‌కి కావలసిన నిధులు సుమారు 6 నుండి 7 వేల కోట్ల వరకు పెట్టే అవకాశం ఉంది. కాబట్టి మహిళలకు ఇచ్చిన మాటను నిలబెట్టుకునే విధానంలో ప్రభుత్వం ఉంది.

శ్రీ డి.వి. సూర్యనారాయణ రాజు : (స్థానిక సంస్థల నియోజక వర్గం – విశాఖపట్టణం) ప్రభుత్వం వారు అన్ని ఋణాలను మాఫీ చేస్తామని చెప్పారు. మీరు డ్వాక్రా ఋణాలు మాఫీ చేస్తారా? లేకపోతే incentive ఇస్తారా? లీగల్‌గా తెలియజేయవలసిందిగా కోరుతున్నాము.

డా. కిమిడి మృణాళిని : అధ్యక్షా, బడ్జెటు ప్రవేశ పెట్టిన తరువాత గౌరవ సభ్యులు అడిగిన ప్రశ్నకు సమాధానంలో క్లారిటీ వస్తుంది. మా ముఖ్యమంత్రిగారు ఇచ్చిన మాటను తప్పకుండా నిలబెట్టుకుంటారు.

శ్రీ డి.వి. సూర్యనారాయణ రాజు : ఋణాల మాఫీ అని చెప్పడం జరిగింది, అంటే దాని మీద ఆధారపడుతున్నారా? లేకపోతే దానిని ఏమైనా మార్చుకుంటున్నారా?

డా. కిమిడి మృణాళిని : అధ్యక్షా, ముఖ్యమంత్రిగారు ఇంచుమించుగా రూ.6,000కోట్లు డ్వాక్రా మహిళల యొక్క ఋణాలకు ఏవిధంగా వినియోగించాలనే దానిపైన నిర్ణయం తీసుకోబోతున్నారు. 12 వ

తారీఖు బడ్జెటు ప్రవేశపెట్టే దాకా ఆగాలని కోరుతున్నాము. దాని పరంగా ఒక నిర్ణయం తీసుకుంటామని సభ్యులకు తెలియజేస్తున్నాను.

## కొత్త రాష్ట్రానికి భూ సమీకరణ

ప్రశ్న నెం. 7928 (30)

శ్రీ మహ్మద్ జాని, శ్రీమతి రత్నాబాయి ఎం.ఎల్.సి.లు.,

గౌరవనీయులైన పురపాలక పరిపాలన, పట్టణాభివృద్ధి శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా?

అ) ఇప్పటివరకు రాష్ట్ర రాజధాని నిర్మాణం కోసం చేపట్టిన భూసేకరణ వివరాలు, రైతులకు చెల్లించిన నష్టపరిహార వివరాలేమిటి?

ఆ) కౌంటర్ గ్యారంటీలపై కేంద్ర ప్రభుత్వం నుండి పొందిన అనుమతులతోపాటు ఈ విషయంలో వివిధ సంస్థలతో కుదుర్చుకున్న ఒప్పందాల వివరాలేమిటి?

గౌరవనీయులైన పురపాలక పరిపాలన, పట్టణాభివృద్ధిశాఖ మంత్రి (డా. పి. నారాయణ):

అ) భూసేకరణ చట్టం క్రింద ఇప్పటి వరకు ఎటువంటి భూసేకరణ చేపట్టడం లేదు.

ఆ) లేదండీ, ఈ విషయంలో ఎటువంటి ఒప్పందాలను కుదుర్చుకోలేదు.

శ్రీ మహ్మద్ జాని : (శాసనసభ నియోజక వర్గం) అధ్యక్షా, భూసేకరణ చట్టం క్రింద భూమిని సేకరించమని అడగలేదు. కానీ, భూసేకరణ జరిగింది. ఎంత భూమిని సేకరించారు? ఎంత భూమి వృథా అయింది? 30 వేల ఎకరాల భూమిని రైతులనుంచి సేకరించారు. రైతులకు ఎంత మొత్తం చెల్లించారు? రాజధాని నిర్మాణం గురించి ఏ నిర్ణయం తీసుకున్నారు? రాజధాని నిర్మాణం కోసం కేంద్రప్రభుత్వ సహాయం ఎంతమేరకు కావాలన్నదే నేను అడిగిన ప్రశ్న.

డా. పి.నారాయణ : అధ్యక్షా, ల్యాండ్‌పూలింగ్ గురించి అడిగారు. Here, the question is the details of land acquisition taken up for the construction of State Capital till now; the details of compensation paid to the farmers?

ఉ. 11.20

అధ్యక్షా, ల్యాండ్ పూలింగ్ పైన సమాధానం చెబుతాను. ఏదైతే భూమిని రైతులనుంచి సేకరించామో ఆ భూమి 33,810.97 ఎకరాలు, దాంట్లో 28వ తేదికి 32,469.09 ఎకరాలు తీసుకోబడింది. ఇక మిగిలినది 1344.8 ఎకరాలు ఉంది. అయితే అందులో కొంతభూమి నదిలో కలిసి ఉంది. దాన్ని కూడా సర్వే చేయమన్నాము. ఆ సర్వే జరుగుతోంది. ఇవి ఇంతవరకు సేకరించిన 32469.09 ఎకరాల భూమి వివరాలు.

శ్రీ మహ్మద్ జాని : రైతులకు ఋణాలు? రైతులకు ఏమి ఇచ్చారు? వారికి కౌలు డబ్బులు ఇచ్చారా? ఋణాలు ఇచ్చారా?

డా. పి. నారాయణ : అధ్యక్షా, ఇంత వరకు చేసింది వాళ్ల దగ్గర 'Letter of Consent' తీసుకోవడం ఇప్పుడు మొదలు పెట్టాము. వాళ్లకు జరీబ్ కాని భూములైతే ఎకరానికి రూ. 30 వేలు లెక్కన జరీబ్ భూమి అయితే ఎకరానికి రూ. 50 వేలు ఇస్తామని చెప్పాము. రెండు రోజుల క్రితమే ఈ కార్యక్రమాన్ని కూడా మొదలు పెట్టాము. మొన్న సాయంత్రం 104 మందికి, నిన్న 200 మందికి నగదును ఇచ్చాము.

MR. CHAIRMAN: Now, Tea Break for 15 Minutes.

(Then, the House adjourned at 11.21 a.m.)

* * *

ఉ. 11.50

**AFTER TEA BREAK, THE HOUSE RE-ASSEMBLED AT 11:50 A.M.**

**(THE HON'BLE CHAIRMAN IN THE CHAIR)**

* * *

MR. CHAIRMAN : You, try to complete by 1.30 pm, పి. జె. చంద్రశేఖర రావు గారు ఏం చేద్దామంటారు ...

శ్రీ పి. జె. చంద్రశేఖర రావు ః సార్, వర్కింగ్ లంచ్ పెట్టి, తిరిగి సభ జరిపితే బావుంటుంది.

శ్రీ బి. చెంగల్ రాయుడు ః అధ్యక్షా, మధ్యాహ్నం 4.00 గంటలకు సభ జరుగుతుంది కాబట్టి, ఇప్పుడు మధ్యాహ్నం 1.30 గంటకల్లా సభను ముగిద్దాము.

మిస్టర్ ఛైర్మన్ ః మాట్లాడేవారు చాలా మంది ఉన్నారు కాబట్టి, we will meet again at 4.00 p.m. and complete the reply on the Governor's Address by the Government.

**<u>Item No. III</u>**

All the papers listed in the agenda are deemed to have been laid on the Table of the House.

(3) **<u>PAPERS LAID ON THE TABLE OF THE HOUSE:</u>**

1. A copy of the 44th Annual Report of the New & Renewable Energy Development Corporation of Andhra Pradesh Limited for the year ended 31st March, 2013, as required under section 619(4) of the Companies Act, 1956.

2. A copy in each of the 26th and 27th Annual Reports of the Andhra Pradesh Beverages Corporation Limited for the years 2012-2013 and 2013-2014, as required under Section 619(3) of the Companies Act, 1956.

3. A copy of the 44th Annual Report of the Andhra Pradesh State Agro Industries Development Corporation Limited for the year ended 31st March, 2013, as required under Section 619-A(2) of the Companies Act, 1956.

4. A copy of the 53rd Annual Administration Report of the Andhra Pradesh State Road Transport Corporation for the year 2012-2013, as required under Section 35(3) of the Road Transport Corporations Act, 1950.
5. A copy of the Annual Accounts and the Audit Report thereon of the Andhra Pradesh State Road Transport Corporation for the year 2012-2013, as required under Section 33(4) of the Road Transport Corporations Act, 1950.

6. A copy of the 40th Annual Report & Accounts of the Leather Industries Development Corporation of Andhra Pradesh Limited for the year 2012-2013, as required under section 619(3) of the Companies Act, 1956.

Now, I will take up discussion on the Governor's Address.

(4) **<u>గవర్నరు ప్రసంగంపై చర్చ ః</u>**

శ్రీమతి నన్నపనేని రాజకుమారి ః అధ్యక్షా, మూడవ నెల, 7 వతేదీన ఉభయ సభలను ఉద్దేశించి గవర్నరుగారి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపేందుకు, మరియు బలపరచడం కోసం, ఆ ప్రసంగంపైన మాట్లాడే అవకాశం ఇచ్చినందుకు మీకు నా ధన్యవాదాలు. బడ్జెట్‌లో అన్ని విషయాలను పొందుపరచడం జరిగింది. వాస్తవ పరిస్థితులు, జరిగినటువంటి పరిణామాలను కూడా పొందుపరచడం జరిగింది. గవర్నరుగారి ప్రసంగంలో రాష్ట్రవిభజన ఎలా జరిగింది? ఏఏ కార్యక్రమాలు చేయబోతున్నారు, ప్రస్తుతం ఏం చేస్తున్నారు మొదలైన వివరాలను ఆయన ప్రసంగంలో ఇవ్వడం జరిగింది.

అధ్యక్షా, ఎంత మరచిపోదామన్నా మరచిపోని సంఘటనలు కళ్ళ ముందు కదులుతున్నప్పుడు ఎందుకో ఇంకా బాధగా ఉంటోంది. జరిగిపోయిన విషయాన్ని గురించి విచారించేదానికన్నా, జరగబోయే దాని గురించి ఆలోచించాలని పెద్దలు చెప్పారు కనుక ఆ దిశగానే ఈ ప్రభుత్వం ప్రయాణం చేస్తూ, అడుగులు వేస్తోంది. ఎన్నికలు వచ్చినప్పుడు ఏ విధంగా ఎన్నికల ఫలితాలు వచ్చాయో, ప్రజలు ఏ విధంగా తీర్పు ఇచ్చారో అందరికీ తెలుసు. 9 సంవత్సరాల పాటు ముఖ్యమంత్రిగా పనిచేసిన అనుభవం, 10 సంవత్సరాలు ఒక ప్రతిపక్ష నాయకుడిగా పనిచేసిన అనుభవం...

(ఈ దశలో ప్రతిపక్ష సభ్యులు శ్రీ సి. రామచంద్రయ్యగారు సభలోకి వచ్చి, తమ స్థానంలో కూర్చున్నారు.)

MR. CHAIRMAN: Mr. Ramachandraiah Garu what we will do is today we will continue the House upto 1.30 p.m. Again we will meet at 4.00 p.m. since today the listed Agenda is heavy . So that, we can also complete the reply on the Governor's Address by the Government. ఆ సమయంలో మీరు సభలో లేరు కావున సభలో చర్చించి చెపుతున్నాను.

శ్రీ సి. రామచంద్రయ్య ః అలాగే సార్.

శ్రీమతి నన్నపనేని రాజకుమారి ః అధ్యక్షా, విభజన జరిగిన తరువాత తీర్పు ఏ విధంగా వచ్చిందనేది అందరికీ తెలిసిన విషయమే. ఆ తీర్పులో ముఖ్యంగా ఎన్. చంద్రబాబు నాయుడు గారిని ముఖ్యమంత్రిగా చేసిన ఆలోచన, అందరికీ తెలుసు. ఆయన 9 సంవత్సరాలు అధికారంలో ఉన్నప్పుడు చేసిన కార్యక్రమాలు, ఆయన సీనియారిటీని, సిన్సియారిటీని దృష్టిలో పెట్టుకుని, 9 సంవత్సరాలు ప్రతి పక్షనాయకుడిగా ఉండి, ఎన్ని కష్టాలు, ఎన్ని నష్టాలు ఎదురైనా ప్రజల కోసం తపించి, పాద యాత్ర చేసి, ప్రజ లను మెప్పించి, వారిని నొప్పించకుండా, వారి కష్టాలలో పాలు పంచుకుని, రైతులకోసం ఆమరణ నిరా హార దీక్షలు కూడా చేశారు. ఢిల్లీ నుంచి, ఎం.ఎల్.ఎ క్వార్టర్ల నుంచి శ్రీరాంసాగర్ ప్రాజెక్టు వరకు బాబ్లీ దగ్గర నుంచి అనేక విషయాలలో రాయలసీమ ప్రాంతాలలో కూడా ఆయన పగలనక, రాత్రనక, ఎండనక, వాననక శ్రమించిన దానిని ప్రజలు గుర్తించి, ఆయనను ముఖ్యమంత్రిగా చేశారు.

ఉమ్మడి రాష్ట్రానికి ఆయన ముఖ్యమంత్రి కావాలని మేమంతా ఆశించాము. దురదృష్టం ఏమిటంటే, విడిపోయిన రాష్ట్రానికి పోటీ చేయవలసి వచ్చింది. అదృష్టవశాత్తూ ఆ దురదృష్టాన్ని దూరంగా నెట్టేసి, అదృష్టంగా ఆయన ఈ రాష్ట్రానికి ముఖ్యమంత్రి అయిన సంగతి కూడా అందరికీ తెలుసు. అయితే, రాజ ధాని నిర్మాణం గురించి ఆయన ఇంకా ఎక్కడా చెప్పలేదు. ప్రత్యేక ప్రతిపత్తి గురించి ఆనాడు కాంగ్రెస్ పార్టీ ఏ విధమైన నిర్ణయం చేయలేదు. వారు దిగిపోతూ, దిగిపోతూ, ఆంధ్రప్రదేశ్‌కు అన్యాయం చేసిన విషయం జీవితాంతం ఎవరూ మరచిపోలేరు. వారు చేసినటువంటి అన్యాయాన్ని నేనయితే మరణించేంత వరకూ మరచిపోలేను. అయితే, దానికి శిక్ష వారు అనుభవించినప్పటికీ కూడా, ప్రజల తీర్పు వారికి వ్యతిరేకంగా వచ్చినప్పటికీ, అటు కేంద్రంలోనూ, ఇటు రాష్ట్రంలోను పార్టీ అధికారంలోకి రాక, వారు ఏ తప్పిదాలు చేశారో అవన్నీ వారికి అర్థమయ్యే రీతిలో జరిగినప్పటికీ, జరగవలసిన నష్టం అంతా జరిగిపోయింది. ఈరోజున

మనం ఆలోచిస్తే, ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత కేంద్ర ప్రభుత్వంతో సఖ్యతగా ఉండాలని, రాష్ట్రప్రభుత్వం కేంద్రంతో భాగస్వామిగా ఉండాలనే ఉద్దేశ్యంతో, తెలుగుదేశం ప్రభుత్వం అక్కడ, ఇక్కడ కూడా మంత్రులుగా ఉంటూ ఒక అవగాహనతో, ఐక్యతతో మెసలుకుంటున్నాము.

మ. 12.00

ఇటువంటి పరిస్థితుల్లో రాష్ట్రంలో లోటు బడ్జెట్ ఉంది. కొన్ని లోపాలు కూడా ఉన్నాయి. ఆ లోపాలన్నింటినీ సరిచేసుకోవాల్సిన అవసరముంది. నష్టపోయిన దాన్ని భర్తీ చేసుకోవాల్సిన అవసరముంది. మరోవైపు రాజధాని నిర్మాణం చేపట్టాల్సిన అవసరముంది. రాష్ట్ర రాజధాని నిర్మాణం చేపట్టడం కోసం, ప్రభుత్వం వారు ఏవిధంగా ప్రయత్నం చేశారో అందరికీ తెలుసు. రాజధానిని ఎక్కడ నిర్మించాలి, ఏమిటని అనుకున్నప్పుడు సరైనటువంటి ఆలోచనలు గానీ, సూచనలు గానీ ఎవ్వరూ ఇవ్వలేనటువంటి పరిస్థితుల్లో ప్రభుత్వం ఒక కమిటీని వేసి, ఆ కమిటీ ద్వారా కేంద్ర ప్రభుత్వాన్ని సంప్రదిస్తూ, ఎక్కడ రాజధాని నిర్మాణం సాధ్యమౌతుందనేది ఆలోచించారు. మొదట ఒక ప్రాంతంలో రాజధాని పెట్టాలనుకున్నప్పుడు అక్కడన్నీ చౌడు భూములయ్యాయి. మరో ప్రాంతంలో రాజధాని పెట్టాలని భావించినప్పుడు అక్కడ చుక్క నీరు కూడా పడే పరిస్థితి లేదు. నేను ఒక్క విషయం అడుగుతున్నాను. చాలా మంది చాలా రకాల విమర్శలు చేశారు. రాజధానిని అక్కడెందుకు పెడతారు, ఇక్కడెందుకు పెడతారని అన్నారు. కొందరు చెబుతున్నట్లుగా రాజధానిని గుండ్లకమ్మలోనో, వాగుల్లోనో పెట్టలేము. నల్లమల అడవుల్లో భవనాల నిర్మాణం చేయలేము. కొండవీటి కొండల్లోనో, చౌడు భూముల్లోనో రాజధాని నిర్మాణం చేయలేము. అలాంటప్పుడు రాజధానిని ఎక్కడ పెట్టాలి, రాజధాని నిర్మాణానికి తగినంత భూమి ఎక్కడ అందుబాటులో ఉంటుందని అందరూ అనుకున్నప్పుడు, గుంటూరు-కృష్ణా జిల్లాలకు మధ్యలో ఉంటుందని, అలాగే, ఉత్తరాంధ్రకు, రాయలసీమకు సమదూరంలో ఉంటుందని, ప్రయాణ సౌకర్యం మెరుగ్గా ఉండి, విమానాశ్రయానికి, రైల్వే లైన్లకు, రవాణా సౌకర్యాలకు దగ్గరగా ఉంటుందని భావించి చివరికి ' తుళ్లూరు ' ప్రాంతాన్ని రాష్ట్ర ప్రభుత్వం ఎంపిక చేయడం జరిగింది.

అధ్యక్షా, ఈ విధంగా రాజధాని ప్రాంతాన్ని ఎంపిక చేసినప్పుడు కూడా ప్రభుత్వం పైన ఎన్ని విమర్శలు వచ్చాయి? ఈ విమర్శలన్నింటిలో కూడా మొదటి విమర్శ ఏమంటే ' వాస్తు '. ప్రభుత్వాలకు ఈ వాస్తు పిచ్చేమిటని కొందరన్నారు. మనం ఒక ఇంటిని నిర్మాణం చేసేటప్పుడు, అది తూర్పు ముఖంగా ఉండాలా, ఉత్తర ముఖంగా ఉండాలా అన్నది ఆలోచన చేస్తాము. కొన్ని ప్రాంతాల్లో సంపు అని, బోరు అని, బోరుబావి అని పిలుస్తుంటారు. వాస్తు ప్రకారం అది కూడా ఏ మూలన, ఎక్కడ పెట్టాలనేది కూడా జనం ఆలోచన చేస్తారు. వంటగది గానీ, ప్రధానమైన బెడ్రూములు ఎటుండాలనే విషయంలోనూ వాస్తును చూస్తారు. ఇల్లు కట్టుకోవాలంటే ఇంత వాస్తు చూస్తారు. ఇంకా చెప్పాలంటే, వాస్తు విషయాల మీద నమ్మకం లేనివాళ్లు కూడా వాస్తు చూడకుండా ఇంటి నిర్మాణం చేయరు. అదేవిధంగా ఒక ఫ్యాక్టరీ పెట్టినా, ఒక ప్రాజెక్టు కట్టినా అదే విధంగా వాస్తును చూస్తారు. ఈ విధంగా భవన నిర్మాణాల్లో వాస్తును చూస్తున్నప్పుడు, ప్రభుత్వం చూస్తున్న వాస్తును గురించి మనం నిందించాల్సిన అవసరం లేదు. కొంతమందికి వాస్తుపై నమ్మకం ఉండొచ్చు, కొంతమందికి నమ్మకం లేకపోవచ్చు. కానీ, ఒక్కటేమంటే వాస్తురీత్యా తీసుకున్నా, సారవంతమైన భూమిగా తీసుకున్నా, రేపేదన్నా ఉద్యానవనాలు, టూరిజం అభివృద్ధికి సంబంధించి ఆలోచన చేసినా తుళ్లూరును తీసుకుంటే, దానికి ఒకప్రక్క అమరావతి, మంగళగిరి పట్టణాలుంటే, మరోపక్క కృష్ణా నది ఉంది. ఒక సుందరమైన ప్రదేశంలో నదిఒడ్డున రాజధాని ఉంటే బాగుంటుందనే ఆలోచనతో, అనేకమంది సలహా, సూచనలతో అక్కడ రాజధాని నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడం జరిగింది. అయితే, కొంతమంది మొదట్లో కొన్ని అభ్యంతరాలు వెలిబుచ్చినా, తదుపరి రాజధాని నిర్మాణం ఫలానా చోట అని చెప్పిన తరువాత మాత్రం ఎవరి నుండీ పెద్దగా అభ్యంతరాలు రాలేదు. రాయలసీమలో

గానీ, ఇతర జిల్లాల నుండి గానీ పెద్దగా అభ్యంతరాలు రాలేదు. చాలామంది ఫలానా ప్రాంతంలో రాజధాని పెట్టండి అని అడిగినప్పటికీ, ముఖ్య మంత్రి గారి నిర్ణయం, కేంద్ర ప్రభుత్వం వారి నిర్ణయం రెండూ కలిసి, సరైన ఆలోచనకు రావడం వల్ల చివరి నిర్ణయం పట్ల ఎవరి నుండి పెద్దగా అభ్యంతరాలు రాలేదు.

అటువంటి పరిస్థితుల్లో ముఖ్యమంత్రి గారు తుళ్లూరులో రాజధాని నిర్మాణం చేయాలని భావించినప్పుడు, కొంతమంది రైతులు ప్రభుత్వానికి భూములు ఇవ్వాల్సి వచ్చింది. ఈ భూముల విషయంలో భూసేకరణ వేరు, భూసమీకరణ వేరు. రెండింటికీ బేధం ఉంది. రైతులు వాళ్లంతట వాళ్లే ముందుకు వచ్చి ఇచ్చే భూములు కొన్నైతే, కొంతమంది ఇప్పటికీ కూడా మేం భూములివ్వము అని అంటున్నారు. ఎక్కడైనాసరే ప్రజాస్వామ్యంలో, స్వాతంత్ర్యం కలిగిన దేశంలో మెజారిటీ ప్రజల అభిప్రాయాన్ని మనం పరిగణనలోకి తీసుకుంటాము. మెజారిటీ ప్రజల అభిప్రాయం మేరకే మనం నడుచుకుంటాము. ఎన్నికల్లో గానీ, క్రీడల్లో గానీ, గ్రామీణ ప్రాంతాల్లో వార్డు మెంబర్ ఎన్నికలు మొదులుకుని మండలం, జిల్లా, రాష్ట్రం నుండి దేశం వరకు మెజారిటీ ప్రజల అభిప్రాయాన్ని మనం పరిగణనలోకి తీసుకుని ఎన్నికలు జరుపుతుంటాము.

ఇక్కడ కూడా నైతికతతో మనం ఆలోచిస్తే, గవర్నమెంట్ ఏదైతే భూములు కావాలని కోరిందో, దాని మేరకు రైతులంతా ముందుకు వచ్చి భూములిచ్చిన సంగతి మీకందరికీ తెలిసిందే. ఆ క్రమంలో భూముల సమీకరణ చివరి రోజును కూడా మళ్లీ, మళ్లీ ప్రభుత్వం పొడిగించాల్సి వచ్చింది. అలా మళ్లీ పొడిగించి, లాస్ట్ డేట్ ఫిబ్రవరి, 28 వ తారీకు పెట్టాము. ఆ రోజున కూడా తెల్లవారు జాము వరకు మేమంతా అక్కడే ఉన్నాము. జిల్లా వాళ్లందరం అక్కడే ఉన్నాము. అలాగే, సీఆర్‌డీఏ కమీషనర్ శ్రీకాంత్ గారు మాతోబాటే ఉన్నారు. అదేవిధంగా మున్సిపల్ శాఖా మంత్రి నారాయణ గారు కూడా అక్కడే ఉన్నారు. వీళ్లందరూ కూడా అక్కడే ఉండి, రాత్రింబవళ్లు నిద్ర లేకుండా కూర్చుంటే పెద్ద క్యూ ఉండిపోయింది. అందరూ కూడా భూములివ్వడానికి ముందుకు వచ్చారు. మీరు నమ్మరు అధ్యక్షా... ఆ రోజున ఇతర దేశాల నుండి ఎన్నారైలు బోలెడు మంది వచ్చారు. అంతకుముందు నుండి వస్తున్నారు గానీ, చివరి రోజున మాత్రం మరీ ఎక్కువ మంది వచ్చారు. వాళ్లకు సెలవులు లేకపోయినా, సెలవులు లేక ఉద్యోగం ఊడిపోతుందని తెలిసినా కూడా ఎన్నో వ్యయప్రయాసల కోర్చి, అక్కడి నుండి తరలి వచ్చి వాళ్ల భూముల తాలూకు పత్రాలు తీసుకువచ్చి ప్రభుత్వానికి అప్పజెప్పారు. అలా ఎందుకు అప్పజెప్పారంటే – ఖచ్చితంగా భూములిచ్చిన వాళ్లకు న్యాయం జరుగుతుందనే నమ్మకం వాళ్లలో కలిగింది. భవిష్యత్తులో అది బంగారమౌతుంది. ఇవాళ ఇత్తడిస్తే, రేపది పుత్తడి అవుతుందనే ఆలోచన వాళ్లందరికీ వచ్చింది. ఆ ఆలోచన ఎందుకు వచ్చిందంటే, రేపు అక్కడ రాజధాని వచ్చిన తరువాత, ఆ భూములకు ఎంత విలువ ఉంటుందనేది వారికి అర్థమయ్యింది. ఇప్పుడు కూడా వాటి విలువ పెరిగింది. ఎకరం భూమి ధర గతంలో రెండు లక్షలు, మూడు లక్షలు, ఐదు లక్షలు, పది లక్షలు ఉంటే, ఇప్పుడు కోట్లు పలికాయి. వాళ్ల భూములకు కోట్ల ధర పలికిన తరువాత ఎంతో సంబరపడిపోయారు. ఈ విధంగా పంటలు పండే భూములు ప్రభుత్వానికి అప్పగిస్తే, మేమంతా నష్టపోతామని అనుకున్నాము గానీ, ఈ విధంగా, ఇంత లాభం వస్తుందని మాత్రం మేము అనుకోలేదనే అభిప్రాయాన్ని వాళ్లు తెలియజేశారు.

అధ్యక్షా, ఈ సందర్భంగా రైతులకు అన్యాయం జరిగింది, అన్యాయం జరిగింది అని చెప్పేవాళ్లకు నేను ఒక్కటే చెబుతున్నాను. ఎందుకంటే, అనేకసార్లు వాళ్ల మధ్యకు వెళ్లి ఉండొచ్చాము కాబట్టి చెబుతున్నాను. మూడు పంటలు పండే కొద్దిమంది రైతులు మాత్రం తమ పంట పొలాలు ఇవ్వడానికి ఇష్టం లేదని చెప్పిన మాట నిజమే. అది కూడా కేవలం 10 శాతం మంది మాత్రమే. 90 శాతం మంది మాత్రం బ్రహ్మాండంగా పొలాలివ్వడానికి ముందుకు వచ్చారు.

ఒక్క విషయం చెబుతాను అధ్యక్షా. ఈ రోజున అక్కడ బ్రహ్మాండంగా బంగారం షాపులు వెలిశాయి. వెండిషాపులు వెలిశాయి. ఆటో కంపెనీలు వచ్చాయి. రియల్ ఎస్టేట్ వాళ్లు కూడా వచ్చారు. రియల్ ఎస్టేట్ వాళ్లు ఎందుకు వచ్చారని మీరంటారు. అక్కడ రైతులు పొలాలు అమ్ముకుంటున్నారు. అందుకనే రియల్ ఎస్టేట్ వాళ్లు అక్కడికి వచ్చారు. మేము అక్కడికి వెళ్లినప్పుడు, రైతులు మమ్మల్ని అడిగిందేమంటే – మీరు దయచేసి రిజిస్ట్రేషన్లు ఆపకండి. పట్టాదారు పాసు పుస్తకాలు ఇవ్వడం ఆపకండి. మా భూములు అమ్ముకోవడానికి ఏవన్నా అభ్యంతరాలుంటే మాత్రం వాటిని మీరు తొలగించండి. మేము మా భూములు అమ్ముకుంటామంటున్నారు. భూములు ఎందుకు అమ్ముకుంటున్నారంటే – మంచి రేట్లు వచ్చాయి కాబట్టి అమ్ముకుంటున్నారు. ఆ రేట్లు కూడా ఇప్పుడెందుకు వచ్చాయి? రాజధాని తుళ్లూరు అన్నందువల్ల మంచి రేట్లు వచ్చాయి. వాస్తవానికి వాళ్ల ప్రాంతంలో రాజధాని రావడం వల్ల, వాళ్ల భూములకు విలువ పెరిగితే, వాళ్లకు కోపం ఎందుకు వస్తుంది అధ్యక్షా? వాళ్లకు కోపం రాలేదు. అయితే, ఇక్కడ కొంతమంది రైతులకు వాళ్ల భూములపై మమకారం ఉంటుంది. అది కూడా మూడు పంటలు పండే వారికి. అది కూడా ఇప్పుడు ఏమయ్యింది? ఎప్పుడైతే, ప్రభుత్వమిచ్చే పారితోషికం పెరిగిందో... వారి నుండి తీసుకున్న భూముల్లో ఒక్కో ఎకరాకు 4000 గజాలుంటే, ఆ భూమిని డెవలప్ చేసి దాంట్లో 1000 గజాలు రెసిడెన్షియల్ సైటిచ్చి, మళ్లీ 450 గజాల కమర్షియల్ సైటిచ్చి, ఇలా దాదాపు 1500 గజాల భూమిని తిరిగిస్తామన్నారు. ఇలా మొత్తం భూమిలో మూడవ వంతు దగ్గర దగ్గరగా రైతులకు తిరిగి ఇవ్వడం జరుగుతోంది. అది కూడా ఏమిటి? ఇవాళ వాళ్లు ఇత్తడినిస్తే, రేపు పుత్తడవుతుందనే ఆలోచన. అంటే బంగారమౌతుందనే ఆలోచన వాళ్లకు వచ్చింది. ఆ ఆలోచన మేరకే వాళ్లంతట వాళ్లు భూములివ్వడానికి ముందుకు వచ్చారు. అలా ముందుకు వచ్చి భూములిచ్చారు. ఒకటి కాదు, రెండు కాదు. దాదాపుగా 33,400 ఎకరాలేమో ఇచ్చారు.

అధ్యక్షా, ఇంత భూమినిచ్చిన తరువాత, మిగిలినది మీరేం చేసుకుంటారు? అసలు రాజధానికి ఇంత భూమి అవసరమా? అనే ప్రశ్నలు, స్టేట్‌మెంట్లు వస్తున్నాయి. అక్కడకొచ్చి ఒకరు ధర్నాలు చేయబోతారు. ఒకళ్లు కన్నీళ్లంటారు, ఇంకొకళ్లు కడగండ్లు అనంటారు. రోజుకో రకంగా ప్రభుత్వాన్ని ఇబ్బందిపెట్టే ప్రయత్నం చేశారు. దానివల్ల ఏమయ్యింది? పెరగాల్సిన భూమి విలువ కొంత తగ్గింది. అలా తమ భూముల విలువ తగ్గినప్పుడు అక్కడి రైతులకు కోపం వచ్చింది. దయచేసి, మా భూముల విలువను పడగొట్టకండీ, మాకు వచ్చే ఆదాయాన్ని పోగొట్టకండీ అని రైతులే స్వచ్ఛందంగా బ్యానర్లు కట్టడం మొదలెట్టారు. అంటే, మెజారిటీ రైతులు సంతోషపడుతున్నప్పుడు, పదిమంది రైతులు రాజకీయ దురుద్దేశాలతోనో, లేక వాళ్లకి భూములివ్వడం ఇష్టం లేకనో ధర్నాలు చేసినప్పుడు, రాజధాని అక్కడ కాదని ఇంకోచోటకు మార్చమంటారా? అలాగైతే అప్పుడు మళ్లీ ఎంత లేటవుతుంది? ఎక్కడ వీలుగా ఉంటే అక్కడే రాజధాని ఏర్పాటు చేయండని అంటే అన్ని సదుపాయాలూ అక్కడ ఉండాలి కదా? తుళ్లూరు ప్రాంతాన్నే తీసుకుంటే, అక్కడ మనకు నిత్యం పారే నదీ తీరం ఉంది. అమరావతి లాంటి చరిత్ర గలిగిన పట్టణంలో పురాతన కట్టడాలు, శిల్పసంపద ఉన్న ప్రాంతముంది. ఒకవైపు మంగళగిరి, దుర్గగుడి ఉంటే, మరోవైపు కృష్ణానది, పచ్చని తోటలు ఉన్నాయి. ఇలాంటి చోట్ల నందనవనాలు, టూరిజం స్పాట్‌లు ఏర్పాటు చేయడానికి అవకాశముంది. ప్రతి రాష్ట్ర రాజధాని కూడా అందంగా ఉండాలని మనం కోరుకుంటుంటాము. ఈ రోజున హైదరాబాదు నగరంలో నైజాం నవాబు కట్టించిన కట్టడాల గురించి మనం గొప్పగా చెప్పుకుంటున్నాము. ఈ శాసన పరిషత్ భవనం దగ్గర నుండి సాలార్జంగ్ మ్యూజియం, అసెంబ్లీ బిల్డింగ్, ఉస్మానియా హాస్పిటల్ వరకు చాలా గొప్ప కట్టడాలున్నాయని మనమందరం చెప్పుకుంటున్నాము. దానికితోడు, ఇంకా సుందరమైన నగరంగా చేయాలనే ఉద్దేశంతో అప్పట్లో హైటెక్ సిటీ గానీ, శిల్పారామం గానీ మనం ఏర్పాటు చేశాము. అంటే, ఇక్కడ మనం టూరిజానికి పెద్దపీట వేస్తున్నాము.

అలాగే, హైదరాబాదు నగరంలోని లుంబినీ పార్కు గానీ, కాసు బ్రహ్మానందరెడ్డి నేషనల్ పార్క్ గానీ పరిశీలిస్తే, అక్కడ వ్యాయామం చేయడానికి, వాకింగ్ చేయడానికి కొన్ని వందల ఎకరాల భూమి అందుబాటులో ఉంది. సుమారు 400 ఎకరాల భూమి ఉంది. ఆంధ్రప్రదేశ్‌లో విశాఖపట్నం స్టీల్ ప్లాంట్‌కు ఎన్ని వందల ఎకరాలుంది అధ్యక్షా? ఇంకా హైదరాబాదు నగరంలో చూస్తే, బిహెచ్ఇఎల్, ఇసిఐఎల్, డిఆర్‌డిఎల్, కాసు బ్రహ్మానందరెడ్డి నేషనల్ పార్క్, ఎన్జీ రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం, అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ వంటి వాటికి భూమి ఎంతుందనేది చూడండి. ఈ విధంగా మనం చెప్పుకుంటూ పోతే.. యూనివర్సిటీలకు, హాస్పిటల్స్‌కు, ఉద్యానవనాలకు, జీఎంసీ బాలయోగి స్టేడియంకు ఎంత మేరకు భూములు కేటాయించామనేది పరిగణనలోకి తీసుకుని చూస్తే, హైదరాబాదు నగర వైశాల్యం ఎంత, దాన్లో నైజాం నవాబు కట్టించిన కట్టడాలెన్ని? అనేది చూడండి.

ఆ తరువాత అధికారంలోకి వచ్చిన ముఖ్యమంత్రులు శ్రీ టంగుటూరి ప్రకాశం పంతులు గారు, శ్రీ మర్రి చెన్నారెడ్డి గారు, శ్రీ కోట్ల విజయ భాస్కర్ రెడ్డి గారు, శ్రీ నేదురుమల్లి జనార్ధన్ రెడ్డి గారు, శ్రీ టి.అంజయ్య గారు, శ్రీ ఎన్టీ రామారావు గారు, శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు, డా. వై.ఎస్.రాజశేఖర్ రెడ్డి గారు, శ్రీ కె.రోశయ్య గారు, శ్రీ ఎన్.కిరణ్‌కుమార్ రెడ్డి గారు ... ఇలా చెప్పుకుంటూ పోతే, ఇంత మంది ముఖ్యమంత్రులు హైదరాబాదులో ఎక్కడెక్కడ ఏమేం కట్టడాలు కట్టించారు, ఎంతెంత భూమిని తీసుకోవడం జరిగింది, ఆ భూమిని తీసుకున్నప్పుడు అందరూ ఆమోదించారా, లేదా అన్నది కూడా ఒక్కసారి చూడండి. అన్నింటికీ మించి ఆవేళ హైటెక్‌సిటీ నిర్మాణం మాదాపూర్‌లో చేస్తున్నప్పుడు, కొండాపూర్‌లో కొన్ని కట్టడాలు కడుతున్నప్పుడు, విజయభాస్కర్ రెడ్డి బొటానికల్ గార్డెన్ అక్కడ ఏర్పాటు చేస్తున్నప్పుడు, బాలయోగి స్టేడియంని ఏర్పాటు చేస్తున్నప్పుడు, హైదరాబాదు నగరంలో ఫ్లైఓవర్ బ్రిడ్జిలన్నీ చంద్రబాబు నాయుడు గారు కట్టిస్తున్నప్పుడు, అప్పటి ఖైరతాబాద్ ఎమ్మెల్యే శ్రీ పి.జనార్ధన రెడ్డి గారు అపోజిషన్ లీడర్‌గా అసెంబ్లీలో ఉండి ఎన్నో అభ్యంతరాలు వ్యక్తం చేశారు.

మ. 12.10

ఇది పేదల భూమి కాబట్టి తీసుకోవడానికి లేదు అని అభ్యంతరాలు వ్యక్తం చేశారు. పేదల ఇళ్ళు, షాపులు పడగొడుతున్నారు, బ్రిడ్జిలు కట్టడం వల్ల వాళ్లంతా నష్టపోతున్నారని అన్నారు. వారికి నష్టపరిహారం ఇచ్చి, మెప్పించి వారినుండి తీసుకోవడం జరిగింది. అంటే కొన్ని సంస్కరణలు చేసేటప్పుడు భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని రాబోయే తరాల వారికి ఇబ్బంది కలగకుండా ఉండాలన్నప్పుడు ఒకచోట అభివృద్ధి చెంది ఆ భూముల విలువ పెరుగుతున్నప్పుడు ఆ భూములను ఇప్పటి నుంచే సేకరించి పెట్టాలనే ఉద్దేశంతో ఇప్పుడు కొన్ని నిర్మాణాలను చేపట్టక తప్పదు. నాగార్జున సాగర్ డ్యామ్, శ్రీశైలం ప్రాజెక్టు, పోలవరం, పులిచింతల, పోతిరెడ్డి పాడు వంటి ఏ ప్రాజెక్టు తీసుకున్నా ఏదో ఒక చోట ఖచ్చితంగా భూమిని నష్టపోవాల్సిందే. ఇష్టం ఉన్నా లేకున్నా ప్రభుత్వం సేకరించవలసి ఉంటుంది. అలాగే, సమీకరణ చేయవలసి ఉంటుంది. అయితే, ఈ సమీకరణ, సేకరణలలో కొన్ని విధానాలుంటాయి. ఒక విధానం మనకు ఆమోదంగా ఉంటే, మరో విధానం మనకు వ్యతిరేకం కావచ్చు. అంతమాత్రాన బలవంతంగా లాక్కోవడమేమీ కాదు. ఒక ఇంటి నిర్మాణం చేయాలన్నప్పుడు మనకు దేవుడి గది ఉండాలి, ఆట స్థలం, స్విమ్మింగ్‌పూల్ ఉండాలి అని అనుకుంటాము. ఒక్కొక్కళ్లు వాళ్ల ఇంటిని ఎకరం స్థలంలో కట్టుకుంటారు. 500గజాల్లో, 300గజాల్లో ఇళ్లు కట్టుకునే వాళ్లు కూడా ఉంటారు. వారి వారి శక్తిని బట్టి ఉంటుంది. ఇల్లు కట్టుకునేటప్పుడే మనం ఇంత ఆలోచన చేస్తే, ఒక ప్రాజెక్టు కోసం ఇంకెంత ఆలోచిస్తాము? నిజానికి ఒక ప్రాజెక్టును కట్టాలంటే పొల్యూషన్ కంట్రోల్ బోర్డు పర్మిషన్ కావాలి, ఫైనాన్షియల్ కమిట్‌మెంట్ కావాలి, మున్సిపల్ లేదా పంచాయతీ పరిధిలో ఉంటే వారి అనుమతులు కావాలి. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు బడ్జెట్ ఎంతో చెప్పాలి ఇన్ని ఆలోచించి మనం ప్రాజెక్టులు కడతాము. మరి ఒక రాజధాని కట్టాలనుకున్నప్పుడు ఎంత ఎక్సర్‌సైజ్ చేయాలి?

ముఖ్యమంత్రిగారికి మనం సహకరించాలి. అన్ని పార్టీల వాళ్లం దెబ్బతిన్నాము. దెబ్బతిన్న రాష్ట్రంలో మనం ఉన్నాము. మనం విడిపోలేము. విడగొట్టబడ్డాము. విడగొట్టబడ్డ రాష్ట్రంలో మనం ఏ విధంగా అన్యాయమయ్యామో, 50 సంవత్సరాలుగా మనం పడ్డ కష్టం, నష్టం ఒకసారి ఆలోచించాలి. అందుకోసం రాజధాని నిర్మాణంలో ఖచ్చితంగా మనం పాలుపంచుకోవాల్సిన అవసరం ఉంది. అభ్యంతరాలు వ్యక్తం చేయకుండా ప్రభుత్వానికి సహకరించాలని కోరుతున్నాను. అసలు ప్రతిపక్షం వారు రైతుల నుండి సేకరించి అప్పజెప్పాలి. ఈ మధ్య మా బంధువుల పిల్లలు, చాలామంది చుట్టాల పిల్లలు పదెకరాలు, ఎకరం, అరెకరం చొప్పున వారి స్తోమతను బట్టి పొలం కొన్నారు. ఎందుకని నేను అడిగితే వారు చెప్పిన సమాధానం నాకు ఆశ్చర్యం కలిగించింది. ప్రభుత్వానికి సహకరించాలని మేము కూడా నవ్యాంధ్ర నిర్మాణంలో పాలు పంచుకోవాలనే ఉద్దేశంతో రైతులు ఇష్టపూర్వకంగా మాకు అమ్ముతున్నారు గనుక ఆ భూములు కొని ప్రభుత్వానికి అప్పజెబుతున్నామని అన్నారు. అక్కడికక్కడ వారు 24, 48 గంటలలో ఆ భూములను ఇచ్చే వాళ్లు వెళ్లిపోయారు. అంటే ఖచ్చితంగా ప్రభుత్వంతో భాగస్వామ్యమవుతాము, నష్టం వచ్చినా భరిస్తామని వారు అన్నారు. నష్టం రాదని మేము భావిస్తున్నాము. ఎక్కువ మంది లాభం వస్తుందని అనుకుంటున్నారు. ఎందుకంటే మామూలుగా మెట్ట ప్రాంతానికి రూ.30,000లు ఇస్తున్నారు. జరీబు భూములకు రూ.50,000లు ఇస్తున్నారు. 1450 గజాల స్థలం కూడా ఇస్తున్నారు. మెట్ట ప్రాంతానికి రూ.30,000 కౌలు ఎక్కడా రావడం లేదు. కాబట్టి దానిని కొనే వాళ్లు ఎవరూ లేరు. మాగాణి బ్రహ్మాండంగా పండుతుంది. దానిని కొనేవాళ్లు లేక రైతులు నష్టపోయారు. ఒక్కోసారి పంటల్లో విపరీతమైన నష్టం వస్తున్నది. ప్రత్తి, మిర్చికి రేట్లు రాక నష్టపోతున్నారు. ఈ సంవత్సరం మిర్చికి రేటుంది, పత్తికి రేటు లేదు. ధాన్యానికి రేటు లేదు. ఆ విషయం మన చంద్రశేఖర్ గారికి కూడా తెలుసు. ఈ ప్రభుత్వం ఈ భూమిని సమీకరించినందువల్ల ఆ భూమిలో వ్యవసాయం కన్నా లాభం వచ్చే విధంగా ఏర్పాటు చేసి, కౌలు గిట్టుబాటు వచ్చే విధంగానే కాకుండా భవిష్యత్తులో వారి బిడ్డలకు ఉద్యోగం వచ్చే అవకాశం కూడా ఉన్నది. వారి బిడ్డలు పెద్దయ్యే నాటికి ఈ భూముల విలువ పెరగడం జరుగుతుంది. ఇప్పుడు ఎకరం భూమికి వచ్చే రేటు అప్పుడు కొన్ని గజాల స్థలానికే వస్తుంది. అంటే దరిదాపుగా మూడు కోట్లు వస్తుంది. ఇవాళ ఎకరం భూమి ధర సుమారు కోటి, కోటిన్నర ఉన్నది. కొత్త రాజధానిలో 1400 గజాల స్థలం ఇచ్చి, అందులో డ్రైనేజి, కరెంటు సౌకర్యం, అందులో రోడ్లు నిర్మాణం చేసిన బ్రహ్మాండమైన నగరంలో మనకు స్థలం ఉంది అంటే ఆ స్థలం ఖరీదు ఎంత పెరుగుతుందో ఆలోచించండి. ఇవన్నీ దృష్టిలో పెట్టుకుని రైతులు స్వచ్ఛందంగా భూములివ్వడానికి ముందుకు వచ్చారు. అందులో ఎటువంటి అనుమానం లేదు.

మేము ఆ ప్రాంతానికి వెళ్లినప్పుడు మహిళలు మాకు బొట్టు పెట్టి, హారతులిచ్చి, పూల వర్షం కురిపించారు. 28 ఊళ్లకు గాను దాదాపు 15 ఊళ్లల్లో ఏకగ్రీవంగా ఇచ్చారు. కొన్ని ఊళ్లల్లో చిన్న చిన్న సమస్యలున్నాయి. ఒకటి, రెండు ఊళ్లల్లో ఎక్కువ సమస్య ఉంది. వాళ్లు మేము ఇవ్వం అన్నారు. అయితే, ఇప్పుడు వాళ్లు కూడా ముందుకు వచ్చి వాళ్లు కూడా ఇవ్వడం జరిగింది. ఒకే ఒక అమ్మాయితో వ్యతిరేకంగా స్టేట్‌మెంట్ ఇప్పిస్తే, ఆ అమ్మాయి మళ్లీ వచ్చి క్షమాపణ కోరుకుని నాకు ఇవన్నీ తెలియక మాట్లాడానని చెప్పింది. బంగారం కొనుక్కోలేని స్థితి నుండి అక్కడ ఆడవాళ్లు బంగారం కొనుక్కునే స్థితికి వచ్చారు. సైకిల్ కూడా లేని పరిస్థితుల నుండి కారు కొనుక్కున్నారు. ఇళ్లల్లో పెద్ద పెద్ద టి.వి.లు, ఫ్రిజ్‌లు కొనుక్కున్నారు. గుంటూరు, బెజవాడకు వచ్చి రైతులు పెద్ద పెద్ద ఇళ్లు, అపార్ట్‌మెంట్‌లు కొనుక్కున్నారు. రైతులకు న్యాయం చేశాము తప్ప రైతులను కన్నీళ్లు పెట్టించే ప్రభుత్వం కానేకాదని ఈ సభ దృష్టికి తీసుకువస్తున్నాను.

శ్రీ ఎమ్. సుధాకర బాబు : ఢిల్లీలో ధర్నా చేస్తున్నవాళ్లు ఎవరు?

శ్రీమతి నన్నపనేని రాజకుమారి : ఎవరో మీలాంటి వాళ్లు వెనకనుండి చేయిస్తుంటే, అక్కడ వాళ్లు చేస్తున్నారట. అధ్యక్షా, రామచంద్రయ్య గారికి, చంద్రశేఖర రావు గారిని మీ ద్వారా నేను ఒక చిన్న

సంఘటన చెబుతాను. మేము ఒకసారి అక్కడకు వెళ్లినప్పుడు  దాదాపు 30, 40 మంది వచ్చి కారు ఆపారు. నేను కారు ఆపితే  వాళ్లు పక్కనున్న పొలాన్ని చూపించి ఈ పొలం ఇనుప ముక్క, ఆ పక్కనున్నది బంగారం ముక్క అని అన్నారు. ఇనుప ముక్కకు ఇంత విలువ కట్టి ఇస్తున్నప్పుడు బంగారం ముక్కకు ఎంతివ్వాలి అని అడిగారు. నేను రైతు బిడ్డని కాబట్టి నాకు వెంటనే అర్థమయింది. దానర్థం ఏమిటంటే, ఒక పంట పండే భూమికి ఇంత రేటు కడితే, మూడు పంటలు పండే భూమికి ఇంకా ఎక్కువ ఇవ్వాలి కదా! కాబట్టి దానిని పెంచండి, ప్రభుత్వానికి ఇవ్వడానికి మాకు అభ్యంతరం లేదు అని అన్నారు. పంటలు పండని భూమిని, పండే భూమిని సమానంగా చూడవద్దని వాళ్లు ప్రాధేయపడ్డారు. ఈ విధంగా వాళ్లు తమ అభ్యంతరాలను వ్యక్తం చేస్తే అర్థం చేసుకుని ముఖ్యమంత్రిగారు నష్టపరిహారాన్ని పెంచడం జరిగింది. నష్టపరి హారం క్రింద ఇచ్చే భూములను కూడా పెంచారు. మొదట 1000 గజాలు, తరువాత 1200, ఆ తరువాత 1450 గజాలు చేయడం జరిగింది. ఈ 1450 గజాలలో కూడా 450 గజాలు కమర్షియల్ ఏరియాలో పెట్టడం జరిగింది. వాళ్లకు ఎటువంటి నష్టం లేదు. రాజధాని నిర్మాణం ఆగదు. ఎట్టి పరిస్థితులలోనూ నిర్మాణం జరుగుతుంది. బ్రహ్మాండమైన నగరం ఏర్పడుతుందని మనవి చేస్తున్నాను. కాలచక్రం గురించి మనకు తెలుసు. దలైలామా  వంటి వారు అమరావతి వచ్చి  ఎంత గొప్పగా అక్కడ కార్యక్రమాలు చేశారో మనకు తెలుసు. వారు కూడా సంతోషపడుతున్నారు. ఆ ప్రాంతమంతా అభివృద్ధి అవుతుంది. మంగళగిరి, తెనాలి, రాయలసీమ, కర్నూలు, తిరుపతి, విశాఖపట్టణం అభివృద్ధి చెందుతాయి. అనేక ప్రాంతాలలో అనేక ప్రాజెక్టులు వృద్ధి చెందుతాయి.

ఒక పక్క ఆర్థిక సంక్షోభం ఉండి, మరో పక్క రాజధాని సమస్య, ఉద్యోగులు అవమాన పడుతున్న సందర్భంలో వారిని త్వరగా తీసుకువెళ్లి అక్కడ కార్యాలయాలను ఏర్పాటు చేసే క్రమంలో ముఖ్యమంత్రిగారు ఎంతో ఆలోచనతో ఉన్న సందర్భంలో రాజధానికి ఇన్ని ఎకరాలు ఎందుకని అంటున్నారు. అక్కడ హాస్పిటల్స్, ఆరోగ్య కేంద్రాలు రావలసిన అవసరం ఉన్నదా, లేదా? యూనివర్శిటీలు, కాలేజీలు, స్వచ్ఛంద సేవా సంస్థలు రావలసిన అవసరం ఉంది. అన్ని పార్టీల వారు తమ కార్యాలయాలకు భూమి కావాలని అంటున్నారు. వారందరికీ ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉంది. రోడ్లు వేయాలి. ఔటర్ రింగ్ రోడ్లు మాత్రమే కాకుండా ఇన్నర్ రింగ్ రోడ్లు కూడా వేయాలి. పరిపాలనా భవనాలు, అసెంబ్లీ, సెక్రటేరియట్ మాత్రమే కాదు మిగతా భవనాలు కూడా కావాలి. ఉపాధి అవకాశాలు ఏర్పాటు చేయాలి. ఉద్యోగ అవకాశాలు, వ్యాపార అభివృద్ధి కేంద్రాలు నెలకొల్పాలి. ఏదైనా ఇస్తే సింగపూర్, జపాన్  వాళ్లకు స్థలాలు ఇస్తున్నారని  పేపర్లో వ్రాస్తున్నారు. అధ్యక్షా, మన దేశం ఏ విధంగా ఉండేది. ఇతర దేశాలు ఏ విధంగా ఉన్నాయో కూడా మనం చూసుకోవాలి. అమెరికా వంటి దేశాలలో కూడా మేడిన్ జపాన్, మేడిన్ జర్మనీ అని ఉంటుంది.  వాళ్లు కూడా ఇతర దేశాలను అనుకరిస్తారు. బ్రిటిష్, ఇంగ్లాండ్, లండన్ వంటి దేశాలలో ఏ విధంగా ఉంటుందో చూసి మనం నేర్చుకోలేదా? వాళ్లు తయారు చేసిన దుస్తులు మనం వేసుకోవడంలేదా? మహాత్మాగాంధీ ఖద్దరే కట్టుకోండి, విదేశీ వస్తువులు వాడద్దొని అన్నారు. కానీ, మనం వాడుతున్నామా లేదా! బ్లేడు, పిన్ను దగ్గర నుండి విదేశీ వస్తువులను వాడుతున్నాము. విదేశీ వస్త్రాలను మన పిల్లలు అనుకరణ చేస్తున్నప్పుడు జపాన్, సింగపూర్ ఎందుకు అని అంటే ఎలా?  తక్కువ ఖర్చుతో తక్కువ సమయంలో టెక్నాలజీని ఏ విధంగా వాడుకుని చేయగలరు అనేది చూస్తే తప్పేమిటి? వారు మనకు ఏ విధంగా సహకరిస్తారనేదానిని మనం ఆలోచించక్కర్లేదా?

మ. 12.20

అధ్యక్షా, రాష్ట్రంలో హుదుహుద్ తుఫాను సంభవించింది. ఆ సమయంలో తక్షణమే ఎవరు స్పందించారు?  శ్రీ ఎస్.చంద్రబాబునాయుడు గారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఈ విధంగా వచ్చిందని దుఃఖంలో ఉన్నవారికి సామాన్య రైతులు, పేదవారు ఇష్టమైనా, కష్టమైనా ఎన్నో డొనేషన్లు ఇచ్చారు.

రాష్ట్రప్రభుత్వం దాని గురించి కూడా చెబుతోంది. ఒకప్రక్క రాజధాని నిర్మాణం, మరొకప్రక్క కొత్త ప్రభుత్వం, ఇంకొకప్రక్క లోటుబడ్జెటు, ఆర్థికపరమైన ఇబ్బందులు ఉన్నప్పటికీ, ఆనాడు హుదుద్ తుఫాను సంభవించినపుడు ఏ ముఖ్యమంత్రి చేయలేని విధంగా రాత్రింబవళ్లు అక్కడే ఉండి తిండి, నిద్ర లేకుండా మన ముఖ్యమంత్రిగారు బాధితులకు సహకరించారా, లేదా? ఈ విషయాలన్నీ ఎందుకు గుర్తుకుపెట్టుకోరు? నేను ఒక్కటే విషయాన్ని అడుగుతున్నాను, రాజధాని నిర్మాణం ఎక్కడ అనేది చెప్పకుండా ఆ పార్టీ వదలిపెట్టేసింది. రాజధాని నిర్మాణం గురించి చెప్పకుండా అందరూ కప్పదాట్లు వేస్తున్నారు. రాజధాని నిర్మాణాన్ని చేపట్టడం కోసం ఈప్రభుత్వాన్ని ఎందుకు ప్రోత్సహించరు? ఆర్థికపరమైన ఇబ్బందులను ఎందుకు గమనించరు? హుదుద్ తుఫాను సంభవించినపుడు శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు గారు చేసినటువంటి సంఘసేవను ఎందుకు మెచ్చుకోరు? ఇవన్నీ కూడా ఆలోచించకుండా వారు ఇష్టమొచ్చినట్లు విమర్శలు చేస్తూ ఉంటే అది మంచి పద్ధతి కాదు. ఇది మన రాష్ట్రం. మనం అన్యాయానికి గురయ్యాము. కాబట్టి మనమంతా కలిసి మన రాష్ట్రాన్ని నవ్యాంధ్రప్రదేశ్‌గా నిర్మించుకోవలసిన అవసరముందనే విషయాన్ని ప్రతి ఒక్కరూ ఆలోచించాలి. అందుకోసం రాజధాని నిర్మాణం చేపట్టండి. నూతన రాష్ట్రానికి ఆర్థికంగా, పరిపాలన విషయంలో, నిర్మాణ విషయంలో భాగస్వాములుగా అవుతున్నందుకు రైతులు కూడా చాలా సంతోషపడుతుంటే ఈ రకంగా విమర్శలు చేయడం మంచి పద్ధతి కాదు.

అధ్యక్షా, నిన్నటివరకూ తెలంగాణ అని, ఆంధ్రప్రదేశ్ అనే విభేదాలున్నాయి. ఈనాడు మనం 13 జిల్లాలు కలిగిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి చెందినవారం. మనమంతా కలిసికట్టుగా ఉండి, అందరి సహకారంతో ఈ రాష్ట్ర రాజధాని నిర్మాణంలో పాలుపంచుకోవాలి. ఈ ప్రభుత్వ పరిపాలనలో పాలుపంచుకోవాలి. నిరుద్యోగ సమస్య లేకుండా చూడాలి. రైతాంగానికి గిట్టుబాటు అయ్యే విధంగా మనం ప్రయత్నించాలి. కేంద్రప్రభుత్వం నుంచి నిధులు రాబట్టాలి. కేంద్రప్రభుత్వం కూడా వెంటనే స్పందించి మన రాష్ట్రానికి ఇస్తామని హామీ ఇచ్చిన నిధులను వారు వెంటనే ఇవ్వాలి. ఈ రాష్ట్రంలో ఉన్న పరిస్థితులు వేరు. వడ్డించిన విస్తరిలా ఉన్న ప్రభుత్వాలను, వట్టిచేతులతో నిలబడ్డ ప్రభుత్వాలతో పోల్చవద్దు. వట్టిచేతులతో ఈ రాష్ట్రప్రభుత్వం నిలబడడానికి కారణం వారు కాబట్టి ఈ రాష్ట్రప్రభుత్వానికి కేంద్రప్రభుత్వం వెంటనే నిధులను విడుదలచేయాలని, ఈ రాష్ట్రప్రభుత్వం త్వరగా రాజధాని నిర్మాణాన్ని పూర్తిచేసి ఉద్యోగ అవకాశాలు మరియు ఉపాధి అవకాశాలు కల్పించాలి.

విద్య, వైద్యం, ఉపాధి మొదలైనవన్నీ కావాలంటే లక్షల ఎకరాల భూమిని సేకరించవలసిన అవసరముందని నేను ఖచ్చితంగా చెబుతున్నాను. డ్రయినేజి మరియు ఇతర నిర్మాణాలకు ఏడెనిమిది ఎకరాలకంటే ఎక్కువ భూమి ఆ ప్రాంతంలో నేడు అందుబాటులో లేదు. కాబట్టి వాస్తవ పరిస్థితులు తెలుసుకుని శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు గారి నాయకత్వంలో అధికారంలో ఉన్న తెలుగుదేశం ప్రభుత్వానికి ప్రతిపక్షసభ్యులు మరియు ఇతర సభ్యులంతా కలిసి సహకరించాలని కోరుకుంటూ, నాకీ అవకాశం ఇచ్చిన తమరికి నా ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నాను.

మిస్టర్ ఛైర్మన్: సభలో మాట్లాడవలసిన సభ్యులు చాలామంది ఉన్నారు. We have to do justice to other Members also. They are the Members of the House. మనం ఎంతసేపు మాట్లాడామనేది కాదు ముఖ్యం. You present your point of argument.

(డిప్యూటీ ఛైర్మన్ అధ్యక్షస్థానం వహించారు.)

శ్రీమతి పి.శమంతకమణి: అధ్యక్షా, గౌరవ గవర్నరుగారి ప్రసంగానికి నా ధన్యవాదాలు తెలుపుతూ, నాకీ అవకాశం ఇచ్చిన తమరికి, నా సహచర శాసనపరిషత్తు సభ్యులందరికీ నా ధన్యవాదాలు

తెలుపుతున్నాను. శాసనపరిషత్తు అనగానే పెద్దలసభ అని మనందరికీ తెలుసు. ఈ సభలో ఉన్నవారందరూ రాజకీయ పరిజ్ఞానం కలిగిన అనుభవజ్ఞులు. రాజకీయంగా ఏదైనా మాట్లాడినా, ప్రభుత్వం చేపట్టే అన్ని కార్యక్రమాలకు చేయూతనివ్వాలని, మంచి ఆలోచనతో ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని నేను తమరిద్వారా గౌరవ సభ్యులందరికీ మనవిచేస్తున్నాను.

గవర్నరుగారి ప్రసంగంలో ఈ ప్రభుత్వం చేపట్టిన, చేపడుతోన్న, భవిష్యత్తులో చేపట్టబోయే అనేక అభివృద్ధి కార్యక్రమాల గురించి తెలియజేయడం జరిగింది. ఈరోజు సభలో నాసోదరి శ్రీమతి నన్నపనేని రాజకుమారి గారు మనరాష్ట్ర నూతన రాజధాని గురించి చాలా చక్కగా చెప్పడం జరిగింది. సమయం తక్కువగా ఉండడం వల్ల నేను ఆ విషయం గురించి మాట్లాడదలచుకోలేదు. నవ్యాంధ్రప్రదేశ్ నిర్మాణానికి ఈనాటి ముఖ్యమంత్రిగారు చేపట్టిన బృహత్తర పథకంలో భాగంగా 7 మిషన్లు, 5 గ్రిడ్ల గురించి గవర్నరుగారి ప్రసంగంలో చాలా చక్కగా వివరించడం జరిగింది. గౌరవ ముఖ్యమంత్రిగారు చేపట్టిన పాదయాత్ర కార్యక్రమంలో గ్రామాల్లో అనేకమంది రైతులు, పేద ప్రజల పరిస్థితులను గుర్తించినపుడు ఆయన వ్యవసాయం గురించి చాలావరకూ ఆలోచించడం జరిగింది. ముఖ్యంగా, నీరు ఉంటే తప్ప వ్యవసాయం చేయలేము. నీరులేక వేలఎకరాలలో ఉన్న చెట్లను కొట్టివేయడం జరిగిందని మా సోదరుడు, శ్రీ రామచంద్రయ్యగారు కూడా ప్రతిసారీ చెబుతూ ఉంటారు. చిన్నపిల్లల మాదిరిగా పెంచిన ఆ చెట్లను కొడుతున్నప్పుడు ఆ రైతుల ఆవేదన చాలా బాధాకరంగా ఉంటుంది. దానిని దృష్టిలో పెట్టుకునే ఈరోజు మన ముఖ్యమంత్రిగారు నీటిని ఏవిధంగా సేకరించాలనే ఆలోచనతో పట్టిసీమ, తాడిపూడి, హంద్రీ-నీవా, గాలేరు-నగరి, వెలిగొండ, వంశధార మొదలైన ప్రాజెక్టులన్నీ పూర్తిచేయాలనే ఒక ముఖ్య ఉద్దేశాన్ని గవర్నరుగారి ప్రసంగంలో పొందుపర్చడం జరిగిందని నేను గమనించాను. నేడు గోదావరి మరియు కృష్ణా నదుల నుంచి చాలా నీరు వృథాగా సముద్రంలో కలిసిపోవడం జరుగుతోంది. ఎందుకు నేను ఈ విషయం చెబుతున్నానంటే, రాయలసీమలో ఎటువంటి జీవనదులు లేవు. వర్షం వస్తేనే అక్కడ పంటలు పండుతాయి. లేకపోతే మాప్రాంత రైతులు కరవుతో బాధపడాలి. “రాయలసీమ వాళ్లకు గొంతు చాలా ఎక్కువ” అని ఇంతకుముందే గౌరవసభ్యులు శ్రీ బసవపున్నయ్యగారు చెప్పారు. కరవుకేకలు వేసి వేసి మా గొంతు ఆ మాదిరిగా మారిందేమో అధ్యక్షా. ఆ రకంగా ఆలోచన చేసినపుడు గోదావరి నది నీటిని పట్టిసీమ ద్వారా కృష్ణానదికి అనుసంధానం చేసి, ఆ నీటిని రాయలసీమ, తదితర ప్రాంతాలకు ఉపయోగించాలనే ఒక మంచి ఆలోచనతో మన ముఖ్యమంత్రిగారు ఉన్నారు.

అధ్యక్షా, ఈమధ్యనే అనంతపురం జిల్లాలో ఉన్న హంద్రీ-నీవా సుజల స్రవంతి ప్రాజెక్టును మనం గమనించాము. ఆనాటి ప్రభుత్వాన్ని నేను విమర్శించాలని కాదు కానీ, ఆనాటి ప్రభుత్వంలో పనిచేసిన కాంట్రాక్టర్లు చేసిన పనులవల్ల చుక్కనీరు కూడా రాలేదు. ఆరోజు శ్రీరామ్‌రెడ్డి సుజల స్రవంతి పథకం క్రింద ఏర్పాటుచేసిన కాలువ ఎంత భయంకరంగా ఉంది? ఈరోజు ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత జీడిపల్లి రిజర్వాయరుకు కావలసిన నీటిని పంపులైన్ల ద్వారా, ఎత్తిపోతల పథకం ద్వారా తీసుకువచ్చి, కరువుతో బాధపడుతున్న అనంతపురం జిల్లాకు, కడప జిల్లాకు హంద్రీ - నీవా సుజల స్రవంతి ప్రాజెక్టుద్వారా నీరు ఇవ్వడం జరిగింది.

మ. 12.30

ఈ రోజు నిజంగా మా రెండు జిల్లాలలో ముఖ్యమంత్రిగారిని చాలా మెచ్చుకుంటున్నారు. ముఖ్యంగా దేవినేని ఉమామహేశ్వరరావుగారు ఏ డిస్ట్రిబ్యూషన్ కెనాల్స్ నుంచి నీరు ఏ విధంగా వస్తుందనే విషయంపై మన జిల్లాలకు వచ్చి దగ్గరుండి అన్ని ప్రాంతాలలోని కాలువల వెంబడి పర్యవేక్షించి, ఆయన చేసిన కృషివల్ల ఈరోజు అనంతపూర్ జిల్లాలో మార్చి నెలలో కూడా నీళ్ళు రావడం జరుగుతోంది.

సాగునీరు లేకపోయినా త్రాగునీటికి ప్రతి గ్రామంలో అన్ని చెఱువులు నింపినారు. ఈ చెరువులద్వారా రాబోయే ఎండాకాలంలో ప్రతి బోరులో కూడా నీరుంటుంది. అందరం కూడా నీటికి బాధపడకుండా దాహార్తిని తీర్చినారు ఈ తెలుగుదేశంపార్టీవారని చెప్పడం జరుగుతోంది. నేను ఇది పొగడ్తగా చెప్పడమనేది కాదు. జరుగుతున్న విధి విధానం చెప్తున్నాను.

చిత్రావతి రిజర్వాయర్‌కు నీరు ఇప్పుడు కూడా వెళ్తోంది. కడప జిల్లాలో ఉన్న పులివెందుల ప్రాంతానికి నీరివ్వడం జరుగుతోంది. తెలుగుదేశంపార్టీ నాయకుడు చంద్రబాబునాయుడుగారి దూరదృష్టివల్లనే ఆ ప్రాంతాలకు నీరు అందుతోంది. గతంలోనే తెలుగుదేశం ప్రభుత్వం 2020 విజన్, దూరదృష్టి కలిగిన వారు కాబట్టి ఈ నూతన ఆంధ్రప్రదేశ్‌ను నవ్యాంధ్రప్రదేశ్‌గా, సువర్ణాంధ్రప్రదేశ్‌గా తీర్చిదిద్దాలని, రైతులందరూ బాగుపడాలని, ప్రతి ఒక్కరి కన్నీటిని తుడవాలనే ఉద్దేశంతో అనేక విధాలుగా కొత్త పథకాలు చేపట్టడం జరిగింది. అప్పట్లోనే ఆయన ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఆరోజు కరువు జిల్లా అయిన అనంతపురం జిల్లాకు ప్రత్యేక ప్యాకేజీని ప్రకటించడం జరిగింది. అప్పుడు పంటలు నష్టపోయిన రైతులందరూ కూడా పంట నష్ట పరిహారం తీసుకోవడం జరిగింది. అప్పటి ప్రతిపక్ష నాయకుడైన రాజశేఖర్‌రెడ్డిగారు "అయ్యా అనంతపురం జిల్లా కరువుజిల్లా కాబట్టి మీరు పంట నష్ట పరిహారం ప్రకటించినారు. పక్కనే ఉన్న మా కడప జిల్లాకుకూడా ప్రకటించండి" అన్నప్పుడు, ఉదార స్వభావం కలిగినవారు కాబట్టి కడపజిల్లాకు కూడా ఇవ్వడం జరిగింది. అంత దూరదృష్టి కలిగినవారు కాబట్టి ఈ నూతన ఆంధ్రప్రదేశ్‌లో అనేక విధాలుగా రైతులకు, వ్యవసాయానికి పెద్దపీట వేయడం జరిగింది.

వర్షపాతం తక్కువ ఉన్న జిల్లాలలో ఎకరా భూమికి వాడుకునే నీటిని రెండు ఎకరాలకు వాడుకోవచ్చనే ఉద్దేశంతో డ్రిప్ ఇరిగేషన్ అమలుచేయడంవల్ల ఈరోజు రైతులందరూ చినీ, బొప్పాయి, సపోట వంటి పంట మొక్కలు పండించుకోవడం జరుగుతోంది. దానివల్ల రైతులకు చాలా లాభసాటిగా ఉంటోంది. వర్షం లేకపోతే శనక్కాయలు, వరి వంటి పంటలను వేయలేము. కనీసం ఉద్యానవనశాఖద్వారా అయినా మనం లాభసాటిగా పంటలు పండించుకుని ఉన్నా అప్పులు తీర్చుకోవచ్చనే విధానంలో ఉన్నారు. ఈరోజు రైతులకు వ్యవసాయంతోపాటు, కోళ్ళ పరిశ్రమలవంటి వాటికి కూడా సంక్షేమ కార్యక్రమాల ద్వారా సహాయం అందచేస్తున్నారు. కోస్తాతీరంలో చేపల పరిశ్రమ అభివృద్ధికి, ప్రాజెక్టులు పూర్తిచేయడానికి పథకాలతోబాటు, ఎన్.టి.ఆర్ భరోసా పథకం, ఎస్.సి. ఎస్.టి, బి.సి, మైనారిటీ యొక్క మహిళా సంక్షేమ కార్యక్రమాలు, గిరిపుత్రిక కళ్యాణ పథకం, ఇసుక క్వారీలు, ధాన్య సేకరణను డ్వాక్రా గ్రూపులకు ఇవ్వడం, గోరుముద్దల పథకం, రూపాయికి కిలో బియ్యం, 2020 నాటికి ప్రతి ఒక్కరికీ కూడా ఇల్లు ఇవ్వడం, రేవుల అభివృద్ధి, గ్యాస్ కనెక్షన్‌లు ఇవ్వడం ఇలా అనేక పథకాలు ఈరోజు ముఖ్యమంత్రిగారు చేపడుతున్నారు.

అధ్యక్షా, డ్రిప్ ఇరిగేషనే కాదు చెరువులు, కుంటలు, కాలువలు ఉన్నచోట మైనర్ ఇరిగేషన్ ద్వారా వాటిని అభివృద్ధి చేసుకోమని చెప్పడం జరిగింది. ఆయా నియోజకవర్గాల ఎం.ఎల్.ఏలు ప్రతి ఒక్క పల్లెలో చెరువులు, కుంటలు ఉన్న ప్రాంతాలన్నింటిలో కూడా ఆ ప్రతిపాదనలను తయారుచేస్తున్నారు. తప్పనిసరిగా వచ్చే సంవత్సరానికి అనేక కుంటలు, చెరువులు కూడా బాగుపడి ఆ ప్రాంతంలో ఉన్న రైతులకు ఇవ్వడం జరుగుతుంది.

ఆరోజు కేంద్ర ప్రభుత్వం వృద్ధులకు రూ.400 పింఛనుగా ఇస్తే దానిని అప్పటి ప్రభుత్వం విడగొట్టి రూ.200 చేయడం, దానిని నాయకుల ఉపన్యాసంలో పదే పదే చెప్పడం జరిగింది. అటువంటి రూ.200ను అయిదు రెట్లు పెంచి ఈరోజు వృద్ధులకు రూ.1000, వితంతువులకు రూ.1000, వికలాంగులకు రూ.1500 చొప్పున ఇవ్వడం జరుగుతోంది. దానిద్వారా ఎంతోమంది సంతోషపడ్డారు. ఈ మధ్యనే ఒక ఆయన ఫోన్ చేసి "అక్కా, మా అమ్మకి కూడా వృద్ధాప్య పింఛను ఇవ్వమని" అడిగారు.

అదేంటయ్యా మీ నాన్నకు ఇచ్చారు కదా, మళ్ళీ మీ అమ్మకి ఇవ్వమంటున్నావని నేను అంటే, మా అమ్మ నా దగ్గరుంది కాబట్టి ఒక రూ.1000 మా అమ్మకిస్తే బాగుంటుందన్నాడు. అందుకు నేను అదికాదయ్యా ఆ రోజుల్లో నీ పిల్లోళ్ళను ఎత్తుకోవడానికి, ఇంట్లో అంట్లు తోమడానికి, కసువులు కొట్టడానికి మా అమ్మ అయితే బాగుంటుందని కొట్లాడి మీ అమ్మని తీసుకుని పోయినావే, ఈరోజు మళ్ళీ మా అమ్మకి పింఛను అంటున్నావు అని అంటే, ఏదోలే అక్కా మా అమ్మకి రూ.1000 ఇస్తే నాకు కూడా సహాయంగా ఉంటుందన్నాడు. ఆరకమైన ఆలోచనలో ఈరోజు ఉన్నారు. పరిస్థితులు అట్లున్నాయి. అయినా ఎంత డబ్బు ఖర్చు అయినా వృద్ధు లందరూ వాళ్ళ పిల్లలమీద ఆధారపడకుండా, వారికి కావలసిన రీతిలో వాళ్ళు బాగుండాలని, వాళ్ళు ఏడవకూడదని, పిల్లలతో బహిష్కరింపబడకూడదని, వృద్ధాశ్రమాలలో నలగకూడదనే ఉద్దేశంతో వృద్ధాప్య పింఛను ఇవ్వడం జరిగింది.

అంతేకాదు, ఆత్మహత్య చేసుకున్న రైతులకు ఐదు లక్షల రూపాయలు ఇవ్వడం జరుగుతోంది. అందులో మూడున్నర లక్షల రూపాయలు వారికి కాంపన్సేషన్‌గాను, మిగిలిన ఒకటిన్నర లక్షల రూపాయలు వారు బ్యాంకుల నుండి తీసుకున్న ఋణాలను తీర్చడానికి ఇవ్వడం జరుగుతోంది. ఈరోజు మనం చూస్తున్నాం. ఒక నాయకుడు ఓదార్పు యాత్ర క్రింద లక్ష రూపాయలిచ్చి బిషప్‌లాగా తలమీద చెయ్యిపెట్టి నుదుటన ముద్దుపెట్టుకుంటే అయిపోతుందా? అదికూడా ఆ కుటుంబ సభ్యులకు ఏదో చేసినట్లు ఎంతో గొప్పగా చెప్పుకుంటున్నారు. మరి అయిదు లక్షల రూపాయలిచ్చిన మా నాయకుడ్ని మేము ఏమని చెప్పాలి. అది కూడా గ్రహించండి.

శ్రీ సి.రామచంద్రయ్య : అది సొంత డబ్బు. ఇది ప్రజల డబ్బు.

శ్రీమతి పమిడి శమంతకమణి: రోజంతా కష్టపడి రాత్రి హాయిగా కంటినిండా నిద్రపోడానికి నేను ఇష్టపడతానని నిన్ననే మా నాయకుడు చెప్పారు. అందుకే తాను నిద్రపోరు, మమ్మల్ని నిద్రపోనివ్వరు. అనేకమంది శాసనసభ్యులను పరిగెత్తిస్తూ మీరు పనిచెయ్యండి, ప్రజలమధ్యకు వెళ్ళి వారి కష్టసుఖాలు తెలుసుకుని నాకు తెలియజేయండి అని చెప్పడం జరుగుతోంది. ఇక విద్యుత్ విషయానికి వస్తే వ్యవసాయానికి తొమ్మిది గంటలు, గృహాలకు 24 గంటలూ విద్యుత్‌ను ఇస్తున్నారు.

మ. 12.40

శ్రీ ఎం. సుధాకర్ బాబు : వ్యవసాయానికి 9 గంటలు, గృహ వినియోగదారులకు 24 గంటల విద్యుత్ సరఫరా మీ కృపేనా?

శ్రీమతి పమిడి శమంతకమణి : రామచంద్రయ్య గారూ ... దయచేసి మీ సభ్యులకు కూడా చెప్పండి.

శ్రీ సి. రామచంద్రయ్య : మీరు వేరే విషయాల గురించి ఎందుకు మాట్లాడుతున్నారు. దయచేసి ప్రస్తుత విషయం గురించి మాట్లాడండి.

శ్రీమతి పమిడి శమంతకమణి : నేను వేరే విషయాల గురించి మాట్లాడడం లేదు. గవర్నర్ గారి ప్రసంగం గురించే చెబుతున్నాను. మీలాగా ఉచిత విద్యుత్ అని ప్రజలను మోసం చేయడం లేదు. చెప్పిన విధానానికి కట్టుబడి ఉన్నాం.

శ్రీ సి. రామచంద్రయ్య : (శమంతకమణి గారిని ఉద్దేశించి) అమ్మా! నాలుక మీద నుండి కాదు, గుండెల్లో నుండి మాట్లాడండి.

శ్రీమతి పమిడి శమంతకమణి : నేను గుండెల్లో నుండే మాట్లాడుతున్నాను. రామచంద్రయ్య గారంటే నాకు చాలా గౌరవం. కడపలో అందరం కలిసి ఉండేవాళ్లం. ఆ తరువాత వారు రాజ్యసభ సభ్యులుగా వెళ్ళారు. ఆయన మంచి వాడు, మంచి సలహాలు ఇస్తాడు,చంద్రబాబు నాయుడు గారిని నడిపిస్తారని 10 సంవత్సరాలు ఢిల్లీలో పెట్టాము.

శ్రీ సి. రామచంద్రయ్య : చంద్రబాబు నాయుడు గారిని ముఖ్యమంత్రిగా ఎవరు చేశారు? పార్టీ కార్యకర్తలకు, నాయకులకు మరీ అంత బానిసత్వం పనికిరాదు. మనం ఆయన్ని ముఖ్యమంత్రిని చేశాము. కార్యకర్తలు ప్రజలచేత ఓట్లు వేయించి, ఎం.ఎల్.ఏలుగా ఎన్నికయ్యాక, ఆ ఎం.ఎల్.ఏలు ఎన్నుకుంటే చంద్రబాబు నాయుడు గారు ముఖ్యమంత్రి అయ్యారు. కాబట్టి, మీరు ఆ భావన తీసేయండి.

శ్రీమతి పమిడి శమంతకమణి : ఎవరు చేసినా అందరికీ రాజ్యసభ సీట్లు ఇవ్వాలని లేదు.(రామచంద్రయ్య గారిని ఉద్దేశించి) మీరు మంచి నిష్ణాతులని మీకు ఇచ్చారు. మీరు మంచి సలహాలు ఇస్తారని, చంద్రబాబు నాయుడుగారిని బాగా నడిపిస్తారని ఆ రోజు ఆశించారు. తప్పేముంది? ఈ రోజుకీ మిమ్మల్ని మేము గౌరవిస్తాము. ఎందుకంటే మా మనిషి కాబట్టి.

శ్రీ సి. రామచంద్రయ్య : మార్చే ప్రయత్నం చేశాం, మారకపోతే మేమే మారిపోయాము.

శ్రీమతి పమిడి శమంతకమణి : మార్చే ప్రయత్నం కాదు, సామాజిక వర్గం అని మీరే పిఆర్‌పి లోకి వెళ్లిపోయారు. దయచేసి నన్ను మాట్లాడనివ్వండి.

MR. DEPUTY CHAIRMAN : Please, continue don’t deviate from the subject.

శ్రీమతి పమిడి శమంతకమణి : మనం ఒక ఆలోచన చేయాలి, ఆ రోజున ఇదే నాయకులు మా ముఖ్యమంత్రిగారిని హైటెక్ ముఖ్యమంత్రి అని ఎగతాళి చేయడం జరిగింది. ఈ రోజున మనం గమనిస్తే హైటెక్ సిటీ నిర్మాణం తరువాత మారుమూల గ్రామాలలో ఉన్న యువకులు కూడా ఈ రోజున సాఫ్ట్‌వేర్, హార్డ్‌వేర్ ఇంజనీర్లుగా బెంగళూరు, మద్రాసు, బొంబాయిలలో మరియు విదేశాలలో కూడా ఇంజనీర్లుగా పనిచేస్తున్నారు. ఇదంతా ఎవరివలన జరిగింది? ఆనాడు చంద్రబాబునాయుడు గారు హైటెక్ సిటీని ఏర్పాటు చేసి, టెక్నాలజీని పెంచినందువలన ఈ రోజు మారుమూల గ్రామాలలో ఉన్న పేదవారందరూ కూడా అంతో ఇంతో ఆర్థికంగా సౌలభ్యం పొందుతున్నారు. గౌరవమైన జీవితాన్ని అనుభవిస్తున్నారు. అదే విధంగా ఈనాడు నవ్యాంధ్రప్రదేశ్‌లో కూడా టెక్నాలజీని పెంచాలని వివిధ కంపెనీలను తీసుకువచ్చి, ఉపాధి కల్పన ద్వారా యువకులకు ప్రోత్సాహం ఇవ్వడానికి ప్రయత్నం చేస్తున్నామని తెలియజేస్తున్నాను. ఈరోజు మంత్రులందరూ కూడా ప్రభుత్వం ఏ ఏ పథకాలను, అభివృద్ధి కార్యక్రమాలను చేపడుతున్నదనే వివరాలను సభ్యులడిగిన ప్రశ్నలకు సమాధానాల రూపంలో చెప్పడం జరిగింది. ఇటువంటి అనేక పథకాలను ప్రయోజనాత్మకంగా చేయుట ద్వారా, ప్రజలందరూ నవ్యాంధ్రప్రదేశ్‌లో సుఖశాంతులతో ఉంటామనే ఒక నమ్మకంతో ఉన్నారు. ప్రతిపక్ష నాయకులు ఎంతో అనుభవజ్ఞులు. ఆంధ్రప్రదేశ్‌ను సుందరంగా తీర్చి దిద్దడానికి ఏ విధంగా ప్రభుత్వం ముందుకు పోవాలో వాటికి కావాల్సిన సలహాలు ఇచ్చి, మరింతగా ప్రోత్సహించి, ప్రభుత్వాన్ని ముందుకు నడిపేందుకు కృషి చేయాలని కోరుతున్నాను. ఈ యజ్ఞంలో ప్రతీ ఒక్కరూ ఒక సమిధగా మిగలాలని, భావితరాలు మనల్ని మెచ్చుకునే విధంగా ప్రతిపక్షం వారు కూడా తమ సలహాలను అందించాలని కోరుతూ నాకు ఈ అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలియజేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

SRI C. RAMACHANDRAIAH : First of all, I should congratulate both the Speakers. చాలా restraint గా మాట్లాడారు. నేను వారిని అభినందిస్తున్నాను. ప్రభుత్వం గురించి ట్రెజరీ బెంచెస్‌లో ఉండేవారు పొగడడంలో అసంమజసం ఏమీ కాదు. పూర్తిగా దానికి మద్దతు తెలుపుతున్నాను. కానీ మా

సలహాలకు కూడా మద్దతు ఇవ్వమని కోరుతున్నాను. Governor Speech means, it is nothing but the voice of the Government. ప్రభుత్వం తయారుచేసి, కాబినెట్ ఆమోదించిన దానినే గవర్నర్ చదువుతారు. మొత్తం text అంతా చాలా Gloomy గా ఉంది. మాకు రికార్డ్స్ అందుబాటులో లేవు కాబట్టి ఇది ఎంతవరకూ Gloomy గా ఉందనేది అసెస్ చేయలేకపోతున్నాము. కానీ కేంద్రప్రభుత్వం, ఫైనాన్స్ కమీషన్‌ను చూస్తే వీళ్లు చెప్పినంత Gloomy అక్కడ లేదు. XIV Finance Commission Report చూస్తే కూడా ఈ రోజున రాష్ట్రానికి, కేంద్రానికి చాలా తేడా ఉంది. ఏదేమైనా Industrial economy ఉండే గ్రేటర్ హైదరాబాదుకు వచ్చే షేర్‌లో మనకు వాటా రావడం లేదు కాబట్టి సాధారణంగా మనకు డెఫిసిట్ ఉంటుందనేది సామాన్య మానవుడు సైతం ఊహించగలడు. విభజన తథ్యం అని తెలిసిన తరువాత రాష్ట్రం విభజించాలని నిర్ణయం తీసుకుంటున్నాము, ఏం చేయాలని అడగడానికి స్టేక్ హోల్డర్స్ అందర్నీ, చంద్రబాబు నాయుడు గారినీ, ముఖ్యమంత్రిగారిని, మంత్రులందర్నీ పిలిచారు. నాకు చంద్రబాబు నాయుడు గారంటే చాలా గౌరవం ఉంది. చంద్రబాబునాయుడు గారు 9 సంవత్సరాలు ముఖ్యమంత్రిగా, 10 సంవత్సరాలు ప్రతిపక్షనాయకులుగా ఉన్నారు. అడ్మినిస్ట్రేషన్‌లో జరిగిన తప్పులను చూపిస్తున్నారు. Is it not your responsibility to advice the Government? మాకు ఇదికావాలి, దీనివల్ల ఈ నష్టం జరుగుతుందని వివరించాల్సిన బాధ్యత మీ మీద లేదా? ఆరోజు చెప్పలేదు. అసెంబ్లీలో చర్చ జరిగినప్పుడు కూడా హాజరవ్వలేదు. ఈ రోజు ఈ విధంగా నిందించడం ఏమిటి? అసమానతలు ఉన్న మాట వాస్తవం. బిజెపీ ప్రభుత్వం తో కలిసి అసమానతలు పోగొట్టండి, we are prepared. అసమానతలను పోగట్టేందుకు ఏపీ రీఆర్గనైజేషన్ చట్టంలో ఏం అమెండ్‌మెంట్స్ చేస్తారో we are there to support. రాష్ట్రాన్ని దృష్టిలో పెట్టుకుని మాట్లాడుతున్నామే కానీ ముఖ్యమంత్రిగారిని తప్పుపట్టాలని కాదు. XIV Finance Commission లో, ఫైనాన్స్ కమీషన్‌లో, రైల్వే బడ్జెట్‌లలో అన్నింటిలో కూడా న్యాయం జరగలేదని మొదటిగా బాధపడింది ముఖ్యమంత్రిగారే కదా? అసంతృప్తి వ్యక్తం చేసింది కూడా ముఖ్యమంత్రిగారే కదా? నారెక్కలు విరిచేశారు నేను ఏ విధంగా ఎగరగలను అని ఆవేదన వ్యక్తం చేసింది కూడా ముఖ్యమంత్రి గారేకదా? ఆ విధంగా చెబుతూ, ప్రజలందరి చేత బిజెపీని తిట్టించారు. ముఖ్యమంత్రిగారు ఇచ్చిన displeasure వలనే ప్రజలు బిజెపీని తిడుతున్నారు. మీడియా, ఛానల్స్, all sections of the society ఈ విషయం గురించి చర్చించుకుంటున్నారు. ఈరోజు బిజెపీ ఈ స్థితిలో ఉండడానికి గల కారణం చంద్రబాబు నాయుడు గారే. మేము చెప్పలేదు. ఆ నాయకులేదో మేమే చెప్పామనుకుంటున్నారు. కామినేని శ్రీనివాస్ గారు కూడా మమ్మల్ని లాగాలని చూశారు. పొరపాటున కూడా మేము కలగజేసుకోము. మీ తాళిబొట్టు పల్చగా ఉంటే చేంతాడు వేసుకొని కట్టుకోండని సలహా ఇస్తున్నాము. మేము అందుకే ఏపీ రీ ఆర్గనైజేషన్ చట్టంలో ఏ ఏ వెసులుబాట్లు పెట్టారో అవన్నీ అమలు చేయించుకుందామని కోరుతున్నాము. మీకు తెలుసు కడపకు స్టీల్ ప్లాంటు అంత తేలికగా వస్తుందా? 10 మంది ముఖ్యమంత్రులు ఈ రాష్ట్రానికి వచ్చినాకూడా తీసుకురాగలుగుతారా? వైజాగ్ లో స్టీల్ ప్లాంటు తీసుకురావడానికి ఎంత కష్టపడ్డారు? అటువంటి స్టీల్ ప్లాంటు చట్టరీత్యా కడపకు మంజూరయ్యింది. There is no way to escape.

మ. 12.50

పోలవరం ప్రాజెక్టు, ఇంటర్ స్టేట్ డిస్ప్యూట్. మామూలు పరిస్థితుల్లో అమలవడం మహా కష్టం. దానిని నేషనల్ ప్రాజెక్టుగా డిక్లేర్ చేయించాము. అది ఒక్కటే కాదు, దేశంలో ఇటువంటి ప్రాజెక్టుకు కేంద్రప్రభుత్వం ఎక్కడైనా బాధ్యత తీసుకున్నదా? లేదా? అని నాకు అనుమానం. Polavaram Irrigation Project is hereby declared as National Project. The Central Government shall execute the project. దీనిని సెలక్ట్ చేయడానికి కేంద్ర ప్రభుత్వానికి అధికారం ఉందా? లేక రాష్ట్ర ప్రభుత్వానికి అధికారం ఉందా అనేది నాకు ఇప్పటికి అనుమానమే. వాళ్లేమంటున్నారంటే the Central Government shall execute the project and obtain all requisite clearances including Forest & Environmental. కేంద్ర

ప్రభుత్వం పోలవరం నిర్మాణాన్ని భుజాన వేసుకుంది. నాదృష్టిలో, నాకున్న అనుభవంలో, నా పరిజ్ఞానంలో, భారతదేశంలో నేషనల్ ప్రాజెక్టుగా ప్రకటించారు గానీ, ఏ కేంద్ర ప్రభుత్వము కూడా దానిని భుజాన వేసుకున్న సందర్భం లేదు. ఇంతటి వెసులు బాటు ఇంకెక్కడ వస్తుంది.

MR. DEPUTY CHAIRMAN : Anybody is taking note of all these points from the Government side.

SRI C. RAMACHANDRAIAH: Generally, they will depend upon the Stenographers and Reporters. That is the practice in this House.

అధ్యక్షా, అదేవిధంగా విద్యారంగంలో, వైద్యరంగంలో మనం ఇక్కడ ఏమైతే పోగొట్టుకుంటున్నామో, అవన్నీ వివిధ ప్రాంతాలలో స్థాపించడానికి వెసులుబాటు కలిగించి, వాటికి నిధులు కూడా కేటాయించడం జరిగింది. తరువాత వెనుకబడిన ప్రాంతాలైన రాయలసీమ, ఉత్తరాంధ్ర జిల్లాలలో పరిశ్రమలు అభివృద్ధి చెందలేదు. వాళ్ల తలసరి ఆదాయం పెరగలేదు. నీటి పారుదల సౌకర్యాలు లేవు, పారిశ్రామికంగా అభివృద్ధి చెందాలి. మినరల్ రిసోర్సెస్ ఉన్నాయి. మౌలిక సదుపాయాలు పెంచాలనే ఉద్దేశంతో, అక్కడ పారిశ్రామికాభివృద్ధికోసం, physical incentives ప్రోత్సాహకాలు, ఆదాయపు పన్నులు గాని, investment allowance, duty exemptions గాని ఇస్తామని చట్టంలో పెట్టాలి. ప్రత్యేకహోదా ఒక్కటి మాత్రమే చట్టంలో పెట్టలేదు. ప్రత్యేకహోదా గురించి మా మంత్రులు తరువాత వెళ్లి ప్రధానమంత్రికి చెప్పారు. వాళ్లు శ్రీ వెంకయ్యనాయుడు గారితో మాకు సపోర్ట్ ఇవ్వమని మాట్లాడి వారి ద్వారా వెళ్లారు. ప్రధానమంత్రి గారు రాష్ట్రానికి ఐదు సంవత్సరాలు మేము ప్రత్యేకహోదాను కల్పిస్తున్నామని, లేకపోతే అక్కడ అభివృద్ధి జరగదని ప్రకటించారు. మేము ప్రత్యేకహోదా గురించి ఎందుకు ఖచ్చితంగా అడుగుతున్నామంటే, నాకున్నటువంటి లెక్కల ప్రకారం ఈ ప్రత్యేకహోదాలో మొత్తం భారతదేశంలో ఉన్న రెవెన్యూ మొత్తంలో 30 శాతం ప్రత్యేకహోదా ఉన్న రాష్ట్రాలకు వెళ్లిపోతుంది. మిగిలిన 70 శాతం మిగతా రాష్ట్రాలకు వస్తుంది. ప్రత్యేకహోదా కల్పించినట్లయితే ఆ 30 శాతంలో మనకు వాటా లభిస్తుంది. కాబట్టి మనకు ఎక్కువ ఆదాయం వస్తుంది. కేంద్ర ప్రభుత్వం నుంచి వచ్చే నిధులు 30 శాతం, otherwise, it is only 30%, ఈ 60 శాతం ఇంక్రిమెంటల్‌గా ఉండే డిఫరెన్స్ దాదాపు రూ.10,000/- కోట్లు. దానిలో ఎక్కువ తక్కువలు కూడా ఉండవచ్చు, దానికి నేను కాదనను. శ్రీ వెంకయ్యనాయుడు గారు చెప్పినట్లు సంవత్సరానికి రూ.1,00,000/- కోట్లు తేగలిగితే, 10 సంవత్సరాలలో లక్షకోట్ల రూపాయలతో మనము ఈ పదమూడు జిల్లాలలో ఎన్నో మౌలికసదుపాయాలు కల్పించవచ్చు. ఇవేకాక industrial incentives కూడా ఇవ్వడానికి అవకాశం ఉంది. ప్రత్యేకహోదా వస్తే గ్రాంట్లే ఇస్తారని చాలామంది అనుకుంటున్నారు, కానీ దానికన్నా ప్రధానమైనది, ముఖ్యమైనది పరిశ్రమలు పెట్టడానికి వెసులుబాటు, సౌకర్యాలు, ప్రోత్సాహకాలు కల్పించడానికి అవకాశం ఉంది. అందువల్ల ప్రత్యేకహోదా ఇవ్వమని అడుగుతున్నాము. ప్రత్యేకహోదా ఆంధ్రప్రదేశ్‌కు ఇవ్వడానికి కొన్ని కారణాలు చెప్పారు. ఇది ఎంత అబద్ధమంటే, ప్రత్యేకహోదా కల్పించడానికి 4 కారణాలు ఉన్నాయి. 1) Hilly and difficult areas (పర్వత ప్రాంతాలు), 2) Low population density and sizable share of Tribal population (ఎక్కువ ట్రైబల్స్ ఉండే చోట ఎక్కువ ఖర్చవుతుంది కాబట్టి వారికి ప్రత్యేక హోదా కల్పించాలి.), 3) Strategic location with neighboring countries. (సరిహద్దు దేశాలు ఉంటే వేరే దేశాల నుంచి యుద్ధాలు జరిగే ప్రమాదముంది) మనపైన external aggression వస్తుంది కాబట్టి ఆ రాష్ట్రాన్ని జాగ్రత్తగా చూసుకోవడానికి అక్కడ ఖర్చులు ఎక్కువగా ఉంటాయి కాబట్టి ప్రత్యేకహోదా కల్పించాలి. 4) Economic and Infrastructural backwardness. ఆంధ్రప్రదేశ్‌కి ఇప్పుడు అదే ఉంది. ఆర్థికంగా ఎదగడానికి మౌలిక సదుపాయాలు సరిగా లేవు. అదే కదా మనం క్లెయిమ్ పెట్టేది. ఈ 13 జిల్లాలు బేసిక్‌గా అగ్రేరియన్ ఎకానమి. వ్యవసాయంగా ఉండేటువంటివి. వైజాగ్ స్టీల్ వంటి ప్లాంట్స్ ఉన్నాయి తప్ప పెద్ద ప్లాంట్సేమి ఇక్కడ లేవు. ఇప్పుడు మనం తెచ్చుకోవాలి. దానికి మనం మౌలికసదుపాయాలు ఏర్పరచుకోవాలి. నిధులు కావాలంటే ప్రత్యేక హోదా కల్పించడానికి అవకాశం ఉంది,

అదికాక non-viable రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగోలేదని, non-viable గా ఉందని ముఖ్యమంత్రిగారే చెబుతున్నారు. ఈ రెండు కారణాలు ఉండగా ఈ రాష్ట్రానికి ప్రత్యేక హోదా కల్పించే అవకాశం లేకపోవడం ఎంతవరకు సమంజసం.

కేంద్ర ఆర్థిక పరిస్థితి బాగాలేదనేది రెండవ కారణం. ఇది ఇంకా అబద్ధం. వృద్ధి రేటు పెంచారు. క్రిందటి సంవత్సరం వృద్ధి రేటు 6.9 శాతంగా ఉండగా, ఇప్పుడు 7.4 శాతానికి తెచ్చారు. అంటే 0.5 శాతం ఈ సంవత్సరమే పెరిగింది. తరువాత సంవత్సరం ఇంకా పెరుగుతుంది. దాదాపు 30 లక్షల కోట్ల రూపాయలు coal blocks auctions లో వచ్చే అవకాశం ఉంది. ఈ రోజుకి 19 పూర్తి అయ్యాయి, 19 out of 240, 2 లక్షల కోట్లు రూపాయల పైచిలుకు ఇప్పటికే ఆదాయం వచ్చింది. 3G spectrum auction base price is Rs. 62 crore. అది ఎన్ని లక్షల కోట్లు పోతుందో. మాకు తెలిసి చమురు ధరలు తగ్గితే, 110 నుంచి 50,51,52,54 ఆ మధ్యలో ఉంటే customs duty తగ్గిపోయింది. వీళ్లు డ్యూటీ పెంచారు. కేంద్రప్రభుత్వం దానిలో చార్జ్ చేసి లాగేసుకున్నారు. ఈ మార్చి 31వ తేదీకి ముప్పై నాలుగున్నర కోట్లు. తరువాత 40వేల కోట్ల పైచిలుకు ప్రభుత్వ రంగంలో షేర్లు అమ్మి డబ్బులు తీసుకోవాలనే ప్రొవిజన్ పెట్టారు. ఇవన్నీ పోగా జాతిని ఉద్దేశించి రిపబ్లిక్‌డే నాడు ప్రణబ్‌ముఖర్జీ గారు దేశ ఆర్థిక పరిస్థితి చాలా ఆశా జనకంగా ఉందని అన్నారు. మరి మనం శ్రీ వెంకయ్యనాయుడు గారి మాట వినాలా? ప్రధానమంత్రిగారి మాట వినాలా? అసలు ఎవరు ప్రభుత్వానికి అధిపతి? మీరు ఇవ్వలేకపోతే ఇవ్వలేమని చెప్పండి. అంతేకాని ఇవన్నీ చెప్పడం అసమంజసం. అబద్ధాలు చెప్పడం సరికాదు. అందువల్ల నేను ప్రభుత్వానికి సపోర్ట్‌గా పోరాడడానికి సిద్ధంగా ఉన్నాను. ఈ బడ్జెటులో ఆర్థికమంత్రిగారు కూడా ఏమి చేయలేరు. రేపు పెట్టే బడ్జెటుని కూడా మేము కామెంటు చేయలేము. బడ్జెటు ఉంటేనే ఆయన దానికని, దీనికని కేటాయిస్తారు. కానీ అలా చేయడానికి ఆయనకు అవకాశం చాలా తక్కువగా ఉంది. అందుకని కేంద్రప్రభుత్వం నుంచి తెచ్చుకుందామంటే రాష్ట్రప్రభుత్వమే సహకరించడం లేదు. మేమేదో లాభం పొందాలని కాదు. 4 సంవత్సరాల వరకు ఎన్నికలు లేవు. మేము దీనివల్ల ఏమి లాభం పొందలేము. ఎన్నికలు దగ్గరకు వచ్చినప్పుడు మేము చేసేది చేస్తాము. కానీ ఇప్పుడు ఆ దృష్టితో మేము చేయడం లేదు. రాష్ట్ర ప్రభుత్వాన్ని కాపాడాలనే దృక్పథంతోనే మేము ఉన్నాము. రాష్ట్రప్రభుత్వానికి ప్రత్యేకహోదా గురించి తెలిసిరావాలని మేము అంతగా పోరాటం చేస్తున్నాము. ఆర్థిక మంత్రికి కూడా ఫోన్ చేసి మాట్లాడారని మేము విన్నాము. నిన్న రాజ్యసభలో ప్రత్యేకహోదాపైన చర్చ జరిగింది. మేము అన్ని రకాలుగా ప్రయత్నం చేస్తున్నాము. సోనియాగాంధీగారు కూడా లోక్‌సభలో మాట్లాడారు. మన్మోహన్‌సింగ్ గారు రాజ్యసభలో మాట్లాడుతున్నారు. ఆయన ప్రధానమంత్రిగారికి చెప్పిన దానికి ఏమిటి విలువ? ఈ రోజు చట్టంలో పెట్టలేదని చెబుతున్నారు. చట్టంలో పెట్టకున్నా చట్టసభలో ఈ దేశ ప్రధాని ఒక హామీ ఇస్తే, హామీ జరగాలా? లేదా? చట్టంలో లేదని తప్పించుకోవడం ఎంతవరకు సమంజసం?

మ.1.00

శ్రీమతి పమిడి శమంతకమణి : అధ్యక్షా, గౌరవసభ్యులు ప్రత్యేక హోదా గురించి చెప్పారు. చాలా సంతోషం. కానీ నేను ఒక్కటే మనవి చేసుకుంటున్నాను, వాళ్లను విమర్శించాలనే ఉద్దేశం కానేకాదు. ముఖ్యంగా రామచంద్రయ్య గారిని మేము ఎంతో గౌరవంగా చూస్తాము. ఈ రోజు కేంద్రాన్ని, ఈ రాష్ట్ర ప్రభుత్వాన్ని ఇవన్ని కల్పించడం లేదు అని అంటున్నారు. వీటి కొరకు మీరెందుకు పోరాడడం లేదు అని అంటున్నారు. నేనుచెప్పేది ఏమంటే విభజన జరిగేటప్పుడు మీరు ఇక్కడే (అధికారంలో) ఉన్నారు, మేము అక్కడ (ప్రతిపక్షంలో) ఉన్నాము. ఆ విభజన జరిగేటప్పుడు ఇవన్నీ జరుగుతాయని తెలుసు, బాధలన్నీ పడతామనీ తెలుసు అని మీరే అన్నారు కాబట్టి మీరు వీటన్నిటి కొరకు ఎందుకు అడగలేదు? విభజనకు

ఆరు నెలలు క్రితమే విభజన జరుగుతుందని ఆనాటి మంత్రులందరికీ కూడా తెలిసిన విషయమేనని అందరికీ తెలిసిన విషయమే. అది బహిరంగ రహస్యం.

శ్రీ సి. రామచంద్రయ్య ః అది తరువాత మాట్లాడుకుందాము.

శ్రీమతి పమిడి శమంతకమణి ః ఆరోజు ప్రధానమంత్రి మన్మోహన్ సింగ్ గారు ఉన్నప్పుడు మరి సోనియాగాంధీ నాయకత్వంలోనే కదా ఈ విభజన జరిగింది. నలుగురు మన తెలుగువారు మంత్రులు ఉంటే శ్రీకృష్ణ కమిటీ నివేదిక గురించి మాట్లాడండి అని అన్నా మాట్లాడలేదు. నేను ఏమంటున్నానంటే ఈ రోజుకి అయిన మేము వెంబడి తీసుకుపోవాలని ఏమి లేదు, మీకు ఢిల్లీ ఫ్లైట్ తెలుసు, సోనియాగాంధీ గారి ఇల్లు తెలుసు మీకు అన్ని తెలుసు మీరందరూ కలసి ఈ రోజు బలోపేతంగా వెళ్లి, ఆ రోజు వాగ్దానం ఇచ్చినప్పుడు మేము ఈ ఆలోచనలో ఉన్నాము, ప్రత్యేక హోదా కానీ ఈ రకమైన బడ్జెట్ ఆంధ్రప్రదేశ్‌కి ఇవ్వాలనే ఒక ఆలోచనలో ఉన్నామనే మీ వాళ్లతో చెప్పించమని నేను అడుగుతున్నాను.

శ్రీ సి. రామచంద్రయ్య ః సార్, సోదరి కరెక్ట్‌గా చెప్పింది. అది ఇది వరకే అమలుపరచడం జరిగింది. మేము మీకోసం వేచిచూడలేదు. మేము మాలీడర్లందరూ కలసి పార్లమెంట్‌లో అన్ని పార్టీనాయకులను అడిగాము. ఎం.పిలతోకూడా మాట్లాడాము. మూడు రోజులు అక్కడనే ఉన్నాము. మాకు విమానాలు ఏ టైములో తిరుగుతాయి, వాటి రేటు కూడా మాకు తెలుసు. ఇవన్నీ మాకు తెలుసు. మాకు మీరుచెప్పితే ఎట్లా? రాష్ట్ర విభజన చట్టంలో ఇవన్నీ ఎలా వచ్చాయి? మా మంత్రులు వెళ్లి పోరాడారు, Group of Ministers కమిటీ పెట్టారు, ఆ కమిటీలో చాలా రోజులు negotiations జరిగాయి. జరగకపోతే ఇవన్నీ ఎలా వచ్చాయనుకున్నారు, విభజన గురించి మీరు చెబుతున్నారు. దీనిపై నేను మాట్లాడదలచుకోలేదు, కానీ మాట్లాడుతున్నాను అక్కడ resolution pass చేసింది ముఖ్యమంత్రి గారు. ఇక్కడ నేను Leader of the House గా నేను resolution pass చేసాను. రూలింగ్ పార్టీలో ఉండి కూడా కేంద్రంలో ఉన్న మా రూలింగ్ పార్టీని Oppose చేసేటువంటి ధైర్యం మాకు ఉండేది. అసలు ఎక్కడకు పోయింది ఇది. నెహ్రూ గారు, ఇందిరాగాంధీ గారు, రాజీవ్‌గాంధీగారు ఇవ్వలేదే. అసలు ఈ సమస్య ఎందుకు వచ్చింది? మీరు మొట్టమొదటి సారి తీర్మాన ం చేసి మేము పొలిట్‌బ్యూరోలో తీర్మానం చేశాము మీరు తెలంగాణా ఇవ్వాల్సిందే అని చంద్రబాబుగారు లెటర్ పంపించినప్పుడు ......

శ్రీ ఎన్. చినరాజప్పః అప్పుడు రాజశేఖర రెడ్డిగారు చేసారు,

శ్రీ సి. రామచంద్రయ్య ః అప్పుడు రాలేదు. ఎందుకంటే, పొలిటికల్ కన్సస్ లేదంటూ పక్కన పడేశారు. మొదటిసారి ఒక అపోజిషన్ పార్టీ వాళ్లు ఏమో ఒటు వేయండి రెండు రాష్ట్రాలు ఇస్తాము అని బి.జె.పి వాళ్లు 20 సంవత్సరాల క్రితమే కాకినాడలోకూర్చోని చెప్పారు. సి.పి.ఐ ఇవ్వమని చెప్పింది. కొత్తగా వచ్చిన వైకాపా ఇవ్వమని చెప్పింది. ఇవన్నీ చేసిన తరువాత టి.ఆర్.ఎస్ పార్టీ ఒక ఉద్యమం తీసుకొని వస్తే వందలమంది ఆత్మాహుతి చేసుకునే పరిస్థితి వచ్చింది. life stand still అయిపోయింది. Government Activity దెబ్బతిన్నది. production దెబ్బతిన్నది. గవర్నమెంటుకు రావలసిన రెవెన్యూలు పోతున్నాయి. ఈ పరిస్థితుల్లో అధికారంలో ఉండేటువంటి పార్టీ నిర్ణయం తీసుకోవలసి వచ్చింది. నిర్ణయం తీసుకున్నాము. సరే మేము అన్నామని, అది మీరు విషప్రచారం చేశారు. ప్రజలు కూడా నమ్మారు. మేము ధైర్యం లేక ప్రజల ముందుకు వెళ్లలేదు. అప్పుడే ప్రజలకు ఈ వాస్తవాన్ని చెప్పిఉంటే భిన్నంగా ఉండేది. కానీ మేము punish అయ్యాము. ప్రజాతీర్పును మేము గౌరవిస్తున్నాము. ఆ అంశం ముగిసింది. ఈ విధంగా రాష్ట్రంలో ఇబ్బందులు ఉంటాయి. Disturbance లేకుండా status-quo ఉంటే ఏమి ఉండదు. సోదరి చెప్పింది కాబట్టి నేను ఈ అంశం గురించి మాట్లాడుతున్నాను.

శ్రీమతి నన్నపనేని రాజకుమారిః సరే ఇప్పుడు అయిపోయిందండీ, విభజించిన విధానం గురించి ఇవాళ వ్యతిరేకిస్తున్నాము. ఆ రోజున అందరూ లేఖలు ఇచ్చారు ......

శ్రీ సి. రామచంద్రయ్య ః ఏ విధానమో చెప్పి ఉండవలసింది. ఆ రోజు ఎందుకు పరిగెత్తుకొని పోయారు?

శ్రీమతి నన్నపనేని రాజకుమారిః హైదరాబాదుతో కూడినటువంటి రాజధాని కూడా మొత్తం వాళ్లకు ఇవ్వమని చెప్పామా? ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక ప్రతిపత్తికానీ, లేక డబ్బుగానీ ఎంత ఇస్తారు అని చెప్పకుండా విభజించమని చెప్పామా? లేకపోతే ఆంధ్రప్రదేశ్‌కు అన్యాయం చేయండి మొత్తం ఇక్కడే ఇచ్చేయమని చెప్పామా, లేకపోతే ఆంధ్రప్రదేశ్‌కు మీరు ఎంత ఇస్తున్నారు, ఎంత బడ్జెట్ ఇస్తున్నారు ఎన్ని లక్షల కోట్లు ఇస్తున్నారు అని అడగకుండానే చెప్పకుండానే ఇచ్చేయమని చెప్పామా? గబాగబా రాసేసి హైదరాబాదు కూడా ఇచ్చేసి .....

శ్రీ సి. రామచంద్రయ్య ః ఎందుకు చెప్పలేదు? ఇక్కడ డిస్కషన్ జరుగుతూ ఉంటే ఛాంబర్‌లో కూర్చొని సభకు రాలేదు. రాష్ట్రాన్ని విభజించేది, ఇంత మంది సెంటిమెంట్స్‌తో కూడుకున్న సమస్యపై చర్చ జరుగుతున్నప్పుడు, చర్చలో పాల్గొనకపోవడం బాధ్యతారాహిత్యం కాదా?

శ్రీమతి నన్నపనేని రాజకుమారిః విభజించే విధానంలో అన్యాయం జరిగిందని మేము బాధ పడుతున్నాము.

శ్రీ ఎం.సుధాకర్‌బాబుః ఈ రోజు వరకూ, విభజన చేసిన పార్టీ కాంగ్రెస్ పార్టీ అని విషప్రచారం చేసారు. తెల్లవారిన వెంటనే వెళ్లి ఇందిరాగాంధీ, రాజీవ్ గాంధీ విగ్రహాలను ధ్వంసం చేశారు. ప్రజలలో కూడా హింసను create చేసారు. కానీ నేను ఒక్కటే మాట చెబుతున్నాను మా పార్టీ నాయకులు ఈ విధంగా చేస్తే తెల్లవారిన వెంటనే మేము అంతా కూర్చోని ఎం.ఎల్.ఎలు, ఎంఎల్.సి లు, ముఖ్యమంత్రి గారు, పి.సి.సి ప్రెసిడెంట్‌తో సహ కూర్చోని మా పార్టీ తీర్మానానికి వ్యతిరేకంగా రాష్ట్రం సమైక్యంగా ఉండాలని తీర్మానం చేశాము.

శ్రీ సి. రామచంద్రయ్య ః సొంత ప్రభుత్వంపైన No confidence motion పెట్టినటువంటి సభ్యులు కల పార్టీ ఇది. అంత తీవ్రంగా oppose చేసాము. ఏమి చేసారు మీరు? లెటర్ తీసుకు వెళ్లి ఇచ్చారా?

శ్రీ ఎం.సుధాకర్‌బాబుః మా క్యాబినెట్ మంత్రులు పార్లమెంట్‌లో వెల్‌లోకి వెళ్లి తీర్మానం చేయడం జరిగింది. నారాచంద్రబాబునాయుడు గారు కాని, మీరు గానీ ఈనాటి వరకు సమైక్యం అనే మాట అన్నారా? చూపిస్తారా?

(అంతరాయం)

శ్రీ సి. రామచంద్రయ్య ః నేను మరీ రిక్వెస్ట్ చేసేదేమిటంటే ఈ బ్లేమ్ గేమ్‌ను ఆపేద్దాం. ఇంక బ్లేమ్ చేసేకొద్దీ మీరే నష్టపోతారు. మేము all ready నష్టపోయాము. అద్దాల బీరువాలో మీరు ఉన్నారు. మేము లేము. మీరు రాయి వేసినా, మేము రాయి వేసినా మీకే తగులుతుంది. మేము already punish అయ్యాము. మాకు ఇంతకన్నా punishment ఏమి వస్తుంది? Punishment అనేది వస్తే మీకే వస్తుంది. గ్రామాలలోకి వెళ్లండి పరిస్థితులు ఎలా ఉన్నాయో మీకు తెలుస్తుంది. అందుకే మీ గుండెల్లో నుంచి మాట్లాడండి అమ్మా, నాలుక నుంచి మాట్లాడకండి. సమస్యలు అలా ఉన్నాయి. పన్నులు ఎక్కువగా వేసేటువంటి పరిస్థితి రాష్ట్రంలో లేదు. paying capacity లేదు. కేంద్రప్రభుత్వం మాదిరిగా పిచ్చిపిచ్చిగా taxation వేస్తే దెబ్బతింటుంది. వాళ్లు కార్పొరేట్ taxation తగ్గించి ప్రజల టాక్స్‌ని పెంచేసారు. మన Finance

Minister అంత imprudent గా వెళ్లరని నా నమ్మకం. అటువంటప్పుడు రెవెన్యూస్ ఏట్లా వస్తాయంటారు. మనకు Industries లేవు. IT Sector లేదు. కాబట్టి కేంద్రము నుంచి రావలసినవి మనము పోరాడి తెచ్చుకోవలసి ఉందనే దృక్పథంతోనే ఇంత పాకులాట చేసాము కానీ, లేకుంటే అసలు పాకులాడం. నెపోలియన్ మీ పొలిటికల్ adversary తప్పులు ఎప్పుడు చూపించకండి చూపిస్తే వాళ్లు rectify చేసుకుంటారని అన్నారు, అయినా కూడా రాష్ట్ర ప్రయోజనాల దృష్ట్యా మీ తప్పులు మేము చూపిస్తున్నాము. లేకపోతే పోనీలే వీళ్ళు తప్పులు చేయనివ్వండి, ప్రజలు వీళ్లను తిట్టుకుంటారు అనేటువంటి పరిస్థితిలో ఉండేవారము. కానీ మేము అలాలేము ప్రజల Interest చూస్తున్నాము. ఇవాళ పోలవరము ప్రాజెక్టు గురించి mention చేశారు. వంద కోట్లు ఇచ్చారు. దాంట్లో చాలా వరకు రూమర్స్ ఉన్నాయి. చాలా అనుమానాలు ఉన్నాయి. కేంద్రప్రభుత్వమే ఈ ప్రాజెక్టు గురించి అనుమానిస్తుందని నాకు ఢిల్లీలో చెప్పారు. మీరు పోలవరంను త్వరగా పూర్తి చేయండి. అది Interstate border disputes ఉండేటువంటిది. పైన కర్ణాటక, మహారాష్ట్ర రెండు ఉన్నాయి. ఇప్పుడు తెలంగాణా ఒకటి వచ్చింది. దీన్ని పూర్తి చేయకుండా మీరు పట్టిసీమ ప్రాజెక్టును తీసుకోస్తున్నామని ఒక జి.వో.ను విడుదల చేసారు. సరే అందులో 22 శాతం estimates పెంచారు, కిక్ బ్యాక్స్ అవీ ఇవీ అని రకరకాలుగా రూమర్స్ వస్తున్నాయి. వాటిలో వాస్తవాలు దేవుడికే తెలియాలి.

మ. 1.10

కానీ, ఆ ప్రాజెక్టు వల్ల ఇప్పుడు వచ్చిన లాభం ఏమిటి? రాయలసీమ వారికి చక్కిలిగిలి పెడతారా? ఆ నీళ్లు తీసుకువచ్చి రాయలసీమకు ఇస్తానంటారా? పోలవరం శాంక్షన్ అయితే, బచావత్ అవార్డు ప్రకారం గోదావరి నుంచి కృష్ణాకు సుమారు 80 టిఎంసిల నీళ్ళు ఉండాలి. ఆ 80 టిఎంసిలలో పైన ఉపరితలంలో ఉండే రాష్ట్రాలు కర్ణాటక, మహారాష్ట్రకు ఇవ్వాలి. సుమారు 45 టిఎంసిల వరకు మన ఆంధ్రా ప్రాంతానికి ఉమ్మడి రాష్ట్రం ఉన్నప్పుడు నీళ్ళు వస్తాయి. విడిపోయిన తరువాత ఎన్ని నీళ్లు ఇస్తారో ఇప్పుడు ఇవ్వండి. మీకు రాయలసీమ ప్రాంతం అంటే గౌరవం, అభిమానం ఉంటే, కొన్ని నీళ్ళు ఇవ్వండి. అవి ఇవ్వకుండా పోలవరం పూర్తి అయ్యేంతవరకూ ఈ స్కీం ఉంటుందని, ఆ తరువాత ఈ స్కీంని ఎత్తేస్తారని కూడా అంటున్నారు. ఈ పైపులు, మోటార్లు ఎక్కడో వాడతారని కూడా అంటున్నారు. వీటిబదులు పోలవరం ప్రాజెక్టునే పూర్తి చెయ్యండి. అసలు ఎవరికోసం ఈ పట్టిసీమ. రాయలసీమ పేరుతో ఇంతకు ముందు బచావత్ అవార్డులో ఒకటి ఉండేది. గతంలో శ్రీ ఎన్.టి. రామారావుగారు ఉన్నప్పుడే మేము ఆయనతో, అన్నగారు గుడ్డివాడిని చూపించి, మంచి వాడిని తీసుకొని ఎంజాయ్ చేస్తున్నామని చెప్పాము. ఈ విషయాలు మీకు బాగా తెలుసు. తెలుగు గంగ స్కీంలో మేము కొట్లాడి తెస్తే, రాయలసీమ విమోచన సమితి పెట్టి, పోరాడి, అప్పుడు పెద్దాయనకు చెపితే, ఆయన ఏ పర్మిషన్లు లేకుండా వచ్చి, పునాది రాయి వేశారు. Along with two Chief Ministers. అందులో నెల్లూరు ప్రాంతం వాళ్ళు ఎక్కువ భాగం తీసుకువెడితే, అప్పుడు మేము పోరాడాము. మీరు ఆ విధంగా రాయలసీమ పేరు చెప్పి, పట్టిసీమను పెట్టి ఎందుకు మమ్మల్ని ఈ విధంగా మోసం చేస్తారు. మీకు నిజంగా అభిమానం ఉంటే, పోలవరం నుంచి వచ్చే 45 టిఎంసిలలో మాకు ఒక 25 టిఎంసిల నీటిని ఇవ్వండి.

హంద్రీనీవా, గాలేరు-నగరి ప్రాజెక్టుల నిర్మాణం ప్రస్తుతం ఆ ప్రాంతాలలో జరుగుతోంది. కాంగ్రెస్ హయాంలో నిర్లక్ష్యం చేశారని అంటున్నారు కానీ, ఇరిగేషన్‌లో ఎప్పుడు నిర్లక్ష్యమైనదో నేను అంకెలతో సహా చెపితే మీరు బాధపడతారు. ఇరిగేషన్‌లో పెద్దాయన ఎన్.టి.రామారావుగారు పోయిన తరువాత ఎన్. చంద్రబాబునాయుడు గారు ఇరిగేషన్‌ను పట్టించుకోలేదు. ఆయన కనుక అప్పుడే పట్టించుకుని ఉంటే, ఇప్పుడు రాయలసీమకు ఈ దౌర్భాగ్యం ఉండి ఉండదు. ఇప్పటికైనా మించిపోయింది లేదు. నేను సోదరీమణులకు చెప్పేది ఏమిటంటే, మీరైనా ఆ రెండు నదలు గాలేరు-నగరి, హంద్రీనీవా ప్రాజెక్టులకు కేటా

యింపులు లేవు. అవి లిఫ్ట్ ఇరిగేషన్‌కు సంబంధించినవి. కనీసం ఇప్పుడు పోలవరంలో వచ్చే నీళ్ళని అయినా వాటికి వదలమని చెప్పండి. పట్టిసీమది అయ్యేది లేదు, చచ్చేది లేదు.

పోలవరం ప్రాజెక్టు పూర్తి అయ్యేంతవరకే పట్టిసీమ అని జీవోలు ఇష్యూ చేయడం. వాటికి వరదలు రావచ్చు. అయితే అందులో భిన్నాభిప్రాయాలు కూడా ఉన్నాయి. కృష్ణా బేసిన్‌లో కూడా అప్పుడు కృష్ణా, గోదావరి నదులకు వరదలు వస్తాయని, నీటిని పంప్ చేస్తే అవి ఎక్కడకు పంపించాలి, స్టోరేజ్ లేదు, తిరిగి నదులలో వెయ్యాలి. ఇవన్నీ సాంకేతికంగా ఉండే సమస్యలని నేను వాటి జోలికి వెళ్ళడంలేదు.

(ఈ దశలో శ్రీమతి నన్నపనేని రాజకుమారి గారు మాట్లాడడానికి తమ స్థానంలో లేచి నిలబడ్డారు.)

లేదమ్మా, దయచేసి i am not yielding, let me complete.

శ్రీమతి నన్నపనేని రాజకుమారి : శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు గారు ఇరిగేషన్‌ను పట్టించుకోలేద నేది చాలా అభ్యంతరకరమైన మాట.

శ్రీ సి. రామచంద్రయ్య : అమ్మా ! చాలా అభ్యంతరకరంగా మాట్లాడతాను, మీరు కావాలంటే తరువాత సమాధానం చెప్పండి. మీరు మాట్లాడినప్పుడు నేనేమీ చెప్పలేదు. మీరు తరువాత చెప్పండి. మా బాధలు మేము చెపుతున్నాం అంతే. మీకు కావాలంటే, తరువాత వాటిని క్లారిఫై చెయ్యండి.

ఈ రోజున రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బావుండలేదనేది సర్వత్రా అందరూ చెపుతున్నారు. ప్రజలందరూ త్యాగాలు చేయాలి. ఆ త్యాగాలు అధికారంలో ఉన్న వారి దగ్గర నుంచి అంటే మీ దగ్గర నుంచి రావాలి. మీరు రెండు, మూడు సార్లు ఆఫీసుల కొరకు మరమ్మత్తుల క్రింద ఖర్చులు, చీటికి మాటికి స్పెషల్ ఎయిర్ క్రాఫ్ట్స్. ముఖ్యమంత్రిగా ఆయన స్టేటస్ మెయింటైన్ చేయాలి. నేను కాదు అనను. ముఖ్యమంత్రిగారి స్టేటస్ ఎప్పుడూ తగ్గకూడదు. మీరు కోట్ల రూపాయలను వరల్డ్ ఎకనామిక్ ఫోరంకు పెట్టారు. అందులో ఏం సాధించాం? I dare to ask. ఆ వరల్డ్ ఎకనామిక్ ఫోరంలో శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడిగారి ప్రొఫైల్ పెరగడం తప్ప, రాష్ట్రం ఏ విధంగా లాభ పడింది? If you want to go, go with your own funds. కాబట్టి austerity measures ని ప్రభుత్వం ఏమైనా పాటించిందా? మీరు ఏం పాటించలేదు. ఏదో మెసేజ్ పంపించామని ఒకసారి క్యాబినెట్ మీటింగ్ అక్కడ, మరొకసారి ఇక్కడ, ప్రభుత్వ యంత్రాంగాన్ని అంతా అక్క డకు తరలించడం, ఆ ఖర్చులు ఇవన్నీ ఎందుకు? మరొకరు కుర్చీ లేదని, ఇంకొకరు చొక్కా లేదని, మిగిలి నవి లేవని అంటారు, అసలు ఈ దుబారా ఖర్చులు ఎందుకు? కాబట్టి, మీరు austerity measures ని మెయింటైన్ చేసి ప్రజలకు చెపితే వారు కూడా అనుసరిస్తారు. మీరు ఒక ప్రక్కన ఈ విధంగా ఉంటే, ప్రజలకు మీలోనే సిన్సియారిటీ లేదనే భావన వస్తుంది.

ఈరోజున రాజధాని భూములకు సంబంధించి చెప్పారు. చాలాసార్లు ఈ విషయమై మనం సభలో మాట్లాడాము. వాళ్లు మొండిగా వెడుతున్నారు. అయితే, నేను ఒక విషయం ఇక్కడ చెప్పదలచుకున్నాను. నిన్న కూడా చెప్పాను. వీళ్లు dellusionలో ఉన్నారు. అంటే, నేను చేసేది అంతా కరెక్టు, నేను ఆలోచించేది అంతా కరెక్టు, అంటే, rational thinking కు ఓపెన్ మైండ్‌తో ఉండదు. అటువంటివి ఉన్నప్పుడు ఇవి కష్టం. మనము అధికారంలోకి వచ్చిన తరువాత, ఇది ఏమీ land slide కాదు, సింపుల్ మోజారిటీయే. వీరి ఆలోచనను, పాలసీలను ప్రతి ఒక్కటీ ప్రజలు సమర్థిస్తున్నారని అనుకోవడం పొరపాటు. This is the fundamental principle in a Parliamentary Democracy. అది కరెక్టు కాదు. అది ఎప్పుడు కరెక్టు అవు తుందంటే, మీరు ప్రజలతో చర్చించి, మీ భావాలను వారికి చెప్పి, మీ దారిలోకి తెచ్చుకోగలిగితే అది ఒక పద్ధతి అవుతుంది. అంతేగానీ, క్యాపిటల్ ఎక్కడ పెడుతున్నారని మీరు ఎవరిని అడిగారు? అన్ని భాగస్వామ్య పక్షాలను సంప్రదించమని మేము మొత్తుకున్నాం కూడా. కానీ, ఎక్కడా చేయలేదు. ఇక్కడ

మరొక వాక్యం ఉంది. Inclusive Growth. గవర్నరుగారి ప్రసంగంలో Inclusive Growth అంటే, Inclusive politics లేకపోతే ఎలా? అసలు ఈ ప్రభుత్వంలో ఇన్‌క్లూజివ్‌నెస్ ఎక్కడ ఉంది? ఏ ఒక్క నిర్ణయమైనా, ప్రతి పక్షాలను కూర్చోపెట్టి మాట్లాడిన సందర్భం ఏమైనా ఉందా? ప్రక్క ప్రభుత్వం చూడండి. నేను వారిని పొగ డడం కాదు. వాళ్ళు చాలా పొర పాట్లు చేస్తూ ఉంటారు. కానీ, ప్రజల సమస్యలపై where is the consultation? ప్రజలు స్టేట్ హోల్డర్స్. ప్రజలను కాన్ఫిడెన్షియల్స్‌లోకి తీసుకుని మీరు...

శ్రీమతి నన్నపనేని రాజకుమారి : (మైకు లేకుండా) ఎం.ఎల్.ఎ. లను బయటకు పంపించి, వారు ఈరోజున బడ్జెట్ పెట్టారు.

శ్రీ సి. రామచంద్రయ్య : అయితే, ఇక్కడ కూడా కావాలంటారా? వద్దు తల్లీ మనకు ఎందుకు?

శ్రీమతి నన్నపనేని రాజకుమారి : మీరంటే మాకు చాలా గౌరవం. మిమ్మల్ని చాలా గౌరవిస్తున్నామండి.

శ్రీ సి. రామచంద్రయ్య : మీ అభిమానం తట్టుకోలేక బయటకి పరిగెత్తాలి తల్లీ ఇప్పుడు.

(సభలో నవ్వులు)

(శ్రీ పి. నారాయణ గారిని ఉద్దేశించి మాట్లాడుతూ,) ప్రస్తుతం మంత్రిగారు వచ్చారు కాబట్టి, నేను ఈ టాపి క్‌ను తీసుకువచ్చాను, లేకపోతే ఈ టాపిక్‌ని తీసుకువచ్చేవాడిని కాదు.

శ్రీమతి నన్నపనేని రాజకుమారి : పాపం ఆయన అక్కడ ఉండే కష్టపడ్డారు.

శ్రీ సి. రామచంద్రయ్య : ఇప్పుడు లాండ్ పాలసీ మీరు తీసుకున్నారు. నేను ఇంతకు ముందు కూడా చెప్పాను, under the guise of this policy virtually we are forcing the people. అందులో ఏమీ అనుమానం లేదు. మెట్ట ప్రాంతాల వారు భూములు ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నారు. నేను మొదటగా తుళ్ళూరుకు వెళ్ళాను. అక్కడ మెట్ట ప్రాంతాల వారు సుమారు రూ.11 లక్షలు అవుతుందని, మాకు కోటి రూపాయల వరకూ వస్తుందని, మేము భూమిని ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నామని అన్నారు. River front villages వారితో మాత్రం, నాకు చాలా పరిచయాలు ఉన్నాయి. అవన్నీ మొత్తం తెలుగుదేశానికి సంబంధించిన గ్రామాలే. నాకు అందరూ స్నేహితులే. చాలామంది అక్కడ రాజకీయంగా ప్రోత్సహించిన వ్యక్తులు కూడా ఉన్నారు. వారందరూ ఎంత బాధపడి చెప్పారంటే, ఆయన ఎందుకు ఈ నిర్ణయం తీసుకు న్నారని అన్నారు. నేను ముఖ్యమంత్రిగారితో ఒకసారి సమావేశంలో కూడా చెప్పాను.

మీ ద్వారా నేను ఒక విషయం అడుగుతాను. ఎవరండీ ఈ పొలాలను కాల్చింది? రెండు నెలల పై చిలుకు అయింది, మన హోం మినిస్ట్రీ అంత బలహీనంగా ఉందా? మన పోలీస్ డిపార్టుమెంటు అంత చేత కానితనంగా ఉందా? ఈ మాత్రం కనుక్కోలేరా? ఎవరిని ప్రాసిక్యూట్ చేశారు? ఇది ఎంత చెడ్డ వాతా వరణం.

శ్రీ పి. నారాయణ : అధ్యక్షా, 13 ప్రదేశాలలో కాల్చడం జరిగింది. అప్పుడు దాని మీద వెంటనే ...

శ్రీ నిమ్మకాయల చిన్నరాజప్ప : అధ్యక్షా, పి. నారాయణ గారి సబ్జక్టు అంటే చూస్తున్నాను. హోం మినిస్ట్రీకి సంబంధించిన కేసుల వరకూ నాది బాధ్యత. ఆరోజు వెంటనే మేము చర్యలు తీసుకోవడం జరి గింది. అప్పుడు ఒకేసారి 17 ప్లేసులలో ప్లాన్డ్‌గా జరిగింది. ప్లాన్డ్‌గా జరిగినప్పుడు ఐడెంటిఫికేషన్ చేయడం కష్టం. దానిమీద కేసులను కూడా రిజిస్టర్ చేయడం జరిగింది. ఇంతవరకూ మీరు అన్నట్లుగా ఎవరినీ

అరెస్ట్ చేయడం జరగలేదు.  అరెస్ట్ చేయాలంటే, ఇన్వెస్టిగేషన్ జరగాలి.  ఇన్వెస్టిగేషన్ జరగాలంటే, ఎవరూ బయటకు రావడం లేదు.  అది ప్లాన్డ్‌గా 17 ప్లేసులలో ఒకేసారి జరిగింది.  అందుచేత ఐడెంటిఫై అవలేదు.

మ.1.20

SRI.C.RAMACHANDRAIAH : Sir, the wide rumour is that the same has been organized by the Government itself to intimidate the farmers. రైతుల్ని భయపెట్టడానికి చేసిన కార్యక్రమమని ఆ ప్రాంతంలో చెబుతున్నారు.

శ్రీ ఎస్. చినరాజప్పః అలాంటి పని గవర్నమెంట్ ఎందుకు చేస్తుంది?

శ్రీ సి.రామచంద్రయ్యః నేను పర్సనల్‌గా అక్కడి వెళ్లాను. ఆ ప్రాంతంలో రైతులు చెబుతున్నారు.

శ్రీ ఎస్. చినరాజప్పః మీరు వెళ్లారంటే వెళ్లండి. కానీ, గవర్నమెంట్ ఇలాంటి కార్యక్రమాలు చేసి ప్రజల్లో వ్యతిరేకత తెచ్చుకోదు గదా! ఇప్పటివరకు అక్కడ జరిగిందంతా ప్లాన్డ్‌గా జరిగింది. ఆ ప్లాన్ ఎవరు చేసారనేది మీక్కూడా తెలుసు.

శ్రీ సి.రామచంద్రయ్యః నేను అందుకే delusion అనేది. రేషనల్‌గా ఉండరు మీరు. హేతుబద్ధంగా ఉండరు. మీ మనస్సులో ఏముందో, అదే పద్ధతుల్లో పోతారు. 2004లో అవస్థ పడి ఇక్కడున్నారు మీరు. మేమక్కడ ఉన్నాము. అయినా, అదే పద్ధతుల్లో పోతారు. ఓపెన్ మైండ్‌తో ఉంటే, రేషనల్‌గా ఉంటుంది. ఈ ప్రాసెస్‌లో ఎవరు లాభపడ్డారండీ? రైతులను ఇబ్బందిపెట్టి, రైతులను భయపెట్టి, పోలీసులను అక్కడికి పంపించి, మీరు గనుక ల్యాండ్ పూలింగ్‌కు ఒప్పుకోకపోతే, మేము ల్యాండ్ అక్వైర్ చేస్తామని బెదిరించిన సందర్భాలు ఎన్నున్నాయనేది మీరు గుండెలపైన చేతులేసుకుని చెప్పండి.

శ్రీ పి. నారాయణః అధ్యక్షా, అసలు ఫిబ్రవరి 24 వ తేదీ వరకు ల్యాండ్ అక్విజిషన్ అనే పదాన్ని ప్రభుత్వం ఎక్కడా వాడలేదు. అప్పుడు కూడా కొందరు రైతులు వచ్చి ముఖ్యమంత్రి గారిని కలిసినప్పుడు కూడా మేము ల్యాండ్ పూలింగ్‌కే వెళ్లాలని, ప్రజలకు నచ్చజెప్పి భూములు తీసుకోవాలనే నిర్ణయించాము. అయితే, ల్యాండ్ పూలింగ్‌కు అవకాశం లేనప్పుడు భూమిని తీసుకోవడానికి ఎలాంటి పద్ధతులుంటాయో ఆ పద్ధతుల్లోనే భూమిని తీసుకుంటామని ముఖ్యమంత్రి గారు రైతులకు స్పష్టంగా చెప్పారు. అయితే, ఫిబ్రవరి, 27, 28 వ తేదీల తరువాత మాత్రం అవసరమైతే ల్యాండ్ అక్విజిషన్‌కు వెళతామని చెప్పాము. అది కూడా ఎందుకు చెప్పామంటే, అప్పటికే రెండుసార్లు ల్యాండ్ పూలింగ్ గడువుని ఎక్స్‌టెండ్ చేశాము. అయితే, అక్కడున్న కొందరు మాత్రం రైతులను రెచ్చగొట్టారు. వీళ్లు టైంని ఎక్స్‌టెండ్ చేస్తూనే ఉంటారు. మీరు మాత్రం భూములివ్వద్దు, ఇవ్వద్దు అని చెప్పారు. అందువల్ల, మేము ఫిబ్రవరి, 27, 28 తేదీల్లో స్పష్టంగా ఫర్దర్‌గా డేట్స్ ఎక్స్‌టెండ్ చేయం అని చెప్పడం జరిగిన మాట నిజమే. అలాగే, అక్కడ పంటలను కాల్చిన విషయం కూడా రామచంద్రయ్య గారు చెప్పారు.

శ్రీ సి.రామచంద్రయ్యః మంత్రి గారూ.. మీరు ఎట్లాగూ దానిపైన రిప్లై ఇస్తారు. కావాలంటే మీరు నోట్ చేసుకుని తరువాత చెప్పండి. మాకుండే డౌట్స్ మేము అడుగుతాము.

శ్రీ పి.నారాయణః అలాగేనండీ.

శ్రీ బి. చెంగల్‌రాయుడుః ఎల్ఓపీ గారూ.. ఒక్క నిమిషం. గత మూడు నెలల నుండి నారాయణ గారే స్వయంగా ల్యాండ్ పూలింగ్ ప్రక్రియను పర్యవేక్షిస్తున్నారు. నేను మీకు పేపర్ కటింగ్స్ ఇస్తాను. మీరు 27 వ తేదీ అని చెబుతున్నారు. మూడు నెలల నుండి మీరిచ్చిన స్టేట్‌మెంట్ల తాలూకు డిఫరెంట్ కటింగ్స్ మీకు చూపిస్తాను. (మైకు లేదు)

శ్రీ సి.రామచంద్రయ్యః మీరు (మంత్రివర్యులు శ్రీ పి.నారాయణ) ప్రత్తిపాటి పుల్లారావు గారు, ముఖ్యమంత్రి గారిచ్చిన డిఫరెంట్ స్టేట్‌మెంట్స్ అన్నీ కావాలంటే, మీకు మెయిల్ చేస్తాను. వాటిని చూసిన తరువాత మీరు రిప్లై ఇవ్వండి. ఎవరెవరు ఎట్లా స్టేట్‌మెంట్ చేశారో తెలుస్తుంది.

MR.DEPUTY CHAIRMAN: LOP garu no cross talking, please continue.

SRI.C.RAMACHANDRAIAH: Let them note down Sir.

మిస్టర్ డెప్యూటీ ఛైర్మన్ః మీరు మాట్లాడటం ప్రారంభించే ముందే నేను నోట్ చేసుకోవాలని చెప్పాను. I have intimated to everybody.

శ్రీ సి.రామచంద్రయ్యః అలాగే సార్. ఇప్పుడు సీఆర్‌డీఏ వారు ఎవరితో అగ్రిమెంట్ చేసుకుంటున్నారు? Is it with CRDA and Other Companies? Or with the Government? What is the legal financial status of the CRDA? రూ.10 లక్షల వరకు గజం అమ్ముడుపోతుందని, వెయ్యి గజాలు రెసిడెన్షియల్ ప్లాట్లు ఇవ్వబోతున్నామన్నారు. రివర్‌ఫ్రంట్ ల్యాండ్ అయితే, 300 గజాల కమర్షియల్ సైట్, మామూలు వాళ్లకు 200 గజాల కమర్షియల్ సైట్ అని ఏదో ఫార్ములా వర్కవుట్ చేశారు. దాన్ని మీరు ఏ బేసిస్‌లో వర్కవుట్ చేశారు? మీరు ఒక ప్రాజెక్టు చేస్తున్నారు. what is the basis for that? మీరు ఇన్‌క్లూజివ్ అని ఒక వర్డ్ ఈ బడ్జెట్ బుక్కులో వాడారు. అంతకుముందు, 2014 గవర్నర్స్ స్పీచ్‌లో ఉంది, ఇప్పుడూ ఉంది. ఇంత డార్క్‌గా పెట్టాల్సిన అవసరమేముంది? 1000 గజాలు, 300 గజాలు, 400 గజాలు రైతులకిస్తామని అంటున్నారు. ఏమిటిది? ఇదేమన్నా కాటన్ మార్కెట్టా, లేక టర్మరిక్ మార్కెట్టా? డీల్ సెటిల్ చేసేటప్పుడు టవల్ వేసి ఇట్లా కొడతారు. ఎందుకంటే, మాకు మండీ ఉంది కాబట్టి నాకు తెలుసు. ఆ పద్ధతుల్లో ఇక్కడ కూడా చేస్తున్నారేమిటి? రాజకీయ పక్షాలను కాన్ఫిడెన్స్‌లోకి తీసుకోవాల్సిన అవసరం మీకు లేదా? ప్రజలను కాన్ఫిడెన్స్‌లోకి తీసుకోవాల్సిన అవసరం లేదా? ఇదేమన్నా సొంత ఇల్లా? సొంత పార్టీ ఆఫీసా? ఇది మంచిది కాదు. మేము అక్కడే అబ్జెక్షన్ పెడుతున్నాము.

నిజానికి రాజధాని అవసరం. కాబట్టి, తప్పక కట్టండి. 30,000 ఎకరాలు కాకపోతే, 50,000 ఎకరాల్లో కట్టండి. For which, you have to pay your own penalty. కేంద్రం వారు నియమించిన శివరామకృష్ణన్ కమిటీ ఇచ్చిన రిపోర్టుని మీరు పక్కకు పడేశారు. టెక్నికల్ కమిటీ ఇచ్చిన రిపోర్టు అది. అందులో ఎక్స్‌పర్ట్స్ ఉన్నారు. ల్యాండ్ అడ్మినిస్ట్రేషన్, రీహాబిలిటేషన్, అర్బన్ డెవలప్‌మెంట్ విభాగంలో నైపుణ్యం ఉన్న సభ్యులు ఇచ్చిన రిపోర్టును పక్కన పడేసి ముఖ్యమంత్రి గారు తన క్యాబినెట్లో ముగ్గురు, నలుగురు సహచరమంత్రులిచ్చిన సలహాపై ముందుకు వెళుతున్నారు. వాళ్లంటే నాకు గౌరవమే. కానీ, వాళ్లకు ఏం అనుభవముంది సార్? ఆ రిపోర్టు బేస్ చేసుకుని రాజధాని నిర్ణయం చేశానని మొన్న అడిగినప్పుడు ముఖ్యమంత్రి గారు చెప్పారు. శివరామకృష్ణన్ గారు ఏం చెప్పారు.

శ్రీ పి.నారాయణః సార్, ఇది చాలా ఇంపార్టెంటు..(మైకు లేదు)

శ్రీ సి.రామచంద్రయ్యః లేదు సార్. I am not yielding.

శ్రీ పి.నారాయణః శివరామకృష్ణన్ కమిటీ రిపోర్టుని మీరు ఇవాళ అడుగుతారనే ఇక్కడికి తీసుకొచ్చాను. (మైకు లేదు)

శ్రీ సి.రామచంద్రయ్యః లేదండీ. నేను చెప్పాలనుకున్నది చెప్పిన తరువాత మీరు చెప్పండి.

MR.DEPUTY CHAIRMAN: You can give your clarification in the reply. Let him conclude.

శ్రీ సి.రామచంద్రయ్యః శివరామకృష్ణన్ కమిటీ వారు ఏం చెప్పారు? వాళ్లు అన్నింటినీ ఒక చోట పెట్టమన్నారా? లేదూ, రెండు చోట్ల పెట్టమన్నారా? అన్నీ ఒకేచోట పెట్టి ఈ గ్రేటర్ హైదరాబాదు డివిజన్‌లో

మనం అనుభవించిన నరకం అంతా, ఇంతా కాదు. Why our State is being deprived off with revenues? Because of over concentration of industries and all other commercial establishments in Greater Hyderabad area. దానివల్ల మనకు రెవిన్యూస్ రాలేదు. ఇవే గనుక, రాష్ట్రవ్యాప్తంగా స్ప్రెడ్ అయ్యుంటే, మన రెవిన్యూస్ మనకు వచ్చి ఉండేవి కాదుగదా? మీరు మాత్రం ఇప్పుడు చేస్తున్నదేమిటి? గుడివాడ ఇండస్ట్రియల్ హబ్ అంటున్నారు. మరొకచోట అగ్రికల్చరల్ హబ్, ఇంకోచోట మెడికల్ హబ్, మరొకచోట ఫార్మా హబ్. ఏమిటిది? చరిత్ర ఎందుకండీ రాసేది? లీజర్‌గా ఉండే వాళ్లు చదువు కోవడానికి కాదు. పాఠాలు కూడా నేర్చుకునే దానికి. మీకు అనుభముంది. ఈ అనుభవానికి ఇంకా సంవత్సరం కాలేదు. మీరు అదే మిస్టేక్‌ని మళ్లీ అక్కడ కమిట్ చేస్తున్నారు. ఈ పరిశ్రమలను ఎందుకు స్ప్లిట్ చేయరు? ఈ ప్రాసెస్‌లో రాయలసీమని టోటల్‌గా ఇగ్నోర్ చేశారు. దాని విషయానికి నేను తరువాత వస్తాను. ఎందుకంటే, ప్రతిసారీ నేను అరిస్తే, వీడు రాయలసీమ గురించే మాట్లాడతాడు అనుకుంటారు.

అందువల్ల, నా డిమాండ్ ఏమిటంటే – మాకు ఈ సీఆర్‌డీఏ పైన నమ్మకం లేదు. మీరు రూ.1000 కోట్ల మూలధనం అంటున్నారు. ఆ డబ్బుని మీరు రెమిట్ చేశారో లేదో నాకు నమ్మకం కలగడం లేదు. ఇప్పుడు భూమినిచ్చిన రైతులకు సాలీనా కౌలు ఇవ్వాలి. గ్రాట్యుటీ మాదిరిగా ఇవ్వాలి. సంవత్సరానికి కొందరికి రూ.30,000, కొందరికి రూ.50,000 చొప్పున ఇవ్వాలి. అలా పది సంవత్సరాల పాటు ఇవ్వాలి. ఇంకా సమస్యలు వస్తాయి. Let them face in the Court of Law. ఇది అంత తేలిగ్గా జరిగేది కాదు. I am telling you. Internationally reputed social activists are coming to that place. మీరు చెబుతున్నారు కదా. 1000 గజాలు... లక్ష రూపాయలని.. కోటి రూపాయలు వాళ్లకు వస్తుందంటున్నారు కదా. దాని ప్రకారమే భవిష్యత్తులో కోటి రూపాయలు వాళ్లకు వస్తాయని మీరు గ్యారంటీ ఇవ్వండి. Let the Government give guarantee for that One Crore rupees. రైతులకు గ్యారంటీ ఇవ్వండి మీరు. ఇంత పీరియడ్ లోపల ఈ డబ్బు కట్టేస్తామనే గ్యారంటీ should be underwritten by the Government of India. రేపు వాళ్లకెవరండీ దిక్కు? If you have not enabled the CRDA, రైతులు దిగులుపడి సూసైడ్‌లు చేసుకునే పరిస్థితి వస్తుంది. You have not empowered it. Why not the Government guarantee it. అండర్ రైట్ చేయమని గవర్నమెంట్ ఆఫ్ ఇండియాని అడగండి.

(బెల్)

సార్, నేను మాట్లాడాల్సింది చాలా సబ్జెక్టు ఉంది.

MR.DEPUTY CHAIRMAN: You have taken a lot of time. Kindly conclude.

శ్రీ సి.రామచంద్రయ్యః అంతవరకు ల్యాండ్స్ మార్ట్‌గేజ్ చేయవద్దని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాను. మీరు వాళ్లకి ఏమీ ఇవ్వకుండా, ఒక పేపరు ముఖాన కొట్టి, ల్యాండ్స్ మార్ట్‌గేజ్ చేసుకుని ముందుకు వెళితే ఎలా? ఇప్పుడు జరుగుతున్నదేమిటి. పరిశ్రమలు స్థాపించాలని భూములిస్తే, దానిపైన లోన్లు తీసుకువచ్చి, సమస్యలు తెచ్చిపెట్టారు. అలాంటప్పుడు మీరు ఏవిధంగా డిఫరెంట్ గవర్నమెంట్ అని అంటారు. కాబట్టి, you should not mortgage the lands, till you give the guarantee to the farmers. మీరు ఎంత అమౌంట్ అయితే చెబుతున్నారో, అంత అమౌంట్‌కు మీరు గ్యారంటీ ఇవ్వాలి. That should be underwritten by the Government of India. అప్పుడే మీకు ల్యాండ్ మార్ట్‌గేజ్ చేసుకునే వీలుంటుంది. లేకపోతే ఆ భూములపై మీకు ఎట్లా హక్కు వస్తుంది?

రెండవదేమంటే, అక్కడ రిజిస్ట్రేషన్ వేల్యూ రూ.4 లక్షల నుండి రూ.6 లక్షల వరకు ఉంది. గవర్నమెంట్ రిజిస్ట్రేషన్ వేల్యూ అంత ఉంది. మరి ఎంత వేల్యూ పలుకుతోందక్కడ అనే దానిపై నేను అఫీషియల్‌గానే ఇన్ఫర్మేషన్ తెలుసుకున్నాను. ఈ నాలుగు నెలల్లో రూ.10,000 కోట్ల నుండి రూ.12,000

కోట్ల వరకు ట్రాన్సాక్షన్లు అక్కడ జరిగాయి. స్టాంపు డ్యూటీ 8 పర్సంట్. అంటే రాష్ట్ర ప్రభుత్వానికి రావాల్సిన రెవిన్యూ మీరు ఎంత పోగొట్టారు! ఒకపక్క రెవిన్యూ లేదని బాధపడుతున్నారు. రూ.2 కోట్లు, రూ.3 కోట్లు ధర పలికే పొలాలకు, 2 కోట్ల 96 వేల లక్షల రూపాయల పైన స్టాంపు డ్యూటీ లేదు. ఎందుకు పెంచలేదు మీరు? ఎవరి కోసం పెంచలేదు? You have encouraged the speculation. నేను ఇంకా ఎక్కువ మాట్లాడితే బాగోదు. You are the Speculator. Government itself is the Speculator and in the meanwhile, ఎంత బ్లాక్‌మనీ జనరేట్ అయ్యిందో చూడండి. వేరే దేశాల్లో ఉండే బ్లాక్‌మనీని మన దేశానికి తెప్పించాలనే ఒక అజెండా భారత ప్రభుత్వం పెట్టుకుంటే ..

(బెల్...)

సార్, నాకు కొంచెం సమయం కావాలి..

MR.DEPUTY CHAIRMAN: Please conclude. You have taken most of the time.

శ్రీ సి.రామచంద్రయ్యః ఎట్లా సార్ ఇది? ఇద్దరు సోదరీమణులు (శ్రీమతి నన్నపనేని రాజకుమారి, శ్రీమతి పి.శమంతకమణి) నా ప్రసంగానికి అడ్డుపడ్డారు.

MR.DEPUTY CHAIRMAN: With due respect, ఎల్‌ఓపీ గారికి ఎక్కువ సమయం ఇవ్వాలని దాదాపు 40, 45 నిమిషాలిచ్చాను.

శ్రీ సి.రామచంద్రయ్యః వాళ్లు అడ్డుపడి నా సమయమంతా తీసుకున్నారు.

మిస్టర్ డెప్యూటీ ఛైర్మన్ః అయిదు నిమిషాలు మాత్రమే పోయుంటుంది. నలభై నిమిషాలు మాట్లాడారు కదా.

శ్రీ సి.రామచంద్రయ్యః అందులోనూ, ఈ మధ్య ఎంత బ్లాక్ మనీ జనరేట్ అయ్యింది! బ్లాక్‌మనీ జనరేట్ చేసే వాళ్లకు పనిష్మెంట్ ఏమిటో తెలుసా? ప్రాసిక్యూషన్.. So, I don’t advice the Government to be prosecuted, if it is deserves to be prosecuted.

ఇంకొకటేమంటే, ఉపాధి హామీ పథకం క్రింద సీఆర్‌డీఏ ప్రాంతంలోని వాళ్లకు ఉపాధి కల్పిస్తామని చెప్పారు. అది టెక్నికల్‌గా ఏవిధంగా సాధ్యమో తెలియదు. అది అర్బన్ ఏరియా. ఇది చూస్తే రూరల్ ప్రోగ్రాం. అందులోనూ, 365 రోజులూ రూ.175/- చొప్పున రోజుకి ఇస్తామంటున్నారు. ఇదంతా మేము మీడియాలో చదివిందే. 365 రోజులు, రూ.175 చొప్పున ఇస్తామంటున్నారే, మరి మీరు అంత కాలిక్యులేట్ చేసినా అక్కడుండే వేజెస్ యావరేజ్‌గా చూస్తే రోజుకి రూ.450 ఉంటుంది. మీరు ఎంతిచ్చినా అక్కడున్న దానికంటే తక్కువే ఉంటుంది. రెండవది, రూరల్ ఏరియాలో మీరు ఏవిధంగా ఇవ్వగలుగుతారు.

మ. 1.30

అధ్యక్షా, రెండవది, దీనిని రూరల్ ఏరియాలో మీరు ఏ విధంగా ఇవ్వగలుగుతారు? ఏ డాక్యుమెంట్స్‌నైనా సభలో పెట్టేటప్పుడు మంత్రులను కొద్దిగా ఆలోచన చేయమనండి. గవర్నరు గారి ప్రసంగ పుస్తకంలోని పేజీ నెం.20లో పేరా 35ను చూస్తే నాకు నవ్వు కూడా వస్తుంది. దానిలో ఏముందంటే.. My Government is strongly committed to political, economic and social empowerment of backward classes in tune with the promises made in the election manifesto. ఇది గవర్నర్ స్పీచా? ఎందుకు ఇన్‌స్టిట్యూషన్ ఆఫ్ గవర్నర్‌ను ఈ విధంగా dilute చేస్తారు? పార్టీకి సంబంధించిన విషయాన్ని తీసుకువచ్చి గవర్నర్ గారి ప్రసంగంలో పొందుపరచడం ఎంతవరకు సమంజసం?

శ్రీమతి నన్నపనేని రాజకుమారి : ఏ ప్రభుత్వమైనా మా ప్రభుత్వం అని అంటారు కదా.

శ్రీ సి. రామచంద్రయ్య ః రాజకుమారి గారూ.. ఎలక్షన్ మేనిఫెస్టో గవర్నర్ గారికి ఏమి సంబంధం? ఓపెన్ మైండ్ పెట్టండి. ఏదైనా తప్పు జరిగితే రెక్టిఫై చేసుకుందాం. మొండిగా మాట్లాడితే ఎలా? గత సెషన్‌లో కూడా తెలుగుదేశం పార్టీ నిఘా విభాగంలో ప్రింట్ చేసిన కాపీలని సర్క్యులేట్ చేశారు. ఒకసారి ఆలోచించండి. పార్టీకి, ప్రభుత్వానికి line of demarcation ఉంది. దానిని erase చేయవద్దు. దయచేసి ఆ లైన్‌ను అలాగే ఉండనివ్వండి. తెలుగుదేశమే కాదు, కాంగ్రెస్ కూడా ఆ లైన్‌ను erase చేయకూడదు.

రెండవ అంశం.. 32 నుండి 42 శాతానికి devolution of fundsలో పెంచారు. ఇది మా డిమాండ్. గతంలో ఎన్.టి. రామారావు గారు ముఖ్యమంత్రి గారు ఉన్నప్పుడు అపోజిషన్ పార్టీ కాంగ్రెస్ ఉన్నప్పుడు రిజల్యూషన్ పెట్టి పాస్ చేశారు. మొన్న కూడా 14 వ ఆర్థిక సంఘం అధ్యక్షులు వేణుగోపాల రెడ్డి గారి ముందు నేను అదే ఆర్గ్యూ చేశాను. ప్రజలు మాతో ఉన్నారు. ప్రజల పేదరికం గురించి మాకు తెలుసు. ఏమి resources ఉన్నాయో కూడా మాకు తెలుసు కాబట్టి ప్రజల అభివృద్ధికి ఉపయోగపడే స్కీంలను మమ్మలను తయారుచేసుకోనివ్వండి. మీ స్కీంలను మా నెత్తిన ఎందుకు రుద్దుతారు? నిధులు ఇవ్వండి అని అడిగాం. ఇటువంటి డిమాండ్ అన్ని రాష్ట్రాల నుండి వచ్చింది. దీనితో ఆయన చాలా సంతోషంగా 42 శాతానికి పెంచడానికి ఒప్పుకున్నారు. కాని, ఓవరాల్‌గా కేంద్ర ప్రభుత్వం ఇచ్చే నిధులు మాత్రం పెరగలేదు. ఇంకా తగ్గాయి. 0.5 నుండి 1.5 శాతం మేరకు తగ్గాయని అనుకుంటున్నారు. రాష్ట్ర ప్రభుత్వానికి 32 నుండి 42 శాతానికి పెంచడానికి స్వేచ్ఛనిచ్చారు. మీరు స్వేచ్ఛగా వాడుకోండని అన్నారు కాని వాళ్ల భయాలు వాళ్లకున్నాయి. ఈ నిధులను ట్రెజరీలో పెట్టి వేరే పథకాలకు వాడతారని వాళ్లకు భయముంది. అందుకే ఇంత కాలం వాళ్లు పెంచలేదు. కాని, ఇప్పుడు బాధ్యత కలిగిన ప్రభుత్వాలు ఉన్నాయనే ధీమాతో వేణుగోపాల్ రెడ్డి గారు ఇచ్చారు. కాని, దీని ప్రభావం ఏమిటంటే.. 30 centrally sponsored schemes ను సెలెక్ట్ చేసి వాటన్నింటిని రద్దు చేయాలని చెప్పారు. ఈ సంవత్సరమే రద్దు చేస్తే ప్రజలలో రియాక్షన్ ఎక్కువ వస్తుందని ఈ సంవత్సరం 8 స్కీంలకే పరిమితమైంది. Leftist Parties దృష్టిలోకి పోతే అక్కడ వారు ఆందోళన వెలిబుచ్చారు. కేంద్ర బడ్జెట్‌లో ఐసిడిఎస్‌కు గత సంవత్సరం 16 వేల కోట్ల రూపాయలు కేటాయిస్తే, ఈ సంవత్సరం కేవలం 8 వేల కోట్ల రూపాయలను మాత్రమే కేటాయించారు. మధ్యాహ్న భోజన పథకానికి గత సంవత్సరం 13 వేల కోట్ల రూపాయలను కేటాయిస్తే ఈ సంవత్సరం 9 వేల కోట్ల రూపాయలు ఇచ్చారు. సర్వ శిక్షా అభియాన్‌కు గత సంవత్సరం 28 వేల కోట్ల రూపాయలు ఇస్తే, ఈ సంవత్సరం 22 వేల కోట్ల రూపాయలు ఇచ్చారు. మహిళా, శిశు సంక్షేమానికి గత సంవత్సరం 21 వేల కోట్ల రూపాయలు ఇస్తే, ఈ సంవత్సరం కేవలం 10 వేల కోట్ల రూపాయలు ఇచ్చారు. ఎస్సీ సబ్-ప్లాన్ క్రింద 50548 కోట్ల రూపాయలు గత సంవత్సరం ఇస్తే, ఈ సంవత్సరం 33600 కోట్ల రూపాయలు ఇచ్చారు. దీనిలో దాదాపు 17 వేల కోట్ల రూపాయలను తగ్గించారు. ట్రైబల్ సబ్ ప్లాన్‌కు గత సంవత్సరం 32 వేల కోట్లు కేటాయిస్తే, ఈ సంవత్సరం 20 వేల కోట్ల రూపాయలు ఇచ్చారు. దీని క్రింద దాదాపు 12 వేల కోట్ల రూపాయలు తగ్గించారు. ఇవే కాకుండా, త్రాగునీరు, ఆరోగ్యం, కుటుంబ సంక్షేమం వంటి పథకాలలో కూడా కోతలు పెట్టారు. ఇవన్నీ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కలిపి ఖర్చు పెట్టే పథకాలు. కొంత శాతం కేంద్రం, కొంత శాతం రాష్ట్ర ప్రభుత్వం కలిపి ఖర్చు పెడతాయి. ఈ విధంగా కేంద్ర బడ్జెట్‌లో ఈ పథకాలకు తగ్గింపుల వల్ల మనకు వచ్చే కేటాయింపులు తగ్గిపోతాయని చెబుతున్నాను. You should be prepared to compensate. ఇవన్నీ పాపులర్ స్కీములు. వీటిని కాంపెన్సేట్ చేయడానికి ప్రభుత్వం సిద్ధంగా అయినా ఉండాలి లేకపోతే ఆ స్కీంలను రద్దు చేయాలి. 32 నుండి 42 శాతానికి పెంచినా కేంద్ర ప్రభుత్వం రాష్ట్రాలకు ఇచ్చే నిధులను పెంచలేదని I was the first man to say that Government of India have not increased the funds.. 32 నుండి 42 శాతం అనగానే నిధులు ఎక్కువ వస్తాయని అనుకున్నాం. కాని, పెరగలేదు. స్వేచ్ఛ మాత్రం పెరిగింది అంతే. కాబట్టి, దీనిని ప్రభుత్వ దృష్టికి తీసుకువస్తున్నాను. దీనిలో ప్రభుత్వం చాలా జాగ్రత్తగా ఉండాల్సిన అవసరముంది.

తరువాత, పెండింగ్ ప్రాజెక్టుల విషయానికి వస్తే.. ఇది చాలా ముఖ్యమైన విషయం. రాష్ట్ర పరంగా చాలా ఉన్నాయి. అప్పుడు దాదాపు 20 వేల కోట్ల రూపాయలతో ప్రారంభించిన ప్రాజెక్టులు కాలక్రమేణా కాస్ట్ ఎస్కలేషన్ వచ్చి చాలా పెరిగాయి. ముఖ్యంగా రాయలసీమలోని ప్రాజెక్టులకు పరిమితమై చెబుతాను. ఎందుకంటే.. నాకు మాట్లాడటానికి సమయం కూడా లేదు. రాయలసీమలో ఇప్పుడే నీటి సమస్య బాగా ఉంది. ఇంకా రాబోయే కాలంలో దుర్భిక్షం ఇంకా ఎక్కువ ఉంటుంది. అక్కడ ecological balance ఉంది. జనవరి మొదటి వారంలో మాన్‌సూన్స్ సెట్ అయి, జూన్ ఒకటి, రెండు తేదీలకల్లా కడపలో వర్షాలు వస్తాయని మొన్న ఒక ఆయన చెప్పారు. కాని, ఆ రోజులు పోయాయి. ఆ ecology లేదు. రాయలసీమలో ప్రాజెక్టులు మొదలుపెట్టి చాలా ఖర్చు పెట్టారు. గత పది సంవత్సరాలలో కొన్ని ప్రాజెక్టులు 85 శాతం వరకు పనులు పూర్తయినాయి. గాలేరు-నగరి మొదటి దశలో వైయస్ఆర్ కడప జిల్లాలో సాగునీరు ఇవ్వడానికి ప్రాజెక్టులు పనులు 95 శాతం వరకు పూర్తయినాయి. మిగిలిన పనులను ఈ ప్రభుత్వం సత్వరం పూర్తి చేస్తే అవుకు రిజర్వాయర్ నుండి గండికోటకు నీటికి తీసుకువచ్చే అవకాశం ఉంటుంది. కేవలం తక్కువ ఖర్చుతోనే తొందరగా పనులు పూర్తయ్యే ప్రాజెక్టుల గురించే నేను చెబుతున్నాను. వీటి కోసం ఎక్కువ నిధులను ఖర్చు పెట్టాల్సిన అవసరం లేదు.

మిస్టర్ డిప్యూటీ ఛైర్మన్ : ఎల్ఓపీ గారు.. ఇరిగేషన్ మంత్రి గారితో పాటు నేను కూడా అక్కడకు వెళ్లాను. 95 శాతం పనులు పూర్తి అయినాయని మీరు అన్నారు కదా. అక్కడ చూస్తే పనులు ఇంకా చాలా పెండింగ్ ఉన్నాయి. It is not a fact. 95 పనులు ఏమీ పూర్తి కాలేదు.

శ్రీ సి. రామచంద్రయ్య : దేనిలో అంటారు?

మిస్టర్ డెప్యూటీ ఛైర్మన్ : జిఎన్ఎస్ఎస్ మొదటి దశలో దాదాపు 40 శాతం పనులు పెండింగ్‌లో ఉన్నాయి. అక్కడ మేము చాలా తిరిగాము.

శ్రీ సి. రామచంద్రయ్య : సర్, నిన్న అఖిల పక్ష కమిటీ ముఖ్యమంత్రి గారికి రిప్రజెంటేషన్ కూడా పంపించాయి.

మిస్టర్ డెప్యూటీ ఛైర్మన్ : అది చాలా పొరపాటు. ఎందుకంటే ఇది first hand information. మంత్రి గారితోపాటు మేమందరం కూడా వెళ్లి వచ్చాం.

శ్రీ సి. రామచంద్రయ్య : అధ్యక్షా, కర్నూలు జిల్లాలో బనకచర్ల క్రాస్ రెగ్యులేటర్ నుండి ఆవుకు రిజర్వాయర్‌కు నీటిని తీసుకువచ్చే ప్రధాన కాలువ పనులు కూడా పూర్తి కాలేదు. ఇటువంటి చిన్న, చిన్న లింకేజేస్‌ను పూర్తి చేయగలిగితే ఆ ఆయకట్టు అభివృద్ధి చెందుతుంది. ఆ ప్రాంతానికి నీటి వసతి కలుగుతుంది. రాయలసీమలో నీటి సమస్య చాలా తీవ్రంగా ఉంది. Already it is a neglected area by nature. ప్రభుత్వం కూడా అశ్రద్ధ చేస్తే రెండవ కాల్ వస్తుంది. మొన్ననే తెలంగాణతో కొట్లాడి అలసిపోయి ఉన్నారు. నిజం చెబుతున్నాను. నేను ఏదో భయపెట్టడానికి చెప్పడం లేదు. మీటింగులు జరుగుతున్నాయి. మీరు వచ్చి లీడ్ చేయమని మమ్ములను ఫోర్స్ చేస్తున్నారు. ఇటీవలనే బిజేపీ టీం వెళ్లి వచ్చి వాళ్ల అభిప్రాయాలు నాకు చెప్పారు. అక్కడ పరిస్థితి భయంకరంగా ఉంది. అక్కడ మీరు ఎలా ఉండగలుగుతున్నారనే మాటలు చెప్పారు. 1500 అడుగులకు కూడా నీరు పడకపోతే ఏమి చేయాలి? మొన్న త్రాగునీటి గురించి మంత్రి గారు కూడా కరెక్ట్‌గా చెప్పారు. కాబట్టి యుద్ధప్రాతిదికన రాయలసీమ ప్రజల కోసం రెస్క్యూకు రాకపోతే government will be alone responsible for suicides in Rayalaseema.

అలాగే, ఓరకల్లు రిజర్వాయరు. అక్కడ కూడా చాలా తక్కువ ఖర్చు పెడితే కృష్ణా వరద నీటిని ఎస్ఆర్‌బీసీ ద్వారా రాయలసీమకు తీసుకువచ్చే అవకాశం ఉంది. ఇటువంటివి చాలా ఉన్నాయి. డీటైల్స్

చెప్పడం లేదు. మరొకటి, highly taxes. పెట్రోలియం ప్రొడక్ట్సు మీద పన్నులు మిగతా రాష్ట్రాలలో ఎలా ఉన్నాయో ఒకసారి ఆలోచించండి. తమిళనాడు రాష్ట్రంలో ఎలా ఉంది? ఇక్కడ ఎలా ఉంది? ఇక్కడ 37 శాతం పన్ను విధిస్తున్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విధించే అన్ని పన్నులు కలిపి 37 శాతం పన్నులు వసూలు చేస్తున్నారు. ఏ రాష్ట్రంలో ఇంత ఎక్కువగా లేవు. ఇంత ఎక్కువగా ఉంటే ఆర్టీసీ ఛార్జీలను ఏ విధంగా తగ్గిస్తారు లేకపోతే రైలు ఛార్జీలను ఏ విధంగా తగ్గిస్తారు? దాని ప్రభావం అన్ని ఉత్పత్తులపై ఉంటుంది.

మ. 1.40

దాని ఎఫెక్ట్ cascading వలే అన్ని ప్రొడక్ట్స్‌పైన ఉంటుంది. మేము ఈ రాష్ట్రాన్ని ఆర్థికంగా బలోపేతం చేయడానికి మేము కూడా కృషి చేయాలనే ప్రాకులాట తప్ప మాకేమీ లేదు. ఈ ప్రభుత్వం ఫెయిలయితే మాకు ఆనందమే. కానీ, మేమట్లా ఫీలవడం లేదు. If the ruling party fails, that is the pleasure to the opposition party. దాని పైన మేము సంతోషంగా కూడా లేము.

పుష్కరాలకు సంబంధించి రెండు మాటలు చెప్పాలి. పుష్కరాలకు వెయ్యి కోట్లు ఖర్చు పెట్టండి, లేదా పదివేల కోట్లు పెట్టండి. Don't take it from Common Good Fund. దేవాలయాలలో దీపాలు పెట్టడానికి, అర్చకులకు జీతాలు ఇవ్వడానికి పెట్టిన ఫండ్ అది. వెనుకబడిన ప్రాంతాలలోని దేవళాలను పునరుద్ధరించడానికి కామన్ గుడ్ ఫండ్‌ను ఉపయోగిస్తున్నాము. ఆ డబ్బును తీసుకుపోయి లగ్జరీ చేయడం భావ్యం కాదు. I feel the way you are planning to spend, that proceeds to luxury for the people of Rayalaseema.

అధ్యక్షా, తిరుమల తిరుపతి దేవస్థానం గురించి కూడా ఈ సందర్భంగా మాట్లాడాలి. గతంలో మమ్మల్ని స్పెసిఫైడ్ అథారిటీ వేయలేదు, ఎన్ని రోజులు పెడతారు అని చంద్రబాబు నాయుడుగారు మాట్లాడారు. మరి ఇప్పటికి 9 నెలలైంది దీనికి ఏం సమాధానం చెబుతారో చూడాలి. అధ్యక్షా, దేశంలో మిగతా చోట్ల ఉన్నట్లుగానే అదే నమూనాగా ముఖ్యమంత్రిగారు ఇక్కడ కూడా ఫాలో అవుతున్నారు. క్యాబినెట్‌లో ఒక్క ముస్లిమ్ మినిస్టరు లేరండీ. దొరకరా? వాళ్లకు ప్లేస్ లేదా? మహారాష్ట్ర, హర్యానా, మధ్యప్రదేశ్, చత్తీస్‌ఘడ్, రాజస్థాన్, గుజరాత్, గోవాలలో బి.జె.పి. రూల్ చేస్తున్నది. ఆంధ్రప్రదేశ్ మరియు పంజాబ్ రాష్ట్రాలలో అలియెన్స్‌తో ఉన్నది. మొత్తం 1549మంది ఎమ్ఎల్ఏలు ఉంటే అందులో కేవలం 22మంది ముస్లిములున్నారు. కేవలం 1 ½ శాతం ఉన్నారు. పైన చెప్పిన రాష్ట్రాలలో మొత్తం 151 మంది మంత్రులుంటే కేవలం ఒక్క ముస్లిం మినిస్టర్ మాత్రమే ఉన్నారు. ఇంత కాలమైంది మన రాష్ట్రంలో ఒక్క ముస్లిం మినిస్టరును పెట్టలేరాండీ? What is the message you are sending? What type of inclusive Government you are running? Is it the inclusive Government? క్యాబినెట్ అనేది ముఖ్యమంత్రిగారి ఛాయిస్. ఆయనకు అధికారాలున్నాయి. మీరు పంపించే మెసేజ్ అయినా మంచిదై ఉండాలి కదా! కాబట్టి ఇది మంచిది కాదు. ఇక్కడున్న మంత్రులు ముఖ్యమంత్రిగారి దృష్టికి తీసుకుని వెళ్లండి. మా సలహాలు దయచేసి వినండి. కన్‌స్ట్రక్టివ్‌గా సలహాలు ఇచ్చేవాళ్లం కొంతమంది ఉన్నాము. ఈ నాలుగు సంవత్సరాలు మాకేమీ అడ్వాంటేజి లేదు. ఏ ఎలక్షనూ లేదు. ఇష్టం వచ్చినట్లు ఉండచ్చు. రోడ్లు ఓపెన్‌గా ఉన్నాయి ఏం దున్నుతారో దున్నేయండి. కానీ, మా సలహాలు వింటే మంచిది. ఈ ప్రభుత్వం మంచికే మేము చెబుతున్నాము. నాకు ఈ అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు. నమస్కారం.

Mr. Deputy Chairman: The House is adjourned to meet again at 4.00 p.m today.

(Then the House is adjourned at 1.44pm )

సా. 4.00

(భోజన విరామానంతరం, మధ్యాహ్నం గం. 4.00 లకు సభ ప్రారంభమైనది. గౌరవ ఉపాధ్యక్షులు అధ్యక్షస్థానం వహించారు.)

శ్రీ పి.జె.చంద్రశేఖరరావు : అధ్యక్షా, గౌరవ గవర్నరుగారి ప్రసంగానికి ధన్యవాదాలు తెలియజేయడానికి నాకీ అవకాశం ఇచ్చిన మీకు ముందుగా నా కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. ముందుగా నేను తమరిద్వారా మనవిచేసుకునే ప్రధాన అంశం ఏమిటంటే, మన రాష్ట్రానికి ప్రత్యేకహోదాను, రాష్ట్రాల పునర్వ్యవస్థీకరణ చట్టం, 2014లో పేర్కొన్న అంశాలను కేంద్రప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తున్న ధోరణికి వ్యతిరేకంగా భారత కమ్యూనిస్టు పార్టీ ఈరోజున 13 జిల్లాల్లో ఉన్నటువంటి కేంద్ర కార్యాలయాల ముట్టడి కార్యక్రమాన్ని దిగ్విజయంగా నిర్వహించింది. ఈక్రమంలో మా జిల్లా పార్టీ కార్యదర్శి శ్రీ రామక్రిష్ణ గారిని అనంతపురంలో, మా జాతీయ పార్టీ కార్యవర్గ సభ్యులు డా. నారాయణ గారిని కర్నూలు జిల్లాలో, మాపార్టీ నాయకులు శ్రీ సత్యనారాయణ గారిని విశాఖపట్నంలోనూ, అన్ని జిల్లాల్లో ఉన్న మాపార్టీకి చెందిన నాయకులు మరియు వేలాదిమంది కార్యకర్తలను పోలీసులు నిర్బంధించి ఉన్నారు. ఈ నేపథ్యంలో మాపార్టీ తరపున రాష్ట్ర ప్రభుత్వాన్ని, గౌరవ ముఖ్యమంత్రిగారిని మేము ఏమి డిమాండు చేస్తున్నామంటే, వెంటనే అన్‌కండిషనల్‌గా అఖిలపక్ష సమావేశాన్ని ఏర్పాటుచేయడం కోసం రాష్ట్రప్రభుత్వం చొరవ తీసుకుని ముఖ్యమంత్రిగారు ఒక ప్రకటన చేయాలని, వెంటనే రాష్ట్రప్రభుత్వానికి చెందిన ఒక ప్రతినిధి బృందాన్ని కేంద్రప్రభుత్వం వద్దకు తీసుకుని వెళ్లి మనకు జరిగినటువంటి అన్యాయం గురించి అక్కడ ప్రస్తావించి, వీలైనంతవరకూ వారు ఇచ్చిన అన్ని వాగ్దానాలను సాధించుకునే విధంగా ప్రజలందరినీ, అన్ని రాజకీయపక్షాలను, అన్ని వర్గాలవారిని కలుపుకుంటూ ఈ ప్రభుత్వం కృషి చేయవలసిన అవసరముందని, మా భారత కమ్యూనిస్టు పార్టీ నాయకులు అరెస్టు కాబడి పోలీసుల అధీనంలో ఉండి కూడా డిమాండు చేస్తున్న నేపథ్యంలో నేను తమరిద్వారా రాష్ట్రప్రభుత్వానికి విజ్ఞప్తిచేస్తున్నాను. ఉద్యమంవైపు వెళ్లేముందు, ప్రజలందరి ఆగ్రహం తారాస్థాయికి చేరకముందే, వస్తున్న డిమాండ్లను పరిగణనలోకి తీసుకుని, తెలివిగా వ్యవహరించి కేంద్రప్రభుత్వం ముందు మన హక్కులను కాపాడుకునే విధంగా ప్రభుత్వం వెంటనే చర్యలు చేపట్టవలసిన అవసరముందని ఈ సందర్భంగా నేను మనవిచేస్తున్నాను.

గవర్నరుగారి ప్రసంగం తీవ్రమైన నిరాశకు, నిస్పృహకు, భయానికి, ఆందోళనకు గురిచేస్తున్నది. ప్రజలకు చాలా దుఃఖం కలిగిస్తున్నది. ప్రజాప్రతినిధులైన మాకందరికీ కోపం తెప్పించుచున్నది. నియంత్రించుకోవలసిన పరిస్థితుల్లో సభామర్యాద ప్రకారం దీనిపై ఇంకా ఎక్కువగా కామెంట్ చేయడానికి మా సంస్కారం అడ్డువస్తున్నదనే విషయాన్ని నేను తమరిద్వారా ప్రభుత్వానికి మనవిచేస్తున్నాను.

ఈ 40 పేజీల గవర్నరుగారి ప్రసంగంలో ఎక్కడా కూడా కార్మికుల గురించి గానీ, కౌలు రైతుల గురించి గానీ, రైతు కూలీల గురించి గానీ, అసంఘటిత కార్మికుల గురించి గానీ, ఆంధ్రప్రదేశ్‌లో ఉన్న 5 కోట్ల జనాభాలో 2 కోట్ల జనాభాకు సంబంధించిన ప్రస్తావన లేకపోవడం అనేది ఈ ప్రజల హక్కులను, బాధలను, డిమాండ్లను ఏ మాత్రం మా ప్రభుత్వం పట్టించుకోదనే ఒక సంకేతం ఏదైతే ఉన్నదో ఇది ఒక చారిత్రాత్మకమైన తప్పిదంగా నేను తమరిద్వారా సభ్యులందరికీ మనవి చేయదలచుకున్నాను. అనేక విషయాలకు సంబంధించి ఎయిర్‌పోర్టులు, పోర్టులు, రహదారులు, సుందరమైన రాజధాని నగరం, అక్కడ పార్కు, ఇక్కడ పార్కు, జింకల పార్కు, మొసళ్ల పార్కు, పోలవరం ప్రాజెక్టు అని పాట మీద పాట పాడుతూ ఉంటే మనందరికీ ఏమి గుర్తుకువస్తుంది? ఒక వైపు ప్రత్యేకహోదా లేదు. మరొకవైపు నిధుల కేటాయింపు లేదు. ఇంకొకవైపు రాయలసీమ ప్రజలు కన్నీళ్లు కార్చుకుంటూ, ఆ కన్నీరు త్రాగితేనేగానీ గొంతు తడవనటువంటి పరిస్థితి ఉన్నటువంటి నేపథ్యంలో అంతా స్వర్ణాంధ్రప్రదేశ్ అయిపోయింది,

సంతోషాంధ్రప్రదేశ్  అయిపోందనే మాటలు చెప్పేసి, మాకు మిషన్లు, గ్రిడ్‌లు ఉన్నాయని చెబుతూంటే, మేము  బాల్యంలో ఆడుకునేటపుడు జరిగిన సంఘటనలు గుర్తుకువస్తున్నాయి.

శ్రీ దేవినేని ఉమామహేశ్వరరావు:  అధ్యక్షా, ఈ  ప్రభుత్వం అధికారంలోకి వచ్చి తొమ్మిది నెలలు కూడా కాలేదని గౌరవసభ్యులు గుర్తించాలి. మేము ఒక అజెండా, ఒక విజన్, ఒక లక్ష్యం పెట్టుకుని ముందుకు వెళుతున్నాము. రాయలసీమ ప్రాంతంలో వర్షాభావం -37 శాతం ఉన్నప్పటికీ కుడా సమర్థవంతమైన నీటి నిర్వహణతో  హంద్రీ-నీవా ప్రాజెక్టుద్వారా సుమారు  16.8 టి.ఎం.సి.ల నీరు అంటే అనంతపురం జిల్లాకు 11.5 టి.ఎం.సి.ల నీరు, కర్నూలు జిల్లాకు 5.3 టి.ఎం.సి. ల నీరు, పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటర్ ద్వారా కర్నూలుకుగానీ, తెలుగు గంగ ప్రాజెక్టుకు గానీ, నేడు ప్రతి ప్రాంతానికి కూడా  నీరు తీసుకెళ్లగలిగాము. వచ్చే సంవత్సరం ఈ నీటి ఇబ్బందులు, సమస్యలు రాకూడదని ఒక సరైన ఆలోచనా విధానం ద్వారా మేము ముందుకు వెళుతూ ఉన్నాము. మా లక్ష్యాలన్నీ కూడా గవర్నరు గారి ప్రసంగంలో పొందుపర్చాము. దయచేసి సభ్యులు సానుకూలంగా స్పందించి మాట్లాడాలి. వారు చెప్పే మాటలన్నీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత నాల్గవ సంవత్సరంలో మాట్లాడవలసిన మాటలు. దయచేసి గౌరవ సభ్యులు నాల్గవ సంవత్సరంలో ఈ మాటలు మాట్లాడితే ప్రజలు కూడా హర్షిస్తారు. ఎందుకంటే, ఉన్న కష్టాల్లో, ఉన్న ఇబ్బందుల్లో కొంతమేరకు మేము చేయగలిగాము. వచ్చే సంవత్సరం ఇంకా బాగా ఎలా చేయాలనే విషయాలను కూడా ఆలోచిస్తున్నాము. గౌరవ సభ్యులు ఈ రాష్ట్రప్రభుత్వానికి మంచి సూచనలు ఇవ్వవలసిందిగా నేను తమరిద్వారా కోరుతున్నాను.

శ్రీ పి.జె.చంద్రశేఖరరావు:   గౌరవ మంత్రిగారికి కృతజ్ఞతలు.   నేను తమరిద్వారా   మనవి చేయదలచుకునేది ఏమిటంటే, గవర్నరుగారి ప్రసంగం ప్రభుత్వపాలనకు ఒక ఉపోద్ఘాతం లాంటి అంశం. ఈ ఉపోద్ఘాతం లాంటి అంశంలో ప్రభుత్వం యొక్క పోకడ, నడక అనేది వ్యక్తమవుతుంది. వారు చెప్పినట్లుగా హంద్రీ-నీవా ప్రాజెక్టుకు ఎంత ఇస్తారు, తెలుగు గంగ ప్రాజెక్టుకు ఎంత ఇస్తారు అనే విషయాలను బడ్జెట్‌లో పొందుపరుస్తారు.   బడ్జెట్‌పై మాట్లాడినపుడు వాటి గురించి మేము మాట్లాడతాము.  గవర్నరుగారు చేసిన ప్రసంగం అనేది ఈ ప్రభుత్వం యొక్క ధోరణిని, ఈ ప్రభుత్వం యొక్క డైరక్షన్‌ని, ఈ ప్రభుత్వం యొక్క ఓవరాల్ ఉద్దేశాన్ని మాత్రమే ప్రజంట్ చేసే అంశం కాబట్టి ఆ ఓవరాల్ ప్రజంటేషన్‌కి సంబంధించిన అంశంలో  మా అభిప్రాయాన్ని వెలిబుచ్చే క్రమంలో  నేను ఈ విషయాలను వివరిస్తున్నాను.  అదే సందర్భంలో, రాష్ట్ర పునర్వ్యవస్థీకరణ చట్టం,  2014 లో ఆరు అంశాలను గవర్నర్‌గారు ప్రస్తావించారు. ఆ ఆరు అంశాలూ, ద్రవ్యలోటును తగ్గించడానికి గానీ, ప్రత్యేకహోదానుగానీ, రాయలసీమ ప్రాంతానికి సంబంధించి ప్రత్యేక ప్యాకేజీనిగానీ, పోలవరం ప్రాజెక్టు మొదలైన వాటన్నింటికీ సంబంధించిన విషయంలో ఆశించినమేరకు కేంద్రం ఈ రాష్ట్రానికి ప్రయోజనం చేకూర్చలేదనే విషయాన్ని గవర్నరు గారి ప్రసంగంలో ప్రస్తావిస్తూనే, మేము ఇంకా కేంద్రం ఇచ్చే మంచి సహకారం కోసం ఎదురుచూస్తున్నామనే ఆశావాహ    దృక్పథాన్ని ప్రకటించడం జరిగింది. రాజకీయంగా వారికున్న మైత్రి రీత్యా వారు ఆ అభిప్రాయాన్ని వ్యక్తపర్చడం జరుగుతుందేమో కానీ ఈరకమైన తక్కువ ప్రొఫైల్‌లో అప్పీలింగ్‌గా ఉండడమనేది ఆంధ్రప్రదేశ్ ప్రజలకు తీవ్రమైన ఆగ్రహం కలిగిస్తున్నదనే విషయాన్ని నేను తమరిద్వారా తెలియపరచదలచుకున్నాను.   ఆ విషయాన్ని అర్థం చేసుకోకుండా ఇంకా మాకు నాలుగు సంవత్సరాల సమయం ఉంది, నాలుగో సంవత్సరంలో ఓట్లకు వెళ్లేటపుడు మాత్రమే మమ్మల్ని అడగండి, ఈలోపుగా మేమేదో బ్రహ్మాండంగా చేసేస్తామనే అంచనాలుంటే సంతోషమే. అలా ఉండాలని మేము  కూడా కోరుకుంటున్నాము. దానిలో తప్పేమీ లేదు.

సా. 4.10

కానీ మీకు ఏ అంచనాలు, ఆలోచనలు ఉన్నాయో వాటికనుగుణంగా పిండి లేకుండా రొట్టె చేయాలనే ఆలోచనకానీ, ప్రజల సహకారం లేకుండా చేయాలనే ఆలోచనకానీ, ఇతరుల సహకారం లేకుండా ఒంటిచేత్తో చక్రం తిప్పాలనే ఒకరకమైన ఏకపక్ష ధోరణితో వ్యవహరించడమేదైతే ఉందో దానివల్ల నాలుగు సంవత్సరాల తరువాత మీరు గర్వంగా చెప్పుకునేదానికి ఏమీ ఉండకపోయే ప్రమాదం ఉందనిచెప్పి ఈ సందర్భంగా మిమ్మల్ని హెచ్చరించడం మా విధిగా అనుకుంటున్నాము.

మన రాష్ట్రంలో ఉన్న 20 లక్షలమంది కౌలుదార్లకు మీరేం చేయబోతున్నారు? వాళ్ళ గురించిన ఆలోచన ఏది? వారి గురించి ఒక్క ప్రస్తావన కూడా లేకపోవడం సరైన విషయమా? అలాగే మన రాష్ట్రంలో దాదాపు కోటిమందికి పైగా అసంఘటితరంగ కార్మికులుంటే వారి గురించిన ప్రస్తావన చేయకపోవడమేంటి? అలాగే దాదాపు మూడు, నాలుగు లక్షలమంది ఉన్న అంగన్‌వాడీ టీచర్లు, ఆశావర్కర్లు, యానిమేటర్ల గురించి ఏమీ లేకుండా ఎట్లా ఈ ప్రస్తావన ఉంటుంది. ప్రజలలో అత్యధికంగా అట్టడుగు వర్గాలలో ఉన్నవారికి సంబంధించిన కష్టాలను, కన్నీళ్ళను, హక్కుల్ని, ఆశల్ని ప్రస్తావించకుండా, వారిని ఏమాత్రం స్పృశించకుండా, ఆకాశంలో హర్మ్యాలు కట్టుకుందాం మీరందరూ మంగళహారతులు పట్టండంటే ప్రజలు ఎదురు తిరిగే ప్రమాదం వస్తుందనే విషయాన్ని ప్రభుత్వం ఎంత తొందరగా గుర్తిస్తే దానికి తగిన చర్యలు తీసుకోవడానికి వారికి వెసులుబాటు ఉంటుంది. గుర్తించడానికి నిరాకరించినా, గుర్తించినట్లుగా నటించినా తీవ్రమైన పరిస్థితులకు అవకాశముందనే విషయాన్ని ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను.

రాష్ట్ర విభజన జరిగిన నేపథ్యంలో రాష్ట్రానికి అన్యాయం జరిగింది. వందశాతం అది కరెక్టయిన అభిప్రాయం. రాష్ట్ర విభజనకు కాంగ్రెస్‌పార్టీది ఎంత బాధ్యతో, తెలుగుదేశంపార్టీది, మాపార్టీది కూడా అంతే బాధ్యత. రాష్ట్రానికి ప్రత్యేకహోదా, ప్రత్యేక ప్యాకేజీ, పోలవరం తదితర అంశాలతోపాటు, లోటు బడ్జెట్ వ్యవహారం గురించి చెప్తూ ఇవన్నీ ఇవ్వాల్సిందేనని, వాటిని చట్టంలో పొందుపరిచి హామీ ఇవ్వాల్సిందేనని అప్పటి హోం మినిస్టర్‌గారికి, రాష్ట్రపతిగారికి రాతపూర్వకంగా చెప్పినటువంటి ఏకైకపార్టీ, ఏకైక రాజకీయపక్షం ఆంధ్రప్రదేశ్‌లో భారత కమ్యూనిస్టు పార్టీ అనే విషయాన్ని మనవి చేస్తున్నాను. ఈ విషయంలో తెలుగుదేశంపార్టీ తనయొక్క రాజకీయ అవసరాలు, ఆవశ్యకతల దృష్ట్యా వెనుకడుగు వేసిన విషయాన్ని తెలుగుదేశంపార్టీ కూడా గమనించాల్సిన అవసరముంది.

శ్రీమతి నన్నపనేని రాజకుమారి : విభజన విషయంలో కాంగ్రెస్‌పార్టీకి, తెలుగుదేశంపార్టీకి ఎంత బాధ్యత ఉందో, చంద్రశేఖరరావుగారు వారి పార్టీకి కూడా అంతే బాధ్యత ఉందన్నారు. మీరు సపోర్టుచేయడంవల్ల మీ బాధ్యత కూడా ఉండి ఉండవచ్చు. లేకపోతే మీరు లేఖ ఇచ్చారు కదా అనచ్చు. కానీ ప్రజలు ఇక్కడ శాసనసభలో ఒక్క సీటు కూడా కాంగ్రెస్‌పార్టీకి కానీ, మీ పార్టీకి కానీ ఇవ్వలేదు. గెలిపించిందెవరిని? తెలుగుదేశంపార్టీని. కాబట్టి ప్రజలు ఎటున్నారు? వారి ఆలోచనా విధానం ఏంటనేది తెలుసుకోకుండా అట్లా మాట్లాడడం అన్యాయంగా ఉందండి.

శ్రీ పి.జె.చంద్రశేఖరరావు : అధ్యక్షా, మొట్టమొదటి నుంచి సమైక్యంగా ఉండాలని కోరుకున్నటువంటి ఏకైకపార్టీ భారతీయ కమ్యూనిస్టు పార్టీ. ఆ తరువాత దీనికోసం ఉద్యోగాలను వదిలిపెట్టి, పదవికి రాజీనామాచేసి సమైక్యాంధ్రపార్టీ పెట్టుకున్న కిరణ్‌కుమార్‌రెడ్డిగారి పార్టీ. వాళ్ళకికూడా గెలుపు రాలేదు. రెండుకళ్ళ సిద్ధాంతం చెప్పినటువంటి మీకు సీట్లు వచ్చాయి. మేము ఇచ్చామని చెప్పుకున్నటువంటి వాళ్ళకి గోచీలు ఊడిపోయినాయి.

MR. DEPUTY CHAIRMAN: Come to the point.

శ్రీ పి.జె.చంద్రశేఖరరావు: చెప్పాల్సిన అవసరమున్నప్పుడు చెప్తున్నాను. లేకపోతే నేను మాట్లాడదలచుకున్న అంశాలలో ఆ విషయంలేదు.

శ్రీ జూపూడి ప్రభాకరరావుః అధ్యక్షా, గోచీలనేది అప్రజాస్వామిక పదం అనుకుంటున్నాను.

శ్రీ పి.జె.చంద్రశేఖరరావుః హుద్‌హుద్ తుఫానువల్ల ఎప్పుడూ కనీ, విని ఎరగని రీతిలో విశాఖపట్నం ప్రాంతమంతా నష్టపోయింది. నష్టపోయిన వెంటనే ప్రధానమంత్రిగారు వచ్చారు. ముఖ్యమంత్రిగారు వెళ్ళారు. వెంటనే అడ్రస్ చేశారు. వారిని అభినందించవలసిందే. కానీ ఆయనేమో రూ.1000 కోట్లు నష్టపరిహారంగా ఇస్తామని ప్రకటించారు. యునైటెడ్ నేషన్స్ సంఘం వచ్చి అక్కడ పదకొండు బిలియన్ల నష్టం జరిగిందని వాళ్ళు నివేదిక ఇచ్చారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంవారు ఇంత నష్టం జరిగిందని చెప్పి వాళ్ళకి వివరాలు పంపించారు. వాళ్ళు ఇక్కడికి వచ్చారు. వీళ్ళు అక్కడికి పోయారు. ఇంతవరకూ మనకు రూ.650 కోట్లు మాత్రమే నిధులు వచ్చాయి. మళ్ళీ ఏడాది అయిపోయి ఇంకొక తుఫాను తగిలే ప్రమాదానికి దగ్గరికొస్తున్నాము. అయినా కానీ కేంద్రప్రభుత్వంవారు రాష్ట్రప్రభుత్వం ఎడల సవతితల్లి ప్రేమ చూపిస్తున్న విధానాన్ని మనం అర్థం చేసుకోవాల్సిన అవసరమున్నది. ఈ సవతితల్లి ప్రేమ తెలుగుదేశానికి, బిజెపికి మధ్యలో ఉండి వాళ్ళు వాళ్ళు సర్దుకుంటే మాకేమీ ఇబ్బంది లేదు. వీరిద్దరి మధ్యన ఉన్నటువంటి ఈ సంబంధ, బాంధవ్యాలు ఆంధ్రప్రదేశ్ ప్రజలపాలిట శాపంగా మారుతున్నాయి. ఈ శాపంయొక్క ఫలితం మీకు తగులుతుందనే విషయాన్ని మీరు దృష్టిలో పెట్టుకోకపోతే ప్రజలకు తీవ్రమైన నష్టం జరుగుతుందని నేను ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను.

ఏడు జిల్లాలకు రూ.50కోట్ల చొప్పున ఇచ్చారని ఈ ప్రసంగంలో చెప్పారు. కడప జిల్లాకు రూ.50కోట్లు, ప్రకాశం జిల్లాకు రూ.50కోట్లు, గుంటూరు జిల్లాకు రూ.50కోట్లు ఇచ్చారన్నారు. ఒక కి.మీ సిమెంటు రహదారివేస్తే రూ.50కోట్లు అయిపోతాయి. వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధి కోసం ఇచ్చే ప్యాకేజీలో ఏడుజిల్లాలకు రూ.50కోట్లు ఇచ్చేసి దాంతో సరిపుచ్చేసినామంటే వాటికోసం ఇచ్చిన కేటాయింపులో సవతితల్లి ప్రేమను చూపిస్తే, ఈ సవతితల్లి ప్రేమను కూడా అధికారంలో ఉన్నటువంటి తెలుగుదేశంపార్టీ భరించి చూస్తూ ఊరుకుంటుందంటే ఆంధ్రప్రదేశ్ ప్రజలకు ముఖ్యంగా వెనుకబడిన ప్రాంతాల ప్రజలకు జరుగుతున్న అన్యాయానికి మీరే పూర్తి బాధ్యత వహించాల్సి వస్తుంది. ఆ బాధ్యత వహించేదానికి, ఆ క్షమాపణలు చెప్పుకునేదానికి తెలుగుదేశంపార్టీ ఉండకూడదని నేను కోరుకుంటున్నాను. తెలుగుదేశంపార్టీ ప్రజలముందుకి ధైర్యంతోటి, శక్తితోటి, సమర్థతతోటి వెళ్ళాలంటే ఈ రకమైనటువంటి వివక్షతలకి, అసమర్థతలకి దూరంగా ఆలోచన చేయాల్సిన అవసరముందని నేను మనవి చేస్తున్నాను.

ప్రణాళికేతర ఆర్థికలోటుకు సంబంధించి మనకిక్కడ రూ.16వేలకోట్లు, రూ.17వేలకోట్లు, రూ.18వేలకోట్ల లోటుంటే బడ్జెట్‌లో రూ.500కోట్లు మాత్రమే ఎట్లా కేటాయిస్తారు? ఇది ఎక్కడ్నుంచి ఇస్తారు? ఇంకా వస్తాయి, ఇంకా వస్తాయి ఎదురుచూస్తున్నామని అన్ని భాషలలో ఏదేదో చెప్పుకుంటూ పోతే రూ.500కోట్లు బడ్జెట్‌లో ఇచ్చిన తరువాత, ఆర్థికశాఖ నిబంధనలు పెట్టిన తరువాత, తెలుగుదేశంపార్టీ పార్లమెంటు సభ్యులు ఒకరు హరిశ్చంద్ర వేషంవేసి మాకు అన్యాయం జరిగిందని చెప్తున్నారు.

(ఈ సందర్భంగా గౌరవ సభ్యులు శ్రీ పి.జె.చంద్రశేఖరరావు తేది 11.03.2015 ఆంధ్రజ్యోతి దినపత్రిక ప్రధాన సంచికలోని పేజీని అధ్యక్షస్థానంవైపు ప్రదర్శించారు)

ప్రచురితమైన ఆ అంశంకిందనే సంబంధిత కేంద్రమంత్రి జయంత్ సిన్హా మాట్లాడుతూ, "ప్రత్యేక హోదా ప్రస్తావనలేదు. ఆర్థికసంఘం ఇప్పటికే సిఫార్సు చేసింది. కొత్తగా ప్రత్యేకహోదాలు ఇచ్చే అవకాశంలేదు. ఆంధ్రప్రదేశ్‌కు ఇచ్చినదానిమీద ఏదైనా సిఫార్సుచేసి, మేము ఇచ్చిన మాటమీద ఎట్లా నిలబెట్టుకోవాలనేదానిమీద మేము తీరికగా ఆలోచన చేస్తామని" చెప్పిన శాపనార్థాలన్నీ కూడా చక్కగా సంస్కృతంలో చెప్తూ ఉంటే వాటిని మనం తెలుగులో తర్జుమా చేసుకుంటే, ఇది ప్రజలకు జరిగే ద్రోహంగా అర్థం చేసుకోవాల్సిన అవసరముంది. ఈ విషయాలన్నింటిపై ప్రభుత్వం అవసరమైనంత సీరియస్‌గా దృష్టి

పెట్టకపోవడమనేది చాలా తీవ్రంగా ఆలోచించాల్సిన విషయమని నేను భావిస్తున్నాను. 2050 సంవత్సరంలో ఏం చేస్తాను? 2029లో ఏం చేస్తాను? 2022లో ఏం చేస్తాను అంటున్నారు. ఇప్పుడు కూటికి లేదు నాయనా, కడుపు మాడుతోంది ఏం చేద్దామని జనమంతా చస్తోంటే 2022దాకా మీరంతా అట్లాగే ఉండండి. 2029కల్లా నేను మూడవ రాష్ట్రం చేస్తా. 2050కల్లా ఒకటవ రాష్ట్రంచేస్తా అంటే ఏంటండీ ఇవన్నీ. ఏమైనా అర్థవంతమైన విషయాలేనా? అనవసరమైన మాటలు మాట్లాడుతున్నారు. బి.పి పెరుగుతుంది.

సా. 04.20

ఈ రకమైన పద్ధతిలో గవర్నర్ గారి ప్రసంగం ఉందని మనవి చేస్తున్నాను. గవర్నర్ గారి ప్రసంగంలో 36.34 శాతం వర్షం తగ్గిందని చెప్పారు. చాలా సంతోషం. దానిని చెప్పాల్సిన అవసరం లేదు. ఎక్కడ ఏ జిల్లాకు వెళ్లినా అక్కడ ఎంత వర్షపాతం పడిందనే విషయం అందరికీ తెలుసు. ఈ 36 శాతం తగ్గిన వర్షాభావ పరిస్థితులకు సంబంధించి ఏ విధమైనటువంటి చర్యలు తీసుకుంటున్నారు. 1500 అడుగులు లోతు బోర్లు వేసినప్పటికీ నీళ్లు పడని పరిస్థితులలో ఏ విధమైన ప్రత్యామ్నాయ ప్రణాళికలున్నాయి? వాళ్లకు ఇస్తున్న హామీలు ఏమిటి ? హంద్రీనీవాకు సంబంధించిన విషయాలను ఏంచేస్తున్నారు? మొదటి ప్రాజెక్టు 90 శాతం పూర్తయ్యిందంటున్నారు. రెండవ దశ ప్రాజెక్టు ప్రారంభించాలి కదా? దాని గురించి ప్రస్తావన లేదు. On going Projects ఏవైతే ఉన్నాయో వంశధార, గాలేరు-నగరి, వెలిగొండ లాంటి ప్రాజెక్టులు వెంటనే పూర్తి చేసేటట్లు అవసరమైన చర్యలు తీసుకుంటామని చెప్పకుండా వీటన్నింటి బదులు పట్టిసీమ అని పెట్టారు. దీనిలో చాలా కన్‌ఫ్యూజన్స్ ఉన్నాయి. పట్టి సీమకు సంబంధించి గోదావరిలో ఉన్న నీళ్లను మనం దీనిలోకి తీసుకున్న తరువాత గోదావరీ జలాల మీద హక్కు కలిగినటువంటి కమిటీలో ఉన్న నాలుగు రాష్ట్రాలు ఛత్తీస్‌ఘడ్, తెలంగాణా, ఒరిస్సా రాష్ట్రాలు పోలవరం ప్రాజెక్టుకు తూట్లు పెట్టే ప్రమాదం ఉంది. దీనిని దయచేసి దృష్టిలో పెట్టుకోండి. ఒకవేళ అలా జరగాలని కోరుకోవడం లేదు కానీ, పోలవరానికి పర్మినెంట్‌గా నీళ్లు ఒదిలేసుకుని, ఈ పట్టిసీమకు ప్రారంభం చేస్తున్నారేమోనని సందేహం రాయలసీమలో ఉన్న ప్రజలకు తీవ్రంగా ఏర్పడుతున్నది.

శ్రీ దేవినేని ఉమామహేశ్వర రావు : అధ్యక్షా, పెద్దలు గమనించాలి, పోలవరం ప్రాజెక్టు 2018 వ సంవత్సరం మార్చినాటికి పూర్తి చేయడానికి ప్రయత్నిస్తున్నాము. పోలవరం ప్రాజెక్టుకు మొదటగా రూ. 100 కోట్లు కేటాయించినప్పటికీ ప్రధానమంత్రి నరేంద్రమోడీ గారితో మాట్లాడిన తరువాత ఈ సంవత్సరం దానికి సంబంధించి ఎన్ని వేల కోట్లు ఇవ్వబోతున్నారో రాబోయే రెండు మూడు రోజులలో పార్లమెంటు సమావేశాలలో తెలుస్తుంది. ఈ నాలుగు సంవత్సరాలలో పూర్తయ్యేలోపు, ఈ సంవత్సరం పడిన ఇబ్బందులు చూశారు. కొద్దిమేర వరదలు వస్తేనే రాయలసీమకు నీళ్లు ఇవ్వలేని పరిస్థితి ఉంది. గోదావరి వరద అంతాకూడా జూన్ మాసం తరువాత జులై, ఆగస్టు, సెప్టెంబరు, అక్టోబరు ఈ నాలుగు మాసాలలో 120 రోజులకు తగ్గకుండా 180 రోజులలో గత ముప్పై సంవత్సరాల చరిత్ర తీసుకుంటే 3 వేల టీఎంసీలు వెళుతున్నాయి. ఇటు కృష్ణా వరద చూసుకుంటే జూన్, జులైలో వరదలు వచ్చేవి. కాని దురదృష్టం ఏమిటంటే పైన కర్ణాటక, మహారాష్ట్ర అక్రమ కట్టడాలు, ప్రాజెక్టులు కట్టినప్పుడు 2004వ సంవత్సరంలో బ్రిజేష్‌కుమార్ ట్రిబ్యునల్ వాదనలు జరిగినప్పుడు ప్రభుత్వం సరైన వాదనలు వినిపించి ఆ ప్రాజెక్టులను నిలిపివేయించినట్లయితే ఈరోజు అక్రమ కట్టడాలు జరిగి ఉండేవి కాదు. ఆల్మట్టీ ఎత్తు 524 మీటర్లకు పెరిగి ఉండే ఆర్డర్ వచ్చి ఉండేది కాదు. కానీ వీరు మూర్ఖంగా మొండితనంతో పైన మీరు ఏమైనా కట్టుకోండి, మేము క్రింద ప్రాజెక్టులు కడుతున్నాము. ఇటు వెలిగొండ, హంద్రీనివా, గాలేరునగరి, కల్వకుర్తి నెట్టింపాడుకు మేము హక్కులు అడగబోము అని కాంగ్రెస్ ప్రభుత్వం రాసి ఇవ్వడం వలన బ్రిజేష్‌కుమార్ ట్రిబ్యునల్ ముందు నికర జలాల కేటాయింపులు కూడా ఈ ప్రాజెక్టులకు రాలేదు. ఇటువంటి గడ్డు

పరిస్థితులలో కృష్ణకు వరదలు వచ్చేది ఎప్పుడయ్యా అంటే ఆల్మట్టీ నిండిన తరువాత, జూరాల, అదేవిధంగా శ్రీశైలం, నాగార్జునసాగర్, పులిచింతల నిండిన తరువాత కానీ కృష్ణకు వరదలు రాని పరిస్థితి ఉంది. ఇటువంటి పరిస్థితులలో గోదావరి జలాలను జూన్, జులైలో వచ్చే నీళ్లను ఇందాక గౌరవసభ్యులు అన్నట్లు కర్ణాటక, మహారాష్ట్ర కు 35 టిఎంసీలు పోతాయని, గోదావరి వాటర్ డిస్ప్యూట్ ట్రిబ్యునల్‌లో చాలా స్పష్టంగా సెంట్రల్ వాటర్ కమిషన్ ఎప్పుడైతే పోలవరం ప్రాజెక్టుకు అనుమతులు మంజూరు చేసిందో ఆరోజే.... లీగల్‌గా ట్రిబ్యునల్ ముందు ఉన్న విషయాలు ఎక్కువగా మాట్లాడదలచుకోలేదు. పెద్దలకు కావాలంటే డాక్యుమెంటులు ఇస్తాను. 2009 సెంట్రల్ వాటర్ ట్రిబ్యునల్ వచ్చినప్పుడే కేటాయింపులన్నీ జరిగాయి. జరిగిన కేటాయింపులుకానీ, నష్టాలు నివారించడానికి పోలవరం ప్రాజెక్టు అయ్యేలోపు ఒక టీఎంసీ 11,574క్యూసెక్కులు ఒకరోజు ఒక ప్రాంతానికి పోతూ ఉంటే మనం లిఫ్ట్ చేసే వాటర్ కేవలం ఏదైతే కేవలం 8,500 క్యూసెక్కులు ఎత్తి ఏదైతే పోలవరం రైట్ మెయిన్ కెనాల్ ద్వారా నా నియోజకవర్గంలో వెలమనేరు రెగ్యులేటర్ ద్వారా బుడమేరు డైవర్షన్ ఛానల్ ద్వారా ఇబ్రహీం పట్నం దగ్గర గోదావరి నీళ్లు కృష్ణాలో కలిసి ప్రకాశం బ్యారేజీ ద్వారా 3 లక్షల ఆయుకట్టుకు నీరు ఇచ్చే అదృష్టం, అవకాశం దాని ద్వారా వస్తుంది. అదే సమయంలో వరద వచ్చినప్పుడు ఎలా అని కొంతమంది వక్త్యులు మాట్లాడుతున్నారు. రెండువైపులా వరద వస్తే బ్రహ్మండంగా ఇంకా ఎక్కువ ఎకరాలు సాగుచేసుకోవచ్చు. ఈ సంవత్సరం వచ్చిన 600 టిఎంసీలలో 200 టిఎంసీలు తక్కువ వస్తే అటు రాయలసీమలో మంచినీళ్లు అడుగుతున్నారు. ఇటు తెలంగాణా ప్రాంతంలో నీళ్లు అడుగుతున్నారు. నాగార్జునసాగర్ ఆయకట్టు కాపాడుకోవాలి. మంచినీటిని కాపాడుకోవాలి. ఇటువంటి క్లిష్ట పరిస్థితులలో కరువు రోజులలో 70 నుండి 80 టిఎంసీలు ఇటు కృష్ణా డెల్టా ఆయకట్టుని కాపాడుకొని నిలబెట్టుకున్న నీళ్లను శ్రీశైలం దగ్గర వచ్చే కృష్ణా నీళ్లను ఆ ప్రాంతంలో రాయలసీమలో హంద్రీనీవాకుగాని, గాలేరునగరి గాని, తెలుగుగంగ గాని వాడుకునే అవకాశం ఉంది. పెద్దలు స్టోరేజీ ఎక్కడుందని అడుగుతున్నారు. మేము తీసుకువచ్చేది 8,500 క్యూసెక్కులు 3,4 రోజులైతే ప్రకాశం బ్యారేజీ నిండుతుంది, ఆ విధంగా 100 రోజుల కరువులో వచ్చే నీళ్లను ప్రతీరోజు వినియోగించుకుంటాము. వరద వచ్చినప్పుడు పంపు, మోటారు ఆపేసే వెసులుబాటు ఉంది. అదికూడా ఉభయగోదావరి జిల్లాలకు త్రాగునీరు, సాగునీరు పరిశ్రమలకు సంబంధించి ఇబ్బంది లేకుండా, పంటలు దెబ్బతినకుండా ఆ నీళ్లు మాత్రమే తీసుకువచ్చి రాయలసీమలో గత పదిసంవత్సరాలుగా నీళ్లకోసం ఇబ్బందులు పడుతున్నారు. మంచి సంకల్పంతో ఒక లిఫ్ట్ తీసుకువచ్చాము. డెల్టాలో నీళ్లు లేక ఇబ్బందిపడుతున్నారు. ప్రకాశం జిల్లాలో నీళ్లు లేక ఇబ్బంది పడుతున్నారు. ఉన్న 10 టిఎంసీలు అటు తెలంగాణా ప్రభుత్వం, ఇటు ఆంధ్రప్రభుత్వం ఇంజనీరింగు చీఫ్‌లంతా కలిసి కూర్చొని, ఒక 5వేలు ఇటు, ఒక 5వేలు అటు, ఏవిధంగా పంటలు కాపాడుకోవాలి, హైదరాబాదు ప్రజానికానికి మంచినీరు ఎలా ఇవ్వాలి? ఈ 6 జిల్లాలకు మంచినీరు ఎలా ఇవ్వాలి? వర్షాలు ఎప్పుడొస్తాయో తెలియదు. ఈ సంవత్సరం జూలైలో వచ్చాయి. ఈ ఇబ్బందులు ఉన్నాయి కాబట్టి ఆ నీళ్లను కాపాడుకోవాలి. పంటలను కాపాడుకోవాలి. కాబట్టి మనం తెచ్చే నీళ్లతో కృష్ణలో 10లక్షల ఎకరాలు పంటలు కాపాడుకుంటే సుమారు 10 లక్షలు X 30 బస్తాలు = 3 కోట్లు బస్తాలు వస్తున్నాయి. బస్తా రూ. 1000 వేసుకున్నా కూడా 3 వేల కోట్ల పంట మనం పండించుకోవచ్చు. పులిచింతల ప్రాజెక్టు ప్రారంభించి దాదాపు దశాబ్దకాలం అయ్యింది. కానీ పనులు పూర్తికాలేదు. నేను మంత్రి అవ్వగానే కరెంటు సమస్య ఉంది. శ్రీ ఎస్.కిరణ్ కుమార్ రెడ్డిగారు ప్రాజెక్టును జాతికి అంకితం చేశారు. కరెంటు పనులకు టెండర్లు పిలిచాము, పనులు జరుగుతున్నాయి. రాబోయే రెండు మాసాలలో పూర్తవుతాయి. మేము ఖాళీగా కూర్చోలేదు. అద్దె జనరేటర్స్ తీసుకువచ్చాము. రిస్క్‌తో కూడుకున్నప్పటికీ జనరేటర్స్ పెట్టి నీళ్లను నిల్వ పెట్టమని ముఖ్యమంత్రిగారు చెప్పారు. 13 టీఎంసీల నీళ్లు పెట్టాము. ఆ నీళ్లతో కృష్ణా డెల్టాను బ్రతికించుకున్నాము. మొన్న కష్టకాలం వచ్చి నీళ్లకోసం రెండు రాష్ట్రాల మధ్య పోరాటం జరిగితే మన ముఖ్యమంత్రిగారు భేషజాలకు పోకుండా గవర్నర్ గారి దగ్గర కూర్చోని,

కెసిఆర్ గారితో మాట్లాడి ఉన్న నీళ్లతోనే రెండు రాష్ట్రాలలో నీటి సమస్యలు పరిష్కరించేలా చూశారు. ఉన్న నీళ్లతోనే అటు నల్గొండ, ఖమ్మం బ్రతికించుకోవాలి. ఇటు గుంటూరు, కృష్ణా, ప్రకాశం, డెల్టా ప్రాంతాలను బ్రతికించుకోవాలి. మంచినీటి అవసరాలు తీర్చుకోవాలి. మరియు రేపు రాబోయే నాలుగు నెలలు నీటి అవసరాలు తీర్చుకోవాలి. దానికోసం రెండు రాష్ట్రాల ఇంజనీర్లతో కూర్చొని, చర్చించుకున్నాము. గోదావరికి వరద జూలై మాసంలో వస్తుంది. ఇటువంటి క్లిష్ట పరిస్థితులలో లిఫ్ట్ ద్వారా ఈ ఏడు మాసాలలో ఆ నీటిని త్వరితగతిన తెచ్చుకోగలిగితే మనం కృష్ణా డెల్టాను కాపాడుకోవచ్చు. ఆ మేరకు వచ్చే నీళ్లతో రాయలసీమను కాపాడుకోవచ్చు. మంచి సంకల్పంతో మీరు ఆలోచన చేయండి. మొత్తం 13 జిల్లాలలోని దాదాపు అన్ని ప్రాజెక్టులను సందర్శించాను. నీళ్ల పరిస్థితి ఏవిధంగా ఉంది, రైతులు ఎన్ని కష్టాలు పడుతున్నారో స్వయంగా చూశాను. ఇబ్బందులు ఎన్ని ఉన్నప్పటికీ ప్రాజెక్టులకు ఎక్కువ నిధులు ఖర్చు పెట్టాలనే మంచి సంకల్పంతో ముఖ్యమంత్రిగారు మాకు ఈ అవకాశం ఇచ్చారు. దయచేసి ఒక మంచి ఉద్దేశంతో లిఫ్ట్ పెడుతున్నాము. పట్టి సీమ అంటే అర్థం పోలవరం ప్రాజెక్టు రైట్ మెయిన్ కెనాల్ పనులు ఈ సంవత్సరం పూర్తి చేసే అదృష్టం మాకు వచ్చింది. గతంలో కాలువలలో మట్టిపనులు చేసి డబ్బులు చేసుకుని వాళ్లు వెళ్లిపోయారు. వాళ్లు వచ్చి ఈ రోజు మమ్మల్ని అవినీతి అని తిడుతున్నారు. ఈ రాష్ట్రాన్ని 10 సంవత్సరాల పాటు దోచుకుని నాశనం చేశారు. ఈ రోజు మంచి సంకల్పంతో పనిచేస్తున్నాము. పట్టిసీమకు నీళ్లు ఎలా వస్తాయండీ?

సా. 4.30

పోలవరం కుడి కాలువకు సంబంధించి కాంగ్రెస్ ప్రభుత్వం వదిలేసిన అక్విడెక్ట్‌లు, దిగువకాలువలు, బ్రిడ్జిలు అన్నీ మరల నిర్మించుకోవాలి. ఎక్కడికక్కడ జీ.వో.నెం.22 ఇష్యూచేసి ఏజెన్సీలనందరిని కూడా రోడ్డెక్కించి, వెంటనే ఆ పనులను పూర్తిచేస్తేనే ఆ నీళ్లు మేము ప్రకాశం బ్యారేజీకి తెచ్చుకోగలము. కృష్ణాజిల్లాలో కాలువలు తవ్వేప్పుడు అక్కడి ప్రజలకు నీళ్లు వస్తాయని నమ్మకం లేదు. కాంగ్రెస్ పార్టీ హయాంలో ఆ కాలువలు త్రవ్వేశారు, వారు వెళ్లిపోయారు. ఇప్పుడు అవన్నీ మా ప్రభుత్వం బాగుచేసుకోవాలి. మదనపల్లి చెఱువుకు, కుప్పం చెఱువుకు, తుమ్మలపల్లి చెఱువుకు నీళ్లు రాక 10 సంవత్సరాలు గడిచింది. దయచేసి రాయలసీమలో ఉన్న ఈ నీళ్ల కష్టాలను అరికట్టడానికి మంచి సలహాలు, సూచనలు ఇస్తే, ఈ సంవత్సరం కంటే ఎక్కువ నీళ్లు తీసుకురావడానికి గట్టి ప్రయత్నం చేస్తామని సభ్యులకు తెలియజేస్తున్నాను.

శ్రీ పి.జె. చంద్ర శేఖర రావు: అధ్యక్షా, గోదావరి నదిలో ఉండే నీటిని ఉభయ గోదావరి జిల్లాల వారు వాడుకునేందుకు కొంత పరిమాణం అవసరం అవుతుంది. ఈ పరిమాణానికి మించిన స్థాయిలో నీళ్లు ఉంటేనే మేము తీసుకుంటామని గోదావరి జిల్లాల వారికి ప్రభుత్వం హామీ ఇవ్వాలి. అక్కడి ప్రజలతో గాని, రైతాంగంతో గాని, రాజకీయ పార్టీలతో గాని సంప్రదించకుండా ప్రభుత్వం వారు ఏకపక్ష నిర్ణయం తీసుకుంటున్నారు. హంద్రీనీవాకి సంబంధించిన రెండవ దశ నిధులు, గాలేరు నగరి, వెలుగొండకు సంబంధించిన పనులను పక్కకు పెట్టి, కొత్తగా ఈ పట్టిసీమ ప్రాజెక్టును చేపట్టారు. దీనిని చూస్తే వైయస్ఆర్ గారు జలయజ్ఞం పేరుతో ధనయజ్ఞం చేసినట్లు పట్టిసీమకూడా అవుతుందేమోనన్న అనుమానాలు వస్తున్నాయి. జీవోనెం.22 లో 22 శాతం అదనంగా ఇచ్చారనే అపవాదులు మీరెందుకు మూటకట్టుకుంటారు. మీ అధికారులతో, మీ నిపుణులతో కలిసి వివరించండి, మీ ప్రభుత్వం చేస్తున్న మంచి పనులను అందరితో ఆమోదింపచేయండి. దానివల్ల క్రెడిట్ అంతా ఈ ప్రభుత్వానికే వస్తుంది. అనుమానాలు ఏమైనా ఉంటే దూరమవుతాయి. వారు చెప్పే విషయాలలో ఏవైనా సమంజసంగా, న్యాయంగా ఉంటే మీరు సమస్యల్ని పరిష్కరించుకోవచ్చు. కానీ "అలక్ నిరంజన్" సామెత లాగా ఏది జరిగినా నా ఒక్కడితోనే జరగాలి, నేను ఎవరితో మాట్లాడను, ఎవరి భాగస్వామ్యం వద్దనే అహంకార వైఖరితో

ఎవరు ఉన్నా అది సరైన విషయం కాదు. ఆ విషయం వచ్చినప్పుడు మంత్రిగారు పాజిటివ్‌గా రియాక్ట్ అయినందుకు సంతోషం. అయితే ఇప్పుడు ఉన్న సందేహాలు ఎవరు తీరుస్తారు, సందేహాలను తీర్చడంలో మీరు అవలంభించిన వైఖరి ఏమిటి? ఇలాంటి విషయాలను పునఃపరిశీలించవలసిందిగా మనవిచేస్తున్నాను. పోలవరానికి సంబంధించి ఈ ప్రాజెక్టును కేంద్రమే పూర్తిగా నిర్మిస్తుంది. అవసరమైన అనుమతులు కూడా కేంద్రమే సేకరిస్తుందని వారు చట్టంలో రాసి పెడితే, గవర్నరు గారి ప్రసంగంలో మాత్రం కేంద్రం, రాష్ట్రం కలిసి ఒక అథారిటీని వేసిందని, వీరిద్దరూ కలిసి అనుమతులు తీసుకుంటుందని ఉన్నది. కేంద్రమే మొత్తం బాధ్యతలు తీసుకుని 2018 కల్లా ప్రాజెక్టు పూర్తి చేసి మీకు ఇస్తామని చెప్పినప్పుడు, కేంద్రాన్ని దానికి ఎన్ని డబ్బులు కేటాయిస్తారు, ఎప్పుడు మొదలు పెడతారు, ఏమి చేస్తున్నారు? అని అడగడానికి బదులు, వారితో మాకు కూడా కొంత వాటా ఇవ్వండి, దాని బాధ్యతలు మేము కూడా కొంత స్వీకరిస్తామనే వైఖరికి పోవడం వలన, ఆ పోలవరం ప్రాజెక్టుకు సంబంధించిన అంశం ఈ బడ్జెటులో లేకపోవడం వలన, ఆ తరువాత కేటాయించిన అంశాలకు సంబంధించి కేంద్ర ప్రభుత్వం ఇష్టాయిష్టాలకు సంబంధించిన అంశంగా మారే ప్రమాదం ఉన్నందువలన, పోలవరం ప్రాజెక్టు గత 40 సంవత్సరాల నుండి వివిధ ప్రభుత్వాలు, వివిధ దశలలో శిలా ఫలకాలు వేసి, కాలువలు తవ్వి ప్రజలను ఊరిస్తున్న దశలో కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన రూ.100/- కోట్ల రూపాయలు ఎండలో ఉన్న వాడికి చొక్కా విప్పినట్లుంది. మీరు చొక్కా విప్పుకోండి, ఏమి పరవాలేదు, సూర్యుడు పోయి మేఘాలు వస్తాయంటే కుదరదు. కేంద్రప్రభుత్వం మీద తగిన ఒత్తిడి తీసుకువచ్చేందుకు మీరు అఖిల పక్షాన్ని వేయండి. వారి అభిప్రాయాన్ని వినండి. కేంద్రంలో ప్రధానమంత్రిగారి దగ్గరకు గాని, సంబంధించిన అధికారుల దగ్గరకు గాని వెళ్లి వాళ్లను హెచ్చరించండి. మన హక్కును సాధికారంగా తీసుకునే ప్రయత్నం చేయండి. సామ, దాన, భేద, దండోపాయాలు అని కథలు చెప్పవద్దు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని విడకొట్టారు, పోలవరం ఇస్తామన్నారు, కానీ లోటు బడ్జెటు కల్పిస్తున్నారు. దాని గురించి ఏమి ప్రస్తావన లేదు. ప్రభుత్వం అగ్రెసివ్ ఆటిట్యూడ్‌తో, హక్కులను సాధించే దిశగా, అందరు పిడికిలి బిగించి, అందరూ ఈ విషయంలో ఏకమవుతామనే విధంగా ఒక సందేశాన్ని కేంద్రానికి ఇవ్వాలి. లేకపోతే బిజెపి పార్టీ మిమ్మల్ని పూర్తిగా ఆటాడిస్తుంది. మీరు ఆ నాగస్వరానికి పడగలు విప్పుతుంటే, పాములోడు బుట్టలో వేసుకోవడం జరిగిపోతుంది. కాబట్టి ప్రజల విశ్వాసం తీసుకోండని నేను మీకు మనవి చేస్తున్నాను. ప్రజల విశ్వాసం తీసుకోవడంలో మీరు విఫలమవుతున్నారు, వారిని ప్రతిపక్షం వైపు నెడుతున్నారు. ప్రజల బాధల్ని అర్థం చేసుకున్నట్లు నటించే పద్ధతిలో కాకుండా, మీరు చేసిన విషయాలను వారికి వివరించవలసిన అవసరం ఉంది. ప్రతిపక్షాల అభిప్రాయాలు మీరు వినవలసి ఉంది. వాళ్ల సందేహాలు తీర్చ వలసిన బాధ్యత మీకు ఉంది. ప్రభుత్వం అంటే ఒక్క తెలుగుదేశం పార్టీకి సంబంధించినది కాదు. ప్రభుత్వం అంటే ప్రజలకు, ప్రతిపక్షానికి, ప్రజాసంఘాలకు, అన్ని వర్గాల వారికి సంబంధించినది. దీనిలో అందరికి భాగస్వామ్యం ఉండాలి. గవర్నరుగారి ప్రసంగంలో మీరు చూపించిన వైఖరి, ప్రజల భాగస్వామ్యంలో కూడా చూపించినట్లయితే ఫలితాలు చాలా కష్టదాయకంగా, నష్టదాయకంగా ఉంటాయి. దానివల్ల ప్రజలు ఇంకా దయనీయమైన పరిస్థితిలోకి వెళ్లే అవకాశం ఉంది. 93 శాతం రైతులు అప్పులలో ఉన్న ఏకైక రాష్ట్రం ఆంధ్రప్రదేశ్. మరి ఏ ఇతర రాష్ట్రంలో కూడా ఇలా లేదు. ఈ రాష్ట్రంలో ఉన్న రైతులనందరిని ఋణాల బారినుంచి విముక్తి చేస్తామని వ్రాతపూర్వకంగా చెప్పారు. ముందు రూ.20 కోట్లని చెప్పి, తరువాత ఇంకా నాలుగేళ్లుందని రూ.5 కోట్లని చెబుతున్నారు. ఈ 93 శాతంలో 20 శాతం మందికి మాత్రమే ప్రభుత్వ రుణాలు అందాయి. మిగిలిన రైతులు ప్రైవేటు ఋణాల మీద, బంగారం కుదువ ఋణాల మీద కొనసాగుతున్నారు. దానివల్ల రైతుల ఆత్మహత్యలు కొనసాగుతున్నాయి.

ఎస్సీ, ఎస్టీ, బిసీలకు సంబంధించి గత ప్రభుత్వంలో plan, non plan కు సంబంధించి disproportionate గా కేటాయింపులు జరిపి, ఎస్సీ,ఎస్టీ ప్లాన్‌కి సంబంధించిన న్యాయమైన కేటాయింపులు మనం జరుపలేదు. ఇప్పుడు రూ. 17 లక్షల కోట్ల బడ్జెటు కేంద్రంలోపెట్టి, ఎస్సీ,ఎస్టీ సబ్ ప్లాన్ కి

సంబంధించి రూ.50 వేల కోట్లు సరిపెట్టడం జరిగింది. దేశ జనాభాలో 25 శాతం ఉన్న ఎస్సీ,ఎస్టీ ప్రజలకు సంబంధించి చట్టంలో కేటాయింపులు నిర్దేశించి ఉన్నప్పటికి, దాని ప్రకారంగా చేయలేదు. కేంద్ర ప్రభుత్వం రూ. 50 వేల కోట్లకు పరిమితం చేసి ఎందుకు మోసం చేస్తుంది. ఆ మేరకు రాష్ట్ర ప్రభుత్వానికి వచ్చే గ్రాంట్స్‌లో గాని, మిగతా విషయాలలో గాని మనకు నష్టం జరుగుతుంది. ఈ విషయంలో రాష్ట్ర ప్రభుత్వం కేంద్రాన్ని ప్రశ్నించవలసిన అవసరం ఉంది. వారిని చూసి మనం కాపీ కొట్టి మన బడ్జెటులో కూడా కిందటి సంవత్సరం 1/4 శాతం మాత్రమే కేటాయించడం జరిగింది. ప్లాన్, నాన్ ప్లాన్ బడ్జెటు కేటాయింపులో ఎస్సీ,ఎస్టీలకు జరుగుతున్న అన్యాయంలో భాగంగా మనం దీనిని ఆలోచించవలసిన అవసరం ఉంది. ఇంకా పోయిన సంవత్సరం కేటాయించిన బడ్జెటులో రూ.4 వేల కోట్ల నిధులు ఖర్చు చేయవలసి ఉంది. కేటాయింపులే తక్కువ, కేటాయించిన వాటిలో ఖర్చు పెట్టరు.

సా.4.40

ఇది ఏవిధంగా ఎస్.సి., ఎస్.టి.లకు సంబంధించి న్యాయం చేసినటువంటి వైఖరవుతుంది? గవర్నర్ గారి ప్రసంగంలో ఈ బలహీనతలను ప్రభుత్వం తొలగించుకుంటుంది? బి.సి లకు సంబంధించి, కాపులను తీసుకొని వచ్చి బి.సిలలో కలుపుతామని అంటున్నారు. మిగతావారికి ఇబ్బంది లేకుండా జాగ్రత్త పడతామని అంటున్నారు, చాలా సంతోషం. కానీ బి.సీలలో ఉన్నటువంటి రజకులు కానీ, వడ్డరులు కానీ మిగతా కొన్ని కులాలు మమ్మల్నీ ఎస్సీ, ఎస్టీలలో చేర్చమని దశాబ్దాల తరబడి కోరుతున్నారు. గౌరవనీయులు దివంగత ఎన్.టి.రామారావు గారు వాగ్దానం చేశారు. తరువాత వై.ఎస్. రాజశేఖర రెడ్డి గారు కూడా వాగ్దానం చేశారు. మొన్న 10 రోజుల క్రితం శ్రీ నారా చంద్రబాబుగారిని కూడా వారు కలిశారు. కానీ, ఈ విషయంలో అనేక రాష్ట్రాలలో ఉన్నటువంటి వారు మాటిమాటికి పార్లమెంటు సమావేశాలు జరిగినప్పుడల్లా కొన్ని కులాలను ఎస్.టి, ఎస్.సిలోకి కలుపుకునేటువంటి ప్రయత్నాలు జరుగుతున్నటువంటి క్రమంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుంచి దీర్ఘకాలంగా ముఖ్యంగా రజకులకు సంబంధించి వాళ్లు 18 రాష్ట్రాలలో ఎస్.సిలుగా పరిగణించబడుతున్నారు. మన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోనూ, మిగిలిన కొన్ని రాష్ట్రాలలోను బి.సి.లుగా పరిగణించబడుతున్నారు. వీరిని ఎస్.సిలుగా మార్చమని చెప్పి దీర్ఘకాలికంగా అనేక రకాలైనటువంటి అభ్యర్థనలు చేస్తున్నప్పటికి ఎందుకు పట్టించుకోవడం లేదు. అ దిశగా ప్రభుత్వం చేస్తున్నటువంటి వైఖరి దేని గురించని తెలియపరచవలసిన అవసరం ఉంది. అలాగే నేను మనవి చేసేదేమిటంటే... IMR, MMRకి సంబంధించనటువంటి విషయాలు బాలల జననంలో మరణించే వారు, తల్లి మరణాలు మొత్తం సౌత్ ఇండియాలోనే ఆంధ్రప్రదేశ్ లో ఎక్కువగా ఉంది. కేరళలో 1000 మంది జననాలకు 11మంది మరణిస్తే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 1000 మందికి 41మంది మరణిస్తున్నారు. దీనిని తగ్గించడానికి క్రింది స్థాయిలో ఉన్నటువంటి ఎస్.టి., ఎస్.సి, బి.సి, రైతుకూలీలు కష్టజీవులైనవారికి గవర్నమెంటు ఆసుపత్రులలో డెలివరీ జరగడానికి, వారికి సరైనటువంటి పోషకపదార్థాలు అందచేయడానికి వారికి సంబంధించినటువంటి జాగ్రత్తలు తీసుకోవడం కోసం బడ్జెట్‌లో కేటాయింపులు సఫిషియంట్‌గా చేయవలసినటువంటి అవసరం ఉన్నది. జి.డి.పి పెరుగుతున్నది. రూ90 వేలకు పైగా ఆదాయం వస్తున్నదని చెప్పి ఒక ఉత్సాహభరితమైనటువంటి వివరాలను ఇవ్వడంతోబాటు చనిపోతున్నవారి సంఖ్య ఎంత? నిరుపేదల సంఖ్య ఎంత ఉన్నది? వాళ్ల కోసం మీరు ఏమి చేస్తున్నారు అనేటువంటి విషయాన్ని తెలియచేయవలసినదిగా కోరుతున్నాను. చివరగా ఒక విషయాన్ని తెలియజేస్తున్నాను. రాజధాని నిర్మాణం కోసం భూసేకరణకు సంబంధించి. ఈ భూసేకరణకు సంబంధించిన చట్టం ఎక్కడ ఉంది. ల్యాండ్ అక్విజిషన్‌కు సంబంధించిన చట్టం ఉన్నది. దీనికి సంబంధించి ఇప్పుడు పార్లమెంటులో గందరగోళం జరుగుతున్నది. కానీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ల్యాండ్ పూలింగ్ చేస్తున్నామంటున్నారు. ల్యాండ్‌పూలింగ్ చేయడం వలన వాళ్లంతట వాళ్లు లాండ్ ఇస్తే , దానికి సంబంధించినటువంటి అగ్రిమెంటును దయచేసి

గౌరవసభ్యులందరూ పరిశీలించవలసినదిగా కోరుతున్నాను. దానిని పి.పి.పి. క్రింద ఇవ్వడానికి గానీ, ప్రైయివేటు వారికి ఇవ్వడానికి కానీ, ప్రభుత్వం వాడుకోవడానికి కానీ, ఇంకేదైనా ఆలోచించుకోవడానికి కానీ పూర్తి సర్వహక్కులు నేను ప్రభుత్వానికి రాసిస్తున్నానని ఇందులో ఉంది. ఇది ఇంత దారుణమైనటువంటి అగ్రిమెంటు. నేను మనవి చేసుకునేది ఏమనగా వంద సంవత్సరాల క్రితం మద్రాసు రైల్వే లైను వేసేటప్పుడు మా భూమి నుంచి రైలు వేయడం జరిగింది. మూడు, నాలుగు తరాలు గడిచిపోయాయి ఈ రోజుకి కూడా మా భూమి ఎక్కడ ఉందో తెలియదు, మా పెద్దలు కూడా ఆ భూమి దగ్గరకి వెళ్లరు. మా భూమిని ఆనాడు బ్రిటీష్ ప్రభుత్వం తీసుకొని వంద రూపాయలు ఎకరానికి ఇచ్చింది. అయితే దాని మీద మా ముత్తాత గారు కేసు వేసి గొడవపడి చివరకు విషం తాగి చనిపోయారు. భూమికి, రైతుకి, భూయజమానికి ఉండేటువంటి సంబంధం ఏదైతే ఉన్నదో కమర్షియలైజ్ చేసి, రియల్ ఎస్టేట్ చేసి కోట్ల రూపాయలు చూపించి వాళ్ల కార్లు, బంగారం కొంటున్నారు, దుకాణం పెట్టాడు అని చెబితే కాదు ఒక్కో తరం ఇంకొకతరం అయిపోయిన తరువాత వాళ్లకు సంబంధించిన వాళ్లందరూ దీన్ని చేస్తారు. మేము మొట్టమొదటగా రాజధాని నిర్మాణం కావాలని కోరాము. విజయవాడలో కావాలని మేమే మొట్టమొదటగా కోరాము. కానీ మినిష్టర్లందరూ పోయి అక్కడ డేగలులాగా వాలి, పోలీసులను , ఆర్.డి.ఓలను, కలెక్టర్లను పెట్టి ఉన్నవి, లేనివి చెప్పి, ఇదంతా బ్రహ్మాండమైపోతుందని చెప్పి ఇచ్చే వాడి దగ్గర ఇవ్వని వాడి దగ్గర ల్యాండ్ అక్విజిషన్ చట్టం పెడతాము, మీకేమి లాభం రాదు అని బెదిరించి తీసుకోవడం సరైనది కాదు. నేను ఇంకొక విషయాన్ని మనవి చేస్తున్నాను.

MR. DEPUTY CHAIRMAN: Please conclude, I am not allowing you. You have been given ample time.

SRI P.J.CHANDRASHEKAR RAO: Sir, allow me to talk for one minute.

MR. DEPUTY CHAIRMAN: After repeated requests also you are continuing. It is not good.

SRI P.J.CHANDRASHEKAR RAO: Sir, please let me to conclude.

MR. DEPUTY CHAIRMAN: Ok continue for one minute.

శ్రీ పి.జె. చంద్ర శేఖర రావు ఃనేను ఇంకొక విషయాన్ని మనవి చేసేది ఏమనగా రాజధాని కట్టవలసిందే రాజధానికి భూమిని సేకరించవలసిందే, కానీ మూడు, నాలుగు పంటలు పండేటటువంటి భూమి కాదు. రైతులను బెదిరించి భయపెట్టి కాదు. రైతుల ఇష్టంతో వారికి ఈక్విటీ ఇచ్చి అక్కడ రాజధాని నిర్మించాలి. ప్రజా రాజధాని నిర్మిస్తామని ప్రభుత్వం ప్రకటించింది. ఆ ప్రజా రాజధాని దిశగా ప్రభుత్వం ఆలోచించాలి. నేను చివరగా తెలియజేయునది ఏమనగా మా నాయకులందరూ ఇప్పుడు పోలీసు కస్టడీలో ఉన్నారు. రాష్ట్రప్రభుత్వం అఖిలపక్షం సమావేశం ఏర్పాటు చేసి ఈ విషయాలమీద పరిష్కారాలు చూపించండని మీ ద్వారా కోరుతున్నాను. ఒక డెలిగేషన్‌ను ఢిల్లీకి తీసుకువెళ్లండి. అక్కడ కేంద్రప్రభుత్వం మీద ఒత్తిడి తీసుకురావడం ద్వారా ఆంధ్రప్రదేశ్‌కు జరిగినటువంటి అన్యాయానికి పరిష్కారం వెతకండి అని చెప్పి సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ ఆదిరెడ్డి అప్పారావుః అధ్యక్షా, ఉమ్మడిగా ఉన్నటువంటి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం విడిపోకూడదని అందరమూకూడా భావించాము. కానీ, దురదృష్టవశాత్తు ఈ రాష్ట్రం రెండుగా చీలిపోయింది. అయితే ఈ రాష్ట్రం రెండుగా చీలిన తరువాత A.P. Reorganization Act లో పొందుపరచినటువంటి హామీలు, అలాగే అవి కాకుండా తేది.20.02.2014న ఆనాడు రాజ్యసభలో ఇచ్చినటువంటి వాగ్దానాలన్నింటిని కూడా ఒకసారి మనన చేసుకోవలసిన ఆవశ్యకత ఎంతైనా ఉంది. ఆ రోజున ఈ రాష్ట్రం విడిపోవడంలో బి.జె.పి. కూడా సపోర్టు ఇచ్చింది. ఆ రోజు బి.జె.పి పార్టీ రాబోయే రోజుల్లో అధికారంలోకి వచ్చేది మేము, చేసేది మేము అని చెప్పింది. ఆనాడు ప్రధానమంత్రి చేసినటువంటి వాగ్దానాలన్నీ కూడా తూ.చా తప్పకుండా

పాటిస్తాము. అందులో ఎటువంటి అనుమానం అక్కర్లేదని ఆ రోజున ఒక హామీ కూడా మనకు ఇవ్వడం జరిగింది. అలాగే ఆనాడు వెంకయ్యనాయుడు గారు కూడా ఎ.పి. కి special status ని 10 ఏళ్లవరకు ఇవ్వడానికి ఆయన ఒక వాగ్దానం చేయడం జరిగింది. ఆరోజు మనమనుకున్నాము కాంగ్రెస్, బి.జె.పి కలిసి ఇచ్చినటువంటి ఈ వాగ్దానాన్ని కూడా నెరవేరిస్తే రాష్ట్రానికి ఎటువంటి ఇబ్బంది ఉండదనే భావం మనలో కలిగింది. ఆ రోజున మనందరం కలసి భావించిన విషయమేమంటే రాష్ట్రంలో ఎన్.డి.ఎ భాగస్వామ్యం అయినటువంటి టి.డి.పి అధికారంలోకి వచ్చింది. బి.జె.పికి సంబంధించినటువంటి సభ్యులు కొంతమంది టి.డి.పి గవర్నమెంటులో మంత్రులుగా ఉన్నారు. అలాగే టి.డి.పి.కి సంబంధించినటువంటి కొంత మంది బి.జె.పి గవర్నమెంటులో మంత్రులుగా ఉన్నారు కనుక మనకు బి.జె.పి. నుంచి నిధులు తీసుకొని రావడానికి, ఆనాడు ఇచ్చినటువంటి హామీలను నెరవేర్చడంలో ఎటువంటి ఇబ్బందులు కూడా ఉండకపోవచ్చని చాలా గట్టిగా నమ్మాము. రాజ్యాంగంలోని ఆర్టికల్ 131 ప్రకారంగా కేంద్రప్రభుత్వం మనకు ఇచ్చినటువంటి హామీలను సరిగా అమలుచేయకపోతే రాష్ట్రప్రభుత్వం కోర్టుకు వెళ్లి కోర్టు ద్వారా చట్టపరంగా మనకు ఇచ్చినటువంటి హామీలను అమలుచేయించుకొనే అవకాశం ఉన్నప్పుడు కేంద్రప్రభుత్వం బడ్జెట్లో రైల్వేకు సంబంధించినటువంటి నిధులు సరిగా ఇవ్వలేదు, పోలవరంకు నిధులు సరిగా ఇవ్వలేదు అని బాధపడడం కన్నా భాగస్వాములమై ఉండి కూడా టి.డి.పి. వారు కేంద్రం నుండి నిధులు తీసుకురావడానికి ఎందుకు వెనుకాడుతున్నారో మాకు అర్థం కావడం లేదు.

సా. 4.50

అధ్యక్షా, క్యాపిటల్ విషయంలో ఆ రోజున కేంద్రప్రభుత్వం ఇచ్చిన వాగ్దానం ఏమిటంటే, మీకు డీ ఫారెస్ట్ లాండ్‌ను డీ నోటిఫై చేసి, మీకు ఎంత భూమి కావాలంటే, అంత భూమిని ఇస్తామని, ముఖ్యమైన భవనాలన్నింటిని మేమే కట్టిస్తామని చెప్పినప్పుడు ఈ రోజున 3 పంటలు పండే మంచి సారవంతమైన భూములను మనం తీసుకుని, రైతులను ఇబ్బందిపెట్టి, అక్కడ మనం రాజధానిని నిర్మించడం ఎంతవరకు సమంజసం? మేము అనేది ఏమిటంటే.... బంజరు భూములున్నా, అటవీ భూములున్నా, వాటిని ఉపయోగించుకోవాలి. విజయవాడ, మంగళగిరి చుట్టుప్రక్కల ప్రాంతాలలో అటవీ భూములు ఉన్నాయి. అవి తీసుకోవచ్చు. అక్కడే ఆ ఒక్క చోటనే రాజధానిని పెట్టాలనే రూల్ ఏమీ లేదు. నేను చెప్పేది ఏమిటంటే, ప్రముఖమైన భవనాలు అనగా సెక్రటేరియట్, అసెంబ్లీ మొదలైన పెద్ద పెద్ద భవనాలను కేంద్రం వారు కట్టిస్తా మని అన్నప్పుడు, మీకు వారితో సత్సంబంధాలు ఉన్నప్పుడు, మీరు బలవంతంగా రైతుల వద్ద నుండి భూములను లాక్కుని, ల్యాండ్ పూలింగ్ పేరుతో రాష్ట్ర డబ్బులతో రాజధాని నిర్మాణం చేయడం అర్థ ర హితం.

మీ ద్వారా నేను అడిగేది ఏమిటంటే.... మన రాష్ట్రంలో సరైనటువంటి ఇంజనీర్లు లేరా? సరైన విధి విధానాలు తెలిసిన పెద్దలు లేరా? ఎక్కడో సింగపూర్, జపాన్ నుంచి ఇంజనీర్లను తీసుకువచ్చి, వారికి సుమారు 10,000 ఎకరాల భూమిని ధారాదత్తం చేసి, వారు మనకే...

(ఈ దశలో శ్రీమతి పమిడి శమంతకమణి గారి నుంచి అంతరాయం)

అక్కా, మీరు నాకు అంతరాయం కలిగిస్తే మరొక 10 నిముషాల సమయాన్ని అదనంగా తీసుకుంటాను.

శ్రీమతి పమిడి శమంతకమణి : (తమ స్థానంలో ఉండి వేలు చూపిస్తూ హెచ్చరిస్తున్నారు.) మేము ఇలా అన్నందుకే ఏమయింది?

శ్రీ ఆదిరెడ్డి అప్పారావు ః అక్కా, ఇట్టింటా అంటే ఏం ఉంది? ఇట్టిట్లా అనడం మాకు అలవాటే (ఆయన కూడా వేలు చూపిస్తూ అన్నారు.) కూర్చో అక్కా, మా సమయాన్ని వృథా చేశావంటే, రెట్టింపు సమయం ఎక్కువ తీసుకుంటాను.

శ్రీమతి పమిడి శమంతకమణి ః నన్ను అనడం కాదు, ఛైర్మన్‌గారికి చెప్పు.

(సభ్యుల నవ్వులు)

శ్రీ పి. నారాయణ ః అధ్యక్షా, ఈ ల్యాండ్ పూలింగ్‌లో తీసుకునే 33,000 ఎకరాలలో సుమారు 16,000 చిల్లర ఎకరాలు ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌కు వెడితే, మిగిలిన దానిలో తిరిగి 8,000 ఎకరాలు రైతులకు ఇస్తే, ప్రభుత్వం చేతిలో సుమారు 8,000 ఎకరాలు ఉంటుంది. 10,000 ఎకరాలు సింగపూర్‌కు ఇస్తామనేది ఎక్కడ నుంచి వచ్చింది? అసలు ఈ మాటలు ఎక్కడ నుంచి వచ్చాయి, ఎవరు చెపుతున్నారో మాకు అర్థం కావడం లేదు. అసలు చేతిలో ఉండేదే 8,000 ఎకరాలు అయినప్పుడు, సింగపూర్ వారికి 10,000 ఎకరాలు ఇస్తే, ఇంకొక రెండు వేల ఎకరాలు ఎక్కడ నుంచైనా తీసుకురావాలి.

శ్రీ ఆదిరెడ్డి అప్పారావు ః అధ్యక్షా, మేము చెప్పిన మాటలు గాలి కబుర్లు కావు. ఇది టైమ్స్ ఆఫ్ ఇండియా పత్రికలో కూడా వచ్చింది. మంత్రులు కూడా వివిధ సందర్భాలలో రకరకాల స్టేట్‌మెంట్లు కూడా ఇవ్వడం జరిగింది. సిఆర్‌డిఏ కూడా ఉంది.

మిస్టర్ డెప్యూటీ ఛైర్మన్ ః పత్రికలలో వచ్చింది కాకుండా, మంత్రిగారు స్వయంగా చెప్పిన తరువాత...

శ్రీ ఆదిరెడ్డి అప్పారావు ః అధ్యక్షా, పేపర్లలో ఇచ్చినవి తప్పు కాకపోయినా, మంత్రిగారు పేపర్లలో ఇచ్చిన స్టేట్‌మెంట్లు తప్పు అంటే ఇక మనము ఏమీ చేయలేము.

మిస్టర్ డెప్యూటీ ఛైర్మన్ ః మీకు పత్రికలలో వచ్చింది ఎక్కువా, లేకపోతే, మంత్రిగారు స్వయంగా చెప్పింది ముఖ్యమా?

శ్రీ ఆదిరెడ్డి అప్పారావు ః అధ్యక్షా, మంత్రిగారు చెప్పినవి పేపర్లో వస్తాయి తప్ప, ఎవరూ గాలి మాటలు, ఊహాగానాలు చెపితే, మేము మాట్లాడే పరిస్థితి ఉండదు. ఇది సిఆర్‌డిఎల్‌లో ఉంది.

శ్రీ పి. నారాయణ ః అధ్యక్షా, ఏ ప్రకటనలో కూడా 10,000 ఎకరాలు సింగపూర్‌కి ఇస్తామని ఏ మంత్రీ చెప్పలేదు.

శ్రీ ఆదిరెడ్డి అప్పారావు ః లేదని చెపితే చాలా సంతోషం సార్. రైతులకు అన్యాయం జరగదని చెపితే, నేను ఒక రైతుగా ఆనందిస్తాను. మీరు విజయవాడలో రాజధాని పెడతామంటే, మాకు వ్యతిరేకత ఏమీ లేదు. కానీ, రైతుల దగ్గర నుంచి మూడు పంటలు పండే భూములను లాక్కునే బదులు ఏమైనా బంజరు భూములు గానీ, ఇతరత్రా భూములు, అటవీ భూములు తీసుకుంటే మంచిదని మాట్లాడుతున్నాం తప్ప రాజధానికి మేము వ్యతిరేకులం కాదు.

రాజధాని విషయంలో ముఖ్యమైన భవనాలను కేంద్రప్రభుత్వం కడుతుందని చెప్పినప్పుడు ఆ హామీలను మీరు తీసుకోవడం మానేసి, మేము కడతామని చెపితే అప్పుడు కేంద్ర ప్రభుత్వం ఎందుకు ఇస్తుంది? కేంద్రప్రభుత్వం ఎన్ని ఎకరాలైనా డీ-నోటిఫై చేసి ఇస్తామని అన్నప్పుడు వాటిని మనం వాడుకోవాలి. మన దగ్గర కూడా అటవీ భూములు, ప్రభుత్వ భూములు ఉన్నాయి. వాటన్నింటినీ వదిలేసి కేవలం తుళ్ళూరులోనే రాజధానిని పెట్టుకుంటామంటే, పెట్టుకోవచ్చు. కానీ అది రైతులకు వ్యతిరేకంగా

ఉండకూడదనేది నా ఉద్దేశం. ఇక మాటి మాటికి దానికి మంత్రులు లేచి చెపుతుంటే, అధ్యక్షుల వారు మధ్యలో బెల్లు కొడితే, మేము కొంచెం బాధపడతాము.

శ్రీ పి. నారాయణ : అధ్యక్షా, ఇక్కడ రాజధాని అంటే, ఆర్థిక స్థితిగతులు పెరగాలనే ఉద్దేశంతో, ప్రజా జీవనం ఉండాలనే ఉద్దేశంతో నయా రాయపూర్ వారు గానీ, గాంధీనగర్ వాళ్ళు కాని చేసిన తప్పు మనం చేయకూడదు. ఎప్పుడో 60 సంవత్సరముల క్రితం వారు రాజధానిని ప్రారంభించారు. అక్కడ గత 4, 5 సంవత్సరముల నుంచి అభివృద్ధి చెందుతోంది. అక్కడ జనసాంద్రత లేదు. నయా రాయపూర్ తీసుకుంటే, మొత్తం ఆ ప్రాంతం సుమారు 58,000 ఎకరాలు. అందులో 28,000 ఎకరాలు మెయిన్ క్యాపిటల్, మిగతాది పెరిఫరీగా పెట్టారు. అయితే, పెద్ద పెద్ద భవనాలు కట్టారు కానీ, ఈ రోజుకి కూడా అక్కడ పాఠశాలలు, కళాశాలలు, ఆసుపత్రులు లేవు. అక్కడ ఉన్న గృహాలలో ఉద్యోగస్తులు ఉంటామంటే 15 శాతం డి.ఎ. ఇస్తామన్నా అక్కడ ఎవరూ ఉండడం లేదు. మేము వారిని అడిగితే, మాకు ఈ 15 శాతం డి.ఎ. కంటే మా పిల్లల చదువు, ఆరోగ్యం, వారి ఎంటర్‌టైన్‌మెంట్ కావాలని, అటువంటివి ఏమీ ఇక్కడ లేకుండా ఉంటే, మేము ఎందుకు ఉంటామని అన్నారు. అలాంటి తప్పులు మనకు ఎక్కడా జరగకూడదనే ఈరోజున జన జీవనం ఉండేటట్లుగా కృష్ణా నదికి ఇరువైపులా రాజధానిని పెట్టడం జరిగింది. అది కూడా ల్యాండ్ పూలింగ్ పద్ధతిలో భూమిని తీసుకుంటున్నాము. అంటే, అక్కడ ఉన్న రైతులు కూడా భాగస్వాములు అవుతున్నారు. ల్యాండ్ అక్విజేషన్‌లో తీసుకుంటే, దాని మీద వచ్చే ఏ అప్రీషియేషన్ పైసా కూడా రైతులకు రాదు. ఒక్కసారి డబ్బులు చెల్లించడం వలన ఆ భూమి ప్రభుత్వానికి వస్తుంది. ఆ విధంగా కాకుండా, ముఖ్యమంత్రిగారు మనం చేసే రాజధాని నిర్మాణంలో భూమి మీద వచ్చే ప్రతి పైసా రైతులకు చెందాలనే ఉద్దేశంతో, ల్యాండ్ పూలింగ్‌లో తీసుకున్నాం. రైతులకు లాభం రావాలని చేశాము కానీ, వేరే ఏ ఉద్దేశం కాదు.

శ్రీ ఆదిరెడ్డి అప్పారావు : సార్, 33,000 ఎకరాల భూములను రైతులు చాలా అభిమానంగా, ఆనందంగా ఇచ్చారనే మాటలు మీ దగ్గర వినపడుతున్నాయి.

శ్రీ పి. నారాయణ : అవును ఇచ్చారు.

శ్రీ ఆదిరెడ్డి అప్పారావు : మీరు ఇచ్చారంటే ఎలా సరిపోతుంది? మేము తుళ్ళూరు వెళ్ళినప్పుడు అక్కడ కొంతమంది రైతులను కలిసినప్పుడు, వారు చెప్పిన భావాలు కూడా మేము విన్నాము. వారు చాలా బాధా తత్పరతతోటి మేము భూమిని ఇవ్వకపోతే, ఇటు పోలీసు గొడవలే పడమా, లేకపోతే రేపు ల్యాండ్ అక్విజిషన్ చేసి మీ భూములను చౌకగా తీసుకునే పరిస్థితి వస్తుందని మధ్యలో దళారులను పెట్టడానికి రెస్క్యూకి వచ్చి చెపుతుంటే, మేము భయపడిపోయి, ఇంతకన్నా మాకు దక్కదని, ఇంకా నష్టపోకూడదనే భావంతో ఇచ్చాము తప్ప, మనస్ఫూర్తిగా భూములు ఇవ్వ లేదు అని చెప్పడం జరిగింది.

(ఈ దశలో సభ్యులు శ్రీ అంగర రామమోహనరావు మాట్లాడడానికి తమ స్థానంలో నిలబడ్డారు.)

అధ్యక్షా, ఇలా మీరు ఎవరు పడితే వారికి మాట్లాడడానికి అవకాశం ఇస్తే ఎలా? ముందు వారిని కూర్చోపెట్టండి.

మిస్టర్ డెప్యూటీ ఛైర్మన్ : శ్రీ అంగర రామమోహన రావు గారు ప్లీజ్ కూర్చోండి. (శ్రీ ఆదిరెడ్డి అప్పారావుగారిని ఉద్దేశించి) మీరు త్వరగా పూర్తిచేయండి.

శ్రీ బి. చెంగల్ రాయుడు : (మైకు లేకుండా) ఒక్కడిని చేసి, అందరూ అటాక్ చేస్తే ఎలా?

శ్రీ ఆదిరెడ్డి అప్పారావు : చెయ్యనివ్వండి సార్, ఎంత మంది వచ్చినా ఒక్కరమే సమాధానం ఇవ్వ గలం. మనకు సబ్జక్టు ఉంది. వాస్తవాలు ఉన్నప్పుడు ఎంతమంది అడిగినా ఫరవాలేదు. కాబట్టి, నిన్ననే ఒకాయన కనపడి మా భూములు పోయినాయని అన్నారు. ఎలా ఇచ్చావు, మనస్ఫూర్తిగా ఇచ్చావా అని అడి గాను. ఏం చేస్తాం సార్, కాదంటే, అక్విజేషన్ పెడతారు. ఇంతకన్నా దారుణమైనటువంటిది ఉన్నదా? మనకు డబ్బు వస్తుంది. పోనీ అని చెప్పి ఇచ్చేశాను అని అన్నారు. అంతకు తప్ప, అందరూ ఉదారంగా ముందుకు వచ్చి స్థలాలు ఇచ్చారంటే అందులో యదార్థం ఏ మాత్రం లేదు.

పోలవరం ప్రాజెక్టు విషయంలో 60, 70 సంవత్సరముల నుంచి ప్రతి తెలుగు వారు కూడా ఆ ప్రాజెక్టు వస్తే, మన పొలాలు సస్యశ్యామలంగా ఉండి, రెండు, మూడు పంటలు పండి అందరం హాయిగా ఉండవచ్చని కలలు కంటుంటే, సెక్షన్ 90 ప్రకారం, కేంద్రప్రభుత్వం రిలీఫ్ అండ్ రీహాబిలిటేషన్ ద్వారా మొత్తం ప్రాజెక్టు మేమే కడతాం, దానికి కావలసిన అనుతులన్నీ మేమే తీసుకువస్తాం, ప్రాజెక్టుతోపాటు, 960 మె.వా. విద్యుత్తు ప్రాజెక్టును కూడా మేమే కడతాము కాబట్టి, దీనిని జాతీయ ప్రాజెక్టుగా పరిగణిస్తా మని కేంద్రం చెప్పడం జరిగింది. ఆ విధంగా కేంద్రప్రభుత్వం నుంచి పోలవరం ప్రాజెక్టును పూర్తి చేయడా నికి కావలసినటువంటి విషయాలు కానీ, డబ్బులు కానీ తెచ్చుకోవడం మానేసి, మధ్యలో ఈ పట్టిసీమ ప్రాజెక్టు దేనికి?

సా.05.00

పట్టిసీమ ప్రాజెక్టు విషయానికివస్తే, ఒకవైపు డబ్బులు లేవని చెబుతూ, ఆర్థికంగా చాలా ఇబ్బందుల్లో పడుతున్నామని చెబుతూ, రూ.1300 కోట్లతో ఈ ప్రాజెక్టు కట్టడానికి రాష్ట్ర ప్రభుత్వం సిద్ధపడుతోంది. ఇంకా కొన్ని విషయాలు చెబుతున్నారు. ఈ ప్రాజెక్టుకు సంబంధించి టెండర్లు వేయించారు. టెండర్లు ఎలా వేశారు? 6 శాతం ఎక్సెస్ టెండర్లు వేశారు. ఒక సంవత్సరం లోపు పని పూర్తి చేస్తే, మరో 16 శాతం ఎక్సెస్ ఇస్తారట! అంటే, మొత్తం 22 శాతం ఎక్సెస్ వేసి.. ఒకనాడు అప్పటి ముఖ్యమంత్రి శ్రీ ఎన్. కిరణ్‌కుమార్ రెడ్డి గారు సాగునీటి ప్రాజెక్టుల గురించి జీఓ నెం.13 విడుదల చేసినప్పుడు, ఎవరు ఏవిధంగా వ్యాఖ్యానించారన్నది ఇక్కడ చెప్పే పరిస్థితి కాదు. అందరికీ తెలుసు. అలాంటి పరిస్థితుల్లో ఈ రోజు 22 శాతం ఎక్సెస్ వేసి, అందులోనూ ఆర్థికంగా ఇబ్బందులుపడుతున్న పరిస్థితుల్లో ఈ ప్రాజెక్టు నిర్మాణం చేపట్టవలసిన ఆవశ్యకత ఏమిటని అడుగుతున్నాను. గోదావరి జలాలను కృష్ణానదితో అనుసంధానం చేయాలన్న మీ ఉద్దేశం చాలా మంచిది. రాయలసీమకు నీళ్లివ్వాలి, సస్యశ్యామలం చేయాలన్న ఆలోచన మంచిదే. ఒక మంచి పని జరుగుతున్నప్పుడు, అందరం కూడా ఆనందించవలసిందే.

అయితే, ఈ పట్టిసీమ ప్రాజెక్టు ఉద్దేశమేమంటే, గోదావరికి వరద ఉధృతంగా ఉన్నప్పుడు, పోలవరం కుడికాలువ నుండి 8,500 క్యూసెక్కుల వంతున, 80 టిఎంసీల నీటిని కృష్ణా నది వరకు తరలించే విధంగా రూ.1300 కోట్ల వ్యయంతో ఈ పట్టిసీమ ఎత్తిపోతల పథకానికి పాలనాపరమైన అనుమతులిస్తూ, ఈ ఏడాది జనవరి 1 వ తేదీన జీఓఎంఎస్ నెం.1 ని ప్రభుత్వం వారు జారీ చేశారు. విజయవాడ ప్రకాశం బ్యారేజీ వద్ద, కృష్ణా నదిలో గోదావరి జలాలు కలవడం ద్వారా వచ్చే నీటి ద్వారా కేవలం సాగునీటి అవసరాలు మాత్రమే కాకుండా, పారిశ్రామిక అవసరాలు కూడా ఈ పట్టిసీమ ప్రాజెక్టు ద్వారా తీరుతాయని చెబుతున్నారు. ఈ పరిస్థితుల్లో మేం చెప్పేదేమంటే – రాజమండ్రి దగ్గర ధవళేశ్వరం వద్ద సర్ ఆర్థర్ కాటన్ బ్యారేజీ ఉంది. ఆ బ్యారేజీ ఎగువన ప్రాణహిత-చేవెళ్ల, దేవాదుల, ఎల్లంపల్లి, కాంతానపల్లి, రాజీవ్‌సాగర్ లిఫ్ట్ ఇరిగేషన్, ఇందిరాసాగర్ లిఫ్ట్ ఇరిగేషన్ స్కీము వంటివన్నీ కూడా ఉన్నాయి. ఇందులో కూడా కొన్ని కన్‌స్ట్రక్షన్స్ పూర్తయ్యాయి. ఇంకా కొన్ని అండర్ కన్‌స్ట్రక్షన్ స్టేజ్‌లో ఉన్నాయి. అధ్యక్షా, ఈ ప్రాజెక్టులన్నీ కూడా పూర్తయితే, ఈ గోదావరి నీటిలో నుండి రోజుకి 71,000 క్యూసెక్కుల నీరు క్రిందికి పోతుంది. అయితే, ఈ

ప్రతిపాదిత పట్టిసీమ ప్రాజెక్టు వల్ల లభించే మరో 8,500 క్యూసెక్కులు కూడా కలుపుకుంటే, రోజుకి 80,000 క్యూసెక్కుల నీటిని తోడవలసి వస్తుంది.

శ్రీ దేవినేని ఉమామహేశ్వర రావుః అధ్యక్షా, ఈ పట్టిసీమ ప్రాజెక్టు.....

శ్రీ ఆదిరెడ్డి అప్పారావుః నన్ను చెప్పనివ్వండి సార్. నేను చెప్పిన తరువాత, ఇంకా చాలా మ్యాటర్ ఉంది. లెవల్స్ కూడా ఉన్నాయి. ఆ లెవల్స్ అన్నీ కూడా ఎలాంటి విషయాలనేది ఆలోచించి అప్పుడు మీరు చెప్పండి. సర్ ఆర్థర్ కాటన్ బ్యారేజీ దగ్గర గత 30 సంవత్సరాల నుండి నీటి ప్రభావం మనం నోట్ చేస్తే, సెప్టెంబరు నెలలో 60,000 క్యూసెక్కులు, అక్టోబరు నెలలో 30,000 క్యూసెక్కులు, నవంబరు నెలలో 20,000 క్యూసెక్కులు, డిసెంబరు నెలలో 10,000 క్యూసెక్కులు, జనవరి నుండి జూన్ నెల వరకు 4,500 నుండి 5000 క్యూసెక్కులు సీలేరు నుండి వచ్చిన నీటితో కలుపుకుని నీరు లభ్యమౌతుంది. ఈ లెక్కన మనం అనుకుంటున్న పట్టిసీమతోపాటు, అన్ని లిఫ్టులూ పనిచేస్తే, పోలవరం ప్రాజెక్టు నిర్మాణం కానంతవరకు కూడా సర్ ఆర్థర్ కాటన్ బ్యారేజీ వరకు నీటి లభ్యత ఏమీ ఉండదు. ఇప్పటికే నాలుగు సంవత్సరాల నుండి ముందు పంటలకు నీరు లేకుండా పోయింది....

(బెల్)

చెప్పనివ్వండి సార్. ఇది చాలా ఇంపార్టెంటు సబ్జెక్టు. మంత్రి గారు కూడా వింటున్నారు. వారు సమాధానం చెబుతారు. ఇవాళ కోనసీమ ప్రాంతాన్ని చూస్తే, తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాల్లో రెండు పంటలకే కాదు, ఒక్క పంటకు కూడా నీటి లభ్యత లేక నీరు అందించలేని పరిస్థితి ఉన్నది. సర్ ఆర్థర్ కాటన్ బ్యారేజీకి ఎగువన ప్రాజెక్టులు కట్టుకున్నా అభ్యంతరం లేదు. కానీ, lower riparian rights కాపాడాల్సిన బాధ్యత కూడా ప్రభుత్వంపైన ఉంది. ఇప్పుడు ఈ ఉభయ గోదావరి జిల్లాల రైతుల బాధలు ఎలా ఉన్నాయంటే – మా హక్కులన్నీ గాల్లో కలిసిపోతున్నాయి, వేరే ప్రాజెక్టులు వస్తున్నాయి, దీనివల్ల పూర్వకాలం కాటన్ బ్యారేజీ కట్టకుముందు, విత్తనాలు చల్లి పంటలు పండించుకునే వాళ్లం, వర్షాల మీద ఆధారపడేవాళ్లం. మళ్లీ అలాంటి పరిస్థితే మాకు తీసుకువస్తారేమోననేది కొందరు రైతుల ఆవేదన. ఇంకొక విషయమేమంటే, సర్ ఆర్థర్ కాటన్ బ్యారేజీ దగ్గర ఎఫ్ఎస్ లెవల్ (Full Supply Level) 13.8 మీటర్లు ఉన్నట్లయితేనే...

శ్రీ కె. అచ్చెన్నాయుడుః అధ్యక్షా, ఇక్కడ కూర్చున్న సభ్యులందరూ కూడా పట్టిసీమ, పట్టి సీమ అనే ఒక పదం చదువుతున్నారు. ఎవరిమైనాసరే, మినిమం కామన్‌సెన్స్ ఉన్నవాళ్లెవరైనా సరే, చిన్నపాటి పరిజ్ఞానం ఉన్నవాళ్లెవరైనాసరే ఆలోచించాల్సిన విషయం ఒకటుంది. మన ప్రభుత్వం ఏం చెబుతోంది? ఈ రోజు తెలుగుదేశం ప్రభుత్వానికి తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాలు రెండు కళ్లులాంటివి. మొన్నటి ఎన్నికల్లో అత్యంత అభిమానం చూపించిన జిల్లాలు అవి. ఆ రెండు జిల్లాల్లో ఏ ఒక్కరికీ, ఎటువంటి అన్యాయం జరిగినా కూడా మేము ఈ రోజు ఈ స్థానంలో ఉండాల్సిన అవసరం లేదు. పట్టిసీమ విషయానికివస్తే, ప్రభుత్వం సముద్రంలోకి వృథాగా పోతున్న నీటిని కట్టడి చేయాలని భావిస్తోంది.

ఇక్కడ కూర్చున్న సభ్యులందరూ స్పష్టంగా అడిగిందే అడుగుతున్నారు. అదే మాట్లాడుతున్నారు. పట్టిసీమ లిఫ్ట్ ఇరిగేషన్ స్కీముని మీరు తీసుకువస్తున్నారు, తద్వారా తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాల్లో ఇప్పటికే ఉన్న రైతాంగానికి నష్టం చేకూరుస్తున్నారని చెబుతున్నారు. ఇది అవాస్తవం. సముద్రంలోకి వృథాగా వెళ్లే నీటిని, నాలుగైదు మాసాలు లిఫ్ట్ చేసి, కృష్ణా నదిలో ఉన్నటువంటి నీటిని మనం స్టెబిలైజ్ చేసి, రాయలసీమలోని నాలుగు జిల్లాలకివ్వడం ద్వారా, కరువును రూపుమాపాలని రాష్ట్ర ప్రభుత్వం ప్రయత్నం చేస్తుంటే, దాని విషయంలో మీరందరూ ఒక కన్‌ఫ్యూజన్ క్రియేట్ చేస్తున్నారు. అందువల్ల, నేను

చెప్పేదేమంటే – పట్టిసీమ ప్రాజెక్టు విషయంలో ఎవ్వరికీ ఎలాంటి అనుమానాలు అవసరం లేదని ఈ సభ ద్వారా నేను తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాల రైతాంగానికి స్పష్టం చేస్తున్నాను.

అదేవిధంగా, ఈ లిఫ్ట్ ఇరిగేషన్ స్కీముకి సంబంధించి 22 శాతం ఎక్సెస్ టెండర్లు పిలిచారని సభ్యులు అంటున్నారు. ఉదాహరణకు మా జిల్లాలో వంశధార ప్రాజెక్టుని చూస్తే, రూ.998 కోట్లతో 2007లో ఆనాడున్న ప్రభుత్వం ఫౌండేషన్ వేసి, మూడు సంవత్సరాల్లో పూర్తి చేస్తామని చెప్పారు. నేటికీ 20 శాతం పనులు కూడా పూర్తి కాలేదు. ఆ రూ.998 కోట్లు కాస్తా, ఈ రోజు రూ.4000–5000 కోట్లకు పెరిగే పరిస్థితి వచ్చింది. అలాగే, కాంట్రాక్టు షరతుల్ని కూడా మీరు ఒక్కసారి గమనించాలి. పట్టిసీమ ప్రాజెక్టుని మనం ఆరేడు మాసాల్లో పూర్తి చేసుకోవాలి. అలా పూర్తిచేసుకుంటే, ఈ సంవత్సరంలో కొంతవరకైనా రాయలసీమలో కరువును పోగొట్టేందుకు అవకాశం ఉంటుందని ఆ కండీషన్ పెట్టాము. ఎవరైనాసరే, ఛాలెంజింగ్‌గా తీసుకుని, ఒక సంవత్సరంలోపు గనుక ప్రాజెక్టును పూర్తి చేస్తే, 16 శాతం ఎక్సెస్ ఇస్తామని చెప్పాము.

ఈ పద్ధతిని గతంలో మీరు కూడా చూశారు. కరీంనగర్ జిల్లాలో ఆ రోజున ఎలాంటి కండీషన్స్ పెట్టకుండానే, అప్పటి ముఖ్యమంత్రి డా.వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి గారు మిడ్ మానేరు ప్రాజెక్టులో 45 శాతం ఎక్సెస్ ఇచ్చారు. ఈ రోజు మేము ఏమంటున్నామంటే – ఏ ఒక్కరికో లాభం చేకూర్చడానికి ఈ ప్రాజెక్టును తీసుకోవడం లేదు. ఇదొక అవకాశం. భగవంతుడు మళ్లీ తెలుగుదేశం పార్టీకి ఒక అవకాశం ఇచ్చాడు. మామూలుగా చూస్తే, మనం ఎంత అభివృద్ధి చేసినా ఈ రాష్ట్రం అభివృద్ధి జరగదు. కానీ, రాష్ట్ర ప్రయోజనాల దృష్ట్యా ప్రతి ఎకరాకు సాగునీరివ్వాలి. అవకాశం ఉన్నంతవరకు ప్రతి నీటిబొట్టుని ఈ రాష్ట్రం ఉపయోగించుకోవాలనే ఒక తాపత్రయంతోనే ఈ పనిచేస్తున్నాము. ఎక్కడైనాసరే, అవినీతి జరిగితే మీరు తప్పకుండా ప్రశ్నించండి. లేదా, అడ్డగోలుగా ఒక కాంట్రాక్టరుకు డబ్బులిచ్చారనిగానీ, మొబిలైజేషన్ అడ్వాన్సులిచ్చారని గానీ మీకు సమాచారముంటే చెప్పండి. అటువంటి వ్యక్తిత్వం మా తెలుగుదేశం ప్రభుత్వానికి లేనే లేదు. మాకు వ్యక్తిగతంగా కాంట్రాక్టర్లు ఎవ్వరూ లేరు. మా ఆలోచనంతా రాష్ట్రాన్ని సస్యశ్యామలం చేయాలని, ప్రతి నీటి బొట్టుని వాడుకోవాలనే దృఢమైన సంకల్పంతో పనిచేస్తున్నాము. పట్టిసీమ విషయంలో మాత్రం ఎవరికీ, ఎటువంటి అనుమానాలు వద్దు.

శ్రీ ఎం.సుధాకర్ బాబుః అధ్యక్షా, మంత్రి గారు మాట్లాడుతూ కామన్ సెన్స్ అనే మాట మాట్లాడారు. ఇరిగేషన్ మంత్రి గారు కూడా ఇక్కడున్నారు. ఆ మాట అందరికీ వర్తిస్తుంది. కామన్ సెన్స్ ఉన్నవాడు ఎవ్వడూ కూడా మాట్లాడడు అనంటే, నిజాలు మాట్లాడితే మాకు కామన్ సెన్స్ లేనట్టా? ఏమిటా మాటలు? మీరు కామన్‌సెన్స్ అనే మాట ఎందుకు మాట్లాడారు? (మైకు లేదు)

శ్రీ సి.రామచంద్రయ్యః అధ్యక్షా, ఒక్క నిమిషం. ఒక్క డౌటుంది.. (మైకు లేదు)

శ్రీ పల్లె రఘునాథ రెడ్డిః కామన్ సెన్స్ అంటే కనీస పరిజ్ఞానం అని అర్థం..(మైకు లేదు)

శ్రీ ఎం.సుధాకర్ బాబుః కామన్ సెన్స్ మీకు లేదనా? మీకు లేకపోతే మాకుండదా? (మైకు లేదు)

శ్రీ పల్లె రఘునాథరెడ్డిః కొద్దిగా ఆలోచించి చెప్పండీ అని అంటున్నారు. (మైకు లేదు)

శ్రీ ఎం.సుధాకర్ బాబుః మొబిలైజేషన్ అడ్వాన్సులివ్వడం మొదలుపెట్టింది మీరా, మేమా? మొబిలైజేషన్ అడ్వాన్సులు మొదలుపెట్టిందే చంద్రబాబు నాయుడు గారు. కావాలంటే రికార్డులు చూడండి. మీరు మొబిలైజేషన్ అడ్వాన్సులిచ్చే సాంప్రదాయాన్ని మొదలుపెట్టి, మా మీద నిందలు వేస్తే ఎలాగండీ? (మైకు లేదు)

మిస్టర్ డిప్యూటీ ఛైర్మన్: సుధాకర్ బాబు గారూ.. ఒక్క నిమిషం. Your leader is on his legs. Please resume your seat.

శ్రీ సి.రామచంద్రయ్య: అధ్యక్షా, నాకు తెలిసి బచావత్ ట్రెబ్యునల్ అవార్డు మేరకు ఇక్కడ నీటి కేటాయింపులుంటాయి. Sharing of water from Godavari to Krishna. గోదావరిలో లిఫ్ట్ చేసి తీసుకువచ్చి, కృష్ణా నదిలోకి నీటిని మళ్లించాలని అనుకుంటున్నారు. This Project is the first of its kind through linkage of Projects. Any augmentation to the Krishna River will be shared in the same proportion by the upper riparian States. I don't know, whether the Government is aware of that fact or not?

శ్రీ ఎం.వి.ఎస్.శర్మ : వరద జలాలకు కూడానా?

SRI.C.RAMACHANDRAIAH: Any water, which will augment not only from Godavari River, from any river to Krishna River has to be shared by the upper riparian States of Karnataka and Maharastra. Whether the Government is aware of that fact or not? I don't know.

సా.5.10 & 5.20

Second thing, we are very lucky that the Government of India has taken responsibility of executing the project. పడే బాధలన్నీ వాళ్లే (కేంద్రమే) పడుతున్నారు. నేను ఉదయం కూడా చెప్పాను. 80 టిఎంసీల నీటిని ఇక్కడకు మళ్లించవచ్చు. దానిలో 35 టిఎంసీల నీటిని పై రాష్ట్రాలు తీసుకున్నా మనకు 45 టిఎంసీలు నీరు మనకు వస్తుంది. The information I have got is tomorrow, they are going to file a case in the Court. ఇప్పటికే వట్టి వసంతకుమార్ గారు వాళ్ల పొలాలకు నీళ్లు రావని ఆయన కేసు ఫైల్ చేశారు. నేను ఇదంతా చదివాను. మీరు రాయలసీమకు నీళ్లు ఇస్తామంటే మీ కాళ్లకు మొక్కుతాము. దీనిలో చాలా సాంకేతిక ఇబ్బందులున్నాయి. ప్రాజెక్టును పూర్తి చేయడంలో జరిగే అవినీతి మొదలైన వాటి గురించి మీరే చూసుకోండి. వాటి జోలికి నేను పోదలచుకోలేదు. Corruption is not an issue now. What is the additional advantage you are getting? దీని వల్ల వచ్చే ఉపయోగం ఏమిటి? పోలవరం పూర్తి చేస్తూనే పట్టిసీమ ప్రాజెక్టును క్లోజ్ చెయ్యాలి. పంపులను తీసివేసి వేరే చోట వాడాలి. ఈలోపు డొమెస్టిక్ నీడ్స్ ఏమి పెరిగాయి, ఇండస్ట్రియల్ నీడ్స్ ఏమి పెరిగాయి, ఎన్ని పరిశ్రమలు అదనంగా వచ్చాయి, జనాభా ఎంతమంది అక్కడకు వచ్చారు, ఇంక్రిమెంటల్ డిమాండ్ ఎంత ఉంది? వీటన్నింటి గురించి స్టడీ చెయ్యాలి. నేను ఉదయం కూడా మొత్తుకున్నాను. మీరు ఏదో ఒకటే dilusion లో పోతుంటే ఇబ్బందులను ఎదుర్కొంటారు. దీని పైన చర్చ లేదు. డిమాండ్ లేదు. ఏమీ లేదు. ఆ రోజు అనంతపురం సోదరులు 10 టిఎంసీల నీటిని తుంగభద్ర నుండి ఇవ్వమంటే కేసీ కెనాల్‌కు ఇచ్చే నీటిని తుంగభద్ర నుండి వాళ్లకు ఇవ్వండంటే మేము ఒప్పుకున్నాము. దాని మీద చర్చ జరిగింది. నేనే పర్సనల్‌గా ఎన్.టి. రామారావు గారిని అడిగాను. జీ.ఓ దయచేసి ఇవ్వవద్దు. కావాలంటే వాళ్లకు నీటిని ఇవ్వమని చెప్పాం. శ్రీశైలం నుండి తీసుకుంటాం కాని జీ.ఓ మాత్రం జారీ చేయవద్దని చెప్పాం. ఆ విధంగా ఏదైనా చర్చ చేసి ప్రాంతాల మధ్య గలాటాలు లేకుండా చేయాల్సిన పరిస్థితి ఉండాలి. ఇప్పుడు గోదావరి ఆయకట్టుదారులలో అనుమానాలు వచ్చాయి. దానిని ప్రభుత్వం ఏ విధంగా పరిష్కరించుకుంటుందో ప్రభుత్వ ఇష్టం. దీనిలో వచ్చే న్యాయపరమైన చిక్కులను ఏ విధంగా పరిష్కరిస్తారు? మంత్రి గారికి నిజంగా రాయలసీమ మీద ప్రేమ ఉంటే దయచేసి ఆ 80 టిఎంసీల నీటిలో 35 టిఎంసీల నీటిని పైన రాష్ట్రాలు తీసుకున్నా మిగిలిన 45 టిఎంసీల నీటిలో తెలంగాణకు ఎంత ఇస్తారో అంత ఇచ్చి మిగిలిన నీటిని మాకు ఇవ్వండి. మాకు గాలేరు-నగరి, హంద్రీ-నీవాకు నీళ్లు లేవు. మీ కరుణతో ప్రాజెక్టులను పూర్తి చేసుకుంటున్నాము. ఆ నీటిని మాకు ఇస్తామని కమిట్ అవ్వండి. అవి ఇవ్వకుండా, ఉన్న నీటిని ఇవ్వకుండా లేనిది సృష్టించి ఇస్తామంటే ఎలా? అనంతపురం జిల్లా సోదరులు కూడా దీనిని డిమాండ్ చేయాలి. అక్కడ అస్యూర్డ్ వాటర్ ఉంది. కనిపించే ఆ నీటిని ఇవ్వండి. అక్కడ

ఎక్కడనో లిఫ్ట్ చేసి ఇస్తామంటే.. పట్టిసీమ ప్రాజెక్టును మూడు సంవత్సరాలకు క్లోజ్ చేస్తారు. ఆ ప్రాజెక్టు ఉండదు. మీరు అనవసరంగా దాని మీద రూ.1300కోట్లు ఖర్చు పెడుతున్నారు. అందుకు నేను బాధ పడుతున్నాను.

శ్రీ దేవినేని ఉమామహేశ్వర రావు : అధ్యక్షా, రామచంద్రయ్య గారికి అస్యూర్డ్ వాటర్ గురించి, ఇతర జిల్లాల గురించి, సర్ప్లస్ వాటర్ గురించి అంతా బాగా తెలుసు. గోదావరి వాటర్ డిస్ప్యూట్ ట్రైబ్యునల్ అవార్డు ప్రకారం పోలవరంపై క్లియరెన్స్ వచ్చిన తరువాత షేరింగ్ ఆఫ్ వాటర్ మీద చాలా క్లియర్‌గా ఉంది. ఆన్ రికార్డుగా నేను పొందలచుకోలేదు. ఒకసారి కావాలంటే మీకు అవార్డు ప్రతిని ఇస్తాను. చదవండి. ఇప్పుడున్న పరిస్థితిలో ఈ సంవత్సరం రాయలసీమకు తీసుకెళ్లిన నీళ్లను చూసిన తరువాత వచ్చే సంవత్సరం కృష్ణా వాటర్ తక్కువగా వచ్చినా చాలా పెద్ద క్రైసిస్ వస్తుంది. పోలవరం ప్రాజెక్టు నిర్మాణం పూర్తి కావాలంటే 2018 అవుతుంది. ఈ సంవత్సరం మనం కృష్ణా డెల్టాను సాటిసిఫై చేయగలిగితే ఆ మేరకు నీళ్లతో హంద్రీ–నీవా మొదటి దశ, రెండవ దశను పూర్తి చేయాలి. మదనపల్లికి నీటిని ఇవ్వాలనే లక్ష్యంతో, టాప్ ప్రయార్టీ ప్రాజెక్టులలో తోటపల్లి, హంద్రీ–నీవా, గాలేరు–నగరి, వెలుగొండ, పట్టిసీమను పెట్టుకున్నాం. వీటన్నింటికి ప్రాధాన్యతను ఇచ్చి పనులు మొదలుపెడుతున్నాం. దానిలో భాగంగా, సెంట్రల్ వాటర్ క్లియరెన్స్ రాగానే ఏ విధంగా ఎప్పుడు, ఎట్లా అవుతుందనే గురించి గోదావరి వాటర్ డిస్ప్యూట్ బోర్డులోనే ఇప్పటికే క్లియర్‌గా ఉంది. రామచంద్రయ్య గారు ఏదైతే ఆవేదనను తెలియజేశారో అవి ఇంటర్‌స్టేట్ కాని, జుడిషియల్‌గా కాని, న్యాయ నిపుణులతో మాట్లాడి ఇచ్చే జీ.ఓలన్నింటిలో ఎక్కడా, ఎటువంటి న్యాయపరమైన ఇబ్బందులు రాకుండా అన్ని జాగ్రత్తలు తీసుకున్నాం. ఈ ప్రాజెక్టులో సివిల్ కన్‌స్ట్రక్షన్స్‌లో రూ.142 కోట్ల నష్టం తప్ప, పోలవరం ప్రాజెక్టు పూర్తి కాగానే ఈ పంపు మోటర్లను కూడా ఇటు రాయలసీమలో కాని, ఉత్తరాంధ్రలో కాని వాడుకొనే విధంగా, మోబైల్ లిఫ్టులుగా వాడుకొనే విధంగా దీనిని ప్లాన్ చేస్తాం. ఇచ్చిన టెండర్లలో కూడా ఎల్ అండ్ టి వాళ్లు 25 శాతంతో వచ్చారు. 22 శాతంతో ఎంఈఎల్ కంపెనీ వచ్చింది. ఈ 22 శాతంతో వచ్చిన వారికి కూడా మోబలైజేషన్ అడ్వాన్సులు లేవు. చాలా క్లియర్‌గా మోబలైజేషన్ అడ్వాన్సులు లేవని చెప్పడం జరిగింది. ఆర్ అండ్ డి తోపాటు 60 శాతం..

SRI C. RAMACHANDRIAH : It is not proper answer to my question. ఎంత పర్సెంటేజీ పెట్టుకున్నారని నేను అడగడం లేదు. రెండు ఇష్యూలు అడిగాను. ఒకటి, కృష్ణా నదిలో augmentation from any river not only Godavari. దయచేసి వినండి. బచావత్ అవార్డు ప్రకారం కృష్ణా నదిలో నీళ్లు ఏ నది నుండి వచ్చినా కూడా పై రాష్ట్రాలు పంచుకునే హక్కు ఉంది. రెండవది, మంత్రి గారు చెప్పినట్లు ఈ పొద్దు పోలవరానికి శాంక్షన్ వస్తూనే మనం 45 టిఎంసీల నీటిని తెచ్చుకోవచ్చు. పోలవరాన్ని తొందరగా పూర్తి చేస్తే అదనంగా మనకు ఉపయోగం ఉంటుంది కాని మధ్యలో పట్టిసీమను పెట్టి obstacles క్రియేట్ చేయడం ఎందుకు? డబ్బు లేని పరిస్థితిలో రూ.1300 కోట్లు ఎందుకు ఖర్చు పెడతారు? దాని వలన ఉపయోగం ఏమిటి?

శ్రీ దేవినేని ఉమామహేశ్వర రావు : అధ్యక్షా, ప్రజలకు కచ్చితమైన సమాచారం వెళ్లాలి కాబట్టి సభ్యులందరికి తెలియాలి. Maharashtra and Karnataka are at liberty to utilize their share of 35 TMC of water as mentioned above in sub plan 7(B) from the date of clearance of Polavaram project by the Central Water Commission with FRL MWLR+150 feet irrespective of the actual diversion takes place. ఈ నిర్ణయం 2009 వ సంవత్సరంలోనే అయిపోయింది. అటువంటప్పుడు మేము ఎర్లీగా తీసుకువస్తున్నాము.

శ్రీ సి. రామచంద్రయ్య : అధ్యక్షా నేను చెప్పేది ఒకసారి వినమనండి.

పోలవరం పూర్తి చేసేందుకు first obstacles ప్రభుత్వమే క్రియేట్ చేస్తుంది. ఈ efforts తో పోలవరంను తొందరగా పూర్తి చేయండి. Do you think that you will get an approval? I don't think so. Upper ripping States అభ్యంతరం పెడితే మీరు చేస్తారు? దీనిలో నాకు కూడా కొంత పరిజ్ఞానం ఉంది. దయచేసి వినండి. కేంద్ర ప్రభుత్వం దీనిని భుజాన వేసుకుంది. రేపు కేంద్ర ప్రభుత్వమే మిమ్ములను (రాష్ట్ర ప్రభుత్వాన్ని) ప్రశ్నిస్తుంది. మీరే obstacles క్రియేట్ చేశారు. మీరు మధ్యన నీటిని లిఫ్ట్ చేస్తున్నారని ఇతర రాష్ట్రాలు అభ్యంతరం పెడుతున్నాయని కేంద్ర ప్రభుత్వం ప్రశ్నిస్తుంది. ఎందుకు అవన్నీ చేస్తారు? దానివల్ల వచ్చే అదనపు ఉపయోగమేమిటి?

శ్రీ దేవినేని ఉమామహేశ్వర రావు : రామచంద్రయ్య గారూ... మీకు తెలియాలి. రాయలసీమకు తొందరగా బెనిఫిట్ తీసుకురావాలి. ఈ సంవత్సరం కొంత మేర తీసుకెళ్లితే అనంతపురం జిల్లాలో జరిగిన మేలు గురించి శమంతకమణి గారిని అడగండి.

శ్రీ సి. రామచంద్రయ్య : అవన్నీ మాకు వద్దు. మాకు నీళ్లు శాశ్వతంగా ఉండేటట్లు ఇవ్వండి చాలు. ఇరిగేషన్‌లో ఈ మాటలను విని, విని విసుగు వచ్చింది. వచ్చింది లేదు, చచ్చింది లేదు.

శ్రీ దేవినేని ఉమామహేశ్వర రావు : రామచంద్రయ్య గారు.. అందరిని చూశారు. మమ్ములను కూడా చూడండి. ఈ సంవత్సరం కొంత మేర మనం న్యాయం చేసుకోగలిగాం. పులివెందుల గురించి అధ్యక్షుల వారిని అడగండి. ఒక టిఎంసి వాటర్ కావాలంటే బ్రహ్మప్రళయం చేసినా గత పది సంవత్సరాలలో పోలీసులను పెట్టినా తీసుకెళ్లలేకపోయారు. కాని, ఈ సంవత్సరం అనంతపురం జిల్లాను ఒప్పించి పులివెందులలోని చినీ చెట్లను కాపాడాము. నేను వెళితే అక్కడి ప్రజలు బ్రహ్మరథం పట్టి, హారతులు ఇచ్చారు.

శ్రీ సి. రామచంద్రయ్య : బ్రహ్మరథం ఏమిటి? మేము కాళ్లకు మ్రొక్కుతాము. మాకు కేటాయింపులు ఇవ్వమని అడుగుతున్నాం. మీ దయాదాక్షిణ్యాలపైన ఆధార పడడం కాదు మాకు కావలసింది. శాశ్వతంగా ఉండేటట్లు మా ప్రాజెక్టులకు నీళ్ల కేటాయింపులు ఇవ్వండి.

శ్రీ దేవినేని ఉమామహేశ్వరరావు : రామచంద్రయ్య గారూ.. కేటాయింపులు ఇచ్చేది రామచంద్రయ్య గారు, దేవినేని ఉమా కాదు. బ్రిజేష్ కుమార్ ట్రైబ్యునల్ ఇస్తుంది. చాలా చక్కటి అవకాశం ఒకే ఒక ముఖ్యమంత్రికి రాజశేఖర రెడ్డి గారికి వచ్చింది.

శ్రీ సి. రామచంద్రయ్య : గత సమావేశంలో కూడా చాలా ఇంటలిజెంట్‌గా ఇదే సమాధానం ఇచ్చారు.

శ్రీ దేవినేని ఉమా మహేశ్వరరావు : అవును.

శ్రీ సి. రామచంద్రయ్య : బ్రిజేష్ కుమార్ అవార్డుతో సంబంధం లేకుండా మీకు 45 టిఎంసీల నీళ్లు వస్తున్నాయి. పోలవరం శాంక్షన్ వస్తూనే 45 టిఎంసీల నీళ్లు వస్తాయి.

శ్రీ దేవినేని ఉమా మహేశ్వరరావు : ఈరోజు నష్టపోతున్న నీటిని ఎర్లీ బెనిఫిట్‌లోకి తీసుకువస్తున్నామంటే తప్పు చేస్తున్నట్లా?

శ్రీ సి. రామచంద్రయ్య : రాష్ట్రానికి వస్తున్న 45 టిఎంసీల నీటిలో మాకు 25 టిఎంసీలు ఇవ్వండి. నా ప్రశ్నను అవాయిడ్ చేయవద్దు. నేను అడిగింది ఏమిటంటే.. 45 టిఎంసీల నీళ్లు వస్తున్నాయి కాబట్టి the moment permission is granted. ఆ 45 టిఎంసీలలో తెలంగాణకు ఏమి ఇస్తారో ఇవ్వండి. మిగిలిన వాటిల్లో మాకు రెండు ప్రాజెక్టులకు నీళ్లు ఇవ్వండి. మాకు దప్పిక వేసినప్పుడల్లా మీ తలుపు తట్టి మేము నీళ్లు తీసుకెళ్లాలంటే ఎలా?

శ్రీ దేవినేని ఉమా మహేశ్వరరావు : రామచంద్రయ్య గారు మీరు అడగడంలో తప్పు లేదు. రాయలసీమలోని హంద్రీ-నీవా, గాలేరు-నగరి ప్రాజెక్టులలో మేము ప్రాజెక్టులు కట్టుకుంటున్నాం, వీటి మీద నీటి హక్కుల గురించి అడగబోం అని చెప్పి రాజశేఖరరెడ్డి గారి ప్రభుత్వంలో ఇరిగేషన్ శాఖ ముఖ్య కార్యదర్శి బ్రిజేష్ కుమార్ ట్రైబ్యునల్ ముందు చెప్పారు. వెలుగొండ, గాలేరు-నగరి, హంద్రీ-నీవా, కల్వకుర్తి, నెట్టెంపాడు ఈ నాలుగైదు ప్రాజెక్టులకు కూడా మేము ప్రాజెక్టులు కట్టుకుంటాం, హక్కులు కోరబోం అని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తరఫున మన డిపార్ట్‌మెంట్ ఇచ్చిన లేఖ ఇంకా సుప్రీంకోర్టులో ట్రైబ్యునల్ ముందు ఉంది. పోలవరం ప్రాజెక్టు పూర్తి అయ్యేలోపు మన నీళ్లు ఎట్లాగూ సముద్రంలోకి పోతున్నాయి కాబట్టి ఈ నీళ్లను ముందుగా కృష్ణా డెల్టాకు ఇచ్చి రాయలసీమను కాపాడాలనే సదుద్దేశంతో చేస్తున్నాం. తప్పకుండా సభ్యులు చెప్పిన వాటిని confidence లోకి తీసుకుంటాం.

శ్రీ ఆర్. రెడ్డప్పరెడ్డి : అధ్యక్షా, ఇప్పుడు పట్టిసీమ నీళ్లు కృష్ణా బేసిన్‌కు తీసుకువచ్చేది రాయలసీమ కొరకు అని అంటున్నారు. కృష్ణా బేసిన్‌లో ప్రకాశం బ్యారేజీ వరకు నీళ్లు తీసుకువచ్చిన తరువాత రాయలసీమ జిల్లాలకు ఆ నీళ్లు ఎలా తీసుకెళ్లతారు? ఎక్కడ నుండి ఎక్కడకు ఎట్లా తీసుకెళ్లతారో చెప్పమనండి. Only one small clarification from the Minister.

మిస్టర్ డెప్యూటీ ఛైర్మన్ : ఒక్క నిమిషం. దయచేసి వినండి. Now, we are giving thanks to the Governor Address. దాని మీద చర్చ జరిగేటప్పుడు చాలా మంది సభ్యులు, సిఆర్‌డిఏ మీద, పట్టిసీమ మీద మాట్లాడినప్పుడు సంబంధిత మంత్రులు అవసరానికి మించిన క్లారిఫికేషన్ ఇచ్చారు. Let's not go further into all the details. అవి కాకుండా వేరే విషయాలు మాట్లాడండి.

శ్రీ దేవినేని ఉమామహేశ్వరరావు : అధ్యక్షా, ఈరోజు ఏదైతే ప్రకాశం బ్యారేజీలో వాడుకునే నీటిని ఆ మేరకు శ్రీశైలం దగ్గర నుంచి హంద్రీ-నీవా కానివ్వండి, గాలేరు-నగరి కానివ్వండి మంచినీటి కోసం తీసుకెళ్లితే ఎవరూ కూడా అభ్యంతరం పెట్టరు. రాయలసీమకు ఈ సంవత్సరం తీసుకువచ్చిన మంచినీటి కన్నా వచ్చే సంవత్సరం దానికి డబుల్ తీసుకువస్తాము. ఎందుకంటే.. రాయలసీమ కన్నీళ్లు పెట్టకుండా మంచినీళ్లు ఇస్తాము.

మిస్టర్ డెప్యూటీ ఛైర్మన్ : సభ్యులు ఆ రెండు సబ్జెక్టులు కాకుండా వేరే ఏమైనా ఉంటే మాట్లాడండి.

శ్రీ ఆదిరెడ్డి అప్పారావు : అధ్యక్షా, ప్రాక్టికల్‌గా ఉన్న సమస్యల గురించి ఇంకా మాట్లాడవలసినవి ఉన్నాయి. మా బాధలు కూడా చెప్పాలి. అదే సబ్జెక్టు మీద ఒక యాంగిల్లో చెప్పారు. మరొక యాంగిల్‌లో మేము కూడా చెప్పాలి కదా.

మిస్టర్ ఛైర్మన్ : అప్పారావు గారూ.. you

take up this subject in a separate form. అప్పుడు పోలవరం మీద కాని, ఇరిగేషన్ ప్రాజెక్టుల మీద కాని సుదీర్ఘంగా చర్చకు అనుమతిస్తాము.

శ్రీ ఆదిరెడ్డి అప్పారావు : అధ్యక్షా, మేము చెప్పేది వినండి. ధవళేశ్వరం బ్యారేజీ దగ్గర ఎఫ్ఎస్ లెవల్ (ఫుల్ సప్లయ్ లెవల్) 13.83 మీటర్లు ఉంటేనే గోదావరి తూర్పు, పశ్చిమ, సెంట్రల్ డెల్టాలో ఉన్నటువంటి 10.13లక్షల ఎకరాలకు సరిపడా నీరు సరఫరా అవుతుంది. ఈ విషయం గౌరవ మంత్రివర్యులకు కూడా తెలిసే ఉంటుంది.

శ్రీ దేవినేని ఉమా మహేశ్వరరావు : అధ్యక్షా, ఈ సంవత్సరం దాదాపు 10 లక్షల ఎకరాలు ఖరీఫ్ కోసం గోదావరి నీళ్లు ఇచ్చాము. రెండవ పంటను కూడా అన్ని ఎకరాలలో వేసుకోమని చెప్పాము. ఈరోజు

ఏదైతే గోదావరి ద్వారా వచ్చే నీళ్లను తీసుకుంటూ, సీలేరు నుండి కరెంట్ ఉత్పత్తి చేసే నీటిని తీసుకుంటూ, ఇంకా కావలసిన నీళ్లను తీసుకుంటూ, అవసరమైతే ప్రకాశం బ్యారేజీ నుండి కూడా ఏలూరు ప్రాంతానికి ఇచ్చి మూడు ప్రాంతాల నీటితో ఇవ్వాళ గోదావరి జిల్లాలలోని రెండవ పంటను కూడా బ్రతికించి బ్రహ్మాండంగా పంటను తీసుకుంటున్నాము. ఈ రోజు మా అధికారులంతా కాలువల మీద పర్యవేక్షిస్తున్నారు. రబీకి కూడా 10 లక్షల ఎకరాలకు నీటిని ఇస్తాము. ఆ ప్రాంత ఇంజనీర్–ఇన్–చీఫ్‌గా పనిచేసిన వెంకటేశ్వరరావు అనే సీనియర్ అధికారితో జీ.ఓ.నెం.1 ఇప్పించి ఉభయ గోదావరి జిల్లాలలో ఏ విధంగానూ నష్టం జరగకుండా చూస్తున్నాము. ఉభయ గోదావరి జిల్లాలు మాకు గుండెకాయ లాంటివి.

శ్రీ సి. రామచంద్రయ్య : ఉమామహేశ్వరరావు గారూ.. ఉభయగోదావరి, అనంతపురం జిల్లాలే మీకు గుండెకాయలు. రాష్ట్రంలో ఇతర జిల్లాలు లేవా? ఇదే మాటను ముఖ్యమంత్రి గారు కూడా చెప్పారు.

శ్రీ దేవినేని ఉమామహేశ్వరరావు : అవును. ఉభయ గోదావరి, అనంతపురం జిల్లాలకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వవలసిన బాధ్యత ప్రభుత్వంపై ఉంది.

శ్రీ సి. రామచంద్రయ్య : మిగతా జిల్లాలు ప్రభుత్వానికి అవసరం లేదా?

శ్రీ ఆదిరెడ్డి అప్పారావు : అధ్యక్షా, నన్ను చెప్పనివ్వండి. సాధ్యాసాధ్యాలు ఈ పట్టిసీమ ప్రాజెక్టుకు ఏ విధంగా ఉన్నాయి? ఫీజిబిలిటీ ఈ ప్రాజెక్టుకు ఉందా? లేదా? అని అడుగుతున్నాం తప్ప దానిని కట్టవద్దు, దానిలో అవినీతి జరిగిపోయింది, ఎక్సెస్ టెండర్లు మొదలైన వాటి గురించి మేము ఏమీ స్ట్రెస్ చేయడం లేదు. దానికి ఉన్నటువంటి గ్రావిటీ లెవల్, ఎక్కడ ఎంత లెవల్లో నీరు ఉంటే బాగుంటుంది? ఎక్కడ ఈ క్రొత్త ప్రాజెక్టుకు పైపులైనులు ఏర్పాటు చేస్తున్నారు? ఏర్పాటు చేస్తే feasibility ఉందా, లేదా అనే విషయాల మీద మాట్లాడుతున్నాము. దాని మీద సమాధానం ఇవ్వమని చెప్పండి పరవా లేదు. 10.13లక్షల ఎకరాలకు నీళ్లు ఇవ్వాలంటే ధవళేశ్వరం బ్యారేజీ దగ్గర 13.83 మీటర్ల ఎత్తు నీరు ఉండి తీరాలి. అయితే, ఈ టెండర్ జీ.ఓ.నెం.1 ద్వారా పట్టిసీమ ప్రాజెక్టుకు ఇచ్చిన టెండర్‌లో ఏమని ఉందంటే.. 12. 5 మీటర్ల ఎత్తులో పైపులు బిగించడానికి టెండర్లు పిలిచారు. బ్యారేజీ దగ్గర 13.83 మీటర్ల ఎత్తు నీరు ఉంటేనే కాని రెండు పంటలకు feasibility లేదు. కాని, టెండర్‌లో ఏమి పెట్టారంటే 12.5 మీటర్ల ఎత్తులో ఉన్నప్పుడే అక్కడ పైపులు బిగించాలని చెప్పారు.

SRI JUPUDI PRABHAKARA RAO: Sir, I think, we are not confining to the Governor's Address. The Member should confine to the Governor's Address only.

MR. DEPUTY CHAIRMAN : Mr. Prabhakara Rao, please, take your seat. Don't disturb. అప్పారావు గారు ముగించండి. In your speech there are so many deviations.

శ్రీ ఆదిరెడ్డి అప్పారావు : అధ్యక్షా, సర్ అర్థర్ కాటన్ బ్యారేజీకి పట్టిసీమకు మధ్య ఉన్న దూరం దాదాపు 40 కిలోమీటర్లు ఉంది. 20 కిలోమీటర్లకు ఒక మీటరు చొప్పున ఎఫ్‌ఎస్‌టి full supply discharge maintain చేయకపోతే గ్రావిటీ ద్వారా నీరు ప్రవహించడానికి అవకాశం ఉంది. అయితే, పట్టిసీమ దగ్గర 15.55 మీటర్ల వాటర్ లెవల్ ఉంటే తప్ప మనకు ఈ 40 కిలోమీటర్ల దూరం నుండి ధవళేశ్వరం వచ్చేటప్పటికి 13 మీటర్ల ఎత్తు ఉంటుంది. అయితే, ఇక్కడ మనం చెప్పేదేమిటంటే.. 12.5 మీటర్ల లెవల్లోనే పైపులు బిగిస్తే ఏ విధంగా ధవళేశ్వరం బ్యారేజీ దగ్గరకు వాటర్ వచ్చి అక్కడ 13.83 మీటర్ల లెవల్ ఎలా మెయిన్‌టేయిన్ అవుతుందనేది మా యొక్క అనుమానం.

అధ్యక్షా, గోదావరి ఫ్లడ్ లెవల్లో మాత్రమే నీళ్లు తోడతామని జీ.ఓ.నెం.1లో ఎక్కడా ప్రస్తావించలేదు. జీ.ఓలో ఈ వాటర్ లిఫ్టింగ్ అనేది ఫ్లడ్ ఉన్నప్పుడు మాత్రమే లిఫ్ట్ చేస్తామనేది లేదు. అలాగే, జీ.ఓలో

డొమెస్టిక్ మరియు ఇండస్ట్రీయల్ పర్పస్‌కు మాత్రమే నీళ్లు తోడతామని చెపుతున్నారు. ఏ ప్రాంతానికి డొమెస్టిక్ వాటర్, ఏ ప్రాంతానికి ఇండస్ట్రియల్ పర్పస్ కోసం సరఫరా చేస్తారన్నది జీ.ఓలో చెప్పలేదు.

శ్రీ దేవినేని ఉమామహేశ్వరరావు : దయచేసి, రాజకీయాలు వద్దు.

శ్రీ ఆదిరెడ్డి అప్పారావు : అధ్యక్షా, రాజకీయాలు మాట్లాడటం లేదు. ఇది తూర్పు గోదావరి జిల్లా ప్రజల ఘోష. అర్థం చేసుకోండి. ఇది రాజకీయం ఎందుకవుతుంది? ఉన్నటువంటి యథార్థ విషయాలను మేము మాట్లాడుతున్నాం. తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాల ఘోష అది. మా బ్రతుకులు ఏమవుతాయోనని వాళ్లు బాధ పడుతున్నారు. దాని గురించి మాట్లాడుతుంటే రాజకీయాలు అంటారు ఏమిటి? రాజకీయాలకు, రైతులకు సంబంధం ఏమిటి?

సా.5.30

నా అనుభవం ప్రకారం కేవలం మూడు నాలుగు సందర్భాలలోనే మాత్రమే కాదు, అన్ని సందర్భాలలో కృష్ణా నదికి ఎప్పుడు వరదలు వస్తాయో, గోదావరికి కూడా అప్పుడే వరదలు వస్తున్నాయి. గోదావరికి గానీ, కృష్ణా నది గానీ వచ్చే ఫ్లడ్ టైమ్ 60 రోజులకు మించి ఎప్పుడూ ఉండదు. 60 రోజులలోనే ఫ్లడ్ టైం ఉంటుంది. ఈ ప్రాజెక్టు యొక్క ముఖ్యోద్దేశం ఏమిటంటే, 8,500 క్యూసెక్కుల నీటిని పంపింగ్ చేయడం 80 టిఎమ్‌సిల నీటిని కృష్ణా బ్యారేజికి పంపడం. రోజుకు 8,500 క్యూసెక్కుల నీటిని 80 టిఎమ్‌సిల చొప్పున పంపింగ్ చేయడానికి 109 రోజులు పడుతుంది. బాగా వరదలు వస్తే 60 రోజులు మాత్రమే ఉంటుంది. వరదలు వస్తేనే నీళ్లు తోడతామని అంటున్నారు. అంటే 49 రోజులు వరదలు ఉండవు. అంటే వరదలు లేని రోజుల్లో కూడా ఎట్లాగూ జి.వోలో వరదలు ఉన్నప్పుడే నీళ్లు తోడతామని చెప్పలేదు కాబట్టి ఉత్తి రోజుల్లో కూడా నీళ్లు తోడేస్తామని అంటే ఉభయ గోదావరి జిల్లాలలో ఉన్న రైతుల పరిస్థితి ఏమిటి?

మిస్టర్ డెప్యూటీ ఛైర్మన్ : ఇక ముగించండి. సమయం గురించి కూడా ఆలోచించండి.

శ్రీ ఆదిరెడ్డి అప్పారావు : మీరు మానేయమంటే మానేస్తాము సార్. మధ్యలో చాలామంది మాట్లాడారు. కొంచెం సమయం ఇవ్వండి. ఈ సబ్జెక్ట్ అలాంటిది. ఉభయ గోదావరి జిల్లాల రైతుల మనోవేదన మమ్మల్ని చెప్పనివ్వండి. హుద్‌హుద్ తుఫాను వల్ల విశాఖపట్టణంలో లెక్కకడితే 11 అమెరికన్ బిలియన్ డాలర్ల నష్టం వాటిల్లిందని గవర్నర్ ప్రసంగంలో చెప్పడం జరిగింది. అంటే రూ.66 వేల కోట్ల నష్టం అన్న మాట. సెంట్రల్ గవర్నమెంట్ వెయ్యి కోట్లు సహాయం చేస్తామని చెప్పి రూ.650 కోట్లు సహాయం చేసింది. కేంద్రంలో బిజెపి ఉన్నప్పటికీ అది రాష్ట్ర ప్రభుత్వానికి కావలసిన పార్టీ అయి ఉండి కూడా ఈ విధంగా జరగడం వల్ల మనం ఏ విధంగా సహాయం పొందలేదనే ఆవేదన ఉంది. రైతులకు రోజుకు 7 గంటలు ఉచిత కరెంటు ఇస్తున్నామని గవర్నరు ప్రసంగంలో చెప్పడం జరిగింది. ఈ రోజున ఎన్‌క్వైరీ చేయిస్తే, రోజుకు కనీసం 4 గంటలు కూడా కరెంటు ఇవ్వడం లేదు. ఎవరూ వెళ్లి వాడుకోరు కదా అని అర్థరాత్రి కరెంటు ఇస్తున్నారు. ఆ విధంగా ఇవ్వడం వల్ల కొంతమంది రైతులు అమావాస్య రోజుల్లో పొలాలకు వెళ్లి పాముకాటుకు గురై చనిపోతున్నారు. 7 గంటలు కాదు కదా, 4 గంటలు కూడా కరెంటు ఇవ్వడం లేదు. పార్టీ మ్యానిఫెస్టోలో వరుసగా పగటి పూట సింగిల్ స్పాన్‌లో కరెంటు ఇస్తామన్న ఈ ప్రభుత్వం ఈనాడు నాలుగు గంటలు కూడ ఇవ్వడం లేదు. అలాగే, పెన్షన్లు రూ.200 నుండి రూ.1000ల వరకూ, రూ.500 ఉన్న పెన్షన్ రూ.1500లకు పెంచామని అన్నారు. సంతోషమే. కానీ, కొంతమంది ఆధార్ కార్డుతో లింక్ పెడుతున్నారని బాధ పడుతున్నారు. ఒకావిడ వచ్చి మాకు ఇల్లు లేదంటున్నారు అని చెబుతున్నది. ఆవిడకు గతంలో వచ్చే రూ.200లను ఇప్పుడు తీసేశారుట. నా బ్రతుకేమిటి అని బాధ పడుతున్నది. అసలు ఇల్లుంటే పేద వ్యక్తి ఎలా అవుతారండీ? ఇదొక్కటే కాదు, ఈ విధంగా అనేక కేసులు ఉన్నాయి. పెన్షన్

పెంచి ఇస్తున్నారు. కానీ, అందులో ఉన్న సగం మందిని తీసేస్తున్నారు. కాబట్టి, పేదవాడికి పూర్తిగా న్యాయం జరగలేదనేది నిర్వివాదాంశం.

(ఈ దశలో గౌరవ ఛైర్మన్ అధ్యక్ష స్థానం వహించారు.)

అలాగే, ఇసుక విషయానికి వస్తే, డ్వాక్రా సంఘాలకు ఇసుక రీచ్‌లను ఇచ్చి అక్కడ ఎటువంటి మాల్ ప్రాక్టీస్ జరగకుండా, ఇసుక మాఫియా జరగకుండా మరియు మహిళా సంఘాల ఆర్థిక పరిపుష్టిని పెంచి వారిని ఆదుకున్నామని గవర్నర్ ప్రసంగంలో పేర్కొన్నారు. అయితే, మహిళా సంఘాలకు ఇచ్చామన్న పేరే తప్ప ఏ రేవులో చూసినా రోజుకు జీతమిచ్చినట్లుగా మనిషికి రూ.500లు ఇచ్చి ఉదయం 9.00గం.లకు టేబుల్, కుర్చీ వేసుకుని కూర్చుని సాయంత్రం 8.00గంటలకు బయటకు వచ్చేస్తున్నారు. అదే రశీదు తీసుకుని రాత్రి 8.00గంటల నుండి ఉదయం 6.00గం.ల వరకూ అక్రమ రవాణా కూడా జరుగుతున్నది. ఇలాంటి కేసులను మేము చూస్తున్నాము. మొన్న రాజమండ్రి సమీపంలో ఉన్న వేమగిరి వద్ద నాలుగు లారీలను రెడ్ హాండెడ్‌గా పట్టుకున్నారు. ఒక లారీ డ్రైవర్ లారీ వదిలేసి పారిపోతే, ముగ్గురు లారీవాళ్లు పోలీసు స్టేషన్‌లో సరెండర్ అయ్యారు. ఇదీ పారదర్శకత. ఇదీ అవినీతి రహితం. మరి ఇందులో మహిళలకు చేసిందేముంది అధ్యక్షా? ఈ విషయంలో మహిళలకు ఏమీ జరగలేదు.

ఇంటికో ఉద్యోగం అన్నారు. ఉద్యోగం లేదు సరి కదా, ఉన్న ఉద్యోగాలు పోతున్నాయి. ఉద్యోగం లేకపోతే ప్రతి ఇంటికి రెండువేల రూపాయలు నగదు ఇస్తామని చెప్పారు. ఇవాళ కనీసం ఒక్కరికైనా ఇచ్చారా? గోదావరి పుష్కరాలకు ఇంకా నాలుగు నెలల సమయం కూడా లేదు. గవర్నరు ప్రసంగంలో గోదావరి పుష్కరాలను చాలా ఘనంగా నిర్వహిస్తామని చెప్పడం జరిగింది. గతంలో చాలా దారుణమైనటువంటి సంఘటనలు జరిగాయి. 2013 డిసెంబరు నుండి 2014 జనవరి వరకూ అన్యాయంగా రూ.5కోట్లు నమిలేశారని మొత్తుకున్నా పురపాలక శాఖామాత్యులు శ్రీ పి. నారాయణ గారి నుండి సరైన రెస్పాన్స్ రాలేదు. ఈ విషయం చాలా సార్లు చెప్పాము. 0.001, 0.002 శాతం లెస్ అని అన్నారు. ఇంతవరకూ ఎక్కడా నేను చూడలేదు. నా భార్య 5 సంవత్సరాలు మేయర్‌గా ఉన్నప్పుడు 18 నుండి 22 శాతం లెస్ తప్ప ఇంత తక్కువ నేను ఎప్పుడూ చూడలేదు. అదీ గాక రూ.5కోట్ల మేరకు పనులు ఎక్కడ చేశారో తెలియదు. అలాంటి పరిస్థితి రాజమండ్రిలో నెలకొని ఉంది. మరి పుష్కరాలు త్వరలో జరగబోతున్నాయి. జాగ్రత్తగా ఉండాలని చెప్పుకుంటున్నాము. పుష్కరాలకు ప్రత్యేకంగా నిధులు మంజూరయ్యాయి అంటున్నారు సంతోషమే. బాగా జరగాలనే కోరుకుంటున్నాము. గతంలో శ్రీ ఎస్. చంద్రబాబునాయుడు గారి హయాంలోనే చాలా బాగా జరిగాయి. రాజమండ్రిలో పుష్కరాలకు నిధులు మంజూరయ్యాయని అంటున్నారు గానీ, ఇంతవరకూ టెండర్లు సక్రమ పద్ధతిలో జరగడం లేదు. డబ్బులు ఇస్తారా ఇవ్వరా అనే ఉద్దేశంతో కాంట్రాక్టర్లు ఎవరూ కూడా ముందుకు రావడం లేదు. కాబట్టి, గోదావరి పుష్కరాలు ఎంతో ఘనంగా జరుగబోతాయి, జరుగుతాయి అనే క్రమంలో మంత్రివర్యులు శ్రీ పి. నారాయణ గారు శ్రద్ధ తీసుకుని జరపాలని కోరుతున్నాము. రాజమండ్రిలో అర్బన్ ఎమ్ఎల్ఏ ఉన్నారో లేదో కూడా మాకు అర్థం కావడం లేదు. రాజమండ్రి అర్బన్ ఎమ్ఎల్ఏ గారు పట్టించుకోవడం లేదు. రాజమండ్రి రూరల్ ఎమ్ఎల్ఎ మాత్రం ఏలుతున్నారు. అర్బన్ ఎమ్ఎల్ఏ గారు కనపడడం లేదు. మేయరు డమ్మీ అయిపోయారు. ఈ పరిస్థితులను చక్కబెట్టవలసిన అవసరం మంత్రి నారాయణగారికి ఉన్నది. ఖచ్చితంగా దానిపైన దృష్టిసారిస్తారని కోరుకుంటున్నాను.

సా.5.40

రైతుల విషయానికి వస్తే, మేనిఫెస్టోలో ఇచ్చిన హామీని ఎటువంటి పరిస్థితుల్లోనూ ప్రభుత్వం నిలబెట్టలేకపోయింది. ఏదో దఫదఫాలుగా చేస్తామని రైతులకు చెబుతున్నారు. ఆనాడు ఎన్నికలముందే

మేము దఫదఫాలుగా చేస్తామని చెబితే మరోలా ఉండేది. అయితే, నేడు ధాన్యం మద్ధతు ధర విషయానికి వచ్చేటప్పటికి రైతు ఒక క్వింటాలు ధాన్యాన్ని ఉత్పత్తి చేయడానికి రూ. 2,100 లు ఖర్చు అయితే, రాష్ట్రం కోరిన మద్ధతు ధర రూ. 3,050 లు అయితే, కేంద్రం రూ. 1400 లు మాత్రమే మంజూరు చేసింది. అంటే, ఒక క్వింటాలుకు రూ. 700 లు రైతుకు నష్టం వస్తోంది. ఎకరాకు 20 క్వింటాళ్ల ధాన్యం పండుతుందని ప్రభుత్వ గణాంకాలు చెబుతున్నాయి. అంటే, 20 క్వింటాళ్లకు కలిపి రూ. 14 వేలు నష్టపో తుంటే రైతు ఏవిధంగా హాయిగా ఉంటాడని మనం భావించాలి? ఒకవైపు ఋణమాఫీ లేక వారు అప్పుల్లో కూరుకుపోయారు. వారు అప్పు తీర్చే పరిస్థితిలో లేరు. కొత్త అప్పులు లేవు. ప్రయివేటు వ్యక్తుల వద్ద రూ. 3 లు లేదా రూ. 4 లకు వడ్డీకి అప్పు తెచ్చుకుని, పంట వేసుకుంటే తుఫానులు వల్ల పంట నష్టపోతుంటే దానికి బీమాసౌకర్యం లేదు. రైతులు ఆత్మహత్యలకు పాల్పడ్డానికి కారణం కూడా ఇదేనని నేను తమరిద్వారా తెలియజేస్తున్నాను. కాబట్టి, రుణమాఫీ విషయంలో ప్రభుత్వం ఇచ్చిన హామీని వెంటనే అమలుజరిపి తప్పనిసరిగా రైతులను ఆదుకోవాలి. రైతు దేశానికి వెన్నెముక. పట్టెడన్నం పెట్టే రైతు ఆనందంగా, హాయిగా ఉంటేనే ఈ దేశం సుభిక్షంగా ఉంటుందని నేను తమరిద్వారా ప్రభుత్వానికి తెలియజేస్తున్నాను.

డా.ఎం.గేయానంద్: అధ్యక్షా, గవర్నరు గారి ప్రసంగం మీద ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై నాకీ అవకాశం ఇచ్చిన తమరికి నా ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. గవర్నరు గారి ప్రసంగం అంటే అది ఒక విధాన ప్రకటనగా మనమంతా భావిస్తాము. ప్రభుత్వ ఆలోచనలు ఏ విధంగా ఉంటాయని ప్రజలందరికీ చెప్పే ఒక ప్రకటన లాంటిది గవర్నరుగారి ప్రసంగం. ఈసారి గవర్నరుగారు చేసిన ప్రసంగంలో అది వాస్తవ పరిస్థితి గురించిగానీ, ప్రజల ఆకాంక్షల గురించిగానీ చెప్పలేదు. ప్రజలకు అనుకూలంగా ఉన్న పరిష్కారాలు కూడా గవర్నరు గారి ప్రసంగంలో లేవు. గవర్నరు గారి ప్రసంగంలో ఏమున్నాయంటే ఆడంబరమైన పదాలున్నాయి. ఉదాహరణకు, “Sunrise State, Smart State, Seven Missions, Five Campaigns, 2 IITs, 10 IT Hubs, 5 Lakh Jobs, Logistic Hub, Forty Growth Engines, 24 Essential Social Indicators, 20 Non-negotiable Development Commitments” లాంటి పదాలన్నీ గవర్నరుగారి ప్రసంగంలో ఉంటూ మాటలన్నీ చాలా ఆడంబరంగా, చాలా డాబుగా ఉన్నాయి. కానీ, వాటి అమలుకు సంబంధించి కాంక్రీట్ యాక్షన్ దానిలో ఏదైనా ఉన్నదా అంటే మాత్రం లేదనే చెప్పాలి. ‘కాంక్రీట్ యాక్షన్’ అనే పదం నేను వాడింది కాదు. గవర్నరుగారి ప్రసంగంలోనే చిట్టచివరిలో వారు ఏమన్నారంటే, గత చాలా సంవత్సరాలుగా రాష్ట్రంలో అభివృద్ధి జరగలేదు. అభివృద్ధి జరగకపోవడానికి కారణం, కాంక్రీట్ యాక్షన్ లేకపోవడమనే అనేమాట గవర్నరుగారి ప్రసంగంలో వచ్చింది. కాబట్టి, అటువంటి కాంక్రీట్ యాక్షన్ మళ్లీ లేకుండా ఏ విధంగా అభివృద్ధి అనేది సాధ్యమవుతుందనేది ఒక ప్రశ్న. అయితే, ఏడెనిమిది నెలల పాలన తర్వాత కొంచెం కుదుటపడ్డారు కాబట్టి గవర్నరుగారి ప్రసంగం నవ్యాంధ్రప్రదేశ్ నిర్మాణానికి ఒక నిర్దుష్టమైన మార్గాన్ని సూచిస్తుందని మేమంతా అనుకున్నాము. రాబోయే నాలుగు సంవత్సరాలకైనా ఈ రాష్ట్ర ప్రభుత్వం ఏమి చేయబోతుందనే విషయంలో స్పష్టతనిస్తుందని మేము అనుకున్నాము. కానీ, అటువంటి స్పష్టత గవర్నరుగారి ప్రసంగంలో కనిపించలేదు. కనిపించకపోగా, మనం కేంద్రప్రభుత్వంతో ఏ పోరాటమైతే చేయాలో ఆ పోరాటానికి సంబంధించి కూడా రాష్ట్రప్రభుత్వానికి స్పష్టత ఉన్నదా, లేదా అనేది కూడా అనుమానమే. ఎందుకంటే, ఒకటి, రెండు పరిస్థితులను గవర్నరుగారి ప్రసంగం ద్వారా ప్రభుత్వం మన దృ ష్టికి తేవడం జరిగింది. ఒక విషయం ఏమిటంటే, Huge financial deficit continue to affect the State, అంటే, సుమారు రూ. 16 వేల కోట్లు, చాలా పెద్ద ఆర్థిక లోటు అనేది మన రాష్ట్రంలో ఉందనే విషయం గవర్నరుగారి ప్రసంగంలో ఉంది. మరొక విషయం, Provisions inadequate to compensate lost opportunities, పోయిన అవకాశాలు మళ్ళీ తెచ్చుకోవడానికి చట్టంలో ఉన్న ప్రొవిజన్లు సరిపోనివిధంగా ఉన్నాయి. ఈ మాటలైతే ఉన్నాయి కానీ, ఆర్థికలోటును వారు ఏవిధంగా పూరిస్తారో, పోగొట్టుకున్న అవకాశాలను ఏవిధంగా తెచ్చుకుంటారో అనే వాటికి పరిష్కారం ఏమీ లేదు. “రెవెన్యూలోటు పూరిస్తామని,

పారిశ్రామిక ప్రోత్సాహకాలిస్తామని, స్పెషల్ డెవలప్‌మెంట్ ప్యాకేజిని వెనుకబడ్డ ప్రాంతాల్లో ఉన్న ఏడు జిల్లాలకు ఇస్తామని, రాజధాని కోసం ప్రత్యేక సహాయం చేస్తామని, రైల్వే జోన్ ఇస్తామని, స్పెషల్ కేటగిరీ స్టేటస్ ఇస్తామని" పార్లమెంటులో మనకు ప్రధానమంత్రి గారు హామీ ఇచ్చారు. ఇవన్నీ కూడా ప్రధానమంత్రిగారు చెప్పారు, గవర్నరు గారు ఆ విషయం గురించి చెప్పారు. కానీ, వాటిని ఏవిధంగా సాధిస్తారు? ఆ ప్రశ్నకు వారు జవాబు ఏమి చెప్పారంటే, కేంద్రం నుంచి మనకు సానుకూల మద్దతు వస్తున్నట్లు ఊహిస్తున్నామని వారు చెప్పారు. ఊహిస్తూ కూర్చుంటే అది సాధ్యమవుతుందా? More favourable response is still awaited. వేచిఉండడం ఎన్నాళ్లని వేచి ఉంటారు? We have to strongly put forward our cause. ఈ విధంగా అయితే కుదరదు. కేంద్రంతో రాష్ట్రం యొక్క హక్కు గురించి స్పెషల్ స్టేటస్ గానీ, స్పెషల్ ప్యాకేజిగానీ రాష్ట్రప్రజలకు ఉండే హక్కు, ఆ హక్కు కోసం జరిగే పోరాటానికి రాష్ట్రప్రభుత్వం నాయకత్వం వహిస్తుందా, లేదా అనే విషయంపై రాష్ట్రప్రభుత్వం స్పష్టం చేయాలి. మేము వేచియున్నాము, ఫేవరబుల్ రెస్పాన్స్ వస్తుంది, మేము గట్టిగా చెప్పామని అంటే కుదరదు. కాబట్టి, ఆ స్పష్టత కూడా దీనిలో లేకపోవడమనేది చాలా విచారించవలసిన విషయం. అందుకే, గవర్నరుగారి ప్రసంగంపై పెట్టే ధన్యవాద తీర్మానానికి నేను మద్దతు పలకలేను.

ప్రభుత్వం గతంలో చాలా వాగ్దానాలను చేయడం జరిగింది. ఆ వాగ్దానాల గురించి గవర్నరుగారి ప్రసంగంలో ఎందుకు ప్రస్తావించలేదు? ఎన్.టి.ఆర్. క్యాంటీన్లు పెడతామని చెప్పారు. ఆ పథకం ఏమైంది? స్మార్ట్ సిటీ అన్నారు, కేవలం ఒక్క విశాఖపట్నం గురించి మాత్రమే చెప్పారు. ప్రతి జిల్లాకు ఒక స్మార్ట్‌సిటీని ఇస్తామని చెప్పారు. వాటి మాట ఏమైంది? స్మార్ట్ విలేజ్, స్మార్ట్ వార్డు వీటన్నింటినీ దత్తత తీసుకోమని చెప్పారు. అది ఒక ఫెయిల్యూర్. ఆరకంగా దత్తత తీసుకోవడానికి కార్పోరేట్లు రండి, ఎన్.ఆర్.ఐ.లు రండి, ప్రజాప్రతినిధులు రండి, అధికారులు రండి అని చెప్పారు. చివరకు అది ఫెయిలైంది. దాని గురించి ఏమైంది? ఎన్.టి.ఆర్. ఆరోగ్యసేవ అని అన్నారు. ఎక్కడైనా గవర్నరు గారి ప్రసంగంలో ప్రభుత్వ ఆసుపత్రి అనే మాట ఉన్నదా? వాటి గురించి ఎందుకు లేదు? నేడు ప్రభుత్వ ఆసుపత్రులను బలోపేతం చేయడమనేది రాష్ట్రప్రభుత్వ అత్యంత ముఖ్యమైన కర్తవ్యం. కానీ, ప్రభుత్వ ఆసుపత్రి అనే పేరే గవర్నరుగారి ప్రసంగంలో ఎక్కడా కనిపించదు. ఆరోగ్యం గురించి చాలా తేలికైన మాటలు వారు చెప్పారు. ఏమి చెప్పారంటే, ఈ ఎనిమిది నెలల్లో మేము చేసిన కృషివల్ల health outcomes అభివృద్ధి అయ్యాయని వారు చెప్పారు. నేను ఛాలెంజ్ చేస్తున్నాను, ఏ health outcomes అభివృద్ధి అయ్యాయో ప్రభుత్వాన్ని నిరూపించమని చెప్పండి. అదేవిధంగా ఆరోగ్యరంగాన్ని మేము బలోపేతం చేస్తామని చెప్పారు. హెల్త్ సెక్టార్ అంటే, ప్రయివేటు హెల్త్ సెక్టార్. గవర్నమెంట్ అనే మాట వాడకుండా ఉంటే ప్రయివేటు హెల్త్ సెక్టార్ ఇచ్చేదే ఆరోగ్యం అని దాని అర్థం. చాలా కీలకమైన అంశాల్లో కూడా ప్రభుత్వం స్పష్టత ఇవ్వకుండా ఉంటే ఎలా?

అధ్యక్షా, ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలల్లో ఉన్న సవాలక్ష సమస్యలను ఈ రకంగా మేము పరిష్కరిస్తామని గవర్నరుగారి ప్రసంగంలో ఎక్కడైనా ఉన్నదా? డి.ఎస్.సి. నిర్వహిస్తామని చెప్పారు. ఆ విషయం ఏమైంది? కాంట్రాక్టు, పొరుగుసేవల సిబ్బందిని క్రమబద్ధీకరించడానికి మేము క్యాబినెట్ సబ్ కమిటీని నియమిస్తామని చెప్పారు. మంత్రిగారు కూడా ఉన్నారు. కానీ, ఆ కమిటీ సమావేశాలు కూడా పెద్దగా జరగలేదు. లక్షలాది మంది నిరుద్యోగ కుటుంబాలు ఏమి కావాలి? గవర్నరుగారి ప్రసంగంలో "We will eradicate social evils." అనేమాట ఉంది. అంటే, మూఢ నమ్మకాలవంటి వాటిని అరికడతామనే మాటను గవర్నరుగారి ప్రసంగంలో వాడడం జరిగింది. రాజధానికి వాస్తు ఏమిటి? సాధారణ పౌరునికి కూడా శాస్త్రీయ దృక్పథం ఉండాలి, సైంటిఫిక్ టెంపర్ ఉండాలని మన రాజ్యాంగం చెప్పింది. అది పోయి

ప్రభుత్వాలే వాస్తు గురించి మాట్లాడితే ఎలా? అది ఒక వ్యక్తిగత నమ్మకం అయితే నాకేమీ అభ్యంతరం లేదు. అది వారి ఛాయిస్. కానీ, ప్రభుత్వాలు పబ్లిక్ డొమైన్‌లో ఇటువంటి విషయాలు మాట్లాడితే ఎలా?

సా. 5.50

గవర్నర్‌గారి ప్రసంగంలో చెప్పిన చాలా విషయాలు స్పష్టతగా లేకపోవడం, కొన్ని విషయాలు పట్టించుకోకపోవడం జరిగింది. మంత్రిగారు రాజధానిగురించి చెప్పారు. అయితే టైమ్స్ ఆఫ్ ఇండియా దినపత్రికలో స్పష్టంగా మొదటిపేజీలో వచ్చిని వార్త ఏమంటే ఈ 33,000 ఎకరాలలో ఒక 10,000 ఎకరాలు సింగపూర్ కంపెనీకి అప్పగిస్తారని, తరువాత వాళ్ళు అవసరమైన రకరకాల నిర్మాణాలు కానీ, రాజధాని నిర్మాణంకానీ చేసే విధంగా ఒక ఒప్పందం జరుగుతోందని వచ్చింది. మంత్రులు వాటిని ఖండించి ఇది అవాస్తవమనే మాట ఏమైనా చెప్పారా? ఆ విధంగా చెప్పి ఆ రికార్డును సరిచేయవచ్చు కదా? Why can't Government come on its own and make a statement as to how they are going to build the capital? ఇలాంటి విషయాలన్నీ కూడా గవర్నర్‌గారి ప్రసంగంలో ఉండాలి సార్.

నేను కూడా వెనుకబడిన ప్రాంతమైన రాయలసీమ, అనంతపురం నుంచి వచ్చిన వాడినే. గవర్నర్‌గారి ప్రసంగాన్ని కూడా ఆ దృష్టితోనే చూస్తాం. నిజానికి రాయలసీమకే కాకుండా ఉత్తరాంధ్రకు కూడా ప్రత్యేక ప్యాకేజీ, ప్రత్యేక హోదా చాలా ముఖ్యం. మా ఏడు జిల్లాలకు కలిపి స్పెషల్ ప్యాకేజీ కింద రూ.350కోట్లు ఇవ్వడమంటే అది భిక్షం వేయడమా, లేక వెనుకబడిన ప్రాంతాల హక్కును గుర్తించి వాళ్ళ అభివృద్ధికి అవసరమైన చర్య తీసుకోవడమా? కాబట్టి ప్రత్యేక ప్యాకేజీ, ప్రత్యేక హోదా అనేది రాయలసీమకు చాలా ముఖ్యం.

అలాగే పెండింగ్ ప్రాజెక్టులు గురించి కూడా మంత్రిగారు చెప్పారు. నావరకూ అనంతపురం నుంచి వచ్చినవాడిగా ఎలాగో ఒకలా నీళ్ళువస్తే చాలనిపిస్తుంది. మిగిలిన జిల్లాలకు సంబంధించిన సమస్యలన్నీ కూడా వస్తాయి. వచ్చినా కూడా మాకు త్రాగడానికి నీళ్ళులేవు కాబట్టి ఏదో విధంగా అనంతపురంకు నీళ్ళురావాలి. అనంతపురం జిల్లాకు 100 టియంసిల నీళ్ళు ఇవ్వడానికి మీరు ఏదైనా చేయగలరా? హంద్రీ-నీవాలో ఒక 70, 80 టియంసిలు ఉన్నాయి. తక్షణం దానిని పెంచి ఆ ప్రాజెక్టును విస్తరించి మీరేమైనా చేయగలరా? దానికి రూ.1500కోట్ల నుండి రూ.2000కోట్ల వరకు ఇస్తే రెండవఫేజు కూడా పూర్తవుతుంది. కాబట్టి ఈసారి మీరు బడ్జెట్‌లో పెట్టి మాకు హామీ ఇస్తారా? అట్లాగే గాలేరు-నగరి నుంచి కూడా. కాబట్టి పెండింగ్ ప్రాజెక్టులు పూర్తిచేయడమనేది ప్రభుత్వానికి చాలా ముఖ్యమైన కర్తవ్యంగా ఉండాలి. ప్రభుత్వం చెప్పినమాటే చెప్తోంది కానీ ఒక స్పష్టమైన కార్యాచరణతో ఏ విధంగా వాటిని పూర్తిచేస్తారనేది చెప్పలేదు.

అలాగే రాయలసీమను పారిశ్రామికీకరణ చేయాలనేది కూడా మా ముఖ్యమైన విన్నపం. రాయలసీమలో ప్రకృతిసిద్ధమైన వనరులు పుష్కలంగా ఉన్నాయని గవర్నర్‌గారి ప్రసంగంలో చెప్పారు. కర్నూలుకు ఒక మైనింగ్ ఇన్‌స్టిట్యూట్ కావాలని అడిగాము. అది ఏమైంది? లేదంటే రాయలసీమలో లభించే వనరులు, ఖనిజాలను ప్రైవేటు వ్యక్తులకు ఇవ్వకుండా ప్రభుత్వంద్వారా మైనింగ్ చేయించి, అందులో లాభాలేమైనా వస్తే రాయలసీమ అభివృద్ధికి ఖర్చుపెట్టనివ్వండి. అటువంటి పారిశ్రామికీకరణ కావాలి మాకు. ఆ పారిశ్రామికీకరణ జాబ్‌లెస్ గ్రోత్‌తో మాకు అవసరంలేదు. ఉద్యోగాలు లేకుండా వారు అభివృద్ధి అన్నారు. రేప్పొద్దున సోలార్ ప్రాజెక్టు తెచ్చి అనంతపురం, కర్నూలులో పెడ్తున్నారు. సోలార్ ప్రాజెక్టు అంటే వేల కోట్ల రూపాయల పెట్టుబడి వస్తుంది. ఆ పెట్టుబడి అంతా కూడా అనంతపురం జిల్లా అభివృద్ధికి ఉపయోగించండి. ఉద్యోగాలు ఏమీ రావు. అంటే మాకు ఉద్యోగాలు రాకుండా ఉండే పరిశ్రమల వల్ల ఏమి ఉపయోగం? సోలార్‌తో వేలకోట్ల రూపాయల పెట్టుబడి పెట్టి అక్కడ మేము బాగా

పెట్టుబడి పెట్టామని చెప్పుకోవడానికి, జిడిపి లెక్కలో చెప్పుకోవడానికి ఉపయోగపడుతుంది కానీ నిజంగా సోలార్ ప్రాజెక్టువల్ల అనంతపురం జిల్లాకు, రాయలసీమకు వచ్చే ప్రయోజనమేమిటో చెప్పాలి. అది అవసరం, ఉపయోగం. కానీ మాకేంటి దానివల్ల ఉపయోగం. ఎన్ని ఉద్యోగాలు వస్తాయి? మాకు అవసరమైన పారిశ్రామికీకరణ ఎటువంటిదంటే ఉద్యోగాలిచ్చే పరిశ్రమలు కావాలి.

ఇకపోతే పరిశ్రమలు, ఉద్యోగాలు ఇవన్నీ పక్కన పెట్టినా ప్రభుత్వం సమాజానికి ఏమివ్వాలి? డబ్బు ఖర్చు పెట్టుకోవాల్సిన అవసరం లేకుండా నాణ్యమైన చదువు, ఒక ఆసుపత్రికి ధైర్యంగా వెళ్ళి చక్కటి వైద్యాన్ని పొందే సదుపాయం ఈ రెండింటినీ ప్రభుత్వాలు చేయాల్సిన అవసరముంది. మరి ప్రభుత్వాలు ఈ పనిచేస్తున్నాయా? ప్రభుత్వాలు ఈ పనిచేసినట్లయితే ప్రభుత్వ ఆసుపత్రులు, పాఠశాలలు అలా ఎందుకుంటాయి? కాబట్టి విద్య, వైద్యం విషయంలో ప్రభుత్వమే చొరవ తీసుకుని అందరికీ అందుబాటులోకి తీసుకురావడమనేది ప్రభుత్వంయొక్క తత్వంలో ఒకటిగా ఉండాలి. దానికి సంబంధించి ఎటువంటి డైరెక్షన్ ఇస్తారు? నవ్యాంధ్రలో కొత్త విద్యవ్యవస్థ పెడతాం, కొత్త వైద్య విధానాన్ని తీసుకొస్తామనే చర్య ప్రభుత్వం ఎందుకు తీసుకోదు? కాబట్టి రాయలసీమకు సంబంధించినంతవరకూ మాకు నిర్దిష్టంగానే కొన్ని చర్యలు కావాలి.

ఈ రాష్ట్రాన్ని పునర్నిర్మించడానికి ముందుకు రండి అని గవర్నర్‌గారి ప్రసంగం చివరిలో ఒక మాట అన్నారు. మేమందరమూ ముందుకొచ్చేదానికి, పునర్నిర్మించడానికి సిద్ధంగానే ఉన్నాం. కానీ ఎట్లా పునర్నిర్మిస్తారు మీరు? రాయలసీమకు, ఉత్తరాంధ్రకు నిర్దిష్టమైన చర్యలు కావాలని నేను అడుగుతున్నాను. ఏంటి నిర్దిష్టమైన చర్యలు? రహదార్లు, ప్రాజెక్టులు, భవనాలు వంటి మౌలికసదుపాయాలన్నీ రాష్ట్రానికి అవసరమే. కానీ మౌలిక సదుపాయాలకంటే కూడా వెనుకబడిన ప్రాంతాలలో ముఖ్య అవసరమైన మానవ వనరుల అభివృద్ధి చాలా కీలకమైనది. విద్య, వైద్యం ఉపాధి ఇవ్వడమే మానవ వనరుల అభివృద్ధి. కాబట్టి మానవ వనరుల అభివృద్ధికోసం ప్రభుత్వం తీసుకుంటున్న నిర్దిష్ట చర్యల గురించి చెప్పాలి. ప్రభుత్వ ఆసుపత్రులను బలోపేతం చేయాలి. అదేమైనా అంత కష్టమైన పనా? దానిని మీరు ఎందుకొదిలేశారు? ప్రభుత్వ ఆసుపత్రులు బలోపేతం కావాలంటే నాలుగు అంశాలు ముఖ్యమైనవి. 2000మంది వైద్యులను ఒకేసారి నియమించాలి. అలాచేస్తే మళ్ళీ వాళ్ళతో సమస్య ఉండదు. అట్లాగే ఇతర సిబ్బందిని నియమించడం, మందులు ఇవ్వడం, వాళ్ళకు అవసరమైన సౌకర్యాలు కేటాయించడం, ఉన్న పరికరాలను పనిచేయించేటట్లు చేయడం. ఈ నాలుగే కదా సార్ చేయాల్సింది. ఈ నాలుగూ చేయడానికి ప్రభుత్వం ఎందుకు సిద్ధపడడం లేదు? ఎందుకు కఠిన చర్యలు తీసుకోవడంలేదు? అవసరమైనవన్నీ ఏమైనా సరే మేం చేస్తామని ఎందుకు చెప్పడంలేదు?

ప్రస్తుతం మన దగ్గర చాలా రిసోర్స్ ఉన్నాయి. కానీ అక్కడక్కడ గ్యాప్స్‌కూడా ఉంటున్నాయి. ఆ గ్యాప్స్‌ను పూరించడానికి ప్రభుత్వం ఏం చెయ్యాలనేది ఆలోచించాల్సిన అవసరముంది. ఈ కొత్త ఆంధ్రప్రదేశ్‌లో వైద్యరంగం ఎట్లా ఉండాలనేదానిమీద ఒక కమీషన్ వేయమని ప్రభుత్వానికి ప్రతిపాదిస్తున్నాను. ప్రభుత్వం ఒక కమిటీ వేసింది. కానీ అది చాలదు. అదే, కమీషన్ వేస్తే వైద్యరంగంలో ఉన్న గ్యాప్స్‌ను ఏ విధంగా ఫిలప్ చేయాలి? ఈ వైద్యరంగాన్ని ఏ విధంగా మళ్ళీ పునరుత్తేజంగా చేయాలి? దానికి తీసుకోవల్సిన చర్యలేమిటనేది ఆ కమీషన్ సూచిస్తుంది. నిజానికి రాష్ట్రప్రభుత్వానికి సంబంధించిన బాధ్యతలు కీలకమైనవిగా నేను భావిస్తాను. ఎందుకంటే ఆరోగ్యం రాష్ట్ర ప్రభుత్వాల బాధ్యత అని రాజ్యాంగం చెప్తోంది. అది కేంద్రప్రభుత్వ బాధ్యతకాదు. కాబట్టి రాష్ట్ర ప్రభుత్వం ఒక కమీషన్ వేయాలని చెప్పి నేను కోరుతున్నాను.

సా. 06.00

నేను రెండు విషయాలు చెప్పి ముగిస్తాను. విద్య గురించి రెండు రకాల భావనలున్నాయి. మొదటిది క్లస్టర్ స్కూల్స్. ఈ స్కూల్స్‌ను తీసుకువచ్చి చాలా పాఠశాలలను ప్రభుత్వం మూసివేతకు గురి చేస్తారనే ఒక అభిప్రాయం ఉంది. క్లస్టర్ స్కూల్స్ యొక్క కాన్సెప్ట్ గురించి నేను ప్రశ్నించడం లేదు. మంచివిద్యను అందించాలనే భావన మంచిదే. కానీ మీరు మంచి విద్య అనేది ఎప్పుడు అందిస్తారు? ఎప్పుడు ప్రజలు దాని వైపు ఆకర్షితులౌతారు? ఓ మంచి స్కూల్ పెట్టి ఆ స్కూల్ బాగా నడిస్తే పిల్లలందరూ వచ్చి అక్కడకు చేరితే అప్పుడు ఆ స్కూలు బలోపేతం అవుతుంది. అది ఓ మంచి స్కూల్‌గా మిగులుతుంది. దానికి ఏ స్కూల్ కూడా మూసివేయాల్సిన అవసరం లేదు. మీరు మంచి స్కూల్స్ పెడితే పిల్లలు వచ్చి చేరుతారు. పిల్లలు చేరిన తరువాత సమాజం ఏం కావాలో నిర్ణయించుకుంటుంది. కాబట్టి క్లస్టర్‌స్కూల్స్ పేరుతో మీరు స్కూల్స్‌ని మూసివేయడం ఆపివేయాలి. రెండవది మున్సిపల్ స్కూల్స్‌ని కార్పొరేట్ సంస్థలకు అప్పగిస్తారనే భావన ఉంది. మున్సిపల్ స్కూల్స్‌ని అభివృద్ధి చేయాల్సిందే. కానీ కార్పోరేట్ సంస్థలకు వాటిని అందిస్తారనే అభిప్రాయం సమాజంలో కలిగే విధంగా ఎందుకు చేయాలి? కాబట్టి దీనిమీద కూడా ప్రభుత్వం స్పష్టీకరణ ఇవ్వాల్సిందిగా నేను కోరుతున్నాను. అలాగే చివర్లో రెండు అంశాలు చెబుతాను. మొదటిది ఒక గౌరవప్రదమైన ఉపాధి, గౌరవ ప్రదమైన ఉద్యోగ పరిస్థితులను, చిన్న చిన్న ఉద్యోగులకు కల్పించాలి.

డా. పి. నారాయణ ః మున్సిపల్ స్కూల్స్‌ని కార్పోరేట్ సంస్థలకు అప్పగిస్తారనేటువంటి ప్రపోజల్ ఏమీ లేదండి. అటువంటి ఊహాగానాలు చేయాల్సిన పనిలేదు.

డా. ఎం. గేయానంద్ ః సార్, ఒకప్పుడు ఉపాధ్యాయుడు అంటే ఎంతో గౌరవప్రదమైన వృత్తిగా ఉండేది. ఈ రోజు కాంట్రాక్ట్ ఉద్యోగుల పేరుతో వారిని ఎంతో చిన్నచూపు చూస్తున్నారు. అటువంటి పరిస్థితి ప్రభుత్వం తీసుకువచ్చింది. కనీసం వారికి గౌరవవేతనాలు కూడా చెల్లించడం లేదు. కనీస పని పరిస్థితులు కల్పించాలి. ఉపాధి అనేది ఒక గౌరవప్రదంగా ఉండాలి. వీటన్నింటినీ కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వం మీద ఉంది. కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ క్రమబద్ధీకరణకు సంబంధించిన ప్రాసెస్‌ను త్వరగా నడపాలని మీద్వారా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను. అదేవిధంగా నిరుద్యోగులు ఎంతో ఆశగా ఎదురు చూస్తున్నారు. 5 లక్షల ఉద్యోగాలు ఇస్తామని చెప్పారు. కానీ ఈ 5 లక్షల ఉద్యోగాలు ఇవ్వాలంటే పరిశ్రమలు రావాలి, వారు ఉద్యోగాలు ఇవ్వాలి. అంటే ఉద్యోగాలు ఇచ్చే బాధ్యతను ప్రైవేటు వ్యక్తులకు, ప్రైవేటు సంస్థలకు మాత్రమే అప్పగించడం అనేది సరైనది కాదు. వేలాది ప్రభుత్వ ఉద్యోగాలు ఖాళీగా ఉన్నాయి. ఏపీపీఎస్‌సి ద్వారా పరీక్షలు నిర్వహించి, ఒక ప్రణాళికా పద్ధతిలో వాళ్లను తీసుకోవాలి. వేలమంది కోచింగులు తీసుకుని పరీక్షలకు సన్నద్ధమవుతున్నారు. వాళ్లందరికోసం ఏపీపీయస్‌సి నోటిఫికేషన్స్ ఇవ్వాలి. వీటన్నింటినీ నెరవేర్చుటకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని నేను కోరుతున్నాను. ఇవేవీ గవర్నర్‌గారి ప్రసంగంలో లేవు కాబట్టి నేను గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానానికి మద్దతు ఇవ్వడం లేదని తెలియజేస్తున్నాను.

శ్రీ కంతేటి సత్యన్నారాయణ రాజుః అధ్యక్షా, భూ సమీకరణ విషయం చాలా గొప్పగా జరిగింది. భారతదేశంలోనే కాదు, ప్రపంచదేశాలలో ఎక్కడా కూడా ఇలా జరిగి ఉండదు. చాలా తృప్తిని ఇచ్చిందనే భావన వెల్లిబుచ్చడం జరిగింది. ప్యాకేజీ చాలా బాగుందని నేను అనుకుంటున్నాను. ఈ కార్యక్రమంలో నిమగ్నులైన కష్టపడి పనిచేసినందుకు నారాయణ గారిని, ప్రత్తిపాటి పుల్లారావుగారిని అభినందించాలి. దాదాపు 33వేల ఎకరాలు తీసుకోవడం జరిగింది. అందులో 7వేల ఎకరాలు మాత్రమే రాజధాని నిర్మాణానికి మిగులుతుంది, మిగతాదంతా వేరే అవసరాలకు పోతుందని ముఖ్యమంత్రిగారు చెప్పారు. నాదగ్గర ఉన్న సమాచారం ప్రకారం ఈ 33వేల ఎకరాలు మాత్రమే కాకుండా ఇంకా 18వేల ఎకరాలు ప్రభుత్వ భూమి ఉన్న మాట వాస్తవమా? ఉంటే దానిని దేని కోసం ఉపయోగిస్తారనేది తెలియజేయాల్సిందిగా కోరుతున్నాను.

పోలవరం ఒక జోక్‌గానే మిగిలిపోయింది. అదృష్టవశాత్తు పోలవరం ప్రాజెక్టును నేషనల్ ప్రాజెక్టుగా తీసుకోవడం వలన, కేంద్రప్రభుత్వం కూడా 7 మండలాలను మనకు కలపడం వలన ఎంతో మేలు జరిగింది. మనం చింతించాల్సిన అవసరం లేదు. ప్రతి పార్టీకూడా ఈ విషయంలో బాగా చేయాలని కోరికగా ఉంది. కేంద్ర బడ్జెటులో రూ.100కోట్లు కేటాయించారు. స్పెషల్ స్టేటస్ ఇవ్వలేదని అనుకుంటున్న సమయంలో నేను ఢిల్లీలో ఉన్నాను. అందరూ చాలా ఆందోళనలో ఉన్నారు. శ్రీ వెంకయ్య నాయుడు గారు అందర్ని పిలిచి మాట్లాడడం జరిగింది. ఎందుకిలా జరిగిందని చూస్తే దానిలో కొన్ని లోపాలు కన్పించాయి. గతంలో మనకు రూ.250 కోట్లు కేటాయించడం జరిగింది. అథారిటీకి ఇంతవరకూ కమిటీ పూర్తిగా ఏర్పడలేదు. పైగా అందులో అకౌంట్ కూడా లేదు. ఎందుకిలా జరిగిందని కారణాలు వెతికితే శ్రీ రజిత్ భార్గవ్ గారు ఈ రూ.100 కోట్లు కేవలం ఇన్‌ఫ్రాస్టక్చర్ కోసం కేటాయించారని చెప్పారు. దానికోసం ఎంతకావాలన్నా మేము ఇస్తామని కేంద్రప్రభుత్వం వారు హామీ ఇవ్వడం జరిగింది. నేను ఈ మధ్య శ్రీ అమిత్ షా గారిని కలిసినప్పుడు నేను వారితో ఆంధ్రావారికి అన్ని విషయాలలో కేంద్రప్రభుత్వం అన్యాయం చేసింది, వారి రెక్కలు విరిచేసిందనే భావన ప్రతి ఒక్కరిలో ఉందని వారి దృష్టికి తీసుకువచ్చాను. దానికి వారు సమాధానంగా అక్కడ ఏమీ లేకుండా ఎలా ఇస్తాము, ఒక ఖచ్చితమైన అకౌంటు లేదు, రాజధాని విషయంలో మాకు ఇంకా రిపోర్టులు రావాల్సినవి ఉన్నాయి, ఇవన్నీ వచ్చాక చూస్తాము అని చెప్పారు. అలా కాదండీ, మీరు అష్యూరెన్సు ఇవ్వకపోతే అందరూ బాధపడుతున్నారని చెబితే, నేను ప్రధానమంత్రితో మాట్లాడుతాను, తప్పకుండా చేస్తామని మాట ఇవ్వడం జరిగింది. కేంద్రప్రభుత్వం వారు చాలా ఆసక్తిగా ఉన్నారు. శ్రీ వెంకయ్యనాయుడు గారు మనకు ఉన్నారు, చేయగల సమర్థుడు కాబట్టి మనకు తప్పకుండా న్యాయం జరుగుతుందనే ఆశ నాకు ఉంది. అలాగే వ్యవసాయం, చేపలు, రొయ్యలు పెంపకంలో మనం చాలా ముందు ఉన్నాము. నేషనల్ లెవల్‌లో 20 శాతం కోడిగుడ్ల ఉత్పత్తి మన వద్దనే జరుగుతున్నది. చేపల విషయంలో జీ.డీ.పి. విషయంలో మన రాష్ట్ర వాటా 5.42 శాతం ఉంది. కానీ ప్రభుత్వ పరంగా చేపల పెంపకం కోసం ప్రభుత్వం తరఫున ఏమీ చేయడం లేదు. ఫౌల్ట్రీ పెట్టినవారు ఎవరూ లాభపడడం లేదు. భూమి విలువ పెరగడం వలన వాళ్లు సర్వైవ్ అవుతున్నారు తప్ప, ఎవరికీ ప్రభుత్వం తరఫున ఏ సహాయం అందడం లేదు. కొల్లేరు నుండి చేపల ఉత్పత్తి చాలా ఎక్కువగా ఉంది. 1999వ సంవత్సరంలో తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు దానిని Birds Sanctuary క్రింద చేసి దానిని పాడు చేయడం జరిగింది. తరువాత శ్రీ రాజశేఖర్ రెడ్డి గారి ప్రభుత్వ హయాంలో చెరువులన్నీ కూడా ధ్వంసం చేయడం జరిగింది. శ్రీ రాజశేఖర్ రెడ్డి గారి హయాంలో రిజల్యూషన్ పాస్ చేయడం జరిగింది. మళ్లీ తెలుగుదేశ ప్రభుత్వ హయాంలో కూడా రిజల్యూషన్ పాస్ చేయడం జరిగింది. దీని విషయంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకోకపోతే రైతులు చాలా ఇబ్బంది పడతారు. అక్కడ రోడ్లు లేవు, రైతులు ధాన్యం బస్తాలు తెచ్చుకోవాలన్నా, మత్స్యకారులు చేపలు తెచ్చుకోవాలన్నా చాలా ఇబ్బందిగా ఉంటోంది, చాలా డబ్బు కూడా ఖర్చవుతోంది. ప్రభుత్వం రిజల్యూషన్ పాస్ చేసి కూర్చొంటే లాభం లేదు. వాళ్లు పర్స్యూ చేయాలి. చేయకపోతే ఇదేవిధంగా జరుగుతుంది. అథారిటీ క్రియేట్ చేసి, మెంబర్స్‌ని నియమించకపోగా, బ్యాంక్ అకౌంట్ నెంబర్ కూడా లేదు. తమకు రెండు నెలల నుండి జీతాలు రాలేదని దినేష్ కుమార్ చెప్పాడు. రిజల్యూషన్ పాస్ చేసినంత మాత్రాన ఏమీ కాదు. తప్పకుండా పర్స్యూ చేసి, ఫైల్ వెంట తిరగక పోతే పని జరిగే పరిస్థితి లేదు. అలాగే వ్యవసాయం విషయంలో ఎన్నో వాగ్దానాలు చేశారు. చివరకు పట్టిసీమ విషయంలో గానీ, నీళ్ల విషయంలో వారికున్న అనుమానాలు నివృత్తి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ఇది కడితే ఎంతో ఇబ్బంది పడతామనే ఆందోళన ఉంది. దానిని నివృత్తి చేసి అపోహలకు తావివ్వకుండా చేయాలి. తెలుగుదేశంకు ఉభయగోదావరి జిల్లాలలో చాలా బలం ఉంది. తప్పనిసరిగా వాళ్లు ఆందోళన పడకుండా చేయాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉంది. ఫించన్లు ఐదు రెట్లు పెంచి చాలా నిధులు ఖర్చు పెడుతున్నారు, ఇందులో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వాటా ఎంతెంత ఉందో తెలియాల్సి ఉంది. మైక్రో ఇరిగేషన్ మొత్తం మేమే

ఇస్తామంటున్నారు. కాబట్టి కేంద్రప్రభుత్వం అన్ని రకాలుగా సహాయం చేయాలనే దృఢ సంకల్పంతో ఉంది. మన ప్రభుత్వం ఈ కార్యక్రమాలన్నీ ముందుకు తీసుకువెళుతుందని ఆశిస్తూ, ఈ అవకాశం ఇచ్చినందుకు మీకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

సా. 6.10

శ్రీ రుద్రరాజు పద్మరాజు : అధ్యక్షా, గౌరవ గవర్నర్‌గారు ఉభయసభలను ఉద్దేశించి చేసిన ప్రసంగానికి ధన్యవాదములు తెలియజేసే అవకాశం నాకు కలిగించినందుకు మీకు ధన్యవాదములు తెలియజేస్తున్నాను. ఇప్పుడు మన రాష్ట్రం చాలా క్లిష్టమైన పరిస్థితుల్లో ఉందనే విషయం అందరికి తెలుసు. ఏ పరిస్థితులలో రాష్ట్ర విభజన జరిగింది, ఏవిధమైన అన్యాయం ఈ రాష్ట్రానికి జరిగింది, ఎటువంటి పరిస్థితులలో ఈ రాష్ట్రం ఉందనే విషయాన్ని రాష్ట్ర ప్రభుత్వం అందరికి అర్థమయ్యే రీతిలో చాలా కూలంకషంగా చెప్పడం జరిగింది. ఇప్పటికే ఆర్థిక లోటుతో ఉన్న ఈ రాష్ట్రంపై ఈ మధ్య వచ్చిన హుద్‌హుద్ తుఫాను, కరువును చూస్తే మూలిగే నక్కపై తాటిపండు పడినట్లుగా ఉంది. అంటే ఈ రాష్ట్రం ఆర్థికలోటుతో ఉంటే విశాఖపట్టణం, విజయనగరం, శ్రీకాకుళం జిల్లాలలో వచ్చిన హుద్‌హుద్ తుఫాను వల్ల విపరీతమైన నష్టాన్ని కలుగజేసింది. హుద్‌హుద్ తుఫానువల్ల దేశల్ల దాదాపు రూ. 69 వేల కోట్ల నష్టం జరిగితే, దీనిలో రూ.61 వేల కోట్ల రూపాయల నష్టం ఈ మూడు జిల్లాలలోనే జరిగినట్లుగా కొన్ని సర్వేలు తెలియజేస్తున్నాయి. ఇటువంటి క్లిష్టపరిస్థితుల్లో మన ప్రధాని శ్రీ నరేంద్రమోడి గారు హుద్‌హుద్ తుఫాను సంభవించిన మరుసటి రోజే ఆ ప్రాంతాలకు వచ్చి, అక్కడి పరిస్థితులను అర్థంచేసుకుని తక్షణ సహాయంగా రూ.1,000 కోట్లు ఇస్తామని చెప్పిన విషయం కూడా మనందరికి తెలుసు. ఆ సమయంలో మన రాష్ట్రముఖ్యమంత్రి సుమారు 9 రోజుల వరకు అక్కడే ఉండి, ఆ ప్రాంత వాసులందరికీ అండగా ఉంటూ, వారందరిని అక్కున చేర్చుకుని నష్ట నివారణకు ఆయన తీసుకున్న నిర్ణయం మన రాష్ట్రంలోనే కాక, యావత్ భారతదేశం చేత శ్లాఘించబడినందుకు వారిని అభినందిస్తున్నాను. దేశంలో ఎప్పుడూ, ఏ ముఖ్యమంత్రి కూడా ఇటువంటి విపత్కర పరిస్థితులలో ఆప్రాంతంలో ఉండి, వారికి కావలసిన మౌలిక వసతులు కల్పించడమనేది దేశ చరిత్రలో ఎక్కడా కూడా జరుగలేదు. ఇది మన ఒక్క రాష్ట్రంలోనే జరిగింది. అంతేగాక ఇది వారికి కొత్తకాదని కూడా తెలియజేస్తున్నాను. ఇదివరలో ఒరిస్సాలో జరిగిన సంఘటనలో గాని, తూర్పుగోదావరిలో వచ్చిన వరదల సందర్భంలోగాని ఆయన రాజమండ్రిలో కూడా ఉండి ఇదేవిధంగా చేశారు. ఆ ప్రాంత వాసుల ఇక్కట్లు, ఇబ్బందులు ఆకళింపు చేసుకున్న వ్యక్తిగా వారిని చూశాము. ఇటువంటి పరిస్థితులలో కేంద్రం నుంచి ఇతోధికమైన సహాయం లభించకపోతే రాష్ట్రం చాలా ఇబ్బందికర పరిస్థితులలో పడుతుందని మనమందరం అనుకుంటున్నాము. ఇప్పటికే 8,9 సార్లు కేంద్రానికి వెళ్లి ప్రధానమంత్రిని, ఆర్థికశాఖామంత్రిని, హోంశాఖామంత్రిని కలిసి వారందరికి రాష్ట్రపరిస్థితి గురించి వివరించి, ఇతోధికమైన సహాయం చేయాలని కూడా ముఖ్యమంత్రిగారు అర్థించారని తెలియజేస్తున్నాను. అయినప్పటికి మొన్న బడ్జెటులోగాని, రైల్వే బడ్జెటులో గాని, 14వ ప్రణాళికా సంఘంలో గాని ఈ రాష్ట్రానికి అనుకున్నంత సహాయం చేయడం జరగలేదు. తెలుగుదేశం, బిజెపి ప్రభుత్వాలు రెండూ ఎన్నికలకు ముందే ఎంతో సంకీర్ణంగా ఉన్నప్పటికీ రాష్ట్ర ప్రజలు ఆశించినంత మేర సాధించలేకపోయారు. అయినప్పటికి కూడా మొక్కవోని ధైర్యంతో, ప్రగాఢమైన విశ్వాసంతో ఈ రోజుకి కూడా కేంద్రం మీద ఉన్నటువంటి గౌరవంతో ఖచ్చితంగా ఈ సారైనా ఇస్తారనే నమ్మకంతో ఇప్పుడు కూడా రాష్ట్రప్రభుత్వం కేంద్రం వద్దకు వెళ్లి ఈరాష్ట్రానికి రావలసిన వాటా గురించి గాని, రాష్ట్ర పునర్వ్యవస్థీకరణ చట్టంలో పొందుపరచిన అవకాశాలు, అంశాలకు సంబంధించి పార్టీలకు, కులమతాలకు అతీతంగా అందరూ కూడా సమిష్టిగా కృషి చేసినప్పుడే ఈ రాష్ట్రం అభివృద్ధి చెందుతుంది, లేకపోతే అత్యంత దయనీయ పరిస్థితులలోకి వెళుతుంది.

రాష్ట్ర రాజధాని విషయానికి వస్తే, దానికోసం శివరామకృష్ణన్ కమిటీని నియమించడం జరిగింది. వారు పొందుపరిచిన అనేక విషయాలను కూలంకషంగా పరిశీలించిన ఈ ప్రభుత్వం విజయవాడకు దగ్గరలో ఉన్నటువంటి ఆ ప్రాంతాన్ని చూసి, అక్కడైతే అన్ని ప్రాంతాలకు అనుకూలమైన మౌలిక వసతులు ఉన్నాయని, రాజధాని ఇక్కడ ఉంటే రాబోయే రోజులలోఆంధ్రప్రదేశ్ భవిష్యత్తుకి,శ్రేయస్సుకి, అభివృద్ధికి మంచిదని ఆలోచించి ఒక నిర్ణయం తీసుకోవడం శ్లాఘనీయమని కూడా ఆరోజే చెప్పడం జరిగింది. ఇటువంటి పరిస్థితులలోభూసమీకరణ చేయడం ద్వారా, అక్కడ ఉన్న రైతాంగాన్ని మెప్పించి, వారికి వచ్చే లబ్ధి ఏవిధంగా ఉంటుందనే ఆలోచన చేశారు. ఈ రోజు అక్కడ ఉన్న రైతాంగం నుంచి 33 ఎకరాల భూమిని సేకరించిన ఈ రాష్ట్రప్రభుత్వం, మరీ ముఖ్యంగా మన మధ్యన ఉన్న శ్రీ నారాయణ గారు దానికి బాధ్యత వహించి రెండు నెలలపాటు అక్కడ ఉండి, ఆ ప్రాంత వ్యవసాయదారులందరిని కూడా ఒప్పించి, వారికి అర్థమయ్యేట్లు చెప్పి, రాష్ట్ర ముఖ్యమంత్రిగారి ఆదేశాల మేరకు దానిని నిర్విఘ్నంగా 33వేల ఎకరాలు సేక రించారు. ఈ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాజధానిని ప్రపంచ స్థాయి రాజధానిగా తయారుచేయడం కోసం, దేశంలో ఉన్నటువంటి పారిశ్రామిక వేత్తలు, ద్విరాష్ట్రాలలో ఉన్న పారిశ్రామిక వేత్తలు అందరూ కూడా ఈ రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టడం ద్వారా రాబోయే రోజులలో అక్షరక్రమంలోనే కాదు, అభివృద్ధిలో కూడా ముందు ఉంటుందనే ఉద్దేశంతో నిరంతర శ్రామికుడిగా కృషి చేస్తున్న ఈ రాష్ట్ర ముఖ్యమంత్రిగారికి నా ప్రత్యేకమైన అభినందనలు తెలియజేస్తున్నాను. రావలసిన నిధులు ఎన్నో ఉన్నాయి, పోలవరం ప్రాజెక్టుకు రావలసిన నిధులలో కేవలం రూ.100 కోట్లు కేటాయించడంతో ఈ రాష్ట్ర ప్రజలు అవి ఏవిధంగా సరిపోతాయని విడ్డూరంగా చూస్తున్నారు. కేంద్ర ఆర్థికశాఖ మంత్రి గారు ముఖ్యమంత్రిగారితో మాట్లాడుతూ, రూ.1000కోట్లు ఇస్తామని చెప్పడం నేను పేపర్లో చూశాను. ఏదిఏమైనప్పటికి పోలవరం ప్రాజెక్టు ఆంధ్రప్రదేశ్‌కి జీవనరేఖ అని మనందరికి తెలుసు. తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాల్లో ఇప్పటికీ, రెండవ పంటకి ఇబ్బందిగా ఉన్న పరిస్థితులలో ఈ పోలవరం ప్రాజెక్టు నిర్మాణం పూర్తయితే, ఇది ఆంధ్రప్రదేశ్‌కే కాదు మన పక్కన ఉన్నటువంటి రాష్ట్రాలకు, మరియు కరువు పీడిత ప్రాంతంగా ఉన్న రాయలసీమ ప్రాంతానికి ఎంతో మేలు జరుగుతుంది. ఈ రోజు రాష్ట్ర రైతాంగపరిస్థితి అత్యంత దయనీయంగా ఉంది. 93శాతం రైతాంగం అప్పుల ఊబిలో ఉన్నట్లు మనకు గణాంకాలు చెబుతున్నాయి. ఈ మధ్య NSSO అనే సంస్థ ఒక సర్వేను చేపట్టింది. వారు చేసిన సర్వేద్వారా నవ్యాంధ్రప్రదేశ్‌లో 93 శాతం రైతాంగం అప్పుల ఊబిలో ఉన్నారని వెల్లడైంది. ఇది వాస్తవం, యదార్థం, సత్యం. దేశానికి రైతు వెన్నెముక అనేటువంటి భావనలో ఉన్నమనం రైతాంగానికి వచ్చే గిట్టుబాటుధర గాని, దక్షిణ ప్రాంతంలో అత్యధికంగా పండే వరికి వచ్చే మద్దతు ధర గాని, ఉత్తరాంధ్రలో గోధుమకి వచ్చే మద్దతు ధర గాని చూసినట్లయితే వ్యత్యాసాలు ఉన్నాయని నేను ఖచ్చితంగా చెప్పగలను. అక్కడ ఉన్నటువంటి ఇతర రాష్ట్రాల మంత్రులు కేంద్రంపై ఒత్తిడి తీసుకువచ్చి, వారికి కావలసిన మద్దతు ధర సాధిస్తున్నారు, కానీ మన రాష్ట్రానికి కావలసిన మద్దతు ధర రావడం లేదు. కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం కూడా స్వామినాథన్ కమిటీ ఇచ్చిన నివేదిక మేరకు మద్దతు ధర ఇస్తామని ప్రకటించడం జరిగింది. ఆ మద్దతు ధరను అమలు పరచడానికి రైతాంగానికి మనము వెన్నుదన్నుగా ఉండాల్సిన ఆవశ్యకత కూడా ఉందని తెలియజేస్తున్నాను.

మరో విషయమేమిటంటే, రాయలసీమ ఒకనాటి రతనాల సీమ. అక్కడి పరిస్థితి చూస్తే అత్యంత దయనీయంగా ఉంది. త్రాగడానికి, సాగుచేసుకోవడానికి నీరు లేదు. బోరుబావులన్నీ కూడా ఎండిపోయిన దయనీయస్థితి రాయలసీమలోఉంది. పట్టిసీమ ప్రాజెక్టు ద్వారా జూన్, సెప్టెంబరు మాసాలలో వచ్చే గోదావరి వరద నీరు సముద్రంలో కలిసి వృథా అవ్వకుండా వాటిని వినియోగించుకోవడం ద్వారా సుమారు 70-75 టియంసిల నీటిని కృష్ణా నదిలో కలిపి శ్రీశైలం నుంచి గాలేరు-నగరి, హంద్రీ-నీవా ప్రాజెక్టుల ద్వారా ఆ ప్రాంత ప్రజలకు అందించాలనే ఆలోచనను మనస్ఫూర్తిగా నేను సమర్థిస్తున్నాను. ఇక్కడ ఉన్న 13 జిల్లాలలో రాయలసీమలోని 4 జిల్లాలు కూడా వేరే జిల్లాలు కావని చెబుతున్నాను. అక్కడ ఉన్న వారు కూడా మన

సోదరులే, వారు కూడా మనకు అత్యంత ప్రీతిపాత్రులన్న భావంతో మనం పనిచేయాలి. కానీ, తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాలలో ఉన్న ప్రజలకు కొన్ని అనుమానాలు ఉన్నాయని ఈ మధ్య పేపర్లో చూశాము. అది మా దృష్టికి కూడా వచ్చింది.

సా.6.20

ఇటువంటి పరిస్థితులలో ఆ రెండు జిల్లాలకు ఎక్కడా కూడా అన్యాయం జరగకుండా అంటే వరద జలాలను మాత్రమే నేను తీసుకొన్నాను తప్ప వారికి ఇబ్బంది కలగకుండా నేను చేస్తానని చెప్పి రాష్ట్రముఖ్యమంత్రిగారు ఖచ్చితంగా ఆయన నోటి నుంచే చెప్పారు. ఇటువంటి పరిస్థితులలో తూర్పు మరియు పశ్చిమ గోదావరి జిల్లాలకు అన్యాయం జరుగుతుందని నేను అనుకోవడం లేదు. ఖచ్చితంగా 70 నుంచి 75 టి.ఎమ్.సిల నీటిని అక్కడకు పంపించినట్లయితే ఆ ప్రాంతవాసులు మరీ ముఖ్యంగా రాయలసీమలో అనంతపురం, చిత్తూరు జిల్లాలతోపాటు కడప జిల్లా ప్రాంతవాసులందరు కూడా సుభిక్షంగా ఉండడానికి ఇది దోహదపడుతుంది. త్వరలోనే దానిని పూర్తి చేయడానికి చర్యలు తీసుకోవలసినదిగా కోరుతున్నాను. పోలవరం ప్రాజెక్టుకు సుమారుగా రూ. 16వేల కోట్లు ఖర్చవుతుందని ఎప్పుడో దానికి ప్రణాళికలు సిద్ధం చేశాము. దాని ద్వారా వచ్చేటువంటి 960 మెగా వాట్లు విద్యుత్తు కూడా ఈ రాష్ట్రానికి రాబోయే రోజులలో ఉపయోగపడుతుందని కూడా మనకు తెలుసు. అదే విధంగా సుమారుగా 7 లక్షల ఎకరాలకు నీటి వసతి కూడా కలుగుతుందని మనకు తెలిసినప్పుడు దానిని ప్రాధాన్యతా క్రమంలో ముందు ఉంచాలి. మరి పోలవరం ప్రాజెక్టు కూడా ఒకటి. దీనిని పునర్వ్యవస్థీకరణ చట్టంలో పొందుపరచడం జరిగింది. దీనిని త్వరితగతిన 3సంవత్సరాలలోపు పూర్తి చేయాలని నేను కేంద్రాన్ని కోరుతున్నాను. ఇక రాష్ట్రప్రభుత్వం చేపట్టినటువంటి అనేకమైనటువంటి సంక్షేమ కార్యక్రమాలు చూడండి. మొన్నటివరకు కూడా తలసరి నాలుగు కేజీలు మాత్రమే ఇచ్చినటువంటి తెల్లరేషన్ కార్డుదారులకు ఇంకో కేజి పెంచి 5 కేజీలు పెంచినటువంటి సంఘటన ఉన్నది. ఇదివరకు ఆరోగ్యశ్రీ అనేటువంటి పథకాన్ని కాస్త మార్పులు చేసి ఇది వరలో ఉన్నటువంటి లిమిట్‌ను లక్ష నుంచి రెండు లక్షల యాభై రూపాయలకు పెంచారు ఇది చాలా అభినందనీయమని తెలియజేస్తున్నాను. మరీ ముఖ్యంగా, ఎన్.టి.ఆర్. భరోసా అనేటువంటి పథకము. ఎవరైతే ఫించన్‌దార్లు ఉన్నారో, ఎవరైతే అనాథ వితంతువులు ఉన్నారో,వృద్ధులు, వికలాంగులు ఉన్నారో వారందరికి కూడా రాష్ట్రప్రభుత్వం ఖచ్చితంగా వాళ్లకు ఇతోధికమైన సేవలు చేయాలనే దృక్పథంతో ఎన్.టి.ఆర్. భరోస పథకం పేరున చేస్తుంది. ఇదివరలో 200 రూపాయలు ఇచ్చినటువంటి ఆ పెన్షన్ ఐయిదు రెట్లు పెంచడం ద్వారా ఈ రోజు 1000 రూపాయలయ్యిందని చెబుతున్నాను. వికలాంగులకు సంబంధించి రూ.500 నుంచి రూ.1500లకు పెంచింది కాబట్టి రాష్ట్రప్రభుత్వాన్ని నేను అభినందిస్తున్నాను. దీనికి సాలీనా రూ.5వేల కోట్ల రూపాయలు ఖర్చవుతుంది. ఈ రోజు దాదాపు 41 లక్షల మంది రాష్ట్రంలో పెన్షనర్లు ఉన్నారు. వారికి ఈ రూ. 5 వేల కోట్లతో ఈ భరోస ద్వారా వారికి లబ్ధి చేకూరుతుందని తెలియజేస్తూ, రాబోయే 5 సంవత్సరాలలో రూ. 25 వేల కోట్లు ఈ పెన్షన్ ద్వారా వృద్ధులకు, వితంతువులకు వికలాంగులకు కూడా రాష్ట్రప్రభుత్వం ఖర్చుపెడుతుందని చెప్పి ఈ సంధ్బంగా తెలియజేస్తున్నాను. అదే విధంగా పారిశ్రామిక రంగాన్ని అభివృద్ధి పరచడానికి విదేశాల నుంచి అనేకమంది ఇక్కడకు వచ్చి మన రాష్ట్రంలో పరిశ్రమల స్థాపనకు కూడా ఎంతో ఇష్టపడుతున్నారు. ఇక పోర్టు నిర్మాణం. నాలుగు కొత్త పోర్టుల నిర్మాణానికి కూడా ప్రణాళికలు సిద్ధం చేయడం జరిగింది. అదే విధంగా విజయవాడ, తిరుపతి, రాజమండ్రి నగరాలలో మూడు ఎయిర్ పోర్టులను అంతర్జాతీయ స్థాయిలో అభివృద్ధి చేయాలనే దృక్పథం కూడా చాలా అభినందనీయంగా ఉంది. ఇటువంటి పరిస్థితులలో ఒక పక్క వ్యవసాయ రంగం కానీ, అదే విధంగా విద్యుత్ విషయంలో కూడా రాష్ట్ర విభజన తరువాత ఆంధ్రప్రదేశ్‌కి వచ్చినటువంటి ఏకైక లబ్ధి ఏమిటంటే విద్యుత్. ఈ విద్యుత్తు అనేది కాస్త ఇబ్బందిలేకుండా ఉందని నేను తెలియజేస్తున్నాను. 24

గంటల నిరంతర విద్యుత్తు సరఫరాకు యావత్తు భారతదేశంలో మూడు రాష్ట్రాలను గుర్తించినటువంటి కేంద్రం ఇవ్వడానికి మన రాష్ట్రానికి కూడా స్థానం కల్పించినందుకు కేంద్రానికి నా అభినందనలు తెలియజేస్తున్నాను. అదే విధంగా 2015-16కి సంబంధించి విద్యుత్ ఒప్పందాలు కూడా ముందు చూపుతో ప్రణాళికలు సిద్ధం చేసి విద్యుత్ కొరత లేకుండా అటు గృహాలు కానీ, వాణిజ్య వ్యాపార సంబంధించినటువంటి విద్యుత్‌కి సంబంధించి ఏవిధమైనటువంటి ఇబ్బందులు లేకుండా రాబోయే రోజులలో పారిశ్రామిక అభివృద్ధికి, పారిశ్రామిక హబ్ తయారు చేయడానికి ఈ రాష్ట్రంలో ఈ రాష్ట్రముఖ్యమంత్రి కానీ ఈ రాష్ట్ర ప్రభుత్వ మంత్రులందరూ కూడా united గా చేస్తున్న ఈ ప్రక్రియ ఎంతైన అభినందనీయమనీ ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను.

ఐ.టి. విషయంలో చూసినట్లయితే యావత్ భారతదేశంలో సమాచార సాంకేతిక రంగాలకు సంబంధించి కనీసము 5 శాతం మన వాటా ఉండాలనేటువంటి ఆలోచనలతో ఇప్పటికే 3 లక్షలు మంది ఐ.టి రంగంలో ఉపాధిని సంపాదిస్తున్నటువంటి తరుణంలో రాబోయే రోజులలో ఐ.టి.ఐ.ఆర్ కి సంబంధించి 5 లక్షల మందికి ఐ.టి రంగంలో ఉద్యోగావకాశాలు కల్పించాలనీ రాష్ట్రప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. మరి ఇటువంటి పరిస్థితులలో కేంద్రం రాష్ట్ర పునర్వ్యవస్థీకరణ చట్టంలో పెట్టినటువంటి అన్నింటినీ కూడా వీలైనంత త్వరలో ఏర్పాటు చేసినప్పుడే అది మనకు ఉపయోగపడే రీతీలో ఉంటుంది తప్ప ఏదో తక్కువ మొత్తాలలో ఇవ్వడం ద్వారా రాష్ట్ర ప్రభుత్వం మనుగడ సాధించలేదని మనందరికీ తెలుసు. రాజకీయాలు ఎన్నికలు వచ్చినప్పుడు మనము చూసుకోవచ్చును కానీ, ఇటువంటి క్లిష్టపరిస్థితులలో కాదు. ఏ పరిస్థితులలో ఈ రాష్ట్రం విభజన చెందింది? ఏ పరిస్థితులలో మనకు అన్యాయం జరిగింది? ఎంతో అశాస్త్రీయంగా, హడావిడిగా విభజించబడినటువంటి ఈ రాష్ట్రం రాబోయే రోజులలో ప్రగతి పథం వైపు వెళ్లాలంటే దానికి మనము చెప్పుకున్నటువంటి వ్యవసాయ రంగం, పారిశ్రామిక రంగం, సమాచార సాంకేతిక రంగం అభివృద్ధి చెందాలి. ఈ రంగాలన్నింటికి మౌలిక వసతులు కల్పన విషయంలో మనకు 975కి.మీ పొడవున ఉన్నటువంటి సముద్రతీరం కూడా మనకు చాలా ఉపయోగపడుతుందని నేను భావిస్తున్నాను. రాబోయేటువంటి రోజులలో ఈ విశాలమైనటువంటి తీర ప్రాంతం ఉన్నటువంటి మన రాష్ట్రానికి యావత్ ప్రపంచంలోనే పోర్ట్స్ అన్నీ కూడా కేంద్రీకృతం చేసుకోవడానికి ఇది ఒక హబ్‌గా ఉపయోగపడుతుంది. దీనికి సంబంధించి ఇప్పటికే రాష్ట్రప్రభుత్వం తీసుకున్నటువంటి చర్యలన్నింటినీ కూడా రాజధాని నిర్మాణంలో దేశంలో ఎక్కడాలేనటువంటి రాజధానిని నిర్మించాలనే ఉద్దేశంతో, సాంకేతిక పరిజ్ఞానాన్ని ఎవరు, ఎక్కడ ఇచ్చినప్పటికి కూడా దానిని తీసుకోవాలనే ఉద్దేశంతో ఈ రోజు రాష్ట్ర ప్రభుత్వం ఉంది. అది జపాన్ కావచ్చు, అమెరికా కావచ్చు, ఆస్ట్రేలియా కావచ్చు. మరీ ముఖ్యంగా చూసినట్లయితే వ్యవసాయ ఉత్పత్తులు 2014-15 సంవత్సరానికి సంబంధించి ఒక కోటి పదకొండు లక్షలు మెట్రిక్ టన్నులు సాధించాలనే లక్ష్యం పెట్టుకున్నారు. కానీ, మనకు వర్షపాతం దాదాపు 36.34 శాతం తక్కువగా ఉండడం వలన సుమారుగా 4.7 శాతం మనకు ఆహారధాన్యాల ఉత్పత్తి తగ్గగలదని గణాంకాలు తెలియజేస్తున్నాయి. ఇటువంటి పరిస్థితులలో ఒక పక్క వ్యవసాయ రంగం, దాని అనుబంధ రంగాలైనటువంటి మిగిలిన వాటిని చూసినట్లయితే ఈ రాష్ట్రంలో పౌల్ట్రీ పరిశ్రమ చాలా బాగా అభివృద్ధి చెందింది. దేశంలో ఉత్పత్తి అయ్యేటువంటి ఐదు గుడ్లలో ఒక గుడ్డు ఈ రాష్ట్రం నుంచి ఉత్పత్తి అవుతుందని మనందరికి తెలుసు. అదే విధంగా మత్స్య పరిశ్రమ రాష్ట్ర జి.డి.పిలో 70.5 శాతం పెరుగుదలకు దోహదపడుతుంది. ఈ రోజు మత్స్య పరిశ్రమలో చేపలు, రొయ్యల పెంపకం విషయంలో భారతదేశంలో ఎక్కడాలేనటువంటి విధంగా మనం ఉత్పత్తి సాధించాము. రాబోయేటివంటి రోజులలో ప్రపంచ స్థాయిలోనే మనదేశం మరీ ముఖ్యంగా మన రాష్ట్రం ఈ ఉత్పత్తికి ఒక హబ్‌గా కూడా తయారవుతుందని ఆశాజనకంగా చూస్తున్నాము. మత్స్య పరిశ్రమను మరింతగా అభివృద్ధి చేయడానికి రాష్ట్రప్రభుత్వం చర్యలు తీసుకోవాలి. వారికి కావలసినటువంటి అన్ని వనరులు, మౌలిక వసతులు కల్పించాలి. వారికి గిట్టుబాటు ధరను

కల్పించాలి. ఇటువంటి క్లిష్ట పరిస్థితులలో రాష్ట్రప్రభుత్వం ముందుకు వెళ్లడానికి ప్రజల నుంచి కూడా ఇతోధికమైనటువంటి సహకారం కావాలి. ఈ రోజు రాష్ట్రప్రభుత్వం ప్రగతిపథంలోవెళితే రాబోయేతరం వాళ్లందరూ కూడా మనల్ని హర్షిస్తారు. ఇటువంటి క్లిష్ట పరిస్థితులలో మనం రాష్ట్ర ప్రభుత్వం మీద చేసేటువంటి అనేకమైన allegations చేస్తే ప్రజలు హర్షించరని నేను తెలియజేస్తున్నాను. చివరగా నేను చెప్పేది ఏమిటంటే.... రాష్ట్రంలో ఉన్నటువంటి ప్రస్తుత పరిస్థితిని అధిగమించి ముందుకు వెళ్లడానికి కేంద్రం నుంచి రావలసినటువంటి వనరులు కూడా రావాలి. దానికి సంబంధించి అందరూకూడా సహకరించాలి. కేంద్రం కూడా ఈ రాష్ట్ర పరిస్థితిని ఆకళింపు చేసుకోవాలి. రాష్ట్రాన్ని ప్రగతిపథం వైపు ముందుకు తీసుకుపోవాలి. మన పక్క రాష్ట్రాలైనటువంటి కర్ణాటక, తమిళనాడు, మహరాష్ట్ర ఇవన్నీ కూడా లెవెల్ ప్లేయింగ్ చేయడం వలన వారితో సమానంగా మనము అభివృద్ధిలో ముందుకు వెళ్లాలంటే ఖచ్చితంగా కేంద్రం సహాయం లేనిదే సాధ్యం కాదు. ఇది అనిర్వచనీయం అని ఈ సందర్భంగా తెలియజేస్తూ వీటన్నింటిని ముందుకు తీసుకువెళ్లాలంటే మనందరి సహకారం ప్రభుత్వానికి అవసరమని తెలియజేస్తూ, నాకు ఈ అవకాశం ఇచ్చినందుకు మీకు నా ప్రత్యేకమైనటువంటి ధన్యవాదాలు తెలియజేస్తూ, సెలవుతీసుకుంటున్నాను.

సా. 6.30

శ్రీ జూపూడి ప్రభాకర రావు : అధ్యక్షా, 2015-16 బడ్జెట్ సమావేశం సందర్భంగా ఉభయ సభలను ఉద్దేశించి ప్రసంగించిన గవర్నరుగారి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే క్రమంలో నాకు మాట్లాడడానికి అవకాశం కల్పించినందుకు ముందుగా మీకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. 2014లో ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర శాసన మండలిలో ఆనాడు గవర్నరుగారు చేసినటువంటి ప్రసంగాన్ని ఈ సందర్భంగా నేను గుర్తు చేస్తున్నాను. ఆ ప్రసంగంలో మునుపటి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని అశాస్త్రీయంగా, హడావిడిగా విభజించినందువల్ల, ఏర్పడిన కొన్ని కీలక అంశాలు, ఆ తదుపరి ప్రజలు ఎదుర్కొన్న కష్టాలను విపులంగా తెలియజేశారు. ఆదాయ సముపార్జన, ఉపాధి అవకాశాలు, ఆరోగ్యం, విద్య, ఆర్ అండ్ డి, శిక్షణా సదుపాయాలు, సామాజిక మౌలిక సదుపాయాలకు సంబంధించి ఇవన్నీ కూడా గవర్నరుగారి ప్రసంగంలోని 1వ పేజీలో ఆనాటి చేదు నిజాలను గవర్నరుగారు చెప్పారు.

అదేవిధంగా, గవర్నరుగారి ప్రసంగంలోని తెలుగు వర్షన్‌లో 41వ పేజీలో చూసినట్లయితే – మొత్తం మీద విభజన అనంతరం గత కొన్ని నెలలు రాష్ట్రానికి, దేశానికి చారిత్రాత్మక కాలమైనదని అన్నారు. ఇక్కడ చారిత్రక కాలం అంటే a critical junction. ఆశాజనకంగా ఉన్న ఆర్థిక వృద్ధి, అనేక అభివృద్ధి కార్యక్రమాలు, అమలు సంక్షేమ కార్యక్రమాలు ఇందుకు సాక్షిగా ఉన్నాయి. ఈ పోటీ కాలంలో అందరూ కలిసి నిర్విరా మంగా పనిచేసి, ఉత్తమ, సానుకూల ఫలితాలు తీసుకురావలసిన సమష్టి బాధ్యత మనందరి పైన ఉన్నదని, ప్రభుత్వం తరపున గవర్నరుగారు మాట్లాడిన ప్రసంగంలో ఉంది.

అధ్యక్షా, 42వ పేజీలో సుస్థిర ప్రాతిపాదికపై ఫలితాలను సాధించేందుకు రాష్ట్రం తరపున అపరిమిత ప్రయత్నాలు చేయడమే కాకుండా, కేంద్రప్రభుత్వం నుండి పూర్తి సహాయ సహకారాలు అవసరమవుతాయి అనే సందర్భాన్ని ఇక్కడ ఉటంకిస్తూ, ఇప్పటివరకూ తీసుకున్న చిన్నపాటి చర్యలన్నింటికీ, అదనంగా కేంద్ర ప్రభుత్వం పెద్ద ఎత్తున రాష్ట్రాన్ని కాపాడేందుకు ముందుకు వచ్చి మన అభివృద్ధి విజన్‌లో విజయం సాధించేందుకు సహాయపడుతుందని మేము ఆశిస్తున్నామని అన్నారు. ప్రస్తుత శాసనసభ సమావేశాలలో ఈ అంశాలపై ప్రయోజనాత్మక చర్చ జరపాలని అన్ని రాజకీయ పార్టీలను కోరుతున్నట్లుగా ఆయన తన ప్రసంగ పాఠంలో చెప్పారు. మనందరికీ తెలిసినది ఏమిటంటే, రాష్ట్ర విభజనానంతరం వచ్చినటువంటి నూతన ప్రభుత్వంలో దాదాపు ఈ దేశం మీద, ఈ రాష్ట్రం మీద అత్యధిక ప్రభావం చూపగలిగినటువంటి ఒకే

ఒక నాయకుడు ఈ రాష్ట్రంలో ఉన్నారని భావించి, ఆయనని మాత్రమే గెలిపించాలని ప్రజలు ఇచ్చిన తీర్పే ఈనాటి గవర్నరుగారి ప్రసంగ పాఠం అని తెలియజేస్తున్నాను.

భారీ ఆర్థిక లోటుతో, అశాస్త్రీయంగా, రాజధాని లేకుండా, భాగస్వాముల ప్రమేయం లేకుండా, వివిధ రకాల లోటులతో అత్యంత క్లిష్టపరిస్థితులలో నా ప్రభుత్వం అధికారం చేపట్టడం జరిగిందని గవర్నరు గారు తమ ప్రసంగంలో చెప్పారు. ఇన్ని క్లిష్టపరిస్థితులు ఉన్నప్పటికీ, వీటన్నింటిని అధిగమించేందుకు, అభి వృద్ధి అజెండాను ముందుకు తీసుకువచ్చి, నిరంతరం ఆ దిశగా ఈ ప్రభుత్వం ప్రయత్నం చేస్తూనే ఉంది. ప్రభుత్వ విధానాలు, కార్యక్రమాల సాధికారత, సమాజంలోని నిరుపేద, బడుగు వర్గాలని వాళ్ళ అభివృద్ధి కోసం, ఒక ప్రాధాన్యతా క్రమాన్ని తీసుకువచ్చింది.

గవర్నరు గారు తమ ప్రసంగం ద్వారా ఒక విజనరీ డాక్యుమెంటుని చెపుతూ వచ్చారు. 2050 డాక్యుమెంటును రూపొందించడాన్ని ప్రారంభించిందని, 2022 నాటికి భారతదేశంలో అత్యంత పనితీరు ప్రదర్శించే రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఉండాలని కోరారు. అలాగే, 2029 నాటికి దేశంలో ఉత్తమ రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఉండాలనే ఒక అత్యుత్తమమైన విజన్ ఉండాలనే విజన్ గవర్నరుగారి ప్రసంగంలో కనిపి స్తోంది. ఆంధ్రప్రదేశ్‌ని ఒక ఆరోగ్యకరమైన, ఆహ్లాదకరమైన, పరిశుభ్రమైన, పేదరిక నిర్మూలన దిశగా ఈ రాష్ట్రాన్ని తీసుకువెళ్ళే ఒక అద్భుతమైన కార్యక్రమం కనిపిస్తోంది. ఇది just like that గా వచ్చేది కాదు. ఈ ప్రభుత్వం చెపుతున్నది ఏమిటంటే, గవర్నరు గారి ప్రసంగంలోని ఆంగ్ల వర్షన్‌లో 17వ పేజీని చూసినట్ల యితే, my Government remains pro-poor and will continue to up hold its promises for their betterment.

అధ్యక్షా, ఇది పేద ప్రజలకు అంకితమైన ప్రభుత్వంగా గవర్నరుగారి ప్రసంగంలో కనిపిస్తోంది. అంతే కాదు, ఐక్యరాజ్యసమితి ప్రపంచ అభివృద్ధి కోసం ఏర్పరుచుకున్న అభివృద్ధి లక్ష్యాలు ఏ విధంగా ఉన్నాయో, వాటిని యుఎన్ఓ సాక్షిగా తీసుకుని, 20 non-negotiable developmental commitments ఈ ప్రభుత్వం చెపుతోంది. నిజంగా ఒక కమిట్‌మెంట్‌తో శ్రమించే ముఖ్యమంత్రిగారి నాయకత్వంలో ఈ ప్రభుత్వం అనేక అంశాలను తీసుకుని ముందుకు వెడుతున్నటువంటి కార్యక్రమంలో సభ్యులు, పీపుల్స్ రెప్రజెంటేటివ్స్ కానీ, లేకపోతే, నాన్ రెడిసెన్స్, ఎన్.జి.ఓలు, కార్పోరేటర్లు, సీనియర్ పదవీ విరమణ చేసిన వ్యక్తులు ఆయా గ్రామాలలో వారికి సంబంధించినటువంటి అనేక అభివృద్ధి కార్యక్రమాలను పీపుల్స్ అప్రోచ్‌తో, ప్రజల భాగస్వామ్యంతో చేయమని ముఖ్యమంత్రిగారి నాయకత్వంలో తగిన చర్యలు చేపట్టాలని గవర్నరుగారు తమ ప్రసంగంలో ప్రస్తావించారు. ఈ ఉపన్యాసంతో రాష్ట్రం మరింత అభివృద్ధి దిశగా ముందుకు వెళ్ళాలని తమ ద్వారా కోరుతున్నాను. రాష్ట్రంలో ఉన్న నాయకులు ఎవరినీ పరిగణనలోకి తీసుకోకుండా, ఎవరితో ప్రమేయం లేకుండా ఈ రాష్ట్రాన్ని విభజించినప్పుడు కూడా గ్రోత్ రేటు తక్కువగా ఉన్నా మన ముఖ్య మంత్రిగారు తమ ప్రభుత్వాన్ని ఏ విధంగా నడిపిస్తున్నారనేది గవర్నరుగారి ప్రసంగంలో సుస్పష్టంగా చెప్పారు.

అదేవిధంగా ఈ రాష్ట్రాన్ని చూసినప్పుడు 7 విజన్స్ ఒక ప్రణాళిక, ఒక విజన్ లేకుండా just like that we cannot run the Government in the air ప్రభుత్వం నిర్మించింది. ఈ 7 విజన్స్‌ను నేను ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు. అలాగే ప్రభుత్వం ప్రతిపాదించిన 5 ప్రత్యేక విధానాలు కూడా ఇక్కడ కనిపిస్తున్నాయి. అందులో ఒకటి, పేదరికం పై గెలుపు. It is something like a war declaring on the poverty. ఈ రాష్ట్రంలో పేదరికం పాతుకుపోయింది. ముఖ్యమంత్రిగారు తను శ్రమించి, ఈ రాష్ట్రం అభివృద్ధి కోసం చేస్తున్న కృషిని గవర్నరుగారి ప్రసంగంలో కనిపిస్తోంది. అదేవిధంగా పొలం పిలుస్తోంది. Agrarian Society భారత ప్రజలలో భాగంగా ఉన్న రైతులు ఆంధ్రప్రదేశ్‌లో భూములపై జీవిస్తున్న విధానంలో ఇక్కడ 'పొలం పిలుస్తోంది ' అనే అంకిత భావాన్ని తెలియజేస్తోంది. అలాగే చదువులేకపోతే ఏం చేయలేము కాబట్టి, 'బడి పిలుస్తోంది '

అనే కార్యక్రమంలో పిల్లలు అందరినీ బడికి పంపే పద్ధతి, విద్యావిధానాన్ని మరల తీసుకువచ్చే పద్ధతి కూడా కనిపిస్తోంది. అలాగే 'నీరు, చెట్టు, స్వచ్ఛ ఆంధ్రప్రదేశ్' కోసం చేస్తున్న విధానం కూడా ఒక అద్భుత మైన ప్రసంగంగా ఇక్కడ కనిపిస్తోంది. 2019 నాటికి ఒక 'స్వచ్ఛ ఆంధ్రప్రదేశ్ 'ని తీసుకురావాలనే ఒక విజ న్‌ని ఈ గవర్నరుగారి ప్రసంగంలో చెప్పడం చాలా సంతోషం.

వాటర్ మేనేజ్‌మెంట్‌కు సంబంధించి చాలా రాజకీయ పార్టీలు కూడా మాట్లాడుతున్నాయి. మనం కొన్ని బేసిక్స్‌ను నీటికి సంబంధించి నేర్చుకోవాలి. ముఖ్యమంత్రిగారి ద్వారా నాకు అప్పుడప్పుడు ఆయ నతో మాట్లాడడానికి చిన్న చిన్న అవకాశాలు కలిగినప్పుడు, ఆయన ఫింగర్ టిప్స్ మీద నదులు, టిఎంసిల నీరు ఎక్కడ వృథా అవుతోంది, ఆ నీటని ఎలా మళ్ళించాలి, ఒక్క నీటి చుక్క అయినా చాలా ముఖ్యమైనదనే అభిప్రాయాన్ని చెపుతూ వచ్చేవారు. దీనిని కొంతమంది అవహేళనగా, అవగాహన లేకుండా మాట్లాడుతూ ఉన్నట్లుగా నాకు కనిపిస్తోంది. వాటర్ మేనేజ్‌మెంట్ కొరకు తీసుకున్న చర్యల గురించి గవర్నరుగారి ప్రసంగంలో అద్భుతంగా చెప్పారు. అలాగే నదుల అనుసంధానం చేయాలని farmers empowerment అనే ఒక ఆర్గనైజేషన్‌ని తీసుకోవడం జరిగింది. వీటన్నింటిని చూసినప్పుడు, రైతులు ఈ రోజు వారు నిరుపేద లుగా ఉండడానికి వీలులేదని, రైతులు అనాథలు కాదని, రైతులను ఆదుకోవడానికి ఈ ప్రభుత్వం ఉందని చెప్పే విధానం చాలా బావుంది.

వీటితోపాటు పేదల పక్షాన తోడుగా ఉన్న ఎస్సీ, ఎస్టీ, మైనారిటీల కోసం ఈ ప్రభుత్వం తీసుకున్న అద్భుతమైన సంక్షేమ కార్యక్రమాలు, అంకిత భావంతో చేస్తుంది. గతంలో కంటితుడుపు చర్యగా కాకుండా, ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలన్నింటిని కూడా మనస్ఫూర్తిగా స్వాగతిస్తూ, దీనిని మనం ముందుకు తీసుకువెళ్ళాలని కోరుతున్నాను.

సా.6.40

వీటితోబాటు, అవినీతికి వ్యతిరేకమైన పోరాటం ఈ రాష్ట్రంలో ప్రారంభమయ్యిందనేది కనపడుతోంది. 2025 నాటికి రాష్ట్రంలో ప్రతి కుటుంబానికి నివసించడానికి ఇళ్ళుండాలి. ఇవి లేకపోతే ఈ రాష్ట్రాన్ని అభివృద్ధి చెందిన రాష్ట్రమని చెప్పడానికి ఏ మాత్రం వీల్లేదని అంకితభావంతో చేస్తున్నటువంటి విధానం గానీ, అదేవిధంగా 24x7 కరెంటు సరఫరాకై తీసుకున్నటువంటి విధానం గానీ, ఓడరేవులు, ఇండస్ట్రీలు, ఇండస్ట్రియల్ హబ్బులు, టూరిజం వంటివి గానీ, వీటితోబాటు ప్రపంచంలోనే అద్భుతమైనటువంటి, ఉన్నతమైనటువంటి రాజధానిని నిర్మించాలని గౌరవ ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు తన ఆశలపల్లకిలో నిజంగా ప్రపంచంలోనే అత్యుత్తమమైన రాజధాని ఈ రాష్ట్రంలో ఏర్పాటు చేయాలని భావిస్తున్నారు. రాష్ట్రం విడిపోయినప్పుడు, మీరు ఎటుపోతారో మాకు తెలియదు, మీకు దిక్కున్నచోట చెప్పుకోండి అని చేసిన విభజన కార్యక్రమాన్ని దృష్టిలో ఉంచుకుని, ఇదిగో మీరు ఎంత క్రైసిస్ క్రియేట్ చేసినా, we can rise from the dust అన్నట్లుగా ముఖ్యమంత్రి గారు చేసిన విధానం ఏదైతే ఉందో అది సర్వత్రా హర్షించదగినది. మాకు క్రైసిస్‌ని డీల్ చేయడం అద్భుతంగా తెలుసునని హుద్ హుద్ తుఫాన్‌ని ముఖ్యమంత్రి గారు డీల్ చేసిన విధానంలోనే కనపడుతోంది. ఇలాంటి ముఖ్యమంత్రి గారి నాయకత్వంలో పనిచేస్తున్న ప్రభుత్వం తాలూకు విజనరీ డాక్యుమెంట్‌ని, గవర్నరు గారు చదివిన నేపథ్యాన్ని పురస్కరించుకుని, గవర్నరు ప్రసంగంపై మాట్లాడే అవకాశాన్ని నాకు కల్పించినందుకు ధన్యవాదాలు తెలియజేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

MR.CHAIRMAN: Now, reply by the Hon'ble Chief Minister.

శ్రీ నారా చంద్రబాబు నాయుడుః అధ్యక్షా, దాదాపు 9 మంది సభ్యులు మాట్లాడారు. శ్రీమతి నన్నపనేని రాజకుమారి గారు మొదలుకుని శ్రీమతి పి.శమంతకమణి గారు, శ్రీ సి.రామచంద్రయ్య గారు,

శ్రీ పి.జె.చంద్రశేఖర్ రావు గారు, శ్రీ ఆదిరెడ్డి అప్పారావు గారు, డా.ఎం.గేయానంద్ గారు, శ్రీ కంతేటి సత్యనారాయణ రాజు గారు, శ్రీ రుద్రరాజు పద్మరాజు గారు, శ్రీ జూపూడి ప్రభాకర్ రావు గార్లు మాట్లాడారు. ముందుగా వారందరికీ ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. ఈ రోజు గవర్నర్స్ అడ్రస్‌లో ఏముంటుందనేది సీనియర్ సభ్యులందరికీ తెలిసిన విషయమే. బడ్జెట్ ప్రసంగం ద్వారా ప్రభుత్వ పాలసీ ఏమిటీ, రాబోయే రోజుల్లో ప్రభుత్వం ఏం చేయబోతోంది అన్న విషయాలతోబాటు, ప్రభుత్వ పాలసీ మ్యాటర్‌ని గవర్నర్ గారు మనముందు పెట్టే అవకాశముంటుంది.

అయితే అధ్యక్షా, ఈ రోజున మనం హిస్టారికల్ క్రాస్‌రోడ్స్‌లో ఉన్నాము. ఒక్కమాటలో చెప్పాలంటే, విభజన తరువాత రెండో గవర్నర్స్ అడ్రస్ ఇది. మొదటి గవర్నర్స్ అడ్రస్ ఒక నెలలోపలే ఇచ్చాము. అప్పటికి పూర్తిగా రాష్ట్ర ఆర్థిక పరిస్థితులను అవగాహన చేసుకుని, దాన్నుంచి బడ్జెట్ ప్రసంగాన్ని ఏవిధంగా ఇవ్వాలనేది కూడా సాధ్యం కాదు. అయినా, ఆ రోజున కొంతవరకు దాన్ని ప్రిపేర్ చేయగలిగారు. ఈ రోజున రెండోసారి బడ్జెట్ ప్రసంగం ఇచ్చినప్పుడు, ఈ 9 నెలల్లో అనేక మార్పులు, చేర్పులు చేసి, మున్ముందు ఏం చేయబోతున్నామనేది కూడా అవగాహన చేసుకుని, దానికొక ఫోకస్డ్ అప్రోచ్ ఇవ్వడం జరిగింది.

అదేమాదిరిగా మీరొకసారి చూస్తే, నిన్న తెలంగాణా అసెంబ్లీలో మాటాడినప్పుడు, ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి గారు ఒక మాటన్నారు. మాది రిచ్‌స్టేట్ అని అన్నారు. అంటే, నేను కూడా చాలా సార్లు చెప్పిందేమంటే – 14 వ ఆర్థిక సంఘం గణాంకాలు చూసినా, ఈ 9 నెలల ఆదాయాన్ని చూసినా, 58.36 పర్సంట్ జనాభా ఉండే ఆంధ్రప్రదేశ్‌కు 48 శాతం ట్యాక్స్ రెవిన్యూస్ వచ్చాయి. అదే 41.64 శాతం జనాభా ఉండే తెలంగాణాకు 58 శాతం ఆదాయం వచ్చింది. అంటే అక్కడికీ, ఇక్కడికీ దాదాపు జనాభాలో 16, 17 శాతం తేడా ఉంటే, ఆదాయంలో మాత్రం 11 శాతం తేడా ఉంది. అలాంటి సందర్భంలో మనం భయపడో, లేకపోతే ఏమీ చేయలేమేమోనన్న పరిస్థితికి వస్తే కరెక్టు కాదు. దీన్ని ధైర్యంగా ఎదుర్కొని, మనకు ఎలాంటి అవకాశాలున్నాయనేది చూసుకుని ముందుకు పోవాల్సిన అవసరముంది. గవర్నమెంట్ ఆఫ్ ఇండియా వారి సహకారం కూడా తీసుకుని ముందుకుపోవాల్సిన అవసరముంది. అయితే, ఇలాంటి ఇబ్బందులున్నప్పుడు, అసెర్టివ్‌గా, ఫోకస్డ్‌గా, డిట్రమెంట్‌గా ఏం చేయబోతున్నామనే విషయంలో మనకే స్పష్టత లేకపోతే, ఈ కన్‌ఫ్యూజన్‌లో ఇంకా ఎక్కువ కన్‌ఫ్యూజన్ వస్తుంది. అందుకనే, ఈ ప్రభుత్వం కొన్ని నెలల్లోనే ఒక విజన్ తయారు చేసుకుంది. ఆ విజన్‌లో కూడా రాబోయే 2022 నాటికి ఇక్కడ ఉంటాము, 2029 నాటికి ఇక్కడుంటాము, 2050కి ఇక్కడుంటామని అంచనాలు వేసుకున్నాము. అంటే, 2022 అని ఎందుకు అన్నామంటే, అప్పటికి స్వాతంత్ర్యం వచ్చి సరిగ్గా 75 సంవత్సరాలు పూర్తవుతుంది. 2022 నాటికి ఆంధ్రప్రదేశ్ భారత దేశంలోని టాప్ 3 రాష్ట్రాల్లో ఒకటిగా ఉండాలి. అదేమాదిరిగా, 2029 నాటికి భారతదేశంలో ఆంధ్రప్రదేశ్ మొదటి స్థానంలో ఉండాలి. అదేమాదిరిగా, 2050 నాటికి ఆంధ్రప్రదేశ్‌ని ప్రపంచంలోనే ఒక ప్రిఫర్డ్ డెస్టినేషన్‌గా తయారు చేయాలనే ఆలోచనతో మనం ముందుకు పోతున్నాము. ఇది మనకేమీ అసాధ్యం కాదు, తప్పకుండా సాధ్యం.

ఇవన్నీ నేను ఎందుకు చెబుతున్నానంటే.. ఆ రోజున నేను విజన్–2020 డాక్యుమెంట్‌ని తయారు చేశాను. మెకంజీని పెట్టి తయారు చేశాము. ఆ రిపోర్టు బేస్ చేసుకుని హైదరాబాదులో ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ గానీ, అనేక అభివృద్ధి కార్యక్రమాలు గానీ చేపట్టి డెవలప్ చేశాము. 9 సంవత్సరాలు నేను ముఖ్యమంత్రిగా ఉన్నాను. ఎగ్జాక్ట్‌గా 16, 17 సంవత్సరాల్లో హైదరాబాదులో మీరు ఏది చూసినా, భారతదేశంలో మరెక్కడా లేదు. ప్రపంచంలోనే లార్జెస్ట్ ఔటర్ రింగ్ రోడ్డు 165 కిలోమీటర్ల మేర సిక్స్ లైన్స్ రోడ్డు ఆ రోజు కన్సీవ్ చేశాము. అదేమాదిరిగా మీరు చూస్తే, ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్టు గానీ, సైబరాబాదు నగరం గానీ, ఐఎస్‌బి లాంటివి అనేకం ఏర్పాటు చేశాము. వీటిలో ఒక ఎకో సిస్టం క్రియేట్ అయ్యి, ఈ రోజు మీరు చూస్తే, హైదరాబాదు భారతదేశంలో నెంబర్ వన్ సిటీ. నేను ఈ రోజున చెప్పడం కాదు. ఆనాటి ప్రధానమంత్రి శ్రీ

పి.వి.నర్సింహారావు గారు, 2005లో అమెరికాకు పోతే ఆయన చెప్పాడు. మీ దేశంలోనే కాదు, మా దేశంలోనూ మంచి నగరాలున్నాయి. హైదరాబాదు నగరముందని 2005లోనే చెప్పారంటే, అదొక ఉదాహరణ.

అందువల్ల, ఈ రోజు తెలంగాణాకు రెవిన్యూ సర్ప్లస్ వచ్చిందంటే, because of Hyderabad City. ఆ ఉద్దేశంతోనే చెబుతున్నాను. ఇది అసాధ్యమేమీ కాదు, సాధ్యం. అందుకే, ఒక విజన్ తయారు చేసుకుని, ఫోకస్ అప్రోచ్‌తో ముందుకు పోతున్నాము. ఇంకోపక్క చూస్తే, షార్ట్ టర్మ్ ప్రణాళికలు వేసుకున్నాము. 2020కి, 2029 కి మొత్తం చేస్తాను, అంతవరకు ఏమీ చేయను అని చెబితే, ప్రజల్లో కూడా ఓర్చుకునే శక్తి ఉండదు. కాబట్టి, షార్ట్‌టర్మ్, మీడియం టర్మ్, లాంగ్ టర్మ్ గోల్స్ పెట్టుకుని, దీన్ని ఏవిధంగా ముందుకు తీసుకువెళ్లాలనే విషయంలో అన్ని చర్యలు తీసుకున్నాము.

అదేవిధంగా ఈ రోజు అనుభవంతో మనం ఆలోచించాల్సిందేమంటే – అభివృద్ధి ఎంత ముఖ్యమో, సంక్షేమం కూడా అంతే ముఖ్యం. ఒకపక్క అభివృద్ధి జరగాలి, రెండోవైపు సంక్షేమం కూడా జరగాలి. సంక్షేమం చూసిన తరువాత, ఇన్‌క్లూజివ్ గ్రోత్ రేట్ కూడా చాలా అవసరం. ఆర్థిక అసమానతలు తగ్గించాల్సిన అవసరముంది. అందుకే, విజన్ డాక్యుమెంట్‌లో నేను చెప్పిందేమంటే, 2022 నాటికి మొదటి మూడు రాష్ట్రాల్లో నెంబర్ వన్ స్టేట్‌గా ఆంధ్రప్రదేశ్ ఉండాలి. 2029 నాటికి ఆర్థిక అసమానతలు తగ్గించేలా, హ్యాపీనెస్ ఇండెక్స్ తీసుకొచ్చాము. దానికోసం మనం ముందుకుపోతున్నాము. అయితే, ప్రస్తుత పరిస్థితుల్లో ఒకసారి మనం ఎనలైజ్ చేసుకోవాలి. ఈ రోజు మనం చాలా వెనుకబడి ఉన్నాము. 7 మిషన్లు ఏర్పాటు చేస్తున్నాము. ప్రైమరీ సెక్టార్ మిషన్‌ని మొన్ననే అనంతపురంలో అబ్దుల్ కలాం గారి చేతుల మీదుగా ఇనాగురేట్ చేశాము. సోషల్ సెక్టార్ మిషన్‌ని కర్నూలులో ఏర్పాటు చేస్తున్నాము. ఎల్లుండి ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ మిషన్‌ని విశాఖపట్నంలో ఏర్పాటు చేస్తున్నాము. మొదటి వారంలో ఇండస్ట్రీస్ మిషన్‌ని మనం ఇనాగురేట్ చేసుకోబోతున్నాము. అయితే, ఇక్కడ గుర్తుపెట్టుకోవాల్సిందేమంటే – నేను ట్యాక్సెస్ విషయం చెప్పాను. ఈ రోజుండే పరిస్థితిని ఒక్కసారి మీరు గమనిస్తే, 14వ ఆర్థిక సంఘం వారిచ్చిన నివేదికలో ఆర్థికంగా ఏ రాష్ట్రం ఎక్కడుందో చాలా స్పష్టంగా చెప్పారు. అందులో మూడే మూడు రాష్ట్రాలు ఆర్థికంగా before devolution సర్ప్లస్ రెవిన్యూ ఉండే రాష్ట్రాలుగా గుజరాత్, రాజస్థాన్, తెలంగాణాలని చూపించారు. అదేమాదిరిగా after devolution చూస్తే, మిగిలిన రాష్ట్రాల్లో రెవిన్యూ సర్ప్లస్ వస్తోంది గానీ, ఆంధ్రప్రదేశ్‌లో మాత్రం రెవిన్యూ సర్ప్లస్ రావడం లేదు. అదేవిధంగా 5 సంవత్సరాల తరువాత కూడా రెవిన్యూ డెఫిసిట్ ఉంటోంది. ఈ రోజు మనం చూసినప్పుడు, అటు తెలంగాణాలోని హైదరాబాదుతో గానీ, కర్నాటకలోని బెంగుళూరుతో గానీ, తమిళనాడులోని చెన్నై వంటి మెగాసిటీలతో మనం పోటీపడి అభివృద్ధి చెందాలన్నా మనకు ఒక హెల్పింగ్ హ్యాండ్ ఉండాల్సిన అవసరముంది. ఉదాహరణకు చూస్తే, డెవల్యూషన్ అయిన తరువాత, 14 వ ఆర్థిక సంఘం ద్వారా మనకు వచ్చే నిధులు 32 శాతమైతే, ఇప్పుడు 42 శాతమిచ్చారు.

సా. 6.50

అయితే, ఓవరాల్ కిట్టీ మనకు పెరగలేదు. ఒకప్పుడు 63.4 శాతం కేంద్రప్రభుత్వ స్పాన్సర్డ్ స్కీమ్స్‌గానీ, గ్రాంట్స్ గానీ వచ్చేవి. ఈనాడు 62 శాతమే వస్తున్నాయి. అయితే, 42 శాతం డెవల్యూషన్ ఇచ్చారు. 20 శాతం కేంద్రప్రభుత్వ స్పాన్సర్డ్ స్కీమ్స్ ఇస్తున్నారు. అంటే కిట్టీ పెరగలేదు కానీ ఫ్లెక్సిబిలిటీ వచ్చింది. 42 శాతం వచ్చింది కాబట్టి ఆ డబ్బులు మనం ఖర్చు పెట్టుకోవచ్చు. రూ.1లక్షా 69వేల కోట్లు రాబోయే 5 సంవత్సరాలలో ఈ ఆర్థిక సంఘం వల్ల మనకు వస్తుంది. అదే మాదిరిగా అన్ని రాష్ట్రాలకు వస్తుంది. కానీ మనకు రూ. 22వేల కోట్లు షార్ట్ ఫాల్ ఉంది. రెవెన్యూ డెఫిసిట్ ఉంది. ఈ రూ.22వేల కోట్లు ఇస్తే రూ.1.91వేల కోట్లు మనకు అయ్యే పరిస్థితి వస్తుంది. తెలంగాణాకు రూ.1.18వేల కోట్లు రెవెన్యూ

సర్ప్లస్ ఉంది. కర్ణాటక రాష్ట్రానికి రూ.1.66వేల కోట్లు, తమిళనాడు రూ.82వేల కోట్లు మహారాష్ట్రకు రూ.3 లక్షల కోట్లకు పైన ఉంది. అన్ని రాష్ట్రాలకు రెవెన్యూ సర్ప్లస్ ఉంది. కానీ, మన రాష్ట్రానికి రెవెన్యూ డెఫిసిట్ ఉంది. ఆ రెవెన్యూ డెఫిసిట్ భర్తీ చేస్తారు తప్ప 14 ఫైనాన్స్ కమీషన్ మనకు అదనంగా ఇచ్చేది ఏమీ లేదు. ఇది నామ్స్ ప్రకారమే ఇచ్చారు. అందరికీ లెక్కవేసినట్లే ఈ రోజు రెవెన్యూ డెఫిసిట్ చూస్తే, జమ్ము-కాశ్మీరుకు రూ.59వేల కోట్లు ఇచ్చారు. హిమాచల్ ప్రదేశ్‌కు రూ.44వేల కోట్లు ఇచ్చారు. మనకు రూ.22వేల కోట్లు వచ్చింది. కొత్తగా రాష్ట్రం ఏర్పడింది కాబట్టి ఈ రాష్ట్రానికి స్పెషల్ అవార్డ్ ఇస్తారని అనుకున్నాను. కానీ, వాళ్లు మెన్షన్ చేసినప్పుడు మా దగ్గర సమాచారం లేదు కాబట్టి మేము స్పెషల్‌గా అవార్డ్ ఇవ్వలేకపోతున్నాము అన్నారు. ఇంతకుముందు ఉత్తరాంచల్, జార్ఖండ్ రాష్ట్రాలు ఏర్పడినప్పుడు కొంత టైం ఉంది ఆ రెవెన్యూలు చూసి 12 ఫైనాన్స్ కమీషన్ ఇచ్చింది కానీ, మేము ఇవ్వలేకపోతున్నామని రిఫర్ చేయడం జరిగింది. రాష్ట్ర విభజన జరిగినప్పుడు మనకు అన్యాయం జరిగింది. దానిని అందరూ ఒప్పుకుంటున్నారు. అన్యాయం జరగడమే కాకుండా, జరిగిన విధానం పట్ల ప్రజలలో చాలా అభద్రతాభావం వచ్చింది. కోపం, ఆవేశాలు వచ్చాయి. నేను ఆ విషయాలను మళ్లీ మళ్లీ చెప్పవలసిన అవసరం లేదు. అందులో 6 విషయాలు చాలా స్పష్టంగా చెప్పడం జరిగింది. ఆ రోజు ఉన్న ప్రతిపక్ష పార్టీ బిజెపి గానీ, ఆనాడు ఉన్న యు.పి.ఎ. ప్రభుత్వం గానీ లోక్‌సభలో వాళ్లు చేసిన విధానం తరువాత, రాజ్యసభలో అనౌన్స్ చేసేటప్పుడు ఒకటి, రెండు మోడిఫికేషన్లు చేశారు. ఇందులో ప్రధానంగా ఇండస్ట్రియల్ ఇన్సెంటివ్స్, రాయలసీమ నాలుగు జిల్లాలకు మరియు ఉత్తరాంధ్రలోని 3 జిల్లాలకు ప్రత్యేక ఆర్థిక ప్యాకేజీ, రాజధాని నిర్మాణానికి నిధులు, పోలవరాన్ని జాతీయ ప్రాజెక్టు చేస్తామని అన్నారు. ఇది కాకుండా, ఈ సంవత్సరం రెవెన్యూ డెఫిసిట్ దగ్గర దగ్గర రూ.15,400కోట్లు ఇస్తామని అన్నారు. ఇది మనం వేసిన ఎస్టిమేషన్ కాదు. ఆనాడు రాష్ట్రం సమైక్యంగా ఉన్నప్పుడు గవర్నర్ దగ్గర రాష్ట్ర ఆదాయం తీసుకుని రఫ్‌గా ఎస్టిమేట్ చేశారు. ఆంధ్రప్రదేశ్‌కు ఆదాయం తక్కువ వస్తుంది, తెలంగాణాకు ఎక్కువ వస్తుంది, ఈ రెవెన్యూ డెఫిసిట్‌ను కేంద్రప్రభుత్వం భర్తీ చేయాలి అని చాలా స్పష్టంగా మెన్షన్ చేశారు. అది కేంద్రంలో ఒప్పుకున్నారు. ఇవి కాకుండా రైల్వేజోన్ కూడా ఉన్నది. విశాఖపట్టణంలో రైల్వే జోన్ ఇస్తామని చివరి రోజు పార్లమెంట్‌లో రాజ్యసభలో మాట్లాడినప్పుడు స్పెషల్ ఎకనామిక్ స్టేటస్ ఇస్తే కొంత మేరకు నిధులు వస్తాయి కాబట్టి, అప్పుడు అందరితో సమానంగా అభివృద్ధి అయ్యే అవకాశముంటుందని అంటే అది కూడా అగ్రీ అయ్యారు. కానీ, అది బిల్లులో లేదు. తరువాత క్యాబినెట్‌లో పాస్ చేసి ప్లానింగ్ కమీషన్‌కు పంపించారు. ప్లానింగ్ కమీషన్ దానిని రెజెక్ట్ చేయడం లేదా రీకన్సిడరేషన్ పెట్టడం జరిగింది. ఈ పరిస్థితులలో మనం ఉన్నాము. ఒక పక్క ఇటువంటి సమస్యలు. మరో పక్క వారసత్వంగా వచ్చిన పెండింగ్ కమిట్‌మెంట్స్. పెండింగ్ వర్క్ బిల్స్ రూ.635కోట్లు, ట్రాన్స్‌కో రూ.5,462కోట్లు, ఏపిటిఎఫ్‌సికి రూ.2,947కోట్లు, స్కాలర్‌షిప్స్‌కి రూ. 2,320కోట్లు, ఏపియస్‌ఆర్‌టిసి లోన్స్ రూ.2,320కోట్లు, హౌసింగ్ లోన్స్ రూ.320కోట్లు, ఇండస్ట్రియల్ ఇన్సెంటివ్స్ రూ.1,096కోట్లు, కలామిటీ రిలీఫ్ రూ.1800కోట్లు, ఎలక్ట్రిసిటీ కమిట్‌మెంట్స్ రూ.1477కోట్లు, ఎడ్యుకేషన్ సెక్టార్ కమిట్‌మెంట్స్ రూ.145కోట్లు మొత్తం రూ.18,522కోట్లు పెండింగ్ బకాయిలు ఉన్నాయి. ఈ బకాయిలు ఈ సంవత్సరం మళ్లీ పెరిగాయి. పరిశ్రమలకు మాత్రం పోయిన సంవత్సరం బకాయిలు రూ.1550కోట్లు ఇప్పుడు పే చేసే పరిస్థితి ఉన్నది. వీటికి అదనంగా హుద్‌హుద్ తుఫాను మనం ఊహించని విధంగా వచ్చింది. యుఎన్‌వో వారు చేసిన ఒక ఎస్టిమేషన్ ప్రకారం ఈ సంవత్సరం ప్రపంచంలో ఎక్కడా ఇంత పెద్ద తుఫాను రాలేదు. రూ.69వేల కోట్లు నష్టం వచ్చింది. అందులో ఆంధ్రప్రదేశ్‌లో రూ.61వేల కోట్లు నష్టం వచ్చిందని రిపోర్టు ఇచ్చారు. అందుకు గవర్నమెంట్ సమయానికి సరైన చర్యలు తీసుకున్నారు, సమర్థవంతంగా చేశారని అప్రిషియేట్ చేస్తూ వారు నివేదికలిచ్చారు. దానిపైన ఒక వారం అక్కడే ఉండి వర్క్ చేశాము. అలాగే, అడ్మినిస్ట్రేషన్‌లో కూడా అలసత్వం ఉంది. దానిని కొంత యాక్టివేట్ చేసి ఆ సమస్యను పరిష్కారం చేశాము. ప్రధానమంత్రిగారు వెయ్యి కోట్లు ఇస్తామన్నారు. ప్రస్తుతానికి సుమారు రూ.600కోట్లు ఇచ్చారు. మిగిలిన

సొమ్ము కూడా రావలసి ఉంది. ఈ సంవత్సరం కరువు ఏ విధంగా ఉందో మనందరికీ తెలుసు. 36 శాతం వర్షాభావ పరిస్థితులు ఉన్నాయి. ఇది చాలా భయంకరమైనది. చిత్తూరు, అనంతపురం జిల్లాలలో 1400,1500 అడుగులు లోపలికి వెడితేగానీ నీళ్లు రావు. మదనపల్లికి నీళ్లు లేవు. కనీసం నాలుగు రోజులు కూడా నీళ్లు ఇవ్వలేని పరిస్థితి ఉన్నది. ఎన్ని వందల కోట్లైనా ఖర్చు పెడదామనే పరిస్థితికి వచ్చాము గానీ, అప్పటికి కూడా సాధ్యం కాని పరిస్థితి ఉన్నది. వీటన్నింటినీ ఎదుర్కొంటూనే సంక్షేమ కార్యక్రమాలలో చాల సమస్యలు ఉన్నాయి కాబట్టి వాటిని కూడా అధిగమించే ప్రయత్నం చేస్తున్నాము. నేను ముఖ్యమంత్రి అయ్యేనాటికి 22మిలియన్ యూనిట్స్ పవర్ షార్టేజ్ ఉన్నది. ఎప్పుడు కరెంటు వస్తుందో, ఎప్పుడు కరెంటు పోతుందో ఎవరికీ తెలియదు. రాత్రులు రైతులు పొలాలకు వెళ్లి కరెంటు వేస్తూ కొన్ని వందల మంది షాక్ కొట్టి, పాములు కరచి చనిపోయారు. అక్కడ నుండి మేము వర్కవుట్ చేస్తూ వచ్చి ఇప్పటికి బ్యాలెన్స్ చేయగలిగాము. ఇంక రాబోయే రోజులలో కరెంటు కొరత లేకుండా 7 గంటలు వ్యవసాయానికి, 24 గంటలు పరిశ్రమలకు, 24 గంటలు గృహ అవసరాలకు ఇస్తాము. ఇందులో ఏ మాత్రం అనుమానం లేదు. దక్షిణ భారతదేశంలో మన రాష్ట్రం పవర్ సర్‌ప్లస్ విషయంలో ప్రథమ స్థానంలో ఉండేవిధంగా మనం చేరుకోగలిగాము. అది మనం చూపించిన చొరవ అని చెప్పగలము. ఇది కాకుండా "ఎన్‌టిఆర్ భరోసా" క్రింద దగ్గర దగ్గర మనం 41 లక్షల మందికి పెన్షన్ ఇచ్చాము. రూ.200లను రూ.1000కి పెంచాము. రూ.500లను రూ.1500 చేశాము. దీనికి ప్రతి సంవత్సరం కనీసం 5 నుండి 6 వేల కోట్ల రూపాయలు ఖర్చవుతుంది. రాబోయే సంవత్సరాలలో 5 సంవత్సరాలలో ఒక్క పెన్షన్స్ మీద రూ.30వేల కోట్లు ఖర్చుపెట్టగలుగుతున్నాము. పేదవాళ్లకు ఇవ్వగలుగుతున్నాము. ఈ ప్రభుత్వానికి పేదవాళ్లంటే అభిమానముంది. వాళ్ల ఋణం ఆ విధంగా తీర్చుకుంటున్నాము. ఋణమాఫీ గురించి చాలామంది సాధ్యం కాదని అన్నారు. కానీ, అన్ని విధాల అధ్యయనం చేశాము. నేను సమైక్య రాష్ట్రంలో చెప్పాను. ఆదాయం ఉంటుందని అనుకున్నాము. అప్పులు తెచ్చుకోగలుగుతామని అనుకున్నాను. కానీ వీలు కాలేదు. అయినా, చెప్పిన మాటకు నిలబడాలనే ఉద్దేశంతో మొదటి దశకు రూ. 5వేల కోట్లు ఇచ్చాము. మొదటి దశలో 51 శాతం రైతులకు ఇవ్వడం జరిగింది. మిగిలిన వివరాలు తరువాత వచ్చినప్పుడు చెబుతాను. ఎన్‌టిఆర్ వైద్య సేవ కింద ఒకప్పుడు వైద్య సేవలకోసం రెండు లక్షలు ఇస్తే, దానిని పెంచి ఇప్పుడు రెండు లక్షల యాభైవేలు ఇస్తున్నాము. 100 రోగాలను అదనంగా కలిపాము. డ్వాక్రా మహిళలకు కూడా మేము కమిట్ అయ్యాము. డ్వాక్రా మహిళలు కష్టాలలో ఉన్నారు, వాళ్లకు కూడా సహాయం చేయాలని ఆలోచించాము. అయితే, ఆర్థిక ఇబ్బందులు ఉన్నాయి కాబట్టి ఇవ్వలేకపోయాము. త్వరలోనే అప్పు చేసైనా సరే ప్రతి ఒక్క మెంబరుకు రూ.10,000లు చొప్పున ఇస్తాము. వాళ్లు తీసుకున్న అమౌంట్‌కు వడ్డీ కూడా పూర్తిగా మాఫీ చేసే విధంగా ఈ ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని మనవి చేస్తున్నాను.

ఈ ప్రభుత్వం పేదవారికి సంక్రాంతి కానుక ఇవ్వడం జరిగింది. ఈ సంవత్సరం కరువు, తుఫాను వచ్చినా మన గ్రోత్ రేటును మెరుగుపరచగలిగాము. 2004-05 అకౌంట్స్ ప్రకారం 7.2 శాతం వస్తుంది. 2011-12 కేంద్రప్రభుత్వం తీసుకున్న అకౌంట్స్ ప్రకారం 8.4 శాతం వస్తుంది. అంటే కేంద్రప్రభుత్వం కంటే దగ్గర దగ్గర 1 శాతం ఎక్కువ ఉంటోంది. అది కూడా ఈ ప్రభుత్వం ఫోకస్ తీసుకుని సాధించగలిగాము.

రా. 7.00

సభలో సభ్యులంతా ఉన్నారు. భవిష్యత్తులో ఎక్కడా కూడా రొటీన్ అడ్మినిస్ట్రేషన్ కాకుండా, out of box విధానంలో ఆలోచించి ఎక్కడికక్కడ ఫోకస్ అప్రోచ్ తీసుకుని ముందుకు పోతున్నాము. గతంలో వృద్ధిరేటును అధికారులు మాత్రమే చూసేవారు. రాజకీయ నాయకులకు దాని గురించి అర్థం అయ్యేదికాదు. ఎక్కడ ఫోకస్ చేయాలో తెలిసేది కాదు. ఇప్పుడు ఒక ఫోకస్ అప్రోచ్‌ను తీసుకుని,

అధికారులకు కూడా ఒక డైరెక్షన్ ఇచ్చి, ఏదో సంవత్సరాంతంలో పోస్ట్‌మార్టమ్ చేసుకోవడం కాకుండా, క్వార్టర్లీ అప్రైజల్ చేయాలి. వృద్ధిరేటు ఈ త్రైమాసికంలో ఎంత వచ్చింది, ఈ అర్థ సంవత్సరంలో ఎంత వచ్చింది, ఈ తొమ్మిది నెలల్లో ఎంత వచ్చింది, ఎక్కడైనా తప్పులుంటే ఏ విధంగా సరిదిద్దుకోవాలి అనే విధంగా మనం ముందుకు పోయాము. రాబోయే సంవత్సరంలో మరో మెట్టు పైకి ఎదగడానికి, ఆర్థిక వ్యవస్థలోని వ్యవసాయం, పరిశ్రమ, సేవల రంగాలలో వ్యాపించి వున్న 40 శాతం వృద్ధి వాహకాలపై మనం కనుక దృష్టి కేంద్రీకరిస్తే 80 శాతం అభివృద్ధిని సాధించగలిగే అవకాశం వస్తుంది. 20:80, అంటే, పనులను 20 శాతం శ్రద్ధగా చేస్తే 80 శాతం ఫలితాలు వస్తాయి. దానికోసం మేము ఆలోచించాము. వ్యవసాయ రంగంలో వరి, మొక్కజొన్న, టొమాటో, రెడ్‌గ్రామ్, పపాయ మొదలైనవి, పాడి పరిశ్రమాభివృద్ధి రంగంలో పాలు, మాంసం, గ్రుడ్లు, మెరైన్ ఫిష్ మొదలైనవన్నీ వస్తాయి. అదేవిధంగా, నిర్మాణ రంగంలో 8.30 శాతం, మాన్యుఫ్యాక్చరింగ్‌లో 6.13 శాతం, ట్రేడ్ ఆర్గనైజ్డ్ 3.80 శాతం, ట్రేడ్ అన్-ఆర్గనైజ్డ్ 6.70 శాతం గ్రోత్ వస్తుంది. ఎందుకు ఈ గణాంకాలన్నీ చెబుతున్నానంటే, సంపద అనేది వ్యవసాయ రంగం మరియు పరిశ్రమల రంగంలో వస్తుంది. ఈ రెండు రంగాలకంటే సేవా రంగంలో సంపద ఎక్కువగా వస్తుంది. సేవా రంగంలో ప్రభుత్వ పాలసీలు ఫేవరబుల్‌గా ఉంటే మంచి ఫలితాలను సాధించే అవకాశముంటుంది. వ్యవసాయ రంగంలో కొన్ని ఆహారోత్పత్తుల యొక్క వృద్ధిరేటును చూస్తే, ధాన్యం 3.56 శాతం, వేరుశనగ కేవలం 0.30 శాతం, పత్తి 1.08 శాతంగా ఉంది. ఈ విధంగా, అనేక రంగాలలో వృద్ధిరేటును కూడా తీసుకోవడం జరిగింది. పాలు 4.41 శాతం వృద్ధిరేటు ఉంది. ఇంగ్లాండు చేపలు, రొయ్యలు, మెరైన్ చేపలు మొదలైనవాటిలో కూడా ఎక్కువ ఆదాయం, ఉపాధి అవకాశాలు ఉన్నాయి. ఒక పద్ధతి ప్రకారం ఇటువంటి ఎక్సర్‌సైజ్ చేస్తున్నాము.

భారతదేశంలో ఉన్న పెద్దలంతా కూడా ఒక విషయంపై అవగాహనకు రావాలి. 1947వ సంవత్సరం నుంచి ఒకే పార్టీ అధికారంలో ఉన్నా 4 శాతం మాత్రమే వృద్ధిరేటు వచ్చింది. 1991వ సంవత్సరంలో స్వర్గీయ శ్రీ పి.వి.నరసింహారావుగారు ఆర్థిక సంస్కరణలు ప్రవేశపెట్టిన తర్వాత మొట్టమొదటిసారి భారతదేశాన్ని ప్రపంచం గుర్తించింది. అక్కడ నుంచి 8 నుంచి 10 శాతం వృద్ధిరేటుకు ఎదగగలిగారు. 2004వ సంవత్సరం నుంచి 2008వ సంవత్సరం వరకూ వృద్ధిరేటు నిలకడగా ఉంది. అక్కడనుంచి మళ్లీ వృద్ధిరేటు పడిపోయే పరిస్థితి వచ్చింది. ఈ 10 సంవత్సరాలలో అనేక ఆర్థిక ఇబ్బందులు వచ్చాయి. మళ్లీ నేడు భారతదేశాన్ని ప్రపంచమంతా గుర్తించే పరిస్థితులు వచ్చాయి. "రాబోయే రోజుల్లో చైనాతో దీటుగా భారతదేశ ఆర్థికవ్యవస్థ నిలుస్తుందని" మొన్ననే "NEW YORK TIMES" పత్రిక ఒక ఆర్టికల్‌ను ప్రచురించడం జరిగింది. మరొకప్రక్క మనదేశ ఆర్థికవ్యవస్థను చూస్తే, 2013వ సంవత్సరానికి ప్రపంచ ఎకానమీలో భారతదేశం 2 శాతం వాటా మాత్రమే కలిగి ఉంది. ప్రపంచమంతా 75.6 ట్రిలియన్ యూనిట్లు ఉంటే, దానిలో భారతదేశం 2 శాతం, అమెరికా 22 శాతం, చైనా 12 శాతం, జపాన్ 7 శాతంగా ఉన్నాయి. అంటే, మనం చాలా వెనుకబడి ఉన్నాము. కానీ, మనకు బోలెడన్ని అవకాశాలున్నాయి. అదే ఈనాడు ప్రపంచమంతా గుర్తించే పరిస్థితి వచ్చింది. మన రాష్ట్రానికి కొన్ని తాత్కాలిక ఇబ్బందులున్నాయి. అయినప్పటికీ, మనకుండే అనుకూలతలను చూస్తే, మన రాష్ట్రంలో 974 కిలోమీటర్ల సముద్రతీర ప్రాంతముంది. దేశం మొత్తం సముద్రతీర ప్రాంతంలో 13 శాతం మన రాష్ట్రంలో ఉంది. మానవ వనరులు, సహజవనరులు, ఖనిజ వనరులు, క్రిష్ణా, గోదావరి నదులు, సముద్రతీర ప్రాంతం మన రాష్ట్రంలో ఉన్నాయి. ఇటువంటి అవకాశాలు మనకు మెండుగా ఉన్నాయి.

ఈ గణాంకాలు చూసిన తర్వాత మన రాష్ట్రం ఎక్కడుందని ఒకసారి అధ్యయనం చేసుకుంటే, వైశాల్యంలో మన రాష్ట్రం 8వ స్థానం, జనాభాలో 10వ స్థానం, బిలియన్ డాలర్లలో జి.ఎస్.డి.పి. చూస్తే, 70 బిలియన్లుగా ఉంది. జి.డి.పి.లో మన వాటా 4.3 గా ఉంది. మహారాష్ట్రను చూసినట్లయితే, 15.4 శాతం,

తమిళనాడు 8.2 శాతం, ఉత్తరప్రదేశ్ 8.1 శాతం, గుజరాత్ 7.8 శాతం, కర్నాటక 5.4 శాతం ఉంటే మనం 4.3 శాతం వాటాను కలిగి ఉన్నాము. దీనిని కూడా మనం గుర్తుపెట్టుకుని ముందుకు పోవలసిన అవసరముంది. 2013-14వ సంవత్సరంలో సి.ఏ.జి.ఆర్. గత 10 సంవత్సరాలలో చూస్తే 7 శాతం మాత్రమే పెరిగింది. ఇది రూ. 2,50,292 కోట్లు వస్తూ ఉంది. కానీ, దీనిని 12 శాతానికి రాబోయే పది, పదిహేను సంవత్సరాలలో తీసుకుపోవాలని మన ప్రభుత్వం ఆలోచిస్తుంది. సాధారణ స్థాయిలో అభివృద్ధి చెందితే రూ. 7 లక్షల కోట్లు, 12 శాతానికి చేరితే మరొక రూ. 6,70,000 కోట్లు అదనంగా పెరిగే పరిస్థితి వస్తుంది. దీనికోసం కనీసం రూ. 3,00,000 కోట్లు పెట్టుబడి కావాలి. ఆ రూ. 3,00,000 కోట్లు ఏవిధంగా తీసుకురావాలనే విషయంపై ఆలోచిస్తున్నాము. ఇవన్నీ కూడా రాబోయే 2020 సంవత్సరానికి పెట్టుబడుల రూపంలో వస్తే, మనం అనుకున్న లక్ష్యాన్ని 2029వ సంవత్సరానికి చేరుకోగలం. ఇంతకుముందే ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌పై ఒక సమావేశాన్ని నిర్వహించి సభకు వచ్చాను. దానికోసం ఒక కన్సల్టెంట్‌ను నియమించి ఎక్కడెక్కడ అవకాశాలున్నాయి, పోర్టులు, ఎయిర్‌పోర్టులు ఎక్కడ నిర్మించగలం, పరిశ్రమలు ఎక్కడెక్కడ నెలకొల్పగలమనే అంశాలపై హోమ్‌వర్క్ చేస్తున్నాము.

మేము 7 సెక్టార్లుగా ప్రణాళిక రచించడం జరిగింది. అందులో ఒక సెక్టార్, ప్రైమరీ సెక్టార్. కొంతమందికి కొన్ని అపోహలు కూడా ఉన్నాయి. అవి కూడా గుర్తుపెట్టుకోవలసిన అవసరముంది. నేను సుమారు 9 సంవత్సరాలపాటు సమైక్యాంధ్రలో ముఖ్యమంత్రిగా పనిచేశాను. మరో 10 సంవత్సరాలపాటు ప్రతిపక్షనాయకుడిగా కూడా పనిచేశాను. మన రాష్ట్రంపై నాకున్నంత అవగాహన కొత్త రాష్ట్రం ఏర్పడిన తర్వాతనే కాదు, సమైక్య రాష్ట్రంలో కూడా ఎవరికీ లేదు. నేను ముఖ్యమంత్రి అయిన వెంటనే నా అనుభవాన్ని, అవగాహనను దృష్టిలో పెట్టుకుని ఇరిగేషన్ శాఖపై ఎక్కువ శ్రద్ధపెట్టాను. విభజన జరిగిన తర్వాత మనకుండే అనుకూలతలు, ప్రతికూలతలు ఏమున్నాయని అన్నీ కూడా విశ్లేషించడం జరిగింది. మన రాష్ట్రం భౌతికంగా చివరిలో ఉండడంతో, నీళ్లన్నీ పైనుంచి వస్తే మనరాష్ట్రం నుంచి సముద్రంలో కలిసిపోతున్నాయి. కృష్ణానది మహారాష్ట్రలో పుడుతుంది. మూడు రాష్ట్రాలు దాటి నాల్గవ రాష్ట్రంలోకి వచ్చి సముద్రంలో ఆనీరు కలుస్తుంది. గోదావరి నది నీరు సుమారు ఐదారు రాష్ట్రాలు చత్తీస్‌గఢ్, ఒడిస్సా, మహారాష్ట్ర, మొదలైన రాష్ట్రాల నుంచి మన రాష్ట్రంలోకి వచ్చి సముద్రంలో కలుస్తుంది. వంశధార, నాగావళి, ఒరిస్సా నదుల నుంచి నీరు వచ్చి సముద్రంలో కలుస్తుంది. పెన్నా మరియు తుంగభద్ర నదులనుంచి వచ్చే నీరు కుడా మన రాష్ట్రంలోకి వచ్చి సముద్రంలో కలుస్తుంది. దక్షిణభారతదేశంలో ఉన్న అన్ని నదులలో కూడా నీరు తక్కువగా ఉంది. కావేరి నదిలో నీరు లేదు. కృష్ణానది, తుంగభద్ర, పెన్నా నదుల్లో కూడా ఆ సమస్య ఉంది. వంశధార, నాగావళి నదులు శ్రీకాకుళం మరియు విజయనగరం జిల్లాలకు ఉపయోగపడతాయి. ఒక్క గోదావరి నది నీటిమట్టం గత 20 సంవత్సరాల కనీస సగటును చూస్తే, సుమారు 3 వేల టి.ఎమ్.సి.ల నీరు సముద్రంలో కలుస్తోంది. ఆ 3 వేల టి.ఎమ్.సి.ల నీటిలో కనీసం 1000 టి.ఎమ్.సి.ల నీటిని మనం వాడుకోగలిగితే మన రాష్ట్రంలో కరువు అనేది ఉండదు. దీనిని ప్రతిఒక్కరూ అర్థం చేసుకోవలసిన అవసరముంది.

మంత్రి ఉమామహేశ్వరరావు కూడా ఇప్పుడు సభలోనే ఉన్నారు. సుమారు 150 గంటల సమయాన్ని ప్రత్యేకంగా ఇరిగేషన్ శాఖకు మేము కేటాయించి లోతుగా అధ్యయనం చేయడం జరిగింది. ఇరిగేషన్ శాఖ పేరును మార్చి ఇప్పుడు “వాటర్ రిసోర్స్ మినిస్ట్రీ” అనే కొత్త పేరు ఆ శాఖకు పెట్టడం జరిగింది. కొన్ని ప్రాంతాల్లో నీరు సుమారు 1500 అడుగుల లోతుకు వెళితేగానీ రావడం లేదు. రాయలసీమ ప్రాంతంలో పరిస్థితి మరీ భయంకరంగా ఉంది. కొన్నిచోట్ల 300 మీటర్లకే బోరులో నీరు వచ్చినా చాలాచోట్ల ఈ సమస్య ఉంది. నేడు ఒక సమగ్రమైన విధానాన్ని అవలంబించి రాష్ట్రంలో నీటివనరులను

అభివృద్ధిచేయాలి. అందుకే "నీరు - చెట్టు కార్యక్రమాన్ని ప్రవేశపెట్టాము. అంతేగాక, ఎట్టి పరిస్థితుల్లోనూ పోలవరం ప్రాజెక్టును వీలైనంత త్వరగా పూర్తిచేసుకుంటే తప్ప మన రాష్ట్రానికి భవిష్యత్తు లేదు.

రా. 7.10

అది కానీ అయితే చాలావరకు ఉపయోగపడుతుంది. దానిని పూర్తిచేయాలి. రూ.100కోట్లే మొన్న బడ్జెట్‌లో పెట్టారు. నేను కూడా ఎప్పటికప్పుడు నిరసన తెలియజేశాను. మళ్ళీ నేను వాళ్ళని సంప్రదిస్తున్నాను. మళ్ళీ దానిని రివైజ్‌చేసి ఈ సంవత్సరం రూ.1000 నుంచి రూ.1500 కోట్లుపెట్టి రాబోయే నాలుగు సంవత్సరాలలో ఎట్టి పరిస్థితుల్లో కూడా పోలవరం పూర్తికావాలి. పోలవరం పూర్తయితే 80 నుండి 120టియంసిల వరకు కృష్ణాకు గ్రావిటీతో నీళ్ళు తెచ్చుకోవచ్చు. ఆ నీళ్ళు కృష్ణా డెల్టాకు వస్తే అక్కడ్నుంచి మనకు రాబోయే రోజుల్లో శ్రీశైలం నుంచి కరువు ప్రాంతాలకి, ఒక ప్రక్క వెలిగొండకు, హంద్రీనీవా, నగరి గాలేరు వీటన్నింటికీ తీసుకోవడానికి అవకాశముంది.

అయితే ఎన్.టి.రామారావుగారు ప్రారంభించిన ప్రాజెక్టు, నేను ప్రారంభించిన ప్రాజెక్టుకూడా ఇంతవరకూ పూర్తికాలేదు. అన్ని ప్రాజెక్టులు అసంపూర్తిగా ఉన్నాయి. అర, కొర నిధులు పెట్టడం, ఏదీ పూర్తిచేయకుండా పోవడంతో, ఫలితాలురాకుండా పోయే పరిస్థితి వచ్చింది. ఈసారి నేను ఆలోచించింది ఒకపక్క పోలవరం పూర్తికావాలి. దీనివల్ల తూర్పు, పశ్చిమగోదావరి జిల్లాలకు లాభం వస్తుంది. అదేమాదిరిగా వాళ్ళకు నీటి ఎద్దడి ఉండదు. రెండోది రెండు పంటలకు నీళ్ళు వస్తాయి. ఈ సంవత్సరం కూడా నీళ్ళులేకపోతే సీలేరులో నీటిని ఉపయోగించి అతికష్టంమీద రెండు పంటలు పండించాం. ఇంతవరకూ ఎప్పుడూ కూడా ఇబ్బంది కలిగించకుండా పండించగలిగాం. అయితే రాత్రింబగళ్ళు కష్టపడి పనిచేసినా పోలవరం రావాలంటే నాలుగు సంవత్సరాలు పడుతుంది. కానీ ఈరోజు నీళ్ళుతేవాలంటే ఎన్నివందల కోట్లయినా ఫరవాలేదు, కనీసం రోజుకు ఒకసారికానీ, రోజువిడిచిరోజుకానీ త్రాగడానికి నీళ్ళిద్దామంటే రాయలసీమలో నీళ్ళు దొరకకపోయే పరిస్థితి. మొన్న నా నియోజకవర్గానికి వెళ్ళాను. మీరేం చేస్తారో తెలియదు నీళ్ళివ్వకపోతే మేము ఊరు వదిలిపెట్టిపోయే పరిస్థితి వస్తుందని అక్కడివాళ్ళు చెప్పే పరిస్థితికి వచ్చింది. వాళ్ళకి భరోసా ఇవ్వాల్సిన బాధ్యత మనందరిమీదా ఉంది. ఇది ఆలోచించిన తరువాత, ఈ చర్చ అంతా అయిన తరువాత తూర్పుగోదావరి, పశ్చిమగోదావరికి ఎలాంటి ఇబ్బంది లేకుండా పట్టిసీమదగ్గర అంటే సముద్రంలోకి ఏ నీళ్ళయితే పోతున్నాయో ఆ నీళ్ళని లిఫ్ట్ చేసి రైట్‌బ్యాంక్ కెనాల్ పోలవరానికి తవ్వారు. ఆ నీళ్ళు కాలవలో పడేస్తే అవి కృష్ణాకు వస్తాయి. అందులో కూడా చిన్న చిన్న పనులు చేయాల్సి ఉంది. వాటినికూడా పూర్తిచేయాలి. గోదావరి వరదలన్నీ కూడా జూన్, జులైకే మొదలవుతుంది. కానీ, కర్ణాటక, మహారాష్ట్రలలో అన్ని ప్రాజెక్టులు పూర్తయిన తరువాత ఆంధ్రప్రదేశ్‌కు మాత్రం కృష్ణా నది వస్తే సెప్టెంబర్, అక్టోబర్‌కు వెళ్తుంది. గోదావరి, కృష్ణా రెండింటికీ ఒకేసారి వరదలు వస్తాయని కొంతమంది ఇచ్చిన స్టేట్‌మెంట్లు చూశాను. కానీ రెండింటికీ ఒకేసారి వరదలు రావు. అలా వరదనీరు వచ్చే అవకాశంకూడా లేదు. ఎందుకంటున్నాంటే పట్టిసీమనుంచి నీళ్ళువాడుకుని ఎన్ని నీళ్ళు కృష్ణాలో ఆదా చేయగలిగితే పైన శ్రీశైలం నుంచి హంద్రీనీవాకు ఇవ్వచ్చు. నగరి గాలేరుకు ఇవ్వచ్చు. రేపుకానీ పనులు పూర్తయితే నాగార్జునసాగర్ నుంచి వెలుగొండకు ఇవ్వచ్చు. పులిచింతలలో 40టియంసిలు, కడపలో 70 టియంసిలు, నెల్లూరులో 150టియంసిలు, కర్నూలు 60 నుండి 70టియంసిలు స్టోర్ చేయవచ్చు. అదేమాదిరి శ్రీశైలం, కండలేరులాంటి మిగిలిన చిన్న ప్రాజెక్టులలో స్టోర్ చేయవచ్చు. చిత్తూరు, అనంతపురంలో ఉన్న చెఱువులన్నింటికీ నీళ్ళు ఇవ్వగలిగితే చాలావరకూ ఉపయోగపడుతుంది. ఇవన్నీ ఆలోచించిన తరువాత పట్టిసీమ ఎట్టి పరిస్థితుల్లో ఈ సంవత్సరమే, అంటే ఇంకా ఐదారు నెలల్లో తీసుకురావాలనే పట్టుదలతో పోతున్నాం. ఎట్టి పరిస్థితుల్లోను ఈ సీజన్‌లో దానిని పూర్తిచేయాలని డిపార్టుమెంట్ అధికారులతో కూడా సమావేశం నిర్వహించి చెప్పాను. 50, 60 టియంసిలు

మనం ఆదా చేయగలిగితే అది పెద్ద వరమవుతుంది. నేను మొన్న పోయినప్పుడు చూశాను. అనంతపూర్‌కి, కర్నూలుకి హంద్రీ-నీవా ద్వారా 16.5టియంసిలు ఇచ్చాం. అక్కడివాళ్ళు ఎంతో ఆనందంగా ఉన్నారు. ఆ 16టియంసిల నీటివల్ల 20,000 బోరుబావులు రీఛార్జ్ అయినాయి. అన్ని చెరువుల్లో నీళ్ళు వచ్చాయి. త్రాగునీటి సమస్యపోయింది. రెండో పంట వేసుకునే పరిస్థితికి వచ్చాం. అదే కడపలో మొన్న పులివెందులనుంచి అందరూ వచ్చి అడిగితే 2టియంసిల నీళ్ళు ఇచ్చాం. పులివెందులలో ఆరెంజ్‌గార్డెన్స్‌ను మేం పూర్తిగా కాపాడగలిగితే ఎంతో ఆనందంగా ఉన్నారు. ఈ సంవత్సరం ఆ నీళ్ళు ఇవ్వకపోతే మొత్తం 15 సంవత్సరాల పంట ఎండిపోయే పరిస్థితి వచ్చింది. అందుకే నేను ఒక ప్రాధాన్యత పెట్టాను. ఉదాహరణకు తోటపల్లి ఎప్పుడో ప్రారంభించాం. ఒకటిన్నర సంవత్సరంలో పూర్తిచేయాలనుకున్నాం. ఇప్పటికీ పూర్తికాలేదు. ఈ సంవత్సరం ఎట్టి పరిస్థితుల్లోనూ పూర్తిచేసి లక్షా ఇరవైవేల ఎకరాలు విజయనగరంకు నీళ్ళు ఇవ్వాలని దృఢ సంకల్పంతో ముందుకు పోతున్నాం. ఇది సాధ్యం చేసి చూపిస్తాం.

(ట్రెజరీ బెంచెస్‌నుండి హర్షధ్వానాలు)

అది అయిన తరువాత పట్టిసీమ మనం పూర్తిచేసుకోగలిగితే ఈ నీళ్ళు వచ్చినప్పుడు దానికి సమాంతరంగా ఈ సంవత్సరం హంద్రీ-నీవాను మదనపల్లి, పుంగనూరుకు, వచ్చే సంవత్సరం చిత్తూరుకు కానీ, కుప్పంకుకానీ, అదేమాదిరి కడపలో కొంత భాగానికి తీసుకుపోయే అవకాశముంది.

రెండోది నగరి-గాలేరు. ఈ సంవత్సరం ఎట్టి పరిస్థితుల్లో కూడా మనం గండికోట వరకూ తీసుకుపోవాల్సిన అవసరముంది. గండికోటకు కానీ ఆ నీళ్ళు తీసుకుపోతే 70టియంసిలు ఆ జిల్లాలో మనం స్టోర్ చేయవచ్చు. ఒక్క గండికోటలోనే 40టియంసిలు స్టోర్ చేసుకునే అవకాశముంది. అది పెడితే కడపలో సమస్యలు చాలావరకూ పరిష్కారమవుతాయి. అదేమాదిరి కర్నూలులో కూడా చాలా సమస్యలు పరిష్కారమవుతాయి. ఈ కార్యక్రమంలో మళ్ళీ ఈ పంపులు కూడా వృథాకావు. ఏదైతే పట్టిసీమ నుంచి పోలవరం కెనాల్‌కు వస్తుందో అంతవరకూ కాలవకానీ, పైపులుకానీ వేస్తాం. అది కొద్దిగా వృథా అవుతుంది తప్ప 30 పంపులు ఏవైతే పెడుతున్నామో, వాటిని లిఫ్ట్ చేయడానికి అవి వృథాకావు. అందుకే వాటర్ మేనేజ్‌మెంట్ క్రింద, నీరు-చెట్టు కార్యక్రమం క్రింద వాటర్‌ను కన్జర్వేషన్ చేయాలని చెప్పాను. సుమారు 1500టియంసిలు స్టోర్ చేసే కెపాసిటీ ఉన్న రిజర్వాయర్స్ మనకున్నాయి. కానీ నీళ్ళు లేవు. సోమశిల, కండలేరు కూడా పూర్తికాలేదు. ఆ రెండింటికే 145 టియంసిలు పెట్టుకోవచ్చు. అందుకే నేను ఆలోచించింది ఈయొక్క పంపులన్నీ కూడా మొబైల్ పెట్టుకుని ఎక్కడికక్కడ ప్లాట్‌ఫామ్స్ కట్టుకుని దగ్గర్లో ఎక్కడ నీళ్ళున్నా ఒక్క సంవత్సరం అన్ని రిజర్వాయర్లు మనం నింపుకుంటే ఎప్పుడైనా వరదలు వచ్చినా మూడు, నాలుగు సంవత్సరాల వరకూ కరువు ఉండే పరిస్థితి ఉండదు. నేను అందుకనే కరువురహితంగా చేయాలనుకుంటున్నాం. ఇది చేయడం కోసం అన్ని విధాలా ముందుకు పోతున్నాం. ఇది జరుగుతుంది. మీకెవ్వరికీ అనుమానం అవసరంలేదు. ఇది ఒక భగీరథ ప్రయత్నం.

(ట్రెజరీ బెంచెస్‌నుండి హర్షధ్వానాలు)

ఈ ప్రయత్నాన్ని మాత్రం విరమించుకునే సమస్యేలేదు. రాయలసీమ రాళ్ళసీమగా మారిపోవాలని కొంతమంది కోరుకుంటున్నారు కానీ నీళ్ళివ్వగలిగితే ఇది రతనాలసీమ అవుతుంది. అది చేసి చూపిస్తాం రామచంద్రయ్యగారూ. ఎట్లయితే హుద్‌హుద్‌తుఫాను వచ్చినప్పుడు వదిలిపెట్టకుండా చేశానో, ఒకపని పెట్టుకుంటే ఎట్లయితే వదిలిపెట్టనో ఆ దృఢ సంకల్పంతోనే దీనిని కూడా చేయాలని ఉన్నాం. రాయలసీమకు, కరువు ప్రాంతాలకు నీళ్ళు రావాలి. తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి జిల్లాలకు కూడా న్యాయం జరగాలి. కొంతమంది ఇక్కడొక మాట అక్కడొక మాట మాట్లాడుతున్నారు. నేను ఒక్కటే

చెప్తున్నాను. ఒకవేళ కడపకు నీళ్ళు ఇవ్వకపోవచ్చేమోకానీ, తూర్పు, పశ్చిమగోదావరి జిల్లాలను వదిలిపెట్టేసి చిత్తూరు, కడపకు ఇస్తామని మాత్రం మీరు అనుకోవద్దండి. నా కమిట్‌మెంట్ పశ్చిమగోదావరి నెంబర్ 1, అనంతపూర్ నెంబర్ 2, తూర్పుగోదావరి నెంబర్ 3, ఆ తరువాతే మిగిలిన జిల్లాలు.

(ట్రెజరీ బెంచెస్‌నుండి హర్షధ్వానాలు)

శ్రీ సి.రామచంద్రయ్య : అక్కడ మీకు ఓట్లు వేశారని చేస్తున్నారా?

శ్రీ నారా చంద్రబాబునాయుడుః ఓట్లు వేయకపోయినా నీళ్ళిచ్చి ఓట్లు వేయించుకుంటాను. దానికికూడా బాధలేదు. మీలో కొంతమందికి దీనిపై ఆసక్తి లేకపోయినా నాకు ఎక్కడలేని ఆసక్తి ఉంది. అవసరమైతే ఆ కాలవలపైనే పడుకుంటా. నీళ్ళు ఎట్లా రావో చూస్తా. వచ్చేవరకూ వదిలిపెట్టను. అదిచేసి చూపిస్తా. అక్కడే బస్తరువేసి పెట్టుకుంటా.

(ట్రెజరీ బెంచెస్‌నుండి హర్షధ్వానాలు)

శ్రీ సి.రామచంద్రయ్యః మీ ప్రజంటేషన్ ఎంత బాగుందంటే ఇప్పుడు సభలో క్రింద నీళ్ళేమైనా పోతున్నాయేమోనని అనిపిస్తోంది.

శ్రీ నారా చంద్రబాబునాయుడుః ఇంతకుముందు మీ నాయకుడు ఒకాయన ఉండేవారు ఆయనతో ఎన్ని ప్రాజెక్టులు చేస్తావో చెప్పమన్నాను. ఆయన చెప్పలా. నేను ఈ రోజు హామీ ఇస్తున్నాను. రాబోయే జూలై, ఆగస్టుకి పుంగనీరువరకు హంద్రీనీవా తీసుకువస్తా. తోటపల్లి పూర్తిచేసి లక్షా ఇరవైవేల ఎకరాలకి నీళ్ళిస్తా. పట్టిసీమ ఎట్టి పరిస్థితుల్లో పూర్తిచేస్తా. నగరి గాలేరు మీ గండికోటకు తీసుకువస్తా.

(ట్రెజరీ బెంచెస్‌నుండి హర్షధ్వానాలు)

ఇవన్నీచేసి మళ్ళీ మిగిలిన ప్రాజెక్టులు తీసుకుంటా. నేను ప్రాధాన్యతలేకుండా మాట్లాడడంలేదు.

శ్రీ ఎం.సుధాకర్‌బాబుః డబ్బులు ఎక్కడి నుంచి తీసుకువస్తారు?

డా. ఎం.గేయానంద్ః వీటన్నింటికీ నిధులెక్కడి నుంచి వస్తాయి?

శ్రీ నారా చంద్రబాబునాయుడుః అదికూడా చెప్తాను. ఇప్పటికే కొన్ని పనులు అయినాయి. ఇంకా కొన్ని పనులు కావాలి. నేను లో యాంగిల్ ఫ్రూట్స్ అంటే తక్కువ డబ్బులు పెడితే ఎక్కువ ఫలితాలు వచ్చే పనులన్నీ ముందుగా చేస్తున్నాను. తోటపల్లిని తీసుకుంటే నేను ఆరోజు ప్రారంభించి ఒకటిన్నర సంవత్సరంలో ఇవ్వాలని చెప్తే దానికి పదేళ్ళు పట్టింది. ఇప్పుడు ఒక రూ.400కోట్ల నుంచి రూ.500కోట్లవరకూ ఖర్చుపెడితే మొత్తం నీళ్ళు ఇవ్వచ్చు. లక్షా ఇరవైవేల ఎకరాలకు నీళ్ళు వస్తుంది. అదేమాదిరిగా ఏవైతే మనం బడ్జెట్‌లో నాలుగైదువేల కోట్ల రూపాయలు పెట్టుకుంటున్నామో అందులో నుంచి ఈ ప్రాజెక్టులకు ఎక్కువ ఖర్చుపెడతాం. రాబోయే సంవత్సరంలో మళ్ళీ కొన్ని ప్రాజెక్టులు తీసుకుని పూర్తిచేస్తాం. రాబోయే అయిదు సంవత్సరాలలో లేకపోతే ఒకటి, రెండు సంవత్సరాలు అటూ ఇటూగా పట్టవచ్చు కానీ ఆంధ్రప్రదేశ్‌ను కరువు రహిత రాష్ట్రంగా తయారుచేయడం ఈ ప్రభుత్వంయొక్క దృఢ సంకల్పం.

(ట్రెజరీ బెంచెస్‌నుండి హర్షధ్వానాలు)

Come what may! That is my determination. అప్పు చేస్తానా, అడుక్కుని తెస్తానా, మీ జేబులోనుంచి డబ్బులు తీసుకుంటానా అనేది వేరే కథ కానీ వీటిని పూర్తిచేసే బాధ్యత నేను తీసుకుంటా. రాష్ట్రంలో రైతాంగానికి బంగారం పండించే శక్తి సామర్ధ్యాలున్నాయి.

రా.7.20

రాయలసీమలో పండ్లతోటలు పెరుగుతాయి. నీళ్లు లేకపోతే ఏం చేయలేని పరిస్థితి ఉంది. గోదావరిలో నీళ్లు ఉన్నాయి. That is the biggest advantage for us. కర్ణాటకకు నీళ్లు లేకుండా వాళ్లు చేయాలంటే చేయలేరు. తమిళనాడుకు చేయాలంటే చేయలేరు. ఆ ఒక్క అవకాశం మనకే ఉంది. అదికూడా మీరు చూస్తే లోయర్ లెవల్‌లో నీళ్లు ఉన్నాయి. మన దగ్గర ఉన్న లెవల్స్‌కూడా పెద్ద లెవల్స్ కాదు. ఇంటిగ్రేషన్ చాలా తేలిక. గోదావరి నీళ్లు కృష్ణాకు తీసుకువచ్చి, శ్రీశైలం దగ్గరి నీళ్లు రాయలసీమలోని పెన్నాకు తీసుకువెళ్లగలిగితే చాలా ఉపయోగం కలుగుతుంది. అప్పుడు కూడా చాలకపోతే భవిష్యత్తులో పోలవరం నుండి సింపుల్ లిఫ్టులు పెట్టుకుని నీటిని తీసుకుపోయో పరిస్థితి ఉంది. నాగార్జునసాగర్ ఉంది, వెలిగొండ ప్రాజెక్టు నుంచి పైపుల ద్వారా నీళ్లు తీసుకుపోవచ్చు. అక్కడి నుండి తీసుకుపోతే సోమశిల ప్రాజెక్టుకు కనెక్ట్ చేసే పరిస్థితి ఉంది. Two way connectivity, అటు మీ ప్రాంతం నుండి నిప్పువాగు, అదేవిధంగా గండికోట, కుందూ నదిలోకి పోతుందో ఆ వైపుకూడా నీళ్లు తీసుకుపోయే అవకాశం వస్తుంది. అవసరమైతే గోదావరి నీళ్లు లిఫ్ట్‌చేసి, గోదావరి – పోలవరం నుండి పెన్నానదికి లింక్ గురించి కేంద్రప్రభుత్వం వారు ఆలోచిస్తున్నారు. వారు ఆలోచిస్తుంది నేషనల్ లెవల్లో నదుల అనుసంధానం గురించి ఆలోచిస్తున్నారు. నేను మన రాష్ట్రంలో నదుల అనుసంధానం గురించి ఆలోచిస్తున్నాను. గోదావరి నీళ్లను కృష్ణాకు, పెన్నాకు తీసుకుపోగలిగితే 99 శాతం సమస్యలు తీరుతాయి. నీళ్లు ఉన్నాయి కాబట్టి ఇది సాధ్యపడుతుంది. దానికోసమే దాదాపు రూ. 25వేల కోట్లు ఖర్చుపెట్టగలిగితే నూరు శాతం రాష్ట్రంలో కాలువలన్నీ పూర్తి చేయగలం. అది చేయాలనే దృఢ సంకల్పంతో ఉన్నాము. రెండవవైపు కేంద్రప్రభుత్వం రూ. 15 వేల కోట్లు ఖర్చుపెట్టాలి. పోలవరానికి రూ. 5వేల కోట్లు ఖర్చుపెట్టాము. కేంద్రప్రభుత్వం రూ.15వేలకోట్లు, రాష్ట్రప్రభుత్వం రూ. 25వేల కోట్లు ఖర్చుపెట్టగలిగితే మొత్తం రూ. 40 వేల కోట్లు ఖర్చుచేసి, నేను చెప్పిన ప్రకారం చేయగలిగితే, రాష్ట్రంలో నీటి ఎద్దడి అనేది ఉండదు. రెండవది Water Management కు ఎక్కువ ప్రాధాన్యత ఇస్తున్నాము.

డా.ఎం. గేయానంద్‌ః సార్, ఆ రూ. 25వేల కోట్లు ఎక్కడి నుండి వస్తాయి?

శ్రీ నారా చంద్రబాబు నాయుడు ః ప్రతీ సంవత్సరం బడ్జెట్‌లో రూ. 4 నుంచి రూ. 5వేల కోట్లు మనం పెట్టుకుంటున్నాము. ఆ నిధులు ప్రాధాన్యతా క్రమంలో మనం కేటాయిస్తున్నాము. కాబట్టి మీరు అన్నట్లు ఇబ్బందులున్నాయి. ఇబ్బందులున్నా, ఆ ఇబ్బందులను అధిగమించే విధంగా బడ్జెట్‌లో మనం పెట్టుకుంటున్నాము. కేంద్రప్రభుత్వం తో నేను చెప్పిన విధంగానే ఫైట్ చేస్తున్నాము. వాళ్లు కూడా కొంతవరకు ఇవ్వాలి. ఉదాహరణకు మొన్నటి వరకు ఇసుకను ఎవరికి వారు దోచుకున్నారు. ఇప్పుడు దానిని రెగ్యులైజ్ చేశాము. ఈ 5 నెలల్లో రాష్ట్రప్రభుత్వానికి రూ. 300కోట్లు ఆదాయం వచ్చింది. సంవత్సరం చివరకు చూస్తే ఇంకా రేట్లు తగ్గించి మొత్తం మాఫియాను అదుపు చేస్తే రూ. 700 నుండి రూ. 1000 కోట్లు ఆదాయం వస్తుంది. రెండవది బెరైటీస్ ఉంది. గతంలో ఏంచేశారో నాకు తెలియదు కానీ ఈ సంవత్సరం నుంచి నేను రెగ్యులైజ్ చేస్తున్నాను. రూ. 1000 నుండి రూ. 1500 కోట్లు ఆదాయం వచ్చే అవకాశం ఉంది. శేషాచలం అడవులలో ఉన్న ఎర్రచందనాన్ని దాదాపు 10 సంవత్సరాల పాటు స్మగ్లింగ్ చేశారు. దానిని ఎవ్వరూ పట్టించుకోలేదు. నేను అధికారంలోకి వచ్చిన తర్వాత ఎర్రచందనం స్మగ్లింగ్ వ్యవహారాన్ని ప్రక్షాళన చేస్తే, సీలు చేయబడిన అక్రమ రవాణా చేసే 10వేల మెట్రిక్ టన్నుల ఎర్రచందనం

దొరికింది. ఇప్పటికి 2,500 మెట్రిక్ టన్నుల ఎర్రచందనం వేలం వేశాం. దానివల్ల రూ. 850 కోట్ల ఆదాయం వచ్చింది. మొత్తం 8,500 మెట్రిక్ టన్నులు ఎర్రచందనాన్ని మనం అమ్మే పరిస్థితి వస్తుంది. ఈ పని పూర్తయ్యాక మేము కేంద్రప్రభుత్వంతో మాట్లాడుతున్నాము. ఎందుకంటే, "అడవులలో ఉండే చెట్లు మావి, మేము వాటిని కొట్టి అమ్ముకుంటామనే ఒక నిబంధన ఉంది." ఆ నిబంధనను కోసం కేంద్రప్రభుత్వ అనుమతిని కోరుతున్నాము. అప్పుడు వాటిని మనం అమ్ముకునే అవకాశం వస్తుంది. దీనిద్వారా ప్రతీ సంవత్సరం రూ. 2 లేదా 3 వేల కోట్లరూపాయల ఆదాయం వచ్చే అవకాశం ఉంది. ఆదాయం పెంచుకోవడానికి గల అన్ని మార్గాలను నేను అన్వేషిస్తున్నాను. దొంగలను కంట్రోల్ చేసి ఆదాయాన్ని పెంచుకోవానికి ఆలోచిస్తున్నాను. ఈ నిధులతో పాటు, కేంద్రప్రభుత్వం కొంత నిధులు ఇస్తే మరికొంత అప్పుచేసి ఆదాయాన్ని సమకూర్చుకోవచ్చు. కాబట్టి ఇరిగేషన్‌లో చాలా అధ్యయనం చేశాను. మీరు కూడా లెవల్స్ తీసుకోండి, ఎలా పర్మిట్ చేస్తాయో చూడండి, మనందరం కలిసి రాబోయే ఏడు సంవత్సరాలలో రాష్ట్రంలో కరువు లేకుండా చేయగలిగితే చరిత్రలో మిగిలిపోతుంది. దీని కోసం రాత్రింబవళ్లు పనిచేయడానికి నేను సిద్ధంగా ఉన్నాను.

శ్రీ ఎం. సుధాకర్ బాబు : సార్ మీరు ఇసుక మాఫియాను బాగా కంట్రోల్ చేశామంటున్నారు. డ్వాక్రా మహిళలకు కేటాయించామంటున్నారు, సిసి కెమెరాలు ఏర్పాటు చేశామంటుంన్నారు. కానీ, అదేమీ అక్కడ జరగడం లేదు. మీరు కంట్రోల్ చేసింది కేవలం 25 శాతం మాత్రమే. పూర్తి స్థాయిలో నియంత్రించగలిగితే ఇంకా ఆదాయాన్ని పెంచుకోవచ్చు.

శ్రీ నారా చంద్రబాబు నాయుడు : మాకు కూడా పనిచేసే మనుష్యులు కావాలి కదా. నేనూ, మా మంత్రులు క్షణం తీరికలేకుండా పనిచేసినా, మాకు వారసత్వంగా ఒక లెగసీ వచ్చింది. 10 సంవత్సరాలుగా పనిచేయకుండా వచ్చిన వారు ఉన్నారు.

SRI C.RAMACHANDRAIAH: Delegation of powers, మీకు కూడా శ్రమ తగ్గుతుంది.

శ్రీ నారా చంద్రబాబు నాయుడు : పూర్తిగా delegation of powers కాదు, no, you are thoroughly mistaken. మా మంత్రులందరూ కూడా కేటాయించిన పనులలో నిమగ్నమై ఉన్నారు. రాజధాని విషయంలో మా నారాయణ గారు అక్కడే ఉండి చూసుకుంటున్నారు. అదేవిధంగా, మా ఉమామహేశ్వరరావు గారిని కాలువల దగ్గరే ఉండమని చెబుతున్నాము. అదేవిధంగా ప్రమాదాలు జరగకుండా చూడమని మా మంత్రి చినరాజప్ప గారిని రోడ్డుమీదే ఉండమని చెప్పాను. మంత్రులు తమ శాఖలను సమన్వయం చేసుకోమని చెబుతున్నాము. "Ministers are accountable, no question of compromise" అని చెబుతున్నాము. కాబట్టి delegation అనే సమస్య లేదు, చెయ్యకపోతేనే సమస్య. తప్పకుండా ఇసుక పైన లాజికల్ కన్‌క్లూజన్ తీసుకువెళతాము. డిపోలు కూడా పెంచుతున్నాము. రెండవది, రిజిస్ట్రేషన్ కూడా పెంచుతున్నాము. లాస్ట్ మైల్‌లో ఎక్కువ ధర పడుతోందని రిపోర్ట్స్ వచ్చాయి. అదికూడా తగ్గించి, 2,3 రోజులలో ఇసుక వారికి చేరేవిధంగా, ధర ఎక్కువగా ఉన్నచోట దానిని అదుపు చేయడం, ఎవరైనా దొంగతనంగా తీసుకుపోయేదానిని కూడా అదుపుచేస్తాము.

తరువాత వ్యవసాయం. వ్యవసాయాన్ని మెరుగుపరిస్తే చాలా సమస్యలు పరిష్కారం అవుతాయి. ఇటీవలి కాలంలో "పొలం పిలుస్తోంది" కార్యక్రమాన్ని ప్రారంభించాము. రెండవది, చేపల పెంపకానికి మరెక్కడా లేని అవకాశాలు మన రాష్ట్రంలో ఉన్నాయి. ప్రస్తుతం మనం మొదటి స్థానంలో ఉన్నాము. అదేవిధంగా, ప్రపంచానికే కేంద్రంగా తయారయ్యే అవకాశం ఉంది. దీని పైన ఎక్కువ శ్రద్ధ పెడుతున్నాము. అదేవిధంగా, మట్టి పరీక్షల దగ్గరి నుండి వాల్యూ అడిషన్ వరకూ ఏ ఏ కార్యక్రమాలు చేయాలో అవన్నీ వర్కవుట్ చేస్తున్నాము. గతంలో పరిస్థితులు మీకు తెలుసు. కరెంట్ ఉంటే నీళ్లు ఉండేవి కాదు, నీళ్లుంటే

కరెంట్ ఉండేది కాదు. ఎరువుల కోసం లాఠీ దెబ్బలు. మరోప్రక్క MSP ఉండేది కాదు. చాలా సమస్యలు వచ్చేవి. చాలావరకూ అవన్నీ అదుపు చేయగలిగాము. ఈ రోజు కరువు వచ్చినా కొంతవరకూ తట్టుకోగలిగాము. రైతు సాధికారక సంస్థను పెట్టాము. దాని ద్వారా కూడా కొంత నిధులు అవసరమైతే తీసుకుంటాము. నేను చెప్పిన విధంగా ప్రతీ ఒక్క కుటుంబానికి రూ. 1.50 లక్షలు రుణమాఫీ మొదటిదశ ముగిసింది. రెండవదశ మొదలయ్యింది. మేము ఇచ్చిన మాట నిలబెట్టుకుంటాము. 3.5 శాతం మంది మాత్రం రూ.1.50 లక్షల కంటే ఎక్కువ ఋణం చేశారు. మొత్తం రూ.14 వేల కోట్లు అప్పు చేశారు. రూ. 1.50లక్షలు మాత్రమే మాఫీ చేస్తానని వారికి నేను ముందుగానే చెప్పాను. గైడ్‌లైన్స్‌లో ఎక్కడైనా మిస్ అయితే చెప్పండి. కొంతమంది తప్పు చేసి, సింగిల్ విండోలో బ్యాంకులలో డ్రా చేశారు. వాళ్ల మీద చర్యలు తీసుకుంటాము. ఇది చేయడమే కాకుండా మరోప్రక్క చూస్తే రైతు ఆత్మహత్య చేసుకుంటే గతంలో avoid చేశాము. కానీ ఈ రోజు ధైర్యంగా ముందుకు వచ్చాము. ఏ రైతు ఆత్మహత్య చేసుకున్నా, రూ. 5 లక్షల రూపాయలు ఎక్స్‌గ్రేషియా ప్రకటించాము. రూ. 1.50లక్షలు అప్పు తీర్చడానికి, రూ. 3.50లక్షలు తన కుటుంబం బాగు చేయడానికి ఖర్చుపెడుతున్నాము. ఈ విషయంలో ధైర్యంగా ముందుకు వచ్చిన ప్రభుత్వం ఈ తెలుగుదేశం ప్రభుత్వం. వ్యవసాయాన్ని నష్టం లేకుండా చేయడం ద్వారా ఏ రైతు ఆత్మహత్య చేసుకోరు. మరోప్రక్క కరువు కూడా ఉంది. దానికి ప్రత్యేక ప్యాకేజీ ఇవ్వడం జరిగింది. 238 మండలాలు, 7 జిల్లాలను కరువు ప్రాంతాలుగా గుర్తించి, ఈ ప్రాంతాలకు రూ.1532 కోట్లు ఇవ్వమని కేంద్రప్రభుత్వానికి లేఖ రాయడం జరిగింది. సెంట్రల్ టీం ఇంకా మన రాష్ట్రానికి రాలేదు. త్రాగునీటికి రూ. 139 కోట్లు రిలీజ్ చేశాము.

రా. 7.30

డ్రై ఫాడర్‌కి రూ. 85 కోట్లు ఖర్చవుతుందని అంచనా వేశాము. డ్రై ఫాడర్ ఉంటే ఒక యానిమల్‌కి 5 కేజీలు మూడు రూపాయలకే ఎంత గడ్డి కావాలంటే అంత వారికి ఇస్తున్నాము. Concerted fodder ఉంటే అది రూ.4/- ల చొప్పున 11 కేజీలు రూ.11/- లు సబ్సిడీ ఇస్తున్నాము. రెండు కేజీలు పర్ యానిమల్‌కి ఇస్తున్నాము. దీనికి ఖర్చు రూ. 85 కోట్లు అవుతుంది. ఇది కాకుండా వేజ్ ఎంప్లాయిమెంట్ కోసం 3 రోజుల నుండి 150 రోజులు చేశాము. దీనికి రూ.562 కోట్లు అవుతుంది. మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్‌కి, పంచాయితీ రాజ్‌కి ఈ సంవత్సరం నీళ్లు చాలా కొరత ఉంది, మీరు ఏమైనా చేసి, ట్రాన్స్‌పోర్టేషన్ ద్వారా ప్రతిరోజు కనీసం రెండురోజులకొకసారైనా నీళ్ల సరఫరా చేయండి, ఎట్టి పరిస్థితుల్లో ఇది జరగాలని ఆదేశాలిచ్చాము. మేము చాలా వరకు శ్రద్ధ పెడుతున్నాము. కంట్రోల్ రూమ్ కూడా పెట్టి అన్ని విధాలుగా ప్రయత్నిస్తున్నాము. ఈ మూడు నెలలు గడిచిపోతే భవిష్యత్తులో మనకు వెసులుబాటు కలుగుతుంది. NTR సృజల స్రవంతి పెట్టి దాని ద్వారా కొన్ని మోడల్స్ వర్కవుట్ చేశాము. ఆ మోడల్స్ సఫలం అయితేనే ప్రభుత్వం గాని, ప్రైవేటు ద్వారా గాని వెయ్యి కోట్ల రూపాయలు ఖర్చు పెట్టి మొత్తం నీళ్లిచ్చే అవకాశం వస్తుంది. అది కూడా వర్కవుట్ చేస్తున్నాము. మనం వ్యవసాయ బడ్జెటును కూడా విడిగా పెడుతున్నాము. ఇది రెండవ సారి జరుగుతుంది. మనం సోషల్ సెక్టార్‌లో ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్, అదేవిధంగా ఎస్సీ, ఎస్టీ పిల్లలు విదేశాలకు వెళ్లడానికి ప్రోగ్రామ్ పెట్టాము. బీసీ సబ్ ప్లాన్‌ను ఈ సంవత్సరం తీసుకువస్తున్నాము. బీసీలు తీసుకున్న లోన్స్, అప్పులు అన్నీ పూర్తిగా రద్దు చేస్తున్నాము. అదే విధంగా మత్స్యకారులు, చేనేత కార్మికులు, యాదవులు, గౌడ, సెట్టిబలిజ, బోయ, రజకులు మొదలైన వారున్నారు. వాళ్ల వృత్తికి సహకరించవలసిన అవసరం ఉంది. ఇంతకుముందు ఆదరణ కార్యక్రమం క్రింద వారికి ఆధునిక పనిముట్లు ఇచ్చాము. మరల అలాంటి కార్యక్రమం చేపట్టి, పెద్దఎత్తున వారికి ఆధునిక పనిముట్లు ఇవ్వాలని అనుకుంటున్నాము. అదేవిధంగా, మైనారిటీల కోసం ఒక కార్యక్రమం చేపడుతున్నాము. డ్వాక్రా మహిళలకు సంబంధించి 7 మిలియన్ సంఘాలు ఉన్నాయి. 70 లక్షల మంది పనిచేస్తున్నారు. ఋణాల

రద్దు గురించి ప్రకటించిన తరువాత వారు ఋణాలను చెల్లించకపోతే బ్యాంకు వారు ఆ ఋణాలకు సంబంధించిన వడ్డీని వారి మీద వేశారు. అవి కూడా మాఫీ చేస్తున్నాము. మహిళా సాధికారత సంఘాల ద్వారా ప్రతి డ్వాక్రా మహిళకు రూ. 10,000/-ల చొప్పున మేము అప్పుచేసైనా సరే వారికి డబ్బులిచ్చే బాధ్యత తీసుకుంటాము. అందుకుగాను సుమారు రూ.7 నుంచి 8 వేల కోట్లు ఖర్చవుతుంది. అయినా కూడా ప్రతి ఒక్క డ్వాక్రా మహిళకు రూ. 10,000/-ల చొప్పున ఇస్తాము. NTR భృతి క్రింద ఏప్రియల్ నుండి మరో రెండు లక్షల వృద్ధాప్య పింఛనుదారులు అదనంగా కలుస్తున్నారు. అక్కడక్కడ కొంత మంది miss అయ్యారు. వారికి కూడా ఇస్తాము. ఇప్పటి వరకు మనం ప్రతి కుటుంబానికి 20 కేజీల బియ్యం ఇస్తూ వస్తున్నాము. అయితే ఇప్పటి నుంచి ప్రతి కుటుంబ సభ్యునికి 5 కేజీల బియ్యాన్ని ఇవ్వడం జరుగుతుంది. అంతేగాక ఇప్పటి వరకు రేషన్ కార్డులు లేని వారికి కూడా కొత్త కార్డులు ఇచ్చే బాధ్యత మా ప్రభుత్వం తీసుకుంటుంది. దాని ఎన్యూమరేషన్ ఈ నెలలో పూర్తి చేసి, వచ్చే నెల నుంచి కూడా కొత్త కార్డులు ఇచ్చే పని చేపడతాము. డ్రైవర్ల కోసం యాక్సిడెంట్ ఇన్సూరెన్స్ కింద ప్రవేశపెట్టిన రూ.5,00,000/-లు కూడా అమలులోకి వస్తుంది. ఈ మధ్యకాలంలో విద్య, ఆరోగ్య రంగాల పరిస్థితి కూడా చాలా దయనీయంగా తయారైంది. విద్యాపరంగా చూస్తే మన రాష్ట్రం 30వ స్థానంలో ఉంది. 73% all India average literacy ఉంటే మనది 67.41శాతం మాత్రమే ఉంది. గతంలో 1991-2001 సంవత్సరాలకు గాను 17 శాతం వృద్ధిని తీసుకువచ్చాము. అప్పటి నుండి ఈ రోజు వరకు కేవలం 6 శాతము మాత్రమే వృద్ధి తీసుకురాగలిగారు. Teachers constituency ఎం.ఎల్.సి లు ఉన్నారు, వారి సహకారం మాకు కావాలి. ఎందుకంటే మన విద్యను ముందుకు తీసుకువెళ్లాల్సిన అవసరం ఉంది. నా దృ ష్టిలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని ఒక నాలెడ్జ్ స్టేట్ గా, ఎడ్యుకేషన్ హబ్‌గా తయారు చేయాలని ఉంది. దీనికి మీ సహకారం చాలా అవసరం. ఫలితాలు చూస్తే చాలా నిరాశగా ఉన్నాయి. దీనిని పూర్తిగా మనం అమలు చేయాల్సిన అవసరం ఉంది. అదేవిధంగా ఆరోగ్యానికి సంబంధించి MMR, IMR, Nutrition లలో చాలా తక్కువగా ఉన్నాము. దీనిని కూడా అభివృద్ధి చేయడానికి అన్ని చర్యలు తీసుకుంటున్నాము.

డా. ఎం. గేయానంద్ : అధ్యక్షా, ప్రభుత్వ ఆసుపత్రులు చాలా దయనీయమైన పరిస్థితిలో ఉన్నాయి. ఈ మధ్య కాకినాడకు వెళ్లినప్పుడు వేల మంది పేషెంట్లు మెడికల్ కాలేజ్ హాస్పిటల్‌లో ఉన్నారు. వాళ్లకు సేవలు అందించడానికి మీరు కృషి చేస్తే ఆ ఘనత మీ ప్రభుత్వానికే దక్కుతుంది. మెడికల్ కాలేజ్ హాస్పిటల్స్, వైద్య విధాన పరిషత్‌లు, ఏరియా ఆసుపత్రులు మొదలైన వాటిని బలోపేతం చేయడానికి మీరు ఏదో ఒక ప్రయత్నం చేయాలి. ఈ ఆసుపత్రులలో ఉన్న ఖాళీలను భర్తీ చేయడానికి, నవ్యాంధ్రప్రదేశ్‌లో ఉన్న ప్రభుత్వ ఆసుపత్రులను బలోపేతం చేయడానికి సైంటిఫిక్‌గా, టెక్నికల్‌గా చెప్పగలిగే ఒక హెల్త్ కమీషన్ వేస్తే ప్రజలకు చాలా మేలు చేసినవారవుతారని తమద్వారా ముఖ్యమంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ నారా చంద్రబాబునాయుడు : అధ్యక్షా, సభ్యులు డా. ఎం. గేయానంద్ గారు చెప్పినట్లు గానే దీనికి సంబంధించి నిపుణుల ఆలోచనలను కూడా తీసుకున్నాము. అదేవిధంగా దీనిలో మన డిపార్టుమెంటు వారుకూడా ఉన్నారు. Tertiary గానీ, ప్రైమరీగాని ఏవిధంగా బాగుచేయాలి అనే దానిపై పరిశీలిస్తున్నాము. చాలామంది ఉద్యోగస్థులు, నా దగ్గరకు వచ్చి ప్రభుత్వ ఆసుపత్రుల చూసుకోమంటే అది మాత్రం వీలు కాదు సార్ మేము ప్రైవేటు ఆసుపత్రులలోనే పెట్టామన్నారు. నేను వెళ్లి వారిని అడిగాను. మీరు కండిషన్స్ improve చేస్తే అప్పుడు మేము ప్రభుత్వ ఆసుపత్రులలో తీసుకుంటామని నాతో అన్నారు. As on today conditions బాగాలేవని అందరూ వెనక్కి వెళ్లే పరిస్థితి వచ్చింది. దీనికి ఒక డిపార్టుమెంటు అనేది ఇంకా పూర్తిగా నా కంట్రోల్‌లోకి రాలేదు. మీరు చెప్పిన దానికి నేను కూడా బాధపడుతున్నాను. నేను కూడా మొన్న వెళ్లి చూశాను. దీనిని ప్రక్షాళన చేయవలసిన అవసరం ఉంది. ఎలాంటి చర్యలు తీసుకుంటే ఇది ప్రక్షాళన అవుతుందో ఒక నిపుణల కమిటీ వేసి, శ్రద్ధ పెట్టి, మానిటరింగ్ చేస్తాము. త్వరలో మంచి

ఫలితాలు వచ్చే విధంగా ఏ ప్రయత్నాలు చేయాలో అన్ని ప్రయత్నాలు చేసి దీనిని ప్రక్షాళన చేస్తామని మీ అందరికి హామీ ఇస్తున్నాను. ఆ దృష్టిలోనే ఉన్నాము. విద్య, ఆరోగ్యం ముందుగా చేయాల్సి ఉంది. ముందుగా ఈ రెండింటిని చేద్దాము. ఈ రోజు 30 శాతం పెరుగుదల అర్బన్ సెక్టార్ నుండి వస్తుంది. అయితే ఈరోజు అర్బన్ సెక్టార్‌లో వారు మంచినీరు, మురుగుదొడ్లు, లా అండ్ ఆర్డరును కోరుకుంటారు. కానీ ఈరోజుల్లో అన్ని మున్సిపాలిటీలు చాలా భయంకరంగా తయారయ్యాయి. అందుకనే దీనిని ప్రక్షాళన చేయాలనుకుంటున్నాము. గార్బేజ్ కలెక్షన్ నుండి, సాలిడ్ వేస్ట్ మేనేజ్‌మెంట్ నుంచి అనేక విధాలుగా ఆలోచించి ప్రతి ఒక్క మున్సిపాలిటీని గ్రోత్ సెంటర్‌గా చేయడం, పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చేయడం, త్రాగునీటిని కల్పించడం మొదలైనవన్నీ కూడా వర్క్ అవుట్ చేస్తున్నాము. ఇప్పటికే కొద్దిగా అభివృద్ధి చేశాము, భవిష్యత్తులో ఇంకా అభివృద్ధి చేస్తాము. అదే సమయంలో మన సభ్యులకు ఒక రిజర్వేషన్ ఉంది. రాజధాని అంటే మామూలుగా ఒక ఆఫీసు కట్టుకుంటే సరిపోతుందని అభిప్రాయం ఉంది. ఈ ఆలోచన నుండి మనం బయట పడాలి. ఆలోచనలోనే పేదరికం ఉంటే మనం ఆచరణలో ఏమి చేయలేము. ఎందుకంటే, హైదరాబాదును అభివృద్ధి చేశాము కాబట్టి తెలంగాణాకు మిగులు బడ్జెటు వచ్చింది. ఈ తెలంగాణా రాష్ట్రంలో ఔటర్ రింగ్‌రోడ్, మైక్రోసాఫ్ట్, ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్టు వంటివి ఆరోజుల్లో నేనే అభివృద్ధి చేశాను. ఇవన్నీ చేయడం వల్ల ప్రజలకు సంపద వచ్చిందని నాకు తృప్తి కలిగింది. ప్రజలు బ్రహ్మాండంగా ఉన్నారనే ఒక ఆనందం నాకు ఉంది. దానివల్ల తెలంగాణా రాష్ట్రానికి సర్‌ప్లస్ బడ్జెటు వచ్చింది.

శ్రీ సి. రామచంద్రయ్య ః అధ్యక్షా, income generation assets ఏవైతే ఈ హైదరాబాదులో పెట్టారో, అవి ఏ ప్రాంతంలో పెట్టినా కూడా ఈ ఆదాయం వచ్చేది.

శ్రీ నారా చంద్రబాబు నాయుడు ః అధ్యక్షా, సభ్యులు రామచంద్రయ్యగారు ఒకటి గుర్తు పెట్టుకోవాలి. Decentralized administration జరగాలి. నేనందుకనే పోయినసారి రాజధాని గురించి ప్రకటించినప్పుడు ఏ జిల్లాకు ఏమి చేస్తామనేది ప్రకటించాను. దానిని ఫాలో అప్ చేస్తున్నాము. అయినప్పటికీ కూడా రాజధానికి వచ్చిన అడ్వాంటేజ్ అన్ని ప్రాంతాలకు రాదు. అది సభ్యులు గుర్తు పెట్టుకోవాలి. ఇంతకు ముందు హైదరాబాదు అభివృద్ధి కోసం నేను విదేశాలకు వెళ్లి, వారిని హైదరాబాదుకి రమ్మని అడిగితే, వాళ్లు ముందుగా పాకిస్థాన్‌లో ఉన్న హైదరాబాదా? ఇండియాలో ఉన్న హైదరాబాదా? అని అడిగేవారు. ఎలా రావాలని అడిగేవారు. మీరు ముందుగా బాంబేకి వచ్చి, అక్కడి నుండి ఉదయం 9 గంటలకు ఫ్లైట్ ఉంది, హైదరాబాదు వచ్చి మరుసటి రోజు వెళ్లండి అని అన్నాను. వాళ్లేమో మీ ప్రాంతానికి ఎందుకు రావాలి? బాంబేలో వ్యాపారం చేసుకోవచ్చు కదా అనే వాళ్లు. అంటే వాళ్ల ఉద్దేశం ఏమిటి? అసలు వాళ్లు ఎందుకు వస్తారు?

రా. 7.40

నేను హైదరాబాదుకు రమ్మంటే హైదరాబాదులో ఇంటర్నేషనల్ స్కూల్స్ ఉన్నాయా, మీ హైదరాబాదులో గోల్ఫ్ కోర్టు ఉందా? మీ హైదరాబాదులో evining life ఉందా అని వారు సవాలక్ష ప్రశ్నలు వేసారు. బేగంపేట ఎయిర్‌పోర్టులో అప్పట్లో షాపింగ్ మాల్ ఉండేది. ఆ షాపింగ్ మాల్‌ను ముఖ్యమంత్రిగా నేను సందర్శించాను. అప్పట్లో అది ఒక పెద్ద షాపింగ్‌మాల్. బయటివాళ్లు వచ్చినప్పుడు వాళ్లకు ఒక షాపింగ్ మాల్ కావాలి, హోటల్ కావాలి, evening life కావాలని వాళ్లు కోరుకుంటున్నారు. అలా చెప్పి లేదు లేదు నా conditions ప్రకారం రమ్మంటే మన దగ్గరకు వచ్చే పరిస్థితి ఉండదు. ఊరూరు అభివృద్ధి చేయలేము. ప్రారంభంలో మూడు మెగాసిటీలను పెట్టుకున్నాము. అవి నూతన రాజధాని, విశాఖపట్నం, తిరుపతి. 14 కార్పొరేషన్స్ ఏవైతే ఉన్నాయో ఇవి కూడా పెట్టుకున్నాము. ప్రతి కార్పొరేషన్‌లో రాబోయే

ఒకటి, రెండు సంవత్సరాలలో Mini Convention Center, Exhibition Center, ఒక హోటల్, అదే విధంగా షాపింగ్ మాల్ కూడా కట్టి ప్రతి ఒక టౌన్ కూడా develop అయ్యే విధంగా ఒక కార్యక్రమాన్ని పెట్టుకున్నాము. ఈ మూడు సెంటర్లలో మాత్రము పెద్ద ఎత్తున పెట్టాము. నేను ఆరోజు convention center కట్టాను, కడితే ఇది జరగదనుకున్నారు. నేను 10,000లకు పెట్టమన్నాను, ఆ రోజు దుబాయి గవర్నమెంటు ఎ.మ్.ఆర్ ప్రాపర్టీస్ 7,000కు పెట్టారు. ఈ రోజు వరల్డ్ కాన్ఫరెన్స్‌లు అని ఇక్కడకు వచ్చాయి. కాన్ఫరెన్స్ హాళ్ళలోనే కదా వివాహాలు జరుగుతున్నాయి. మొన్న వెళ్లినప్పుడు అడిగాను, ఇంకా వివాహాలే జరుగుతున్నాయా, కాన్ఫరెన్స్‌లు వస్తున్నాయా? లేదు సార్ ఇప్పుడు improve అయింది. 60,55 శాతం కాన్ఫరెన్స్‌లు వస్తున్నాయి. 40, 45 శాతం పెళ్లిళ్ళు జరుగుతున్నాయి అని చెప్పే పరిస్థితికి వచ్చాము. మన దగ్గర కూడా multi purpose కి ఉపయోగించుకుంటే బిగినింగ్‌లో viability వస్తుంది. After some time వీటన్నింటికి కూడా మంచి sustainability వస్తుంది. అందుకే మీరు చూస్తే... ఈ రోజు మహారాష్ట్రకు ఎక్కడ నుంచి ఆదాయం వస్తుంది? అక్కడ రెండు సిటీలే (బాంబే,పూణే ) ఉన్నాయి. తమిళనాడుకు మద్రాసు నుంచి, కర్ణాటకకు బెంగుళూరు నుంచి ఆదాయం వస్తుంది. ఈ సిటీలను మీరు చూసారు . మొత్తం ముంబాయి సిటీకి 630చ.కి.మీ. అదే విధంగా ముంబాయి మెట్రో 4,357 చ.కి.మీ, తమిళనాడు సిటీ 426 చ.కి.మీ అదే విధంగా మెట్రో 1186చ.కి.మీ, బెంగుళూరు సిటీ 741చ.కి.మీ అదే విధంగా మెట్రో 1276 చ.కి.మీ, హైదరాబాదు సిటీ 650 చ.కి.మీ, మెట్రో 7100 చ.కి.మీగా ఉన్నాయి. ఇలాంటివన్ని వాళ్లు అభివృద్ధి చేసుకున్న తరువాత మనం కూడా అలాంటి ప్రణాళికలు లేకుండా ఏదో గవర్నమెంటు ఆఫీసులు కట్టండి అని అంటున్నారు. ఈ రోజు గాంధీనగర్‌ను మీరు చూసే ఉంటారు 55 సంవత్సరాలు అయింది వారు ఇదే మాదిరిగా గవర్నమెంటు ఆఫీసులనే కట్టారు. వాళ్లు పగలంతా అక్కడనే ఉండి సాయంత్రం అహ్మదాబాదుకి వచ్చే వారు, అలాంటి రాజధాని వల్ల మనకు ఇబ్బందులు వస్తాయి. అందుకనే నేను ఆలోచించిన తరువాత ఈ రోజు మనకు వచ్చే రాజధాని కూడా వరల్డ్ క్లాస్ రాజధాని రావాలి. సమస్యలు ఉన్నాయి, సమస్యల్లో అవకాశాలు కూడా ఉన్నాయి. దీంట్లో ఒక్కొక్కసారి కొంతమందికి కొన్ని అవకాశాలు రాకపోవచ్చు. ఒక సంక్షోభం అందులో ఒక అవకాశం. అందుకే వరల్డ్ క్లాస్ సిటీనీ కట్టాలని చాలా స్పష్టంగా, ఒక పట్టుదలతో ఉన్నాను. విశాఖపట్నంలో హుద్ హుద్ తుఫాను వచ్చింది. విశాఖపట్నం పని అయిపోయిందని అందరూ అనుకున్నారు. కానీ ఏమీ కాలేదు. ఈ రోజున మొత్తం అమెరికన్ గవర్నమెంటు ముందుకు వచ్చి స్మార్ట్ సిటీకి వచ్చారు బ్రహ్మాండమైనటువంటి పెట్టుబడులు వస్తున్నాయి. రాబోయే రోజులలో విశాఖపట్నం, విజయవాడ, తిరుపతి ఈ మూడు కూడా నగరాలుగా తయారవుతాయి. అన్ని టవర్స్‌ను కూడా ఒక గ్రోత్‌సెంటర్స్‌గా తయారు చేసే బాధ్యతను మా ప్రభుత్వం తీసుకుంటుంది. ఈ రోజు విద్యారంగాన్ని వికేంద్రీకరణ చేస్తుండడం మీరు చూసారు. విశాఖపట్నంలో ఐ.ఐ.టి. సంస్థ వస్తుంది. తిరుపతిలో కూడా పెట్టాము,అదే విధంగా IIITని కర్నూలులో పెట్టాము. సెంట్రల్ యూనివర్సిటీని అనంతపురమునకు ఇచ్చాము. NIT ని west Godavariకి ఇచ్చాము. పెట్రోలియం విశ్వవిద్యాలయాన్ని East Godavari కి ఇచ్చాము. అదే విధంగా ఈ రోజు గుంటూరులో అగ్రికల్చర్ యూనివర్సిటీ All India Medical Institute ఇవన్నీ వచ్చాయి. విజయనగరంలో ట్రైబల్ యూనివర్సిటీని పెట్టాము. ఇలాంటివన్నీ కూడా పెట్టుకుంటే ఎప్పటికప్పుడు మనము ముందుకు వెళ్లే పరిస్థితి వస్తుంది. ఈ విషయాన్ని గుర్తుపెట్టుకోవాలని నేను కోరుతున్నాను. అదే విధంగా Industry, చాలా పెద్దఎత్తున్న Industries కోసం మనము ప్రయత్నం చేస్తున్నాము. పాలసీలన్ని finalize చేసాము. Easy of doing business పెట్టాము. 21రోజులలో అన్నింటికి అనుమతి ఇవ్వాలనీ అనుకుంటున్నాము. e-bills ని కూడా తీసుకొచ్చాము. నిన్న మొన్న మీరు చూసినటువంటి ఏషియన్ పెయింట్స్ కానీ, అదే విధంగా హీరో మోటార్స్ ఇవన్నీ వస్తున్నాయి. మనకు ఇండస్ట్రీ పాలసీగానీ వస్తే ఇంకా ఎక్కువగా వచ్చే అవకాశం ఉంది. అది కూడా workout చేస్తున్నాము. Infrastructure ఒకటి తక్కువ ఖర్చుతో ఎక్కువ పనులు చేసేటువంటి అవకాశం వస్తుంది. ఆ రోజు నేను

గంగవరము, కాకినాడ, కృష్ణపట్నం తీసుకొని వచ్చాను. ఈ రోజున మళ్లీ అన్ని పోర్ట్‌లు కూడా తీసుకుంటూనే , భావనపాడు టెండర్స్ పిలిస్తే మంచి స్పందన వచ్చింది. వెనుబడిన జిల్లా అయిన శ్రీకాకుళం జిల్లా భావనపాడు ద్వారా ఆ జిల్లాలో బ్రహ్మాండమైన ఆర్థిక అభివృద్ధి జరిగే పరిస్థితి వస్తుంది. Port cum Industrial town ship ని తయారు చేస్తాము. ఇలాంటివన్నీ workout చేస్తున్నాము. సర్వే సెక్టారుపైన కూడా పెద్దఎత్తున దృష్టి పెడుతున్నాము. Skill development పైన కూడా దృష్టి పెడుతున్నాము. ఈ రోజు డెవలప్‌మెంట్ కావాలంటే స్కిల్ డెవలప్‌మెంట్ ఉండాలి. సీమెన్స్ సంస్థ దానికోసం ముందుకు వచ్చింది. 90 శాతం వాళ్లు డబ్బులు ఇస్తున్నారు రూ.2,500 కోట్లు వాళ్ళు, మనం రూ. 350,400 కోట్లు ఖర్చు పెడితే మొత్తం రూ.3 వేల కోట్లతో స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్స్ పెట్టడానికి ముందుకు వచ్చారు. చాలా మంది ముందుకు వస్తున్నారు. అవన్నీ కూడా workout చేస్తున్నాము. ఇది కాకుండా ఈ రోజు మీరు చూస్తే ఈ 9 నెలల్లో నేను చేయని ప్రయత్నం లేదు. అన్ని ప్రయత్నాలు చేసాను. సింగపూర్, జపాన్ వెళ్లాను. ఢిల్లీలో 130 మంది అంబాసిడర్స్ వస్తే ప్రపంచంలో ఉన్న అంబాసిడర్స్ అందరిని అడ్రస్ చేసాను. Defense aero space బెంగళూరులో జరిపిన దానికి వెళ్లాను. సిటీ బ్యాంకుకు వెళ్లాను. హెచ్.ఎస్.బి.సి. మీటింగుకు వెళ్లాను. నేను ఎక్కడికి వెళ్లినా పెద్దఎత్తున్న ప్రయత్నం చేసి, వాళ్లను convince చేసి ఆంధ్రప్రదేశ్‌లో పెట్టబడులు పెట్టండి. అదే విధంగా, అభివృద్ధికి ముందుకు రమ్మని కోరుతున్నాము. మన పాలసీలన్నీ కూడా చెప్పాము. వాళ్లుకూడా positive గా వచ్చే పరిస్థితికి వచ్చారు. ఈ రోజు మీరు చూస్తే మనం స్మార్ట్‌కు పిలుపునిచ్చాము. స్మార్ట్ వార్డుకు కూడా పిలుపునిచ్చాము. ఆంధ్రప్రదేశ్‌ను ఒక స్మార్ట్ ఆంధ్రప్రదేశ్‌గా తయారు చేయాలని పబ్లిక్ ప్రయివేటు పార్టనర్‌షిప్‌తో ముందుకు పోతున్నాము. ఎం.ఎల్.ఎలు, ఎం.పిలు, ఎం.ఎల్.సిలను, మనకున్న ప్రయివేటు సెక్టార్ అందరి ని కూడా request చేస్తున్నాను. మీ మ్యానేజ్‌మెంట్‌ను పిలిపించి మీరు డబ్బును పెట్టగలిగితే **సి.ఎస్.ఆర్** ద్వారా ఖర్చుపెట్టండి. వాళ్లను కూడా development చేయమని అడుగుతున్నాను. పబ్లిక్, ప్రైయివేటు భాగస్వామ్యంతో కొత్త concepts ను తీసుకొస్తున్నాము. Energyలో మనం కొన్ని వేలకోట్లు ఖర్చు పెడుతున్నాము. దీంట్లో proper research గానీ, ప్రాపర్ కోచింగ్‌గానీ లేదు. అందుకనీ energy కోసం ఒక యూనివర్సిటి కానీ, deemed universityగాని, autonomous Institutionను గాని ఏర్పాటు చేస్తాము. అదేవిధంగా నీళ్ల కోసం కొన్ని వేల కోట్లు ఖర్చు పెడుతున్నాము. వాలంటరి ఉండేది, అది ఇప్పుడు లేదు. చాలా సమస్యలు ఉన్నాయి. ఒకటి నీళ్ల కోసం, క్రీడల కోసం, and logistics, Andhra Pradesh is ideally suitable for logistics. South East Asia కి మనము మధ్యలో ఉన్నాము. సింగపూర్, మలేషియా, థాయిలాండ్ , సౌత్‌కొరియా, జపాన్, షంగాయి, షంజ్ నుంచి రావాలంటే మన ద్వారా రావాలి. లేకపోతే all the way west coastలో గుజరాత్‌కి వెళ్లాలి. దానికి రెండు మూడురోజులు ఎక్కువ సమయం పడుతుంది. కాబట్టి ఆంధ్రప్రదేశ్‌ను ఒక లాజిస్టిక్ హబ్‌గా తయారు చేయాలని, Gateway to Indiaగా తయారు చేయాలని మనం అనుకోవడం జరిగింది. దానికి logistics deemed university క్రిందకానీ, ఒక autonomous Institution క్రింద పెట్టాలనీ ఆలోచిస్తున్నాము. Hospitality భవిష్యత్‌లో టూరిజానికి చాలా డిమాండ్ ఉంది. మంచి వనరులు ఉన్నాయి. నా లెక్క ప్రకారం ఆంధ్రప్రదేశ్‌లో ఉన్నటువంటి ప్రదేశాలు మరెక్కడా లేవు. West Godavari, East Godavari ని చూస్తే water& Cococunt Garden కేరళ కంటే బ్రహ్మాండంగా ఉంది. అలాగే ప్రక్కన సముద్రము ఉన్నది. ఇలాంటి వసతులు ఎక్కడా లేవు. విశాఖపట్నానికి వెళితే రెండు గంటల్లో అరకు వ్యాలీ, లంబసింగీ వెళ్ళ వచ్చు. సమ్మర్ రిసార్ట్ ఒక ప్రక్క సముద్రము ఒక ప్రక్కన కొండలు ఉన్నాయి. రాయలసీమలో కూడా ఎకోటూరిజం, టెంపుల్ టూరిజంకు చాలా అవకాశాలు ఉన్నాయి. ఇంకా వేరేచోట బీచ్‌లు ఉన్నాయి అందుకనీ Hospitality Institute పెట్టాలనీ, అదే విధంగా ఆ క్వా కల్చర్ గురించి మీకు ముందే చెప్పాను. సుమారుగా రూ.25కోట్లు మనకు టర్నోవర్ వస్తుంది. ఇది బాగా చేస్తే రూ.2లక్షల కోట్లు రూపాయలు తీసుకొని పోయి ఆ క్వా కల్చర్‌కి ఆంధ్రప్రదేశ్‌ని రాజధాని చేసే అవకాశం ఉంటుంది. దానిపైన కూడా

ఆలోచిస్తున్నామని నేను మీకు తెలియజేస్తున్నాను. అదే విధంగా ఈ రోజు మన గౌరవ శాసన సభ్యులకు తెలియజేసేది ఏమనగా ఒకటి రాయలసీమ, కొన్ని రాయలసీమ జిల్లాలు బాగా వెనకబడి ఉన్నాయి. మొత్తంగా చూస్తే అన్ని జిల్లాలు కూడా వెనుకబడి ఉన్నాయి.

రా.7.50

దానికోసం కర్నూలు నుంచి నేరుగా నూతన రాజధానికి 6 వరుసల రహదారి ఒకటి, అనంతపూర్ నుంచి ఆ రహదారులను కలిపే విధంగా మరొక రహదారిని తీసుకురావడం. వీటన్నింటిని కూడా పెద్దఎత్తున నెట్‌వర్క్‌లోకి తీసుకువస్తున్నాం. అలాగే విద్యుత్తును పరిష్కరించగలిగాము. మౌలిక సదుపాయాలకు కూడా వెడుతున్నాం. కేంద్ర ప్రభుత్వం ద్వారా రైల్ నెట్‌వర్కుకు సంబంధించి కూడా సంప్రదించడం జరుగుతోంది. రోడ్డు నెట్ వర్క్ మనకు చాలా అధ్వాన్నంగా ఉంది. దాని గురించి కూడా మేము వివిధ మార్గాలను ఆలోచిస్తున్నాం. క్రొత్త పాలసీలో ముందుకు వస్తాము. ఇప్పటికే మనం సుమారు రూ.3,000, రూ.4,000 కోట్ల వరకూ ఖర్చు పెడుతున్నాం. అవసరమైతే మరికొన్ని డబ్బులను మొబిలైజ్ చేద్దాము. మధ్యప్రదేశ్‌ను ఒక బెస్ట్ మోడల్‌గా క్రియేట్ చేశారు. అది బి.ఓ.టి., బి.ఓ.ఓ.టి., మొదలైన పద్ధతులలో అభివృద్ధి చేసి సుమారు 25,000 కి.మీ. బెస్ట్ రోడ్డు నెట్ వర్కును తయారు చేశారు. గవర్నమెంట్ ఆఫ్ ఇండియా నేషనల్ హైవేస్‌ను కూడా వారికి ఇచ్చే పరిస్థితి వచ్చింది. దానివల్ల డబ్బులు కూడా బాగా వచ్చి, వారు బాగా చేస్తున్నారు. అటువంటి మెరుగైన వ్యవస్థ కోసం, ఈ ప్రభుత్వం ఆలోచిస్తోందని చెప్పి తమ ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

ఎట్టి పరిస్థితులలో రాయలసీమ ప్రాంతాన్ని అభివృద్ధి చేయవలసిన అవసరం ఉంది. ఇప్పటికే చాలా పరిశ్రమలు వస్తున్నాయి. అక్కడ నీటి వసతి వచ్చి, విద్యుత్తును కూడా ఇవ్వగలిగితే బావుంటుంది. అక్కడ మినరల్ వెల్త్ కూడా బావుంది. అది బెంగుళూరుకు దగ్గరగా ఉండడమే కాకుండా, కర్నూలు, హైదరాబాదుకు కూడా దగ్గరగా ఉంటుంది కాబట్టి, పెద్ద ఎత్తున పరిశ్రమలు వచ్చే అవకాశం ఉంది. మరొక ప్రక్క నార్త్ ఆంధ్రా. ఇది కూడా మనకు చాలా ముఖ్యమైనది. శ్రీకాకుళం, విజయ నగరం ప్రాంతాలు చాలా వెనుకబడి ఉన్నాయి. వాటిని కూడా అభివృద్ధి చేయవలసిన అవసరం ఉంది. ప్రకాశం జిల్లా పైన కూడా ప్రత్యేక శ్రద్ధ పెడతాము.

శ్రీ జూపూడి ప్రభాకర రావు : మా ప్రకాశం జిల్లా మిగిలిన 13 జిల్లాల కన్నా చాలా చాలా వెనుకబడి ఉంది. కొంచెం దానిపైన కూడా శ్రద్ధ పెట్టండి సార్.

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు : ప్రభాకర రావు గారూ..... తప్పకుండా, ఇప్పుడే చెపుతున్నాను. ప్రకాశం జిల్లాపైన కూడా శ్రద్ధ పెడతాను. మీకు వెలిగొండ, రామతీర్థం వస్తే, మీ జిల్లా బాగుపడిపోతుంది. వెలిగొండ వస్తే, మీ జిల్లా బాగుపడినట్లే. ఎందుకంటే, వెలిగొండ పై నుంచి వస్తుంది. ఆ ప్రాంతం అంతా గ్రావిటీతో నీరు వచ్చే అవకాశం ఉంది. We are concentrating on it. అదృష్టవశాత్తూ, మీ జిల్లాలో దొనకొండ, కనిగిరి దగ్గర కూడా భూములు బాగా దొరికాయి. కానీ, కొంతమంది అక్కడ రాజధాని వస్తుందనే ఒక ఆలోచన పెట్టుకుని భూములు కొనడం మొదలుపెట్టారు. అంతవరకూ చేస్తే బానే ఉంటుంది. కానీ, వాళ్ళు మర్డర్లు చేసే పరిస్థితికి వచ్చారు. అక్కడ ఒక మర్డర్ జరిగింది కాబట్టి బయటకి వచ్చింది, ఇంకా ఎంత మంది ఉన్నారో నాకైతే అర్థం కావడం లేదు. పర్సనల్ అజెండా పెట్టుకుని రాజధాని కోసం పోరాడుతున్నారంటే, ఏం చెప్పాలో నాకు అర్థం కాలేదు. ఏది ఏమైనప్పటికీ మనం ఈ ప్రాంతాలపైన మరింత దృష్టిసారించవలసిన అవసరం ఎంతైనా ఉంది.

ఇక మరొక అంశం ఏమిటంటే, ఎన్.డి.ఎ. and also Andhra Pradesh Government. మనకు చాలా వరకు రావాలి. కానీ, ఇప్పటికి బడ్జెట్‌లో పెట్టింది మాత్రం మనకు ఆశాజనకంగా లేదు, మీరు మీ కన్

సర్వీను చూపించారు. ఈ రోజు నేను కూడా ఆలోచించేది 29 రాష్ట్రాలలో మనది ఒక రాష్ట్రం. వాళ్ళకు మొన్నటివరకూ కొన్ని ఇబ్బందులు ఉన్నాయని మంత్రులు చెప్పారు. వారి ఇబ్బందుల కంటే మన ఇబ్బందులు ఇంకా చాలా ఉన్నాయి. మీరు కూడా గుర్తుపెట్టుకోవలసింది ఏమిటంటే, ఎన్నికల ముందు తెలుగుదేశం, బీజేపీ పార్టీలు రెండూ కలిసి పోటీ చేశాము. ఎన్‌డిఎ లో భాగస్వాములుగా తెలుగుదేశం ఉంది. ఇక్కడ ప్రభుత్వంలో బీజేపి ఉంది. అయితే, అదే సమయంలో రాష్ట్రాన్ని అభివృద్ధి చేయడంలో అవ సరమైన సహాయాన్ని మనం ఎట్టి పరిస్థితులలో సాధించుకోవలసిన అవసరం ఉంది. నిన్న, మొన్న మీ అంద రికంటే ముందు నేనే స్టేట్‌మెంట్ ఇచ్చాను. నేను కూడా కేంద్రంలో గట్టిగా చెప్పాను. అక్కడ నెగోషి యేట్ చేసి, మాట్లాడుతున్నాం. నిన్ననే అరుణ్ జైట్లీ గారు కూడా విదేశాల నుంచి వచ్చారు, ఆయనతో కూడా మాట్లాడాము. నేను కూడా గొంతెమ్మ కోరికలు ఏమీ కోరలేదు. త్వరలోనే మనకు పరిష్కారం చూపించమని అన్నాం. మీరు విభజన చేశారు, ప్రజలు కావాలని కోరుకోలేదు. బలవంతంగా విభజన చేశారు. ఆ విభజన తరువాత మనకు చుట్టుప్రక్కల రాష్ట్రాలు ఏవైతే ఉన్నాయో, వారితో సమానంగా అభివృ ద్ధి అయ్యే వరకూ మీరు మాకు చేయూతను ఇవ్వవలసిన అవసరం ఉందని చెప్పాము. ఎందుకంటే, ఆ తరువాత మనకు అవసరం లేదు. మనం కూడా కష్టపడి అభివృద్ధి దిశలో ముందుకు వెడుతూ, సంపాదించుకుంటాము. అలా కాకుండా, వారికి ఒక బెస్ట్ ఎకో సిస్టం ఉండి, వారి దగ్గర డబ్బులు ఉండి, మనల్ని వారితో పోటీ చేయండి అంటే, అది కాని పరిస్థితి కనిపిస్తోందని చెప్పాను. తప్పకుండా రాబోయే రోజులలో మంచి జరుగుతుందని నాకు ఒక నమ్మకం ఉంది. నేను ఏ మాత్రం రాజీలేని ప్రయత్నం చేస్తాను.

శ్రీ పి. జె. చంద్రశేఖర రావు : సార్, మీ నాయకత్వంలో అఖిలపక్ష సమావేశాన్ని ఏర్పాటు చేసి, సాధ్య మైనంత త్వరగా ఒక ప్రతినిధి బృందాన్ని తీసుకుని, వారిని కేంద్రప్రభుత్వం వద్దకు తీసుకువెళ్ళి, మనకు రావలసిన వాటిని సాధించేందుకు ఒక ప్రణాళిక, ఒక ఆలోచన ఏమైనా చేస్తున్నారా?

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు : నేను అవసరం అయినప్పుడు నా ప్రయత్నాలు కొన్ని చేసిన తరువాత చెపుతాను. ఒక్కొక్కసారి అందరం కూడా లేనిపోని రాజకీయం చేస్తే, మనం మంచి కంటే చెడు చేసుకున్నవాళ్ళం అవుతాము. ఇక్కడ అందరూ వారి వారి అభిప్రాయాలు చెపుతున్నారు, అందులో తప్పు లేదు. నేను కూడా చెప్పాను, మీరు చెప్పారు, బిజెపి వారు కూడా చెప్పారు. అదే సమయంలో మనం వారికి కొంత సమయం ఇచ్చి వారితో మాట్లాడిన తరువాత, అప్పుడు కూడా కాకపోతే మనం ఏ విధంగా ముందుకు వెళ్ళాలో తగిన ప్రయత్నం చేద్దాం. అవసరం అయినప్పుడు తప్పకుండా అందరి సహాయం తీసుకుంటానని మీ అందరికీ హామీ ఇస్తున్నాను. నేను మిమ్మల్ని పిలిచి ఎప్పటికప్పుడు బ్రీఫ్ చేస్తూ ఉంటాను. మనకు కొన్ని రోజులలో ఒక అవగాహన వస్తుంది.

శ్రీ పి. జె. చంద్రశేఖర రావు : ఈ విషయం మీద అయినా మీరు అఖిలపక్షాన్ని ఏర్పాటు చేస్తే బావుంటుంది.

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు : నేను చెపుతాను. సరైన సమయంలో నేను అఖిలపక్షాన్ని పిలిచి మాట్లాడతాను. ఎందుకంటే, ఇప్పటివరకూ ఏమేమి ఉన్నాయో అన్నీ చెప్పాను. ఇవన్నీ మనం సాధించుకోవలసిన అవసరం ఉంది. అదేవిధంగా, మాకు ఒక అవగాహన వస్తే, మిమ్మల్ని కూడా పిలిచి మాట్లాడతాను. అల్టిమేట్‌గా మనకు పోలవరం ప్రాజెక్టు రావాలి, మన రాష్ట్రం బాగు పడాలి. కేంద్రం సహకరిస్తే తప్ప ఇది సాధ్యం కాదు. స్పెషల్ స్టేటస్, స్పెషల్ ప్యాకేజ్, రాజధానికి డబ్బులు, అదేమాదిరిగా విశాఖపట్టణం మొదలైన వాటికి మనకు రావలసిన డబ్బులు ఉన్నాయి. ఇవన్నీ వర్కవుట్ చేద్దాం. టైం టు టైం మీరు కూడా వింటున్నారు. వీటిపైన మీకు కూడా ఒక అవగాహన వస్తే మిమ్మల్ని పిలుస్తాను. నా ఆలోచన అంతా ఏమిటంటే – ఏ ప్రయత్నం చేసి అయినా, మనం మనకు రావలసిన వస్తువులు తెప్పించుకో

గలిగితే రాష్ట్రం బాగుపడుతుంది. కష్టాలలో ఉన్నప్పుడు కన్‌ఫ్రంటేషన్ కాదు, కష్టాలలో ఉన్నప్పుడు సాధ్యమైనంతవరకూ చేసుకుంటూ పోయి, అవసరమైనప్పుడు గట్టిగా ఒత్తిడి తెచ్చేందుకు మనమందరం కలిసి అడుగుదాం, అప్పుడు వర్కవుట్ చేద్దాం.

శ్రీ పి. జె. చంద్రశేఖర రావు ః సార్, అందరినీ కాన్ఫిడెన్స్‌లోకి తీసుకోండి.

శ్రీ సి. రామచంద్రయ్య ః అది కాదు సార్, కొట్లాడేటప్పుడు మమ్మల్ని, లేకపోతే మీరా...

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు ః లేదు మీరు చేస్తున్నారు, మేము చేస్తున్నాము. మీ పాటికి మీరూ పోరాడుతున్నారు. నా పాటికి నేనూ పోరాడుతున్నాను. మీరు అపోజిషన్‌లో ఉన్నారు కాబట్టి, గట్టిగా మాట్లాడుతున్నారు. మేము కూడా స్నేహంగా ఉన్నా, ప్రభుత్వంలో ఉన్నా నా కంటే ముందు మీరేమీ చెప్పలేదు. నేనే చెప్పాను. 14వ ఫైనాన్స్ కమీషన్ రూ.22,000కోట్లు ఇస్తే, మీరందరూ బ్రహ్మాండంగా ఉందని అనుకున్నారు. నేను ఆ రోజు కుప్పంలో ఉండి, నాలుగు గంటల సమయం అధ్యయనం చేసి మరీ చెప్పాను.

SRI C. RAMACHANDRAIAH : Sir, I was the first man to react in Delhi. ఇది 61 శాతం కన్నా మించలేదని, గత సంవత్సరం కన్నా అలొకేషన్ తగ్గింది.

SRI N. CHANDRA BABU NAIDU : No, What I was saying is 61 శాతం ఒక యాంగిల్ అయితే, ఆంధ్రప్రదేశ్‌కు ఇచ్చిన రెవెన్యూ డెఫిసిట్ రూ.22,000కోట్లు ఇస్తే బ్రహ్మాండంగా వచ్చిందని అందరూ అనుకున్నారు. ఆ విషయం నేను చెప్పిన తరువాతనే మీరందరూ మళ్ళా ప్రారంభించారు. ఎందుకంటే, నేను ఆ రోజు అధ్యయనం చేసిన తరువాత, ఈ రూ.22,000కోట్లు ఆంధ్రప్రదేశ్‌కి ప్రత్యేకంగా ఇవ్వలేదు, అన్ని రాష్ట్రాలకు ఏ విధంగా ఇచ్చారో, ఒక పాలసీ ప్రకారం మనకు ఇచ్చారు. మనకంటే మీరు జమ్మూ కాశ్మీరుకు సుమారు రూ.59,000కోట్లు, హిమాచల్ ప్రదేశ్‌కి రూ.44,000కోట్లు ఇచ్చారు. విభజన తరువాత మనకు ఇచ్చింది ఏమీ లేదని మొదట నేను చెప్పిన తరువాతే మీరందరూ మార్చుకుని చెప్పారు. పత్రికలలో కూడా బాగా ఇచ్చారని వ్రాశారు.

శ్రీ బి. చెంగల్ రాయుడు ః సార్, మొదటి రోజు ఏ.పి. ఇన్ హ్యాపి, ఏ.పి. ఇన్ బి.పి అని రెండవ రోజు, ఏ. పి. ఆన్ ఓ.పి అని మూడవ రోజు పత్రికలలో వ్రాశారు. అవన్నీ మనకు అనుకూలంగా ఉండే పత్రికలే.

(సభలో సభ్యుల నవ్వులు)

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు ః మీరందరూ గుర్తుపెట్టుకోవలసింది అందరూ విపరీతంగా పొగిడారు కానీ, ఎవరూ వాటిని అధ్యయనం చేయలేదు. నా బాధ అంతా ఏమిటంటే, నేను రాత్రింబగళ్లు ఈ అంకెలన్నీ చూస్తున్నాను కాబట్టి, నేను ఆ అంకెలన్నీ తెప్పించిన తరువాత ఇది కరెక్టు కాదని, కేంద్ర ప్రభుత్వం ఇవన్నీ కావాలని చేయలేదనే అభిప్రాయంలో వాళ్ళు ఉన్నారు. ఎందుకంటే, ఆంధ్రప్రదేశ్‌కి అన్యాయం జరగలేదని, రూ.22,000కోట్లు వచ్చాయి, ఇంకా మీకు డబ్బులు ఏమీ ఇవ్వనవసరం లేదనే పరిస్థితికి వచ్చారు. ఇంక ఆంధ్రప్రదేశ్‌కు ఎటువంటి సమస్యలు లేవు, డబ్బులు వచ్చేశాయని నాతో ఫైనాన్స్ మినిస్టర్ చెప్పారు. ఆయనకు ఎవరు చెప్పారంటే, వాళ్ళ అధికారులే చెప్పారు.

శ్రీ సి. రామచంద్రయ్య ః ఆయన నాకు పర్సనల్‌గా చెప్పారు. 14th Finance Commission will take care of everything, don’t worry.

SRI N. CHANDRABABU NAIDU: That’s what I am saying నేను అదే చెప్పాను. అందరూ అదే అభిప్రాయానికి వచ్చారు. మా వాళ్లు కూడా ఆ రోజు సాయంత్రం రూ.22,000కోట్లు బ్రహ్మాండంగా

ఉంది, ఇంకా ఏం కావాలని అందరూ ఆనందపడ్డారు. ఆ సమయంలో నేను కుప్పంలో ఉండి అన్నీ అధ్యయనం చేసిన తరువాత అందరితో సమావేశాలు పెట్టుకుని, టెలీ కాన్ఫరెన్స్ చేసిన తరువాత, మరుసటి రోజు కూడా రెండు గంటలు అధ్యయనం చేసి, మధ్యాహ్నం 1.00 గంటకు ప్రెస్ కాన్ఫరెన్స్‌లో చెప్పాను. అప్పుడే మళ్ళా అందరూ రికవర్ అయ్యి వెనక్కి వెళ్ళి టెస్ట్ చేసుకున్నారు. ఒక్కొక్కసారి క్యారీ అయిపోతూ ఉంటారు. కాబట్టి, అటువంటివన్నీ జరిగాయి.

మరొక అంశం తెలంగాణకు సంబంధించింది. ఈ రోజు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మొన్నటి వరకూ అందరం కలిసి ఉన్నాము. అందులో కూడా మీరు తెలుగుదేశం పార్టీ గురించి ఆలోచిస్తే, తెలుగువారి ఆత్మ గౌరవం కోసం, తెలుగు వారి భవిష్యత్తు కోసం పెట్టినదే ఈ తెలుగుదేశం పార్టీ. శ్రీ ఎన్.టి. రామారావు గారు తెలుగువారి కోసం పార్టీని పెట్టి ఎనలేని సేవలను అందించారు. ఇందులో కాంగ్రెస్, ఇతర పార్టీలు కూడా ఉన్నాయి. ఆ పార్టీలు కూడా తెలుగుదేశం పార్టీని ఆదరించి, గౌరవించారు. నేను 9 సంవత్సరముల పాటు ముఖ్యమంత్రిగాను, 10 సంవత్సరముల పాటు ప్రతిపక్ష నాయకుడిగా ఉన్నాను. ఈరోజు విభజన జరిగిన తరువాత, భౌగోళికంగా విభజన జరిగినా, మానసికంగా కలిసి ఉండవలసిన అవసరం ఉంది. దీనికి నేను అనేక సందర్భాలలో అనేక ప్రయత్నాలు చేశాను. విభజన చట్టంలో పెట్టినటువంటి అంశాలను తూ.చ. తప్పకుండా పాటిద్దాము. True spirit లో ముందుకు వెడదాం. అదేవిధంగా ఆంధ్రప్రదేశ్‌కు జరిగిన నష్టాన్ని కేంద్రప్రభుత్వం పూడ్చవలసిన అవసరం ఉంది.

రా.08.00

వాళ్లు ముందుకు రావాలి. మనకు లెవల్ ప్లేయింగ్ ఫీల్డ్ వచ్చేవరకు చేయూతనివ్వాలి. నేను మొన్న కూడా అన్నాను. వాటర్ విషయంలో గొడవ జరిగితే, నాగార్జునసాగర్ వద్ద పెద్దఎత్తున పోలీసులను మోహరించి మనవాళ్లు, తెలంగాణా వాళ్లు కలహించుకునే పరిస్థితులు వస్తే, కరెక్టు కాదని చెప్పి నేనే స్వయంగా ఫోన్ చేసి తెలంగాణా ముఖ్యమంత్రి శ్రీ కె. చంద్రశేఖర్ రావు గారితో మాట్లాడాను. ఆయన కూడా గతంలో నాతోపాటు కలిసి పనిచేసిన వ్యక్తి కావడం వల్ల, నేను మాట్లాడిన తరువాత, మరుసటి రోజే మీటింగ్ పెట్టుకున్నాము. పంటలు ఎండిపోకుండా కాపాడటానికి నిర్ణయం తీసుకున్నాము.

అదేమాదిరిగా కరెంటుకు సంబంధించి, కృష్ణపట్నం థర్మల్ పవర్, హిందూజా పవర్ విషయం నాలుగైదుసార్లు పేపర్లలో వచ్చినప్పుడు చెప్పాను. తెలంగాణా రాష్ట్ర ముఖ్యమంత్రికి చాలాసార్లు నేను చెప్పిందేమంటే – మనిద్దరమైనా కూర్చుందాము. పెద్దమనుషులను పెట్టన్నా నిర్ణయం చేద్దాము, కావాలంటే కేంద్రం దగ్గరైనా కూర్చుందాము, సమస్యను సానుకూలంగా పరిష్కారం చేసుకుందాము, దానివల్ల రెండు ప్రాంతాల్లో ఇబ్బందులు ఉండవని చెప్పాను. కానీ, వారు ఆ ప్రయత్నంలో లేరు. ఈ రోజు కూడా ఒక మాట మాట్లాడారు. హైదరాబాదుని టీఆర్ఎస్ పార్టీ వచ్చి అభివృద్ధి చేయలేదు. I am sorry to say. రామచంద్రయ్య గారి పార్టీ వచ్చి అభివృద్ధి చేయలేదు. నేను ఫౌండేషన్ వేసిన తరువాత, వీళ్లు కంటిన్యూ చేశారు.

శ్రీ సి.రామచంద్రయ్యః అప్పుడు నేను మీతోపాటే ఉన్నాను సార్.

శ్రీ నారా చంద్రబాబు నాయుడుః అవును. అప్పుడు మీరు నాతోపాటే ఉన్నారు. అప్పుడు చేసిన డెవలప్‌మెంట్ తప్ప మరేం లేదు. ఎకోసిస్టం క్రియేట్ అయ్యింది. అది కంటిన్యూ అయ్యింది. మొత్తం ఆదాయం వచ్చింది కాబట్టి ఇప్పుడంటున్నాడు. 14వ ఆర్థిక సంఘం చెప్పిందని అంటున్నారు. ఏమని చెప్పింది? తెలంగాణాకు ఆదాయం ఎక్కువ ఉంది, ఆంధ్రాకు తక్కువ ఆదాయం ఉంది కాబట్టి, ఇన్ని రోజులూ ఆదాయం ఎక్కువగా ఉందని వక్రీకరించి మాట్లాడే పరిస్థితిలో ఉన్నారు. అది కరెక్టు కాదు. ఎవరి వల్ల అభివృద్ధి జరిగింది, ఏవిధంగా జరిగింది, ఎక్కడ జరిగిందనేది కనీసం బజార్లో ఆటోడ్రైవర్‌ని అడిగినా

చెబుతారు. అలాంటివన్నీ వస్తున్నాయి. కానీ, తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం మాత్రం తెలంగాణా రాష్ట్రంలో ఉండే ప్రభుత్వంతో కూడా సన్నిహిత సంబంధాలుండాలని భావిస్తోంది. అదేమాదిరిగా రాజకీయాలు వేరు. ఆంధ్రప్రదేశ్‌లో తెలుగుదేశం పార్టీ ఉంది, తెలంగాణాలో టీఆర్ఎస్ పార్టీ ఉంది.

మిస్టర్ ఛైర్మన్ః తెలుగు జాతి ఒక్కటే. భావితరాలకు కూడా ఆదర్శజాతి.

శ్రీ నారా చంద్రబాబు నాయుడుః తెలుగు జాతి ఒక్కటే. ఆదర్శజాతి. అదేమాదిరిగా తెలుగువారు ఎక్కడున్నా కలిసిమెలిసి ఉండాలి. అయితే, ఇంకోమాట చెబుతున్నాను. కలిసిమెలిసి ఉండాలంటే, మళ్లీ కలుస్తారా, రెండు రాష్ట్రాలను కలిపేస్తారా అని కొంతమంది అడుగుతున్నారు. రెండు రాష్ట్రాలూ మళ్లీ కలిసే సమస్య రాదు గానీ, పెళ్లిళ్లు చేసుకోవడానికి, కలిసి ఉండటానికి, బంధుత్వాలు కలుపుకోవడానికి ఇబ్బంది లేదు. తెలుగు మాట్లాడేవాళ్లందరూ ఐకమత్యంతో ఉండాల్సిన అవసరముంది. కలిసిమెలిసి ముందుకు పోవాలి. కలిసి అభివృద్ధి కావాలన్నది తెలుగుదేశం ప్రభుత్వం ఆకాంక్ష. అందుకనే, చాలా స్పష్టంగా నేను అనేకసార్లు అప్పీల్ చేశాను. కేంద్రానికి కూడా అప్పీల్ చేశాను. మళ్లొక్కసారి అప్పీల్ చేస్తున్నాను. కేంద్ర ప్రభుత్వం, రెండు రాష్ట్ర ప్రభుత్వాలు కూర్చుని, సమస్యలన్నింటినీ పరిష్కారం చేసి, ఈ ప్రాంత అభివృద్ధి కోసం, తెలుగువారి అభివృద్ధి కోసం ముందుకు పోవాల్సిన అవసరముంది. ఆ అప్పీలే తెలంగాణా ప్రభుత్వానికి కూడా చేస్తున్నానని తమ ద్వారా తెలియజేస్తున్నాను అధ్యక్షా.

ఇకపోతే, నేను ఎన్ని ప్రయత్నాలు చేయాలో, అన్ని ప్రయత్నాలూ చేశాను. ఇంకా ప్రయత్నం చేస్తూనే ఉన్నాను. ఉమ్మడి రాష్ట్రంలో నేను 9 సంవత్సరాలు ముఖ్యమంత్రిగా పనిచేశాను. 10 సంవత్సరాలు అపోజిషన్ లీడర్‌గా పనిచేశాను. ఇప్పుడు మళ్లీ ముఖ్యమంత్రినయ్యి పనిచేస్తున్నాను. ఒక్కొక్కసారి రాజకీయాలను చూస్తే, ముఖ్యంగా మా అసెంబ్లీలో చూస్తే ఎంత బాధవేస్తుందంటే రానురాను విలువలు పడిపోతున్నాయి.

శ్రీ బి.చెంగల్‌రాయుడుః అందుకనే ఇక్కడకు వచ్చి కూర్చోండి సార్. మీకూ బాగుంటుంది, మాకూ బాగుంటుంది.

(సభలో నవ్వులు )

శ్రీ నారా చంద్రబాబు నాయుడుః చెంగల్ రాయుడు గారూ.. నేను బార్న్ ఫైటర్‌ని. నేను అనుకున్న సంకల్పం..

శ్రీ బి. చెంగల్ రాయుడుః సార్, మీరు నాకన్నా ఫైటరా?

శ్రీ నారా చంద్రబాబు నాయుడుః మీరు ఒక లెవల్లో ఫైట్ చేశారు. నాకన్నానా అని మీరంటే, ఈ దేశంలో ఇంతకన్నా ఫైట్ చేసిన నా స్థాయి నాయకుడు ఎవ్వరూ లేరు. రాజకీయ పోరాటం చేయడంలో నా స్థాయి నాయకుడు ఈ దేశంలో ఎవరున్నారు చెప్పండీ? 228 రోజులు పాదయాత్ర ఎవరు చేశారు? అదే మాదిరిగా ఎన్ని పోరాటలు చేశాము? దేని కోసం చేశాము. ప్రజల కోసం చేశాము. నేను ఒక ధృఢ సంకల్పంతో ఉన్నానంటే, ఏదిఏమైనా సరే ముందుకు పోవడమే తప్ప, నా జీవితంలో వెనక్కు వచ్చిన సందర్భమేదీ లేదు. భవిష్యత్తులో కూడా ఉండబోదు.

అధ్యక్షా, ఈ సందర్భంగా ఈ రోజు ఈ సభ ద్వారా రాష్ట్ర ప్రజలందరికీ ఒక విజ్ఞప్తి చేస్తున్నాను. రాష్ట్ర విభజన జరిగిందనేది ఎంత వాస్తవమో, ఇబ్బందులు, కష్టాలున్నాయనేది కూడా అంతే వాస్తవం. అలాగే, అవకాశాలు చాలా ఉన్నాయనేది కూడా యథార్థం. అయితే, ఆ అవకాశాలను అందిపుచ్చుకోకుండా మనం రాజకీయాలు చేసుకుంటూ పోతే, లేనిపోని సమస్యలు సృష్టించుకుంటూపోతే జాతి నష్టపోతుంది. ఈ రోజు

మనకుండే సరౌండింగ్స్‌లో చూస్తే, పెద్ద, పెద్ద రాష్ట్రాలు, అందులోనూ బాగా డెవలప్ అయిన రాష్ట్రాలు ఎకో సిస్టం బెటర్‌గా ఉండేవి ఉన్నాయి. వాటితో పోటీ పడాలంటే మనకు కష్టం తప్ప మరొకటి లేదు. దీన్ని ఫోకస్ చేసుకుంటూ మనం ముందుకుపోవాల్సిన అవసరముంది.

నేను అందుకే ఒక విజన్ డాక్యుమెంట్ తయారు చేశాను. ఏ రాష్ట్రం కూడా గతంలో ఇలా విజన్ డాక్యుమెంట్ తయారు చేసిందని నేను అనుకోవడం లేదు. 2050కి విజన్ డాక్యుమెంట్ తయారు చేసుకున్నాము. అన్ని ఇష్యూస్‌లో కూడా చాలా స్పష్టత తీసుకున్నాము. అందరి సహకారం తీసుకుని, అభివృ ద్ధి చేయాలనే ధ్యేయంతో ముందుకు పోతున్నాము. 2029 నాటికి ఈ దేశంలో పేదరికం లేని, ఆర్థిక అసమానతలు లేని, ఆరోగ్యకర, ఆనందదాయక సమాజ నిర్మాణమే మా ప్రభుత్వ ధృడ సంకల్పం. దానికోసం మేము రాత్రింబగళ్లు కష్టపడతాము. ఇక్కడుండే నాయకులందర్నీ కోరుతున్నాము. మీ ద్వారా ప్రజల్ని కూడా కోరుతున్నాము. మీకు అప్పుడప్పుడు కొన్ని రాజకీయ కంపల్షన్స్ ఉన్నా, మీకు కొన్ని ఆలోచనలు ఉన్నా, నేను చెప్పినవి మీరు విన్న తరువాత ఏది వాస్తవమో మీరు కొంచెం ఆలోచించుకోండి. నేను చెప్పింది వాస్తవమైతే సహకరించండి. రాజకీయ అజెండా కంటే, వ్యక్తిగత ఆలోచనల కంటే సమాజానికి సేవ చేయడం ముఖ్యమనేది నా భావన. ఆ సేవా కార్యక్రమంలో పూర్తిగా సహకరించవలసిందిగా మిమ్మల్ని కోరుతున్నాను. మీరు కూడా మీ ఆలోచనలివ్వండి. మీ ఆలోచనలు ఆచరణసాధ్యంగానూ, ఫలితాలు రాబట్టగలవన్న నమ్మకం నాకు కలిగితే, తప్పకుండా ఆలోచిస్తాను. ఆలోచించి వాటిని కూడా అమలు చేస్తాను.

శ్రీ సి. రామచంద్రయ్యః ఎక్కడ సార్? లాస్ట్ టైం గవర్నర్స్ స్పీచ్‌లో ఇన్‌క్లూజివ్ గ్రోత్ అన్నారు. ఈసారి స్పీచ్‌లోనూ ఇన్‌క్లూజివ్ గ్రోత్. ఎక్కడ ఇన్‌క్లూజివ్ అవుతుంది. ఎప్పుడన్నా మీరు అపోజిషన్ పార్టీల వారిని పిలిచి మాట్లాడుతున్నారా? మీకు మీరే నిర్ణయాలు తీసుకుంటున్నారు.

శ్రీ నారా చంద్రబాబు నాయుడుః ఇన్‌క్లూజివ్ గ్రోత్‌కి, ఇన్‌క్లూజివ్ టాక్‌కి సంబంధం లేదని అంటాను.

SRI.C.RAMACHANDRAIAH: Sir, inclusive growth involves policy decision. When you are taking a policy decision, you have to take into confidence all the political parties in the State.

శ్రీ నారా చంద్రబాబు నాయుడుః రామచంద్రయ్య గారూ.. రెండు విషయాలు. నేనేమంటున్నానంటే... ఎప్పుడైనా గానీ నాకు మంచి పేరు రావాలని రామచంద్రయ్య కోరుకుంటాడు. చెడ్డ పేరు రావాలని కోరుకుంటాడా! ఎప్పుడూ కోరుకోడు. కానీ, కాంగ్రెస్ పార్టీకి లాభం రావాలని కోరుకుంటాడు. అది రాదు. ఆ విషయం ఆయనక్కూడా తెలుసు. అదేమాదిరిగా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నుండి ఆదిరెడ్డి అప్పారావు గారు ఇక్కడున్నారు. ఆయన నాకు మంచి పేరు రావాలని కోరుకుంటాడా! కోరుకోడు. ఎందుకంటే, వాళ్ల నాయకుడు చూస్తాడు. అదేమాదిరిగా నేను ఏమంటున్నానంటే – నాకు ప్రజలు ఓటు వేశారంటే, ఈ రోజు ప్రజలు నా మీద నమ్మకం పెట్టుకున్నారు. మనం ఒక హిస్టారికల్ క్రాస్ రోడ్‌లో నిలబడి ఉన్నాము. ఆ పరిస్థితుల్లో ఆ రోజున అభద్రతా భావానికి లోనయ్యి, ఇన్‌సెక్యూరిటీతో ఫీలయ్యి, ఈయన వస్తే తప్ప ఈ రాష్ట్రాన్ని ఎవ్వరూ బాగు చేయలేరన్న భావనతో ప్రజలు నాకు ఓటు వేసి గెలిపించిన తరువాత, ఈ రోజున నేను పడుకునే సమయం తప్ప, మిగిలిన సమయమంతా ఏం చేస్తే మనం బాగుపడతామని ఆలోచించే పరిస్థితుల్లో ఉన్నాను.

ఇంకా చెప్పాలంటే, నేను మీరు చెప్పిన విషయాలన్నీ వింటున్నాను. రామచంద్రయ్య గారు మంచి మాట చెప్పారంటే తప్పకుండా వింటాను. ఒకవేళ చెడ్డమాట చెప్పారంటే, అలా ఎందుకు చెప్పారని కూడా ఆలోచిస్తాను. ఆలోచించి, ఆలోచించి ఏం చేస్తే బాగుంటుందనేది ఆలోచించిన తరువాత, మీరు ఏం చెప్పినా

నేను మాత్రం స్ట్రెయిట్‌గా రైట్‌పాత్‌లోకి వెళ్లిపోతాను. అటూ, ఇటూ చూసే సమస్యే ఉండదు. ఇప్పుడు నా ధ్యేయం ఈ రాష్ట్రాన్ని బాగుచేయడం. దానికోసం ఒక సంకల్పం పెట్టుకున్నాను. ఎట్టి పరిస్థితుల్లో దాన్ని సాధించి తీరాలనేది నా ఆలోచన. ఇంతకుముందు కూడా మీరు గుర్తు పెట్టుకోండి. ఆ రోజున కూడా ఇదేమాదిరిగా పనిచేశాము. ఆ రోజున నేను వేసిన ఫౌండేషన్ వల్ల, ఈ రోజున మంచి ఫలితాలు వచ్చాయి. రామచంద్రయ్య గారూ.. మీరందరూ కూడా నాతో కలిసి పనిచేశారు. కానీ, ఇంత పెద్ద ఎత్తున పని జరిగిన సందర్భాలు మునుపు లేవు.

హైదరాబాదును ఇదే మాదిరిగా 20 సంవత్సరాల తరువాత చూస్తే, ప్రపంచంలో 130 వ సిటీ. భారతదేశంలో నెంబర్‌వన్ సిటీ. నేను చాలెంజ్ చేస్తున్నాను. హైదరాబాదు చుట్టుప్రక్కల 165 కి.మీ. రోడ్డుని 16 సంవత్సరాల ముందు కన్సీవ్ చేశాము. అది కూడా 6 లైన్ల రోడ్డు. అది ఈ రోజు హైదరాబాదుకు ఒక మణిహారంలా తయారైంది. బెంగుళూరుకు గానీ, చెన్నైకు గానీ, బాంబేకు గానీ, ఢిల్లీకి గానీ అలాంటి రోడ్డు లేదు. అలాంటి రోడ్డును మేము ఆ రోజున క్రియేట్ చేశాము. ఆ రోజున ఇంజనీరింగ్ కాలేజీలు, మెడికల్ కాలేజీలు పెడుతున్నప్పుడు చాలా మంది అపోజ్ చేశారు. అదే ఈ రోజు హ్యూమన్ రిసోర్స్ డెవలప్‌మెంట్‌కు శ్రీరామరక్షగా తయారైంది. నేను ఐటీ కంపెనీలు తెస్తే అపోజ్ చేశారు. ఈ రోజు ఆ ఐటీ కంపెనీలే ఆదాయాన్ని మిగిల్చే పరిస్థితికి వచ్చాయి. హైటెక్ సిటీ విషయానికి వస్తే, ఆ రోజున మీ నాయకుడు. అప్పుడు మీ నాయకుడు కాదనుకోండి. ఆయన అనేవాడు, బేగంపేట ఎయిర్‌పోర్టు నుండి హైటెక్‌సిటీకి రోడ్డు వేస్తే సరిపోతుందా, ఇదేనా డెవలప్‌మెంట్ అని మాట్లాడేవాడు.

శ్రీ సింగం బసవపున్నయ్యః ఎవరండీ ఆయన?

శ్రీ నారా చంద్రబాబు నాయుడుః వాళ్ల జిల్లా నాయకుడు. ఆయన్నే అడగండి.

శ్రీ సి. రామచంద్రయ్యః మేము యాక్సెప్ట్ చేస్తాం సార్. You have created an island of prosperity amidst ocean of poverty. పేదరికం చాలా వైడ్‌గా ఉన్నప్పుడు, మీరొక ప్రాస్పెరిటీ ఐల్యాండ్ కట్టారు. మిగతాదంతా అటెండ్ కాలేదు. అదే మా గ్రీవెన్స్.

శ్రీ నారా చంద్రబాబు నాయుడుః నేను చెప్పేదేమిటంటే, రాబోయే రోజుల్లో ఇన్‌క్లూజివ్ గ్రోత్ రేట్ ఏదైతే చెప్పామో, దానికే మిషన్ అప్రోచ్ తీసుకున్నాము. పర్ క్యాపిటా ఇన్‌కం, బెటర్ లివింగ్ స్టాండర్డ్స్ అనేవి కొన్ని ప్రాంతాలకే, కొద్దిమంది వ్యక్తులకు మాత్రమే పరిమితం గాకుండా ఆర్థిక అసమానతలు తగ్గించే విధానానికి పోతాము. అదేమాదిరిగా సంపద సృష్టించలేకపోతే మాత్రం మనం ఈ కాంపిటీటివ్ వరల్డ్‌లో సర్వైవ్ కాలేము. అది జరగాలి. అందుకనే చెబుతున్నాను. నాకు కష్టాలున్నాయి. ఈ రోజున వెయ్యి రూపాయల చొప్పున పెన్షన్లు ఇస్తున్నాము. మరో రెండు లక్షల పెన్షన్లు ఇవ్వబోతున్నాము. అదేమాదిరిగా 5 కేజీల బియ్యమిస్తున్నాము. రూ.500 నుండి రూ.1500 వరకు పెన్షన్లు పెంచి ఇస్తున్నాము. ఇలా ఇంకా ఎంత చేసినా తక్కువే. ఎస్సీ, ఎస్టీ ఋణాలు, రైతు ఋణాలను మాఫీ చేశాము. మధ్యలో సంక్రాంతి కానుక ఇచ్చాము. అవసరమైతే ఇంకా ఎక్కువ చేస్తాము. పేదవారికి ఏం చేయాలన్నా సిద్ధంగా ఉన్నాము. అయితే, ఏది చేయాలన్నా కూడా పది రూపాయలు డబ్బులు కావాలి కదా? సంపద క్రియేట్ చేయకపోతే, రెండూ బ్యాలెన్స్ కాకపోతే, మేం కూడా మా మిత్రులు కమ్యూనిస్ట్ పార్టీ వారి మాదిరిగా మాటలు చెప్పి, ఏమీ చేయలేకపోతే ప్రజల్లో నమ్మకం పోయే పరిస్థితి వస్తుంది. ఒకవైపు ప్రజల్లో ప్రభుత్వం పట్ల ఉన్న నమ్మకాన్ని కాపాడుకోవాలి. అదేమాదిరిగా మనం అనుకున్న లక్ష్యాన్ని సాధించడం కోసం నిరంతరం కృషి చేయాల్సిన అవసరముంది.

రాత్రి 8.10

నేను గత 30 సంవత్సరాల నుండి కష్టపడుతున్నాను. ఇప్పుడు కూడా కష్టపడుతున్నాను. రాత్రింబవళ్లు పేరు కోసం కష్టపడుతున్నా. ఉమ్మడి రాష్ట్రంలో 9 సంవత్సరాలు ముఖ్యమంత్రిగా ఉన్నాను. 10 సంవత్సరాలు అపోజిషన్ లీడర్‌గా ఉన్నాను. దేశ రాజకీయాలలో పనిచేశాను. ఈరోజు నేను కోరుకునేది శాశ్వతంగా ప్రజల గుండెలలో నా పేరు ఉండాలని కోరుకుంటున్నాను తప్ప మరొకటి కాదు.

(హర్షధ్వానాలు)

శ్రీ సింగం బసవ పున్నయ్య : అందుకే మా అందరికి మీ మీద అభిమానం పెరుగుతోంది.

శ్రీ నారా చంద్రబాబునాయుడు : బసవపున్నయ్యగారూ, థాంక్యూ. అధ్యక్షా, ఒక రాజకీయనాయకునిగా నేను ఇన్ని సంవత్సరాలు క్యారెక్టర్‌ను మెయిన్‌టెయిన్ చేశాను. క్రమశిక్షణగా ఉన్నాను. నిరంతరం పనిచేశాను. ఎవరు ఎన్ని ఒత్తిడులు తీసుకువచ్చినా నేను చక్కగా పనిచేయాలని అనుకున్నాను.

మిస్టర్ ఛైర్మన్ : మనస్సు విప్పి మాట్లాడుతున్నారు.

శ్రీ నారా చంద్రబాబునాయుడు : అధ్యక్షా, రాత్రి ఇంటికి వెళ్లిన తరువాత అందరితో మాట్లాడాను. రామచంద్రయ్య గారు అడిగారు. చెంగల్ రాయుడు గారు అడిగారు. నేను చేసే పనిలో, నేను ఇచ్చే రిప్లైలో ఇంటికి పోయిన తరువాత ఆనందంగా ఆరు గంటలు నిద్రపోయే పరిస్థితి రావాలని కోరుకుంటున్నాను. నా జీవితంలో కోరుకునేదేమిటంటే.. ఏ తప్పు చేయకూడదని. ఏ తప్పు చేసినా మన మనస్సు ఎప్పుడూ ఒక ప్రక్క భయపెడుతూనే ఉంటుంది కాబట్టి ఏ తప్పూ నేను చేయను. పూర్వం చేయలేదు. రేపు చేయను. టెక్నికల్‌గా చేయను. లేక మరొక విధంగా చేయను. నీతి, నిజాయితీగా ఉండి నా మనసాక్షిగా ఏది మంచి అనుకుంటే అది చేస్తాను. ఎక్కడా ఏ తప్పు చేయను.

(సభలో హర్షధ్వానాలు)

రాత్రికి ఇంటికి వెళ్లి పడుకుంటే మాత్రం రెండు నిమిషాలలో నిద్ర వస్తుంది. నాకు ఏ భయమూ ఉండదు. ఇప్పుడు సమయం వచ్చింది కాబట్టి చెబుతున్నాను. నా మీద చాలా మంది ప్రయత్నం చేశారు. వెంగళరావు గారు అయితే తెలుగుదేశాన్ని తిడుతూ ఉండే వారు. వ్యక్తిగతంగా రాజకీయాలలో పోరాటం ఉండేది. ఆ పోరాటంలో వెంగళరావు గారికి కోపం వచ్చి మేము ఒక చిన్న కంపెనీ పెడితే రూ.10000లు చెక్ ద్వారా ఇవ్వకుండా నగదుగా ఇచ్చామని నా మీద కేసు పెట్టారు. దాని మీద నేను, నా భార్య కోర్టుకు వెళ్లాం. కోర్టులో కేసు కొట్టి వేశారు. నేను ముఖ్యమంత్రి అయిన తరువాత కొన్ని రోజులకు వెంగళరావు గారు బాబు చాలా బ్రహ్మాండంగా పని చేస్తున్నారని అందరితో చెప్పే వారు. వారి పరిపాలన చాలా బాగుందని పొగడం మొదలు పెట్టారు. అదే మాదిరిగా, జనార్ధన్ రెడ్డి గారు ముఖ్యమంత్రిగా ఉంటే నాకు నెల్లూరు దగ్గర ఎక్కడో భూములున్నాయని విచారణ చేయించారు. ఏమీ చేయలేకపోయారు. ఆయనకు నా మీద కోపం ఎందుకంటే... ఆయన మెడికల్ కాలేజీ పెట్టాడు. ఆ మెడికల్ కాలేజీ విషయంలో మేము కోర్టుకు వెళ్లి పోరాడితే, కోర్టు స్రిచర్స్ ఆర్డర్లను పాస్ చేసింది. దానితో నా మీద కోపంతో ఎన్‌క్వైరీ వేసే పరిస్థితి వచ్చింది. కాని, ఏమీ చేయలేకపోయారు. రాజశేఖర రెడ్డి గారైతే నా మీద సుమారు 27 ఎన్‌క్వైరీలు వేశారు. ఒకటి, రెండు కాదు. ఏ ఎన్‌క్వైరీ ఏమీ చేయలేకపోయాయి. ఆయన వేసిన ఎన్‌క్వైరీలలో కొన్ని విత్‌డ్రా చేసుకున్నవి ఉన్నాయి. కొట్టి వేసినవి కొన్ని ఉన్నాయి. వాళ్లు రిపోర్టు ఇవ్వమని బలవంతపెట్టినా ఇవ్వలేకపోయారు. అవి కూడా పోయాయి. మొన్న అయితే హైకోర్టులో వేసి మరల సుప్రీం కోర్టుకు పోతే, సుప్రీం కోర్టులో కూడా స్ట్రిచెస్ పాస్ చేసి కేసు ఉందంటే కేసును ఎస్టాబ్లిష్ చేయకుండా ఇష్టప్రకారం సి.బి.ఐ. ఎన్‌క్వైరీ పిటిషన్ వేయడం ఎంత వరకు న్యాయం అని కేసు కొట్టి వేసే పరిస్థితి వచ్చింది. అదే నాకు శ్రీరామ రక్ష. భవిష్యత్తులో

కూడా ఏ తప్పు చేయకుండా జీవితంలో ఆనందంగా నిద్రపోయే పరిస్థితిని తెచ్చుకోవాలనేది నా ఆలోచన. నేను ఉన్నంత వరకు ఆ పని చేస్తాను. తప్పకుండా నా నీతి, నిజాయితీలను నిరూపించుకుంటానని మరొకసారి తెలియజేస్తున్నాను.

శ్రీ ఎం.సుధాకర్‌బాబు : అధ్యక్షా, ప్రతి మీటింగులో సతీష్ గారేమో మా ఎంఎల్‌సీలను గుర్తు పెట్టుకుంటారు. మీ ఎం.ఎల్.ఏ మీద మీకు కోపం ఉండి ఉండవచ్చు.

శ్రీ నారా చంద్రబాబు నాయుడు : నాకు ఎవరి మీద కోపం లేదు.

శ్రీ ఎం.సుధాకర్‌బాబు : వాళ్లను (ఎం.ఎల్.ఏలను) దృష్టిలో పెట్టుకొని మాకు ఇచ్చే కోటి రూపాయలను రద్దు చేశారు.

శ్రీ నారా చంద్రబాబు నాయుడు : ఇప్పుడు ప్రభుత్వం దగ్గర డబ్బులు లేవు.

శ్రీ ఎం.సుధాకర్‌బాబు : మీ వెనుక కూర్చుని ఉన్న రాజకుమారి గారు మా ప్రభుత్వం ఉన్నంతవరకు 5 కోట్లు కావాలని అడిగేవారు. ఈరోజు మూడు కోట్లు ఇవ్వమని అడుగుతున్నారు. ఉన్న కోటి రూపాయలను కూడా రద్దు చేయడం చాలా బాధాకరం. ఎందుకంటే.. పది మంది మా దగ్గరకు వచ్చినప్పుడు వాళ్లకు సహాయం చేయడం కోసం ఈ సొమ్ము ఉపయోగపడుతుంది. మీరు వాళ్లను (ఎం.ఎల్.ఏలను) దృష్టిలో పెట్టుకొని రద్దు చేశారు.

శ్రీ నారా చంద్రబాబునాయుడు : నేను ఎవరిని దృష్టిలోపెట్టుకోలేదు. మా దగ్గర డబ్బులు లేవు.

శ్రీ ఎం.సుధాకర్‌బాబు : సర్, మొత్తం రూ.225 కోట్లు మాత్రమే అవుతుంది.

శ్రీ బి. చెంగల్ రాయుడు : అధ్యక్షా, గవర్నరు గారి ప్రసంగం పేజీ నెం. 26 లో 2020 నాటికి అందరికి గృహాలు అనే కేంద్ర ప్రభుత్వం యొక్క ధృక్పథానికి అనుగుణంగా మా ప్రభుత్వం అర్హులయినవారదంరికి గృహాలను సమకూర్చాలని కూడా ఉద్దేశిస్తున్నది. 2014-15 అర్థిక సంవత్సర కాలంలో 67,490 గృహాలను పూర్తి చేయడమయింది. అని ఇచ్చారు. ఇంకా 26,మార్చి, 2014 నుండి 25, మే,2014 వరకు దాదాపు రూ.200కోట్లు బకాయలున్నాయి. సమైక్య రాష్ట్రంలోనే పేమెంట్ చేయవలసి ఉంది. మనందరికి కూడా మే 8 వ తేదీనే జీతాలు వచ్చాయి. ఆరోజు అకౌంట్స్ పాస్ చేయని కారణంగా ఆ రూ.200కోట్లు ఎమ్-బుక్ చేసి పెట్టుకున్నాయి. వాటికి ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదు.

2014-15 వ ఆర్థిక సంవత్సరంలో ఒక్క ఇల్లు కూడా మంజూరు కాలేదు. గతంలో ప్రారంభించిన ఇళ్లు పూర్తి కాలేదు. 60 వేల ఇళ్లు ఎప్పుడు పూర్తి చేస్తారనేది ఒకటి. సత్యదూరమైనటువంటి వాక్యం దీనిలో పెట్టి గవర్నరు గారి ప్రసంగానికి అపకీర్తి తీసుకువచ్చారేమోనని అనిపిస్తుంది. దానిని విత్‌డ్రా చేసుకోవాలని నేను కోరుతున్నాను.

సర్, నా చేతిలో ఉన్న పుస్తకం మన రాష్ట్రప్రభుత్వం ప్రచురించిన “ఆంధ్రప్రదేశ్” మాసపత్రిక. ముఖ్యమంత్రిగారు పశ్చిమ గోదావరి జిల్లా పర్యటనకు వెళ్లినప్పుడు ఒక ముసలమ్మ వచ్చి తనకు పెన్షన్ రాలేదని ముఖ్యమంత్రిగారిని అడిగితే ఆయన వెంటనే రూ. 20 వేలు మంజూరు చేశారు. అదే విషయాన్ని ఒక ఆర్టికల్ రూపంలో “ముఖ్యమంత్రి గారి ఉదారత - షేక్ అమీన్‌కు రూ.20,000లు మంజూరు” అని ఆ మాసపత్రికలో ప్రచురించారు. ముఖ్యమంత్రి గారూ.. మీరు చాలా అనుభవజ్ఞులు. ఆ ముసలమ్మకు పెన్షన్ ఎందుకు రాలేదని కనుక్కునే దానికన్నా కలెక్టర్‌ను కనుసైగ చేసి ఉంటే, బాధ్యులైన అధికారుల మీద చర్యలు తీసుకొని ఉండి ఉంటే రాష్ట్రంలో అర్హులైన వాళ్లందరికీ పెన్షన్ వచ్చి ఉండేది. గవర్నరు గారి ప్రసంగంలో లక్ష

మందికి పెన్షన్లు ఇస్తామని చెప్పారు. మీరు చెప్పిన దానిలో రెండు లక్షల మందికి అని అన్నారు. ఎంతమందికి ఇచ్చినా అర్హులైన వారికి శాచ్యురేషన్ పద్ధతిలో ఇస్తే ఈ సమస్య పరిష్కారమవుతుందని నేను భావిస్తున్నాను.

మూడవది, ఇసుక విషయానికి వస్తే.. మహిళా మండళ్లకు మంచి సహాయం చేశామని చెబుతున్నారు. మీరు వాళ్లకు ఇచ్చింది క్యూబిక్ మీటరకు రూ.5.00లు మాత్రమే. క్యూబిక్ మీటరుకు మీరు రూ.650లు వసూలు చేస్తే, here, the statement indicating the cost of escalation of sand incentive for Mahila Societies రూ.5.00 మాత్రమే ఇచ్చారు. అందులో ఒక్కొక్క యాంగిల్ క్రింద ఒక్కొక్కటి ఉంది. మెషినరీ అయితే రూ.220 అని , మాన్యువల్ అయితే రూ.175లు అని, ఏట్లో అయితే రూ.330లు అని అన్నారు. కోడూరికి ఇసుక రావాలంటే రూ.650ల చొప్పున లెక్క వేస్తే ఒక ట్రాక్టరు ఇసుక ఖరీదు రూ.6500లు అవుతుంది. రైతులు పొలాల్లో తోలుకునే దానికి రేట్లు పెట్టవద్దు. రైతులు ఇసుక తోలుకొని పనిచేస్తున్నారు. చివరి అంశం.. మొన్న సంక్రాంతి పండుగ సందర్భంగా చంద్రన్న కానుకగా మంచిగానే ఇచ్చారు. మీరు మీ ఊరిలో ఉన్నారు. నేను మా ఊళ్లో ఉన్నాను. పండుగ బాగానే జరుపుకున్నాము. అందరూ సంతోషంగానే ఉన్నారు. ప్రభుత్వం పండుగనాడు తీపి తినిపించిందని మహిళలంతా ఆనందంగా ఉన్నారు. జెంట్స్ మాత్రం ఆ నాలుగు రోజులు నాలుగు క్వార్టర్ల మందు ఇస్తే బాగుండు అని అనుకున్నారు. నేను ఇవ్వమని చెప్పడం లేదు. మీరు ఆడవారికి తీపి తినిపించారు. మగవాళ్లు మాత్రం మమ్మల్ని మందు అడుగుతున్నారు. దాని గురించి కూడా ఆలోచించమని నేను కోరుతున్నాను.

శ్రీ నారా చంద్రబాబు నాయుడు : మీరే అలవాటు చేసి ఉంటారు.

శ్రీ బి. చెంగల్ రాయుడు : నాకు అలవాటు లేదు.

(సభలో నవ్వులు)

శ్రీ సి. రామచంద్రయ్య : అధ్యక్షా, ఇంతకుముందు కూడా ముఖ్యమంత్రి గారు లేనప్పుడు మంత్రి గారితో రాయలసీమ కరువును గురించి చాలా సేపు చర్చ జరిగింది. పట్టిసీమ ప్రాజెక్టులో ఉన్నటువంటి ఇతర విషయాల గురించి నేను పోవడం లేదు. మీరు అక్కడ 5 టిఎంసీల నీటిని లిఫ్ట్ చేసి కృష్ణా బేసిన్‌కు తీసుకువస్తామని చెబుతున్నారు. అంతమేరకు వాటర్‌ను శ్రీశైలం నుండి రాయలసీమ వాడుకోవచ్చనే అభిప్రాయం మీకున్నట్లున్నది. నిజంగా మీకు రాయలసీమ మీద అంత అభిమానం ఉంటే పోలవరం శాంక్షన్ వస్తూనే 80 టిఎంసీల నీటిని మనం డైవర్ట్ చేసుకోవచ్చు.

రా.8.20

అందులో 35 శాతం బచావత్ అవార్డ్ ప్రకారం upper riparian states అయిన మహారాష్ట్ర, కర్ణాటక రాష్ట్రాలకు ఇవ్వాలి. ఆ 45 టిఎమ్‌సిలు ఉమ్మడి రాష్ట్రానికి వస్తాయి. అందులో తెలంగాణా వాళ్లతో ఎంత నెగోషియేట్ చేస్తారో అంత వాళ్లకు ఇచ్చి, ఆ మిగతావి రాయలసీమకు కేటాయింపులు ఇవ్వండి. మీరు చెప్పినదాని బట్టి హంద్రీనీవా, గాలేరు నగరి పూర్తి చేయబోతున్నారని మాకు అర్థమయింది. కాబట్టి ఆ రెండు ప్రాజెక్టులకు కేటాయింపులు ఇవ్వండి. మా సమస్యకు శాశ్వత నివారణ దొరుకుతుంది. దయచేసి దీనిని కన్సిడర్ చేయమని నేను కోరుతున్నాను. రైతాంగం యొక్క పరిస్థితులను దృష్టిలో పెట్టుకుని స్వామినాథన్ కమిటీ నివేదికను అమలు చేయాలని గతంలో తెలుగుదేశం పార్టీవారు డిమాండ్ చేసిన సందర్భాలు చాలా ఉన్నాయి. అందులో ఫండమెంటల్‌గా ఒక రికమండేషన్ ఉన్నది. రైతుకు ఇచ్చే గిట్టుబాటు ధర 1 ½ times కాస్ట్ అనేది ఆ రికమండేషన్. అది ఇప్పుడు ఎందుకు అమలు చేయరు? దయచేసి దానిని ఇంప్లిమెంట్ చేయండి. That is a very important decision.

శ్రీ నారా చంద్రబాబు నాయుడు : సభ్యులు శ్రీ బి. చెంగ్రాయుడుగారు అడిగినట్లు ఇసుక విషయంలో  ఏ గ్రూపులైతే ఆపరేట్ చేస్తారో, వారికి ఆ ఛార్జీలు పే చేస్తున్నాము. వచ్చిన ఆదాయంలో 75 శాతం రైతు సాధికార సంస్థకు, 25 శాతం మళ్లీ మహిళా బృందాలకు ఇస్తున్నాము. అది ఓవరాల్‌గా వస్తున్నది. ఇసుకే కాకుండా ధాన్యం సేకరణ కూడా వాళ్లకే అప్పజెప్పాము. దీనివల్ల వాళ్ల గ్రూపుకు కొంత ఆదాయం వస్తుంది మిగిలింది వాళ్లు షేర్ చేసుకోవచ్చు. దీనివల్ల ఫ్లెక్సిబిలిటీ వస్తుంది మరియు రైతులకు, మహిళలకు సహాయం చేయడానికి అవకాశం ఉంటుంది. రెండవ విషయమేమంటే, ఎక్కడైనా రేట్లు ఎక్కువ ఉంటే దానిని బ్యాలెన్స్ చేస్తున్నాము.  సంక్రాంతి కానుకగా నేను ప్రజలకు భోజనం పెట్టి తీపి తినిపిద్దామనుకుంటే మత్తు త్రాగించమంటున్నారు.

శ్రీ బి. చెంగల్ రాయుడు : నేను అనడం లేదు సార్. నన్ను అందరూ అడుగుతున్నారని మీ దృష్టికి తీసుకువచ్చాను.

శ్రీ నారా చంద్రబాబు నాయుడు : అందుకనే నేను బెల్టు షాపులు తగ్గించాను. అందువల్ల ప్రభుత్వానికి ఆదాయం కూడా తగ్గింది. తగ్గినా ఫరవాలేదు. రాష్ట్రంలో మద్యం విపరీతంగా, ఇష్టారాజ్యంగా అలవాటు చేసి సమాజాన్ని నాశనం చేసే పరిస్థితికి వచ్చాము.  ఆరోగ్యం పోయింది. గొడవలు వస్తున్నాయి. కొంతమంది జీవితాలే నాశనం అయిపోయే పరిస్థితి వచ్చింది. ఈ సభలో ఉన్నవాళ్లు కూడా ఎవరూ తాగకుండా ఉండాలని నా ఉద్దేశం. తాగకుండా ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను. వేరేవాళ్లకు ఇవ్వొద్దని కూడా కోరుతున్నాను. No supply, no donation. ఒకవేళ అవసరమైతే వేరే ఏమన్నా డొనేట్ చేయండి గానీ, ఇది మాత్రం చేయవద్దని కోరుతున్నాను. పట్టిసీమ గురించి రామచంద్రయ్యగారు ఒక మాట మాట్లాడారు. మాకు వేరే కన్సిడరేషన్లు ఏమీ లేవు రామచంద్రయ్య గారూ!  ఎవరైనా ఒకటే. మేము టెండర్లు పిలిచాము. రెండు, మూడు టెండర్లు వచ్చాయి. అందులో లోయస్ట్ టెండరుకు ఇచ్చాము. అది కూడా రేటు ఎక్కువ ఉంది క్యాన్సిల్ చేయవచ్చు కానీ, మేము ముందుకు వెడుతున్నాము. జీ.వో. నెం. 22ను కూడా గుర్తుపెట్టుకోవలసిన అవసరం ఉంది. మొన్న కూడా నేను ఛాలెంజ్ చేశాను. పాత జి.వోల ప్రకారం పనులు చేయించగలిగితే వారికే అప్పజెబుతాము. వాళ్లను పట్టుకొచ్చి చేయించమన్నాము. అది వీలు కాదు కాబట్టే, అవి క్యాన్సిల్ చేసి SSR రేట్లు పెరిగిపోవడంతో ఈ రోజు రెట్టింపు అయ్యే అవకాశం ఉంది.  అట్లా కాకుండా దీనిని పెంచి నెగోషియేట్ చేస్తే, వాళ్ల క్రెడిబులిటీ కోసం క్యాన్సిల్ చేస్తే సమస్యలు వస్తాయి కాబట్టి కొంతమంది ముందుకు వచ్చే అవకాశం ఉంది. దానిని చీఫ్ సెక్రటరీగారిని నెగోషియేట్ చేయమన్నాము. ఆ విషయమై మేము ఎప్పటికప్పుడు క్యాబినెట్‌లో మాట్లాడి ఫైనలైజ్ చేస్తున్నాము. నీళ్లు ఉన్నాయి, వస్తాయి మాకు ఇమ్మని సభ్యులు అడిగారు. అయితే, పోలవరం ప్రాజెక్టు పూర్తయ్యాక నీళ్లు వస్తాయి. ఇంకా మనకు పంపకాలలో కూడా కొన్ని ఇబ్బందులు ఉన్నాయి.  టెక్నికల్ పాయింట్స్‌కు మనం వెళ్లవలసిన అవసరం లేదు.  లేనిపోని సమస్యలు వస్తాయి. ఎందుకంటే మన హక్కులను మనం కోల్పోయే పరిస్థితి వస్తుంది. ఇంకా ప్రాజెక్టు పూర్తి కాలేదు. అందుకే war footing లో మనం రాబోయే నాలుగైదేళ్లలో పూర్తి చేసుకుంటే కొంత వాటర్ వాళ్లు తీసుకున్నాక, ఎక్కువ వాటర్‌ను మనం పుష్ చేసుకోవడానికి అవకాశం ఉంటుంది. సముద్రంలోకి వెళ్లే నీళ్లని మనం వాడుకుంటున్నాము తప్ప వేరే రాష్ట్రాలకు వెళ్లే నీళ్లని కాదు. అవసరమైతే 30, 40 టిఎమ్‌సిల నీళ్లు వాళ్లు తీసుకున్నా, 200, 300 టిఎమ్‌సిల నీళ్లు మనం తీసుకునే అవకాశం ఉంది. Apart from Polvaram Award, గోదావరి అవార్డ్ కాకుండా మన డబ్బులు ఖర్చు పెట్టి ఎక్కువ నీళ్లు తీసుకునే అవకాశం ఉంది కాబట్టి అది చేద్దాము. అన్నీ పద్ధతి ప్రకారం ఆలోచించి ఏ ఏ ప్రాజెక్టుకు ఎంతెంత నీళ్లు ఇవ్వాలనేది చేద్దాము. రెండు పక్కలా వరదలు వస్తే, రాబోయే సంవత్సరాలలో అన్ని జలాశయాలకు 70 టిఎమ్‌సిల నీళ్లు కావాలంటే 70 టిఎమ్‌సిల నీళ్లతో నింపుతాము. నెల్లూరులో 150 టిఎమ్‌సిలు కావాలంటే 150టిఎమ్‌సిల నీటితో ఫుల్ చేస్తాము. అలాగే, కర్నూలుకు చేద్దాము.

రామచంద్రయ్య గారూ! మీకు గుర్తు ఉండే ఉంటుంది, గతంలో తెలుగుగంగ ద్వారా నీళ్ల అడిగితే, కాంగ్రెస్ వాళ్లు ఎస్యూర్డ్ వాటర్ అడిగేవాళ్లు. యన్‌టిఆర్‌గారు ఒకటే చెప్పేవారు water is assured అని. తెలుగుగంగ ప్రాజెక్టు తీసుకువచ్చింది ఎన్‌టిఆర్ గారే.

శ్రీ సి. రామచంద్రయ్య : మీరు కూడా ఆ విధంగా చరిత్రలో నిలిచిపోండి. అస్యూర్డ్ వాటర్ ఇవ్వండి. అదే మాకు కావాలి

శ్రీ నారా చంద్రబాబు నాయుడు : తప్పకుండా, సమయం వచ్చినప్పుడు చేస్తాను. నేను కూడా రాయలసీమ వాడినే. నన్ను పశ్చిమ గోదావరి, అనంతపురం వారు ఆదరించారు. But not Kadapa, but not Chittoor.

శ్రీ సి. రామచంద్రయ్య: మా జిల్లాలో సరిగ్గా రాలేదని మమ్మల్ని తృణీకరించకండి.

శ్రీ నారా చంద్రబాబు నాయుడు : అందుకే నేనొక మాట చెప్పాను. మా కుప్పానికి నీళ్లు ఇవ్వాలంటే 6 ఎలక్షన్లలో నాకు 50 వేల ఓట్లు వేశారు. కానీ, ఇప్పుడు నేను నీళ్లు ఇవ్వలేకపోతున్నాను. కానీ, పులివెందులకు రాబోయే సీజన్‌కు నీళ్లు ఇస్తాను. అది తెలుగుదేశం పార్టీ కమిట్‌మెంట్.

శ్రీ సి. రామచంద్రయ్య : సిస్టమ్ ఆ విధంగా డెవలప్ అయింది. కుప్పంలో ఇంకా ఆ సిస్టమ్ డెవలప్ కాలేదు.

శ్రీ నారా చంద్రబాబు నాయుడు : వచ్చే ఫిబ్రవరికి తీసుకువెడతాను, అంతవరకూ తీసుకుపోలేము. అది కూడా చెబుతున్నాను. నేను ఇక్కడ రాగద్వేషాలకు అతీతంగా నన్ను గౌరవించినవాళ్లను నేను గౌరవించాలి. అది రాజకీయాలలో ఉండే కమిట్‌మెంట్. ఎవరమైనా చేస్తాము. కానీ, ఎవరికీ అన్యాయం జరగకుండా అందరికీ న్యాయం చేస్తాము. That is my commitment. తప్పకుండా కడప జిల్లాను సస్యశ్యామలం చేసే బాధ్యత, పరిశ్రమలను, స్టీల్ ప్లాంట్‌ను తీసుకువచ్చే బాధ్యత మేము తీసుకుంటాము. తప్పకుండా అన్ని పనులు చేస్తాము. దయచేసి పాజిటివ్‌గా ఆలోచించాలని అందరినీ కోరుకుంటూ పట్టిసీమ గురించి ఏమైనా ఆలోచనలు ఉంటే మానేయమని కోరుతున్నాను. కావాలంటే అక్కడకు వచ్చి కాపలా ఉండండి, పనిచేయించండి, ఏమీ అభ్యంతరం లేదు. అందరం కలిసి ముందుకు వెడదాము. ప్రస్తుతానికి మనకు డబ్బుల్లేవు. వెసులుబాటు లేదు. వ్యవసాయంపైన మాగ్జిమమ్ కాన్‌సన్‌ట్రేట్ చేస్తున్నాము. కాబట్టి రైతులను ఏ విధంగా ఆదుకోవాలో అన్ని రకాలుగా ఆదుకుంటాము. ప్రస్తుతం మోడ్రనైజేషన్ కోసం డ్రయర్లు, మెకనైజేషన్ కోసం 75 శాతం, డ్రిప్ ఇరిగేషన్‌కు 90 శాతం సబ్సిడీ ఇస్తున్నాము. ఈ విధంగా మనం చేసుకుంటూ వెడుతున్నాము. భవిష్యత్తులో మనకు వెసులుబాటు వస్తూనే ఎప్పటికప్పుడు ఏ విధంగా పెంచాలో ఆలోచిస్తామని చెప్పి మనవి చేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

MR. CHAIRMAN: The question is that the following motion moved by Smt. Nannapaneni Raja Kumari, Government Chief Whip is before the House.

"That the Members of Andhra Pradesh Legislative Council are deeply grateful to the Governor for the Address which he has been pleased to deliver to the Members of the State Legislature on 7th March, 2015."

(PAUSE)

The motion was carried and adopted.

Now, the House is adjourned to meet again tomorrow at 10.00 a.m.

(Then the House adjourned at 8.29 p.m. to meet again on Thursday, the 12th March, 2015)

---